# జయించిన వారి అద్భుత సజీవ సాక్ష్యములు



సేకరణ : సిస్టర్ గ్రేస్ విజయ టి.యస్

# శ్రీ డాక్టర్ సుందర రావు, గ్రేస్ విజయ గారు 2017 ఆంధ్ర ప్రదేశ్‌లో కొన్ని సంఘాలలో దేవుని మహిమార్థం జరిగించిన సేవా పరిచర్య




























# జయించిన వారి అద్భుత సాక్ష్యములు

# జయించిన వారి అద్భుత సాక్ష్యములు

ప్రథమ ముద్రణ
డిసెంబర్ **2017**

ప్రతులు
**1000 కాపీలు**

వెల
**రూ. 50/-**

రచయిత
**సిస్టర్. గ్రేస్ విజయ**
**విజయవాడ, అమెరికా**

ప్రచురణ

# మనసులో మాట



క్రీస్తునందు ప్రియ పాఠకులకు శుభములు,
ప్రియ సోదరి శ్రీమతి గ్రేస్ విజయ గారి మరో ప్రచురణ జయ జీవిత సాక్ష్యాలు. దేవుని సేవ చేయాలనే తపన ఈ దంపతుల హృదయాలలో ఉంచిన దేవునికి స్తుతులు సమర్పిస్తున్నాను. సాక్ష్యాల సేకరణ, ప్రచురణలో సోదరి గ్రేస్ విజయ గారి అకుంఠిత దీక్ష పట్టుదలకై దేవునికి స్తోత్రాలు. ఈ పుస్తకాన్ని చదవడానికి ఉపక్రమించిన మీకు ప్రత్యేక వందనాలు. ఇందులోని సాక్ష్యాలు మీ జీవితాలకు ఎంతో ఆశీర్వాదకరంగా ఉంటాయనటంలో సందేహం లేదు. అపో 1:8 ప్రకారం పరిశుద్ధాత్మ మీమీదికి వచ్చినపుడు మీరు శక్తి నొంది నాకు సాక్షులుగా ఉంటారు. అనే దేవుని వాగ్ధానం చెప్తుంది. ఈ రోజున దేవుడు తన మహిమ కొరకు నిలబడగలిగిన సాక్షులను వెదకుతున్నాడు. ప్రియ పాఠకులారా! అలాంటి సాక్షులను పరిచయం చేసేదే ఈ అద్భుతమైన పుస్తకం.
దేవుడిచ్చిన పిలుపు మేరకు సుందర్ రావు గారు శ్రీమతి గ్రేస్ విజయ గారు

జరిగించే ఆధ్యాత్మిక గ్రంథాల ప్రచురణ పరిచర్య దేవునికి మహిమ కలిగే పరిచర్య. ఈ పుస్తకాలు చదువడం వలన క్రీస్తునెరుగని అనేక మంది దేవుని మహాత్యము గురించి గొప్ప తనాన్ని గురించి తెలుసుకుంటున్నారు. ఎంతో సంతోషిస్తున్నామని సాక్ష్యమిస్తున్నారు.

ఆద్యాత్మిక గ్రంథాల ప్రచురణ కోసం సోదరి గ్రేస్ విజయగారు పడే తాపత్రయం అంతా ఇంత కాదు. అమెరికాలో ఉన్నా, ఇండియాలో ఉన్నా వారి ధ్యాస అంతా పుస్తకాల ప్రచురణ మీదనే! రిటైర్డ్ అయిన ఈ దంపతులు దేవుని సేవలో "రీ–టైర్" అవుతున్నారు. సేవకు పునరంకితం అవుతున్నారు. దేవుని వాగ్ధానం సెలవిచ్చినట్లు పక్షిరాజు యవ్వన బలాన్ని ఈ దంపతులకు దేవుడు ప్రసాదించి తన మహిమార్థమై ఇంకా వినియోగించుకోవాలని మనమందరము కలిసి ప్రార్థిద్దాము.

ప్రింటెడ్ పుస్తకాల ద్వారా దేవుని వాక్యం ప్రకటించడం అనేది ఎంతో గొప్ప ఆశీర్వాదము. ప్రభువు రాకడ వరకు నిలిచియుండే ఈ ముద్రణా పరిచర్య విస్తరించును గాక.

దేవుడు మిమ్మును సమృద్ధిగా దీవించి, ఆశీర్వదించును గాక!

క్రీస్తునందు మీ సోదరుడు

**దేవసహాయం దండల**

# ముందు మాట



దేవుని దివ్య నామమునకు సదా మహిమ ఘనత కలుగును గాక. ఈ పుస్తక పరిచర్య ద్వారా ప్రభువుకు మహిమ కలగాలని సవినయంగా ప్రణమిల్లి దేవుని పాదాలకు నమస్కరిస్తూ నూతన పుస్తకాన్ని 42వ కుసుమాలలో జతగా చేర్చుకుంటున్నాను. నా షష్టిపూర్తి తరువాత ఆరంభమయిన ఈ పుస్తక సేకరణ పరిచర్య నిర్విఘ్నంగా కొనసాగుటకు తగిన వనరులు, ప్రోత్సాహమునందించి అవిరామంగా కృషి చేయు ధన్యత నా ప్రభువు నాకిస్తున్నారు. ఈ పరిచర్యకు సహకరించిన సాక్షులందరికి నా నిండు కృతజ్ఞతలు. అమూల్యమైన అనుభవాల సంపాదన క్రీస్తుతో అతి సమీపంగా జీవించుట ద్వారా ఆయనను ఆరాధించి సేవించుట ద్వారా కొనసాగిస్తున్న ప్రతి వ్యక్తికి ప్రశంశ పూర్వక అభినందనలు. కొన్ని సాక్ష్యాలు నాకు ఈమేయిల్ ద్వారా అందించిన వారు కొందరు, మరికొందరి సాక్ష్యాలు యూట్యూబ్ ద్వారా సేకరించాను. వారి అడ్రసు, ఫోను నెంబరు ద్వారా వారి అనుమతి పొందు భాగ్యం కలిగింది. ముఖ్యముగా సోదరుడు అడుసుమల్లి ప్రసాదుగారు గొప్ప విద్యావంతుడుగా సంస్థను నడిపిస్తూ అనేక ప్రాంతాలలో సాక్షులను వేదికపై చేర్చి గౌరవించి వారి సాక్ష్యాలను భద్రపర్చుట అభినందనీయము. వీరి ద్వారా చాలా సాక్ష్యాలు పొందుపర్చగలిగాను. అమెరికాలో సీయోను ప్రార్థన సహవాసంలో యేసు

నామంలో రికార్డు చేసిన సభ్యుల సాక్ష్యాలు కొన్ని చేర్చాను. గణనీయమైన భక్తి గల సేవ ఉజ్జీవం కలిగించుట హర్షదాయకము. మొదటిగా వ్రాసిన సాక్ష్యము పెనూయేలు ప్రార్థనా సహవాసంలో సభ్యురాలైన జెమిమా గారితో ప్రార్థనా పూర్వకంగా ఆరంభించాను. ఆమె ఆత్మీయమేలును అందించుటను బట్టి కృతజ్ఞత తెలియజేయుచున్నాను. ప్రతి సంవత్సరం గొప్ప ప్రేమ అభినందనతో వెబ్‌సైట్‌లో ఉంచి ఎందరో చదువు భాగ్యమందించిన యు.ఇ.సి.ఎఫ్ ప్రెసిడెంటు గారైన జాషువ ఫణి గారికి కృతజ్ఞతలు.

ముద్రించుటలో ప్రత్యేక శ్రద్ధ వహించి ఆర్.ఆర్.కె మూర్తి గారి ఆశీస్సులతో ఆరంభించిన పుస్తక పరిచర్యలో నాటి నుండి నేటి వరకు స్ఫూర్తినిస్తున్న సోదరుడు దండాల దేవ సహాయం గారికి నిండు కృతజ్ఞతలు. డి.టి.పి. చేయుటకు పూర్తి సహకారమిచ్చిన కుమారుడు డేవిడ్ మైఖెల్‌గారికి కృతజ్ఞతలు. స్కాన్ చేయుటకు చేయుతనిచ్చిన నిర్వాణ సంస్థలో అరవింద్, సురభ్ ఉచిత సేవలకై వందనాలు. ప్రముఖ ఆర్థిక సహాయం అందించే నా కుమార్తె కుటుంబం హేమంత్ మరియు బ్యూలా గారి కుటుంబ సభ్యులకు నిండుగా దీవెనలు కలగాలని నా ప్రార్థన. నా కుమారుడు సేమ్, భార్య లెస్లీ, కోడలు కవిత చూపు ప్రోత్సాహము, ప్రేమా ఆప్యాయతలకై నేను నా భర్త అమెరికాలో ఎంతో ఆనందంగా వృద్ధాప్యం గుడుపుటకు ప్రభువు కృపకై సదా కృతజ్ఞతలు. మంచి మాట వ్రాసి అబినందించిన సోదరి జాయ్ పీటర్ గారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రతి పుస్తకానికి ముందుమాట బలానిస్తూ దండాల దేవ గారికి మరొసారి కృతజ్ఞత తెలియజేస్తున్నాను. 2017 సం॥ ప్రార్థన సెల్‌లో క్రీస్తు ప్రేమలో ఆనందించుటకు భాగ్యమిచ్చిన తోటి విశ్వాసులకు కృతజ్ఞతలు. ఇండియాలో స్వల్పకాలము స్వకీయులతో, సన్నిహితులతో గడుపుటకు కృపనిచ్చిన దేవునికి నిండు హృదయంతో కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను. ఎన్నో సంవత్సరాలుగా పుస్తకాలు చదివి అభిమానిస్తున్నవారికి కృతజ్ఞతలు. దేవుని కృప మనందరికి నిత్యం తోడుగా ఉండును గాక. ఆమెన్

సదా మీ సేవలో....

**సోదరి గ్రేస్ విజయ.**

# విషయసూచిక


మనసులో మాట 03

మంచి మాట 05

సాక్షుల పరిచయం

1. క్రీస్తే నా జీవనాధారమని నా నమ్మకము -సహోదరి. జెమిమా మనోహర్ 20

2. క్రీస్తే అందరికి రక్షకుడని తెలిసికొని ప్రభు క్రీస్తు కొరకు సాక్షిగా జీవిస్తున్నాను 35
-సహో. సాయి కుమార్

3. ఆత్మీయంగా బలపర్చి సేవలో నిలబెట్టిన క్రీస్తు నా ప్రభువు -పి. ఎ. స్వామి 42

4. క్రీస్తు చూపిన దివ్య మార్గమును గూర్చి తెలిసికొని ఆ ప్రభువును సేవిస్తున్నాను. 49
-భీముడు (అబ్రహాము)

5. నిత్య జీవమును వాగ్దానముగా ఇచ్చి నరకమును తప్పించిన యేసు నా రక్షకుడు 52
-మాదారపు శ్యాం సుందర్

6. ఎన్నిక లేని నన్ను ప్రభువు దర్శించి ప్రేమించి గొప్ప రక్షణ నిచ్చారు. 58
-వరలక్ష్మి

7. క్రీస్తు యేసు సజీవుడగు దేవుడు ఆత్మతో నింపి గొప్ప సాక్షిగా నిలిపారు.
మహమ్మద్ ఆజాస్ (సన్నీ) ఇంజనీరు 68

8. నన్ను వెదకి రక్షించిన నా క్రీస్తుకే ఘనత మహిమ ప్రభావము కలుగును గాక 73
-మంగ్లేష్ ప్రసాద్, హైదరాబాదు

9. ఆత్మను పొందుటలో ఔన్నత్యమును ప్రార్థించగా ప్రభువు ఇచ్చారు.
ఫ్లోరా, సియోను ప్రార్థన సహవాసం 80

10. సకల వ్యాధులను స్వస్థపర్చు దేవుడు క్రీస్తును నమ్మి వెంబడిస్తున్నాను.
శ్రవంతి, అమెరికా 83

11. అసాధ్యాలను సుసాధ్యం చేయు క్రీస్తు నాకు సహాయం చేసిన క్రీస్తు.
సామ్యూల్, టెక్సాస్, అమెరికా 87

12. బలహీనులను సంరక్షించి మంచి సాక్షులుగా నిలబెట్టిన క్రీస్తు నా రక్షకుడు
శారోను, హైదరాబాదు 90

13. నన్ను మరలా బ్రతికించి ఆయన సేవ చేయుటకు ఎన్నుకొని వాడుకుంటున్నారు
హావీలా , హైదరాబాద్ 92

14. పగిలియున్న పాత్రనైన నన్ను పొంగి పొరలే సాక్షి పాత్రగా మార్చిన క్రీస్తు నా రక్షకుడు
ప్రిస్కిల్లా, ముంబాయి 98

15. క్రీస్తు కొరకు నిందలు సవాళ్ళను భరించగా క్రీస్తు కోరిన విశ్వాసిగా నన్ను నిలిపారు.
జివా / ప్రిస్కిల్ల 104
16. అసాధ్యమైన సమస్యలలో విజయం అందించిన క్రీస్తుకే మహిమ కలుగునుగాక
ప్రసూన 106
17. క్రీస్తు నన్ను వెదకి రక్షించి ఆయన పరిచర్యలో వాడుకొనే ప్రేమ చూపారు
ఆమోసు గారు 108
18. అశాంతిలో నుండి శాంతిలోనికి నడిపించిన ప్రభువు.
రాజ్యలక్ష్మి 112
19. నేను యేసుప్రభువును రక్షకునిగా అంగీకరించిన విధం గొప్పది.
యాలమంచిలి తిమోతి 115
20 చారిత్రకంగా క్రీస్తు చరిత్ర నిజమని నమ్మి క్రీస్తుకు సాక్షిగా జీవిస్తున్నాను.
జాషువ, అమెరికా 121
21. గురిలేని నా జీవితానికి అర్థమిచ్చి గమ్యం చేర్చిన రక్షకుడు 125
-వేణు/జకర్యా, కొరియో గ్రాఫర్
22. క్రీస్తు అందరికి ఉచితంగా రక్షణనిచ్చి నిత్య జీవము నివ్వగలరని నమ్మాను 130
-యలమంచి జగన్‌మోహన్, హైదరాబాద్
23. కోయవాడిగా జీవించిన నన్ను క్రీస్తు రక్షించి ఆయన సేవకై సిద్ధపరిచారు 134
-క్రిష్ణం రాజు దొర (తిమోతి)
24. నేను నా జీవితాన్ని క్రీస్తు సేవకై అంకితం చేసుకున్నాను 137
-రెవ. బి.యన్. ఫిలిప్స
25. నా జీవితాన్ని అద్భుతాల నిలయంగా మార్చిన నా రక్షకుడు క్రీస్తు 140
-డాక్టరు. యం.డి. పాల్ తమిళనాడు
26. క్రీస్తును రక్షకునిగా స్వీకరించిన తరువాత
నా జీవితాశయాలు మారాయి సూర్య, మద్రాసు 144
27. రౌడి షీటరుగా నున్న నన్ను క్రీస్తు ప్రేమతో రక్షించి సాక్షిగా నిలిపారు
రాజేష్ కన్నా 146
28. 18. చావు గోతి నుండి నన్ను రక్షించి ప్రభువు కొరకు నన్ను సాక్షిగా నిలిపారు
డేవిడ్ ఎరిక్‌సన్ / మెర్లిన్ 148
29. వేదాల సారాంశం తెలిసినను క్రీస్తు నిజమైన
వెలుగుగా గుర్తించి సాక్ష్యమిస్తున్నాను. లాజరస్ నటరాజన్ 153
30. ఎంత పాపినైననూ క్రీస్తు క్షమించగలడని తెలిసికొని క్రీస్తునే సేవిస్తున్నాను.
జాషువ డానియేల్ గారు 155

31. నా జీవితాన్ని ప్రభువు కొరకు సంపూర్ణంగా సమర్పణ చేసుకున్నాను.
సాధు బెన్ని 162
32. దొంగలను, హంతకులను వెదకి రక్షించి బోధకులనుగా చేయువాడు క్రీస్తు
యం. సుధాకర్, స్టువర్టు పురం 167
33. హృదయ వేదనలు తీసివేయు శక్తి యేసునకే ఉన్నదని నమ్మి క్రీస్తును వెంబడిస్తున్నాను.
ఫాతిమా 172
34. యేసు సాతాను శక్తులపై విజయమిస్తాడని తెలిసికొని ఆయనను వెంబడిస్తున్నాను.
లలిత 174
35. సువార్త ప్రకటించుటకు ఆయన సేవ చేయు విశ్వాసిగా మార్చారు.
రమేష్ 176
36. నేను నమ్మిన క్రీస్తు సజీవుడు అద్భుతాలు చేయు సర్వశక్తిమంతుడని తెలిసికున్నాను.
కన్నయ్య 178
37. దుష్టసాంగత్యము వల్ల వినాశనంలో ఉన్న నన్ను క్రీస్తు రక్షించి సేవలో నిలబెట్టారు.
శ్రీశైలం, హైదరాబాదు 182
38. క్రీస్తు పాపముల నుండి రక్షించి అవసరాలు తీర్చు దేవుడు, నా రక్షకుడు
లెనిన్ పాల కొలన్ 184
39. భయంకర పాప జీవితంలో నున్న నన్ను వెదకి రక్షించి క్రీస్తు సేవకునిగా నిలిపారు.
పాల్ పృధ్విరాజ్ 186
40. గొప్ప శ్రమానుభవం వల్ల గొప్ప ప్రేమ, గొప్ప సాక్ష్యము కలిగి యుండగలమని క్రీస్తు నేర్పించి సేవకు పిలిచారు. విజయ భాస్కర్ బాబు 188
41. నన్ను వెదకి రక్షించి నాకు దొరికిన నిజ దేవుడు క్రీస్తు. పద్మ పాల్ రెడ్డి, 193
42. క్రీస్తే సజీవమైన దేవుడు రక్షకుడని తెలిసికొని వెంబడిస్తున్నాను.
హజినిస్, అమెరికా 197
43. అయోగ్యుడను క్రీస్తును అవమానించిన పాపిని క్షమించి సేవకునిగా మార్చారు
జాడి అభిలాష్, చీరాల 200
44. అగ్ని పరిచర్యల ఫలితం ఉజ్జీవంగా సేవలో ఫలించుట క్రీస్తు నాకు నేర్పారు
పాల్ శ్రీనివాస్, పాల్వంచ 204
45. అన్య జనాంగములో నుండి రక్షించి నన్ను క్రైస్తవ సంస్థకు అధినేతగా నిలిపి దైవ సేవ చేయించారు రెవ. వైయస్. జాన్ బాబు 210
46. నన్ను ప్రేమించి వెదకి రక్షించిన క్రీస్తు నా ప్రియ రక్షకుడు
కృపా రావు, పెద్దపల్లి 213

47. క్రీస్తు బిడ్డల సలహాను బట్టి రక్షణ పొంది క్రీస్తు సేవ భాగ్యం పొందాను.
-ప్రభుదాసు గారు 216
48. క్రీస్తు స్వస్థపరచు గొప్ప దేవుడు శాంతినిచ్చు ఆదరణ కర్త అని తెలిసికొన్నాను.
-మస్తాన్ భీ, ఆంధ్ర ప్రదేశ్ 219
49. జయించిన వారి అద్భుత సాక్షాలలో ఒక సాక్షిగా నన్ను నిలిపిన క్రీస్తును వెంబడిస్తున్నాను.
-కోటేశ్వర రావు 223
50. యేసయ్య ప్రేమ అద్భుతమైనది మరణం అంచున చేరిన నన్ను బ్రతికించింది.
-స్వర్ణకుమారీ హైదరాబాదు 228
51. క్రీస్తు ప్రేమ, కృప గల దేవుడు పాపినైన నన్ను కనికరించి రక్షించారు
-శ్యామల రత్న 235
52. క్రీస్తే సర్వాధికారి, మంచి మార్గంలో నన్ను నడిపించిన నా ప్రభువు 237
-వసంత నారాయణ స్వామి
53. క్రీస్తే నిజ రక్షకుడు, సర్వ శక్తిమంతుడు నన్ను మంచి సాక్షిగా మార్చాడు 240
-రాజ్ పాల్ కోసరాజు
54. ఉన్నత స్థలాలలో నివసించుచున్న సృష్టికర్త -మురళి కృష్ణ ప్రసాద్ 245
55. యేసే స్వస్థతనిచ్చి రక్షణనిచ్చి కాపాడే దేవుడని నమ్మాను. 249
-శ్రావణి
56. ఎటువంటి వ్యాధులనైనా స్వస్థపర్చు రక్షకుడు యేసేనని నమ్మాను 253
-శ్యామల
57. క్రీస్తే మన జీవితాలలో ప్రథమ స్థానము స్వీకరించినపుడు జీవితం సార్థకత 255
-ప్రభు వంశీ, అమెరికా
58. సహవాసమునకు పిలిచిన నా ప్రభువు నమ్మదగిన దేవుడు. 259
-సుభాషిని
59. క్రీస్తు సజీవుడు మాట్లాడే దేవుడు నన్ను దర్శించి నా జీవితం మార్చాడు. 264
-ఊబా బాలరాజు, కాపవరం
60. ఇంటింటికి సువార్త బోధించే సేవలో నా రక్షకుడు నన్ను దీవించాడు. 266
-పీటరు / శేషగిరి రావు

# సాక్ష్యాల పరిచయం

"ఇంత గొప్ప సాక్షి సమూహము మేఘమువలె మనలను ఆవరించియున్నందున మనముకూడ ప్రతిభారమును, సుళువుగా చిక్కులబెట్టు పాపమును విడిచిపెట్టి, విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడునైన యేసువైపు చూచుచు, మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము". హెబ్రీ 12:2

సాక్షుల జీవితాలను అనుభవాలలోని అద్భుత సంఘనలలో క్రీస్తును ప్రేమించుట, క్రీస్తు ప్రేమ కనబరచుట వారు ప్రకటించుట అనేకులకు గొప్ప స్ఫూర్తినిస్తూ దేవునిని మహిమపరచుట ఆశ్చర్యం కలిగిస్తుంది. మంచి వ్యక్తుల వివరాలు చదివితే మంచినిచేస్తాయి గనుక ప్రతి వ్యక్తి ప్రత్యక్షత క్షుణ్ణంగా గమనించి అనుకరిస్తూ మంచి విశ్వాసులము కాగలము. జాతులు వేరైనా వారిలో ప్రవహించే రక్తం ఒకటే రంగుగా ఉంటుంది. క్రీస్తు రక్తం ద్వారా మనమందరం ఒకే కుటుంబంగా ఉన్నాము.

1) సహోదరి జెమిమా మనోహర్‌గారు హెబ్రోను విశ్వాసీ బాల్యంలో తల్లిని కోల్పోయి తల్లి ఉగ్గుపాలతో పాటు నేర్పిన వాక్య బలంతో నాటి నేటి వరకు 83వ యేట బలమైన క్రీస్తు సాక్షిగా అమెరికాలో గొప్ప శక్తితో ప్రసంగాలు చేస్తూ సాక్ష్యం వివరిస్తూ ఆనందయాత్ర కొనసాగిస్తున్నారు. పెనుయేలు ప్రార్థన సహవాసానికి మూలస్తంభంగా నిలుస్తున్నారు. చేదు అనుభవాలు, భర్త మరణం కుమారుని మరణం క్యాన్సరు వ్యాధి క్రీస్తు ప్రేమ నుండి ఆమెను దూరపర్చలేకపోయాయి. నేటి తరానికి గొప్ప స్ఫూర్తినిచ్చు ఆదర్శ మహిళలు మొదటి సాక్షిగా నిలిపి దీవెన పొందుట భాగ్యంగా భావిస్తున్నాను.

2) యూట్యూబు ద్వారా పొందుపరచిన అద్భుత సాక్ష్యములు సాయి కుమార్ గారిదే గాని వారి ఆత్మ రక్షణ సేవా దృక్పథం, లోకంలో జీవిస్తూ విశ్వాసీగా

ఉండుట సాధ్యమేనని చాటి చెప్పగలదు. సిని రంగం నుండి క్రీస్తును ప్రకటించు సాహసం చేస్తున్నారు. గొప్ప విశ్వాసులగు లేమెన్స్ ఇవాంజిలికల్ ఫెలోషిప్‌లో ఆత్మీయంగా బలపడుచున్నానని వివరించారు. వినయం, భక్తి జీవితం యువతకు ఆదర్శనీయం.

3) పి.ఎ. స్వామి గారి జీవితంలో బాల్యంలో తండ్రిని కోల్పోయి చేదు జ్ఞాపకాలలో అన్య దేవతారాధనలో వ్యర్ధంగా కాలం గడిపిననూ క్రీస్తును వెదకి సుధాకర్‌గారి పరిచయంతో గొప్ప విశ్వాసిగా నిరాధరణ, లేమి శ్రమలలో క్రీస్తు కొరకు నిలబడిన సాక్ష్యము ప్రతి వ్యక్తిని ఉజ్జీవింపచేస్తుంది.

4) భీముడు అబ్రహాముగా మారుటకు క్రీస్తు అపార ప్రేమ కారణం. దొంగగా, హానికరునిగా జీవించిననూ "ఓ స్త్రీ నీ భర్తను రక్షించుకొందు వేమో" అనే మాట తన భార్య ద్వారా సార్ధకం అయింది. బాధ్యతలేని జీవితంలో క్రీస్తు తెచ్చిన మార్పుతో అచంచల విశ్వాసంతో కుటుంబానికి అండగా నిలిచి రక్షణానందంతో సాగిపోతున్నారు.

5) శ్యామసుందరు క్రీస్తు తెలియని కుటుంబంలో జన్మించారు. ఆర్థిక ఇబ్బందులు బాధించాయి. క్రీస్తు అనుచరులు ఆదరించగా ముందుగా తమ్ముడు రక్షింపబడ్డాడు. ఆ తరువాత తను రక్షణ పొంది బలపడ్డారు. క్రీస్తే సజీవుడని సాక్ష్యమిస్తూ జీవిస్తున్నారు.

6) బత్తుల వరలక్ష్మి బాల్యము వివాహ జీవితం కన్నీటి లోయమయంగా ఉండేది. తండ్రి ఆమె మరణం కోరుట వింతగా ఉండిననూ సహనంతో ఓర్చుకొని భరించింది. లేయాను, హాగరును దృష్టించిన దేవుడు పది కంటె ఎక్కువ సార్లు పరలోక దర్శనం ద్వారా ఆత్మీయతలో బలపర్చారు. తన సాక్ష్యం ద్వారా భర్త, కుమారుడు రక్షణ పొందుటకు కన్నీటితో ప్రార్థించేది. నేడు 300 మందికి ఆత్మీయ తల్లి కాగలిగిన ధీర వనిత. అడుగడుగున అద్భుతాలు చూచే ధన్యత ప్రభువిస్తున్నారు.

7) మహమ్మద్ ఆజాన్, సన్నీ ముస్లీముగా తమిళనాడులో జన్మించాడు. ఖురానునమ్మి నమాజును ఆశ్రయించాడు. నీ విచారాలు సంతోషంగా మారును అన్నమాట, దు:ఖంలో ఆత్మహత్య సమయంలో క్రీస్తు కనిపించగా దర్శనాలు,

సందేశాలు వెన్నంటి మంచి క్రైస్తవునిగా మార్చాయి. ఉజ్జీవం పొందుటకు పరిశుద్ధాత్మలో అద్భుతాలు చవి చూచుటకు క్రీస్తుచే నేరుగా సందేశాలు పొందు భాగ్యం ధన్యత స్వీకరించిన గొప్ప విశ్వాసీ జీవితం ప్రతి క్రైస్తవునికి గొప్ప మేలుకొలుపు కాగలదు.

8) మంగ్లేష్ ప్రసాదు : బెంగాల్ ప్రాంతానికి చెందినవాడైననూ అతి క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొని పూజలలో శక్తిని పొందలేక స్వకీయులంతా శ్రమల పాలు చేసి తల్లి గాయపడి మరణావస్థలో ఉండగా క్రైస్తవ భక్తుని ప్రార్థనల ద్వారా స్వస్థత పొందింది. అందరూ రక్షణానుభవం పొంది నేడు గొప్ప సాక్షులుగా జీవిస్తున్నారు.

9) ఫ్లోరా : బాల్యంలో ప్రవచనం ద్వారా నా పుట్టుక వాక్యం ప్రకారం జీవించుట క్రీస్తు ప్రేమను గ్రహించి సాక్షిగా ఉన్నది. సీయోను ప్రార్థనా సహవాసంలో ఆత్మీయంగా బలం పొందుట భాగ్యంగా భావిస్తుంది.

10) స్రవంతి : క్రీస్తును ఎరుగని అన్యుల కుటుంబంలో జన్మించింది. వివాహం ద్వారా విశ్వాసుల కుటుంబంలో ప్రవేశించి క్రీస్తును తెలిసికొని అద్భుతాలను చూచి గొప్ప సాక్షిగా మారింది. అత్యవసరాలలో ప్రార్థన శక్తి గలది.

11) సామ్యూల్ : సామాన్యుల కుటంబంలో జన్మించి గొప్ప ఆశయాలతో అమెరికా చేరాలని ఆశించి ప్రార్థించి అద్భుతాల ద్వారా వీసా పొంది స్థిరపడ్డాడు. అడుగడుగునా అసాధ్యమైన స్థితిని సుసాధ్యముగా చేయు దేవునిని సీయోను ప్రార్థనా సహవాసం ప్రార్థనల సహకారంతో జరిగిన అద్భుతాలు వివరించాడు.

12) షారోను : బాల్యంలో అతి బలహీనంగా పుట్టింది. దేవుని చిత్తం కనిపెట్టి వివాహం చేయక దుష్టశక్తులనెదుర్కొన్నది. ప్రార్థన ద్వారా జయం పొందింది. సీయోను ప్రార్థనా సహవాసం సఫలతనిచ్చిదని సాక్ష్యమిచ్చింది.

13) హవీలా : క్రైస్తవ కుటుంబంలో జన్మించిననూ నిర్లక్ష్య జీవితం గడిపింది. తల్లిదండ్రులు భారంతో చేసిన ప్రార్థనలు ఫలించాయి. ఫలితంగా ఆత్మ తాకిడి, దర్శనాల వెలుగులో ప్రత్యేకంగా సేవకై దేవుడు ఎన్నుకున్నాడని స్పష్టంగా చూపించారు. దేవుని శక్తి గొప్పదని ప్రతి వ్యక్తిని ఒప్పించడం శక్తి గల సాక్ష్యం ఆత్మీయ బలాన్నిస్తుంది.

14) ప్రిస్కిల్లా : మంచి తల్లిదండ్రుల పెంపకంలో పెరిగింది. యుక్తవయసులో తప్పిపోయిన కుమార్తెవలె ఇల్లు దాటి వెళ్ళి తిరిగా రాగా తల్లిదండ్రులు ప్రేమతో స్వీకరించారు. సమాజంలో అనేక అవమానాలు ఎదుర్కొన్నది. ప్రార్థనాత్మ గల ఆంటీ ఆదరణ, ప్రార్థన ద్వారా ఆమెను ధైర్య పరచి క్రొత్త సంబంధం క్రొత్త జీవితంలో క్రొత్త దీవెనలు పొందింది. నేటి యువతి యువకులకు ప్రార్థన ద్వారా సమస్తము సాధ్యమని నేర్పిస్తుంది.

15) జీవ : క్రీస్తును అంగీకరించి ఆయన చిత్తంలో భాగస్వామిని రక్షణ పొందిన వారిని పొందాలనే తపన లోకస్తుల సంబంధాన్ని ధైర్యంగా వదులుకున్న విశ్వాసం జీవా సాక్ష్యం ద్వారా తెలుస్తుంది.

16) ప్రసూన : గొప్ప విద్యావంతురాలై మంచి ఉద్యోగిగా ఉంటూ పి. హెచ్. డి పరీక్షలు వ్రాసిననూ నిర్లక్ష్యతతో 3సంవత్సరాల తరువాత ప్రార్థన ద్వారా పేపర్లు దొరకగా విజయం సాధించింది. ఉద్యోగంలో, ప్రార్థనలలో ప్రార్థన మంచి ఫలితాలను ఇస్తుందని సాక్ష్యం తెలియజేస్తుంది.

17) అమోసు : అన్యుల కుటుంబంలో జన్మించి వ్యాపారలో భయంకరమైన నష్టాలను ఎదుర్కొని కృంగిపోయారు. ఆత్మహత్య ప్రయత్నంలో ఒక పాస్టరుగారి ద్వారా వాక్యం విని 72 గంటలు యాకోబువలె ప్రార్థించి దేవుని వెలుగు చూచి విశ్వాసిగా మారారు. వేదాంత విద్యను స్వీకరించి వాక్య పరిచర్యలో నిమగ్నమయ్యారు.

18) రాజ్యలక్ష్మి : బాల్యంలో క్రీస్తును తెలుసుకున్నది. లోతైన అనుభవం లేక విగ్రహారాధన చేయవలసివచ్చిందని ఒప్పుకున్నది ఆత్మహత్య ప్రయత్నంలో ప్రభువు దర్శించి అభయమిచ్చారు. 91 కీర్తనలో రక్షణ అనుభవించి క్రీస్తు కొరకు మంచి సాక్షిగా నిలిచింది.

19) తిమోతి : సంపన్న కుటుంబంలో జన్మించారు. భార్య క్రీస్తును నమ్మిన విశ్వాసి అన్యుడిగానే ఉంటూ వ్యర్థ జీవితాన్ని గడిపేవారు. విలాస జీవితం అలవాటయింది. వ్యాధి వలన కృగింన వేళలో అద్భుతాల ద్వారా క్రీస్తును నమ్మారు. విశ్వాసిగా జీవిస్తున్నారు.

20) జాషువ : అగ్ర కులంలో యాజకులు పూజారి ధర్మం ఆచరించు

కుటుంబంలో అనేక శ్లోకాలు నేర్చుకొని దేవుని ప్రేమించు మంచి వ్యక్తిత్వం గలవారు స్వకీయుల మధ్య పెరిగారు. 18 సం॥ తరువాత నాలో ఉన్న ఖాళీ దేవుడు తీర్చాలని ఆశించి క్రీస్తును గురించి తెలుసుకొని రక్షించబడి హీబ్రూ భాషలు నేర్చుకొని వేదాంత విద్యను అభ్యసించి క్రీస్తును సేవిస్తున్నారు. సుధాకర్ గారి క్లుప్త సాక్ష్యం వారి ఆధ్యాత్మిక జ్ఞానం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఆధ్యాత్మిక విజ్ఞాన సమూపార్జన వీరి ప్రధాన లక్ష్యం.

21) వేణు జెకర్యా : అతి సామాన్య కుటుంబంలో జన్మించి వవ్యవసాయం చేయు తల్లిదండ్రులకు జన్మించాడు. నాన్న చిన్న ఉద్యోగం వల్ల గూడూరు చేరారు. దొంగతనంగా సినిమాలు చూస్తూ, డ్యాన్సులు నేర్చుకొని ట్యూషన్ల ద్వారా చదువుకున్నాడు. సినిమా రంగంలో ప్రవేశించి ధనికుడై వ్యసనాల వల్ల పాడైపోయాడు. వాక్యంలో నిన్ను వలె నీ పొరుగువానిని ప్రేమించాలన్న వాక్యం ద్వారా క్రీస్తును నమ్మి సాక్షిగా జీవిస్తున్నాడు.

22) జగన్ మోహన్ :కుటుంబంలో జన్మించి మంచి విద్య ఉద్యోగం సంపాదించి ఇంజనీరుగా స్థిరపడ్డారు. భార్య క్రీస్తు మాటలు నమ్మి విశ్వాసిగా తన సత్ప్రవర్తన ద్వారా క్రీస్తును నమ్మాడు. క్రీస్తు సేవలో ఆనందిస్తున్నారు.

23) క్రీస్తు రాజు (తిమోతి) విగ్రహారాధన కుటుంబంలో జన్మించి త్రాగుడుకు బానిసై జ్యోతిష్యము చెప్పుచూ జీవించేవాడు. ప్రమాదంలో కాలుకు గాయమయింది. యేసయ్యను ప్రార్థించి స్వస్థత పొందాడు. నూతన జీవితంలో బైబిలు బోధనలు నేర్చుకొని ప్రసంగీకుడయ్యాడు.

24) ఫిలిప్పు : విగ్రహారాధన పూజించే పెద్ద కుటుంబంలో పేద స్థితిలో జన్మించాడు. ఇంటి ప్రక్కవారి క్రైస్తవుల ప్రభావంతో క్రీస్తును నమ్మినందున వారి నాన్నకు ఆగ్రహం కలిగింది. తినుటకు శ్రమ పడేవాడు. వారి దయతో చదువు నేర్చుకొని మంచి సేవకుడయ్యాడు.

25) డాక్టరు. యు.డి పాల్ : క్రైస్తవ కుటుంబలో జన్మించాడు వేషాదారణ జీవితంలో గొప్ప విద్యావంతుడైననూ విగ్రహారాధనను ఆశ్రయించాడు. శోధనకు గురై పాపం చేశాడు. చివరకు మార్పు చెంది అవిరామంగా కృషి చేస్తూ దేవుని మహిమపర్చుచున్నాడు.

26) సూర్యా : సినిమా యాక్టరు మార్గం, సత్యం, జీవమైన క్రీస్తు అనుచరునిగా క్రీస్తుతో సమయం గడుపుటలో ఆనందిస్తూ గొప్ప ఆదర్శములను అనుసరించు చున్నాడు. ధన సంపాదన కన్నా బైబిలు జ్ఞాన సంపద విలువైనదని చాటి చెప్పుచూ గొప్ప సాక్షిగా అనేకులకు ఆదర్శంగా జీవిస్తున్నాడు.

27) రాజేష్ కన్నా : అన్యుడిగానే జన్మించాడు. రౌడిగా ఉంటూ భార్యను నిరాకరించాడు. రెండవ వివాహం చేసుకున్నాడు. క్రైస్తవుని సలమా ద్వారా క్రీస్తు అనుచరుడయ్యాడు. విశ్వాసిగా జీవిస్తున్నాడు.

28) డేవిడ్ ఎరిక్ సన్ : కడప ప్రాంతానికి చెందిన మంచి క్రైస్తవులు భార్య గొప్ప విశ్వాసి, అమెరికా ప్రవేశం దేవుని కృపగా భావించారు. భయంకర రోగంచే బాధపడుచుండగా స్వస్థత పొంది క్రీస్తుకు సాక్షిగా జీవిస్తున్నారు.

29) లాజరస్ నటరాజన్ : తండ్రి అయ్యప్ప భక్తి గలవాడు. పూజలలో పెరిగాడు. శ్లోకాలలో క్రీస్తు ఉనికిని గ్రహించి నిజ దేవుడని తెలుసుకొని నమ్మి ఆయనను వెంబడిస్తున్నాడు.

30) జాషువ దానియేలు : క్రైస్తవ కుటుంబంలో జన్మించిననూ తల్లిదండ్రులు విడిపోగా బాధ అనుభవించాడు. అమ్మమ్మ భక్తిని నేర్పింది. కట్టెలు కొట్టి అమ్మి జీవించాడు. డాన్సులపై మక్కువ విద్యావంతురాలిని ప్రేమించి వివాహం చేసుకున్నాడు. ఎన్నో అద్భుతాల ద్వారా 105 మందిని రక్షించే ఆత్మల జాలరిగా మారాడు.

31) సాధు బెన్ని : మైసూరు ప్రాంతంలో రాజుల వంశంలో జన్మించారు. పూజారుల పని చేస్తే వీధి ప్రసంగాల ద్వారా అమ్మ క్రీస్తును నమ్మింది. ఆపరేషను లేకుండా మగ బిడ్డకు జన్మనిస్తావని దూతగా వచ్చి తెలిపింది. క్రీస్తును నమ్ముకొని పరిచర్య చేస్తున్నాడు.

32) యం. సుధాకర్ : గతంలో గజ దొంగ మిషనరీలు క్రీస్తు అనుచరులుగా మారాలని విశ్వ ప్రయత్నాలు చేశారు. ఆయన తల్లిదండ్రులు భయంకరమైన దొంగలు దొంగతనం, త్రాగుడు నుండి భార్య ద్వారా రక్షణ పొందాడు. క్రీస్తు కొరకు బలమైన సాక్షిగా జీవిస్తున్నాడు

33) ఫాతిమా : నిజ దేవుని కనుగొనే ఆశ బాల్యం నుండి వెంటాడేది. ఖరాను

తెలుసు గాని వేరే మతం గురించి తెలియదు. తెలియని దేవుని ప్రార్థించగా దర్శనం ద్వారా కనిపించినందుకు క్రైస్తవుల సహవాసానికి వెళ్ళి మంచి విశ్వాసిగా మారింది.

34) లలిత : చేతబడి శక్తుల ప్రభావం వల్ల యవ్వనంలో వాంతుల వల్ల బాగా క్షీణించింది. ఇంటిలో సర్దుతున్న సమయంలో బైబిలు కనిపించింది అందులో స్వస్థతల గురించి తెలిసుకొని ప్రార్థించి స్వస్థత పొంది క్రీస్తు ప్రేమలో సాగిపోతుంది.

35) రమేష్ : బాల్యంలో చాలా పేదవాడుగా ఉండేవాడు 2వ తరగతి మాత్రమే చదివి ఆర్థిక స్థితి బాగులేక ఇల్లు వదలి వెళ్ళగా క్రైస్తవుల ఇంటికి చేరాడు. ఆశ్రయం పొంది చదువు నేర్చుకొని క్రీస్తును నమ్మి మంచి క్రైస్తవుడయ్యాడు. హేబేలు కుటుంబం పట్ల కృతజ్ఞత కలిగి సేవలో సాక్ష్యమిస్తున్నాడు.

36)కన్నయ్య : రాజమండ్రిలో హిందువుగా ఉన్న కుటుంబంలో జన్మించాడు. సంచుల వ్యాపారి చదువు లేదు. గుండెపోటు వల్ల క్షీణ దశకు చేరాడు. తల్లి క్రీస్తును నమ్ముకో హెచ్చరించేది. అమ్మ ప్రార్థనల వల్ల రక్షణపొంది సాక్షిగా ఉన్నాడు

37) శ్రీశైలం : అన్యుల కుటుంబంలో జన్మించి మేనత్త దగ్గర చదువుకున్నాడు. చెడు సహవాసాలకు గురై రేడికల్స్‌లో చేరి 23 మందిని ప్రభావితం చేశాడు. పోలీసులచే పట్టుబడగా అమ్మ ప్రార్థన ద్వారా, ఆఫీసరు పారిపో అని వదిలివేయగా క్రీస్తు దగ్గర పశ్చాత్తాపపడి రక్షణ పొంది ఆత్మల జాలరిగా మారాడు.

38) లెనిన్ : బాల్యం నుండి పేదరికంలో జీవించాడు. క్లీనరుగా ఉండేవాడు. దైవ భక్తిలో శబరి నడిచివెళ్ళాడు. కరపత్రం ద్వారా క్రీస్తును నమ్మి దైవ చిత్తం తెలిసికొని క్రీస్తును వెంబడిస్తూ దీవెనలు పొందాడు.

39) పాల్ పృథ్విరాజ్ : బాల్యం నుండి పేదవాడిగా పెరిగాడు. జొన్న రొట్టెలు తినేవాడు. స్నేహితులు త్రాగుడు నేర్పించారు. గొడవలు హత్య కేసులో ఇరికించారు. గోడపై సిలువ దర్శనం పొందగా యస్. ఐ. ద్వారా విడిపించబడి రక్షణ పొంది సేవలో ఉన్నాడు.

40) విజయ భాస్కర్ బాబు : క్రైస్తవ కుటుంబంలో జన్మించి నామకార్థ జీవితం జీవిస్తూ స్టేట్ బ్యాంకు ఆఫీసరుగా పని చేసేవాడు. వివాహం తరువాత ఇద్దరు ఆడపిల్లలు పుట్టారు. పెద్ద చదువు చదివారు. కిడ్నీ పాడయిన స్వర్ణను ప్రభువు దర్శించి స్వస్థతనిచ్చి గొప్ప సాక్షిగా నిలబెట్టుకున్నాడు.

41) పద్మ పాల్ రెడ్డి : హైందవ కుటుంబంలో జన్మించింది అక్కయ్యతో ప్రేమగా ఉంటూ క్రీస్తు ప్రేమ గురించి విన్నది. అక్క స్నేహితురాలు రూతు ద్వారా క్రీస్తును గురించి తెలుసుకున్నది. నమ్మి జీవితంలో ఎన్నో అద్భుతాలు పొందుకొని సాగిపోవుట దేవుని కృప.

42) హజానిస్, అమెరికా : ముస్లిం విశ్వాసంలో గడిపాడు. 13 మంది సంతానంలో 9వ వాడు. నాన్న రెండవ వివాహ చేసుకున్నాడు. బాధపడేవాడు ఒక స్త్రీ క్రీస్తు గురించి వివరించింది. చర్చికి వెళ్ళాడు. నాన్న ఇంటికి రానీయలేదు. క్రీస్తు కొరకు శ్రమలు అనుభవిస్తూ సాగిపోతున్న విశ్వాసి సాక్ష్యం.

43) జాడి అభిలాష్ : మంచి క్రైస్తవ కుటుంబంలో జన్మించాడు. 5 తరాలుగా క్రైస్తవులు. రెండవ రాకడ గురించి చెప్పేవారు. విశ్వాసం నుండి తొలగి పూజలు చేసేవాడు. ప్రమాదంలో కాళ్ళు పోయి 4 నెలలు మంచం పట్టాడు. దేవుని చేరి రోమా 8:28 ద్వారా రక్షణ పొందాడు. పాటలు వ్రాయు తలాంతును దేవుడు ఇచ్చాడు. గొప్ప సాక్షిగా ఆదర్శంగా జీవిస్తున్నాడు.

44) పాల్ శ్రీనివాస్ : 1993 అక్టోబరులో డి.జి.యస్ దినకరన్‌గారు ఉజ్జీవ సభలు జరుగుతుండగా నేను వెళ్ళి దీవెన పొందాలని ఆశించాడు. ఆయన సందేశంలో ప్రార్థనలో పరిశుద్ధాత్మ దేవుడు సేవ చేయుటకు దేవుడు ఎన్నుకున్నాడు.

45) వై.యస్.జాన్ బాబు : హిందూ దేవాలయంలో పూజలో ఉండగా చలిగా ఉన్న వేళలో స్పష్టమైన స్వరంతో సూటిగా మాట్లాడారు. “నేను సజీవుడనైన నిజమైన దేవుడను నీవు నమ్మితే నా సేవకు నిన్ను వాడుకోగలను నిన్ను స్వస్థపరచువాడను రక్షించువాను నేనే” అని మాట్లాడాడు.

46) కృపారావు : ఖమ్మం జిల్లాలో బోనకలులో హిందువుగా పుట్టి అద్దెకు ఉండేవారు క్రైస్తవులు క్రీస్తును పరిచయం చేశారు. డ్రైవరుగా ఉండి వ్యసనాలకు

లోనయ్యాడు, భార్య బిడ్డలను నిర్లక్ష్యం చేశాడు. దర్శనంలో క్రీస్తు మాట్లాడి సరైన మార్గం చూపగా నేడు క్రీస్తులో ఆనందిస్తున్నారు.

47) ప్రభుదాసుగారు : వాక్యం ద్వారా ప్రభువు మాట్లాడారు. క్రీస్తును ప్రేమించే విశ్వాసితో వివాహం జరిగింది. రక్షణ తరువాత బాప్తిస్మం తీసుకున్న క్రీస్తు సేవ చేయాలని ప్రభువు తెలిపాడు. ఎందరో దేవునిని తెలిసికొనని వారికి క్రీస్తును పరిచయం చేయాలనే పనిలో ఉన్నాడు.

48) మస్తాన్‌బి : ధనవంతుల ఇంటిలో గారాబంగా పెంచిన తల్లిదండ్రులు క్రీస్తును నమ్మిన తరువాత విరోధులయ్యారు. చేతబడి ప్రభావం వల్ల నీరసించగా క్రీస్తు దర్శించి రక్షించారు.

49) కోటేశ్వరరావు : మోక్ష సాధనకొరకు ఆసక్తి ఉన్న హిందువుగానే బాల్యం గడిపాడు. క్రైస్తవ సంస్థలో విద్యనభ్యసించాడు. వివాహం తరువాత బిడ్డలు కలిగారు. బలహీనంగా ఉన్న పాపకు క్రీస్తు స్వస్థత ఇచ్చాడు. అందరు క్రీస్తును నమ్మి సేవిస్తున్నారు.

50) హేమలత : విజయ భాస్కర్ గారి సతీమణి కిడ్నీలు పాడై బాధపడుతుండగా క్రీస్తు దర్శనం ద్వార కిడ్నీ దానం చేశారు. స్వస్థత దేవుడు ఇచ్చాడు. గొప్ప సాక్ష్యానుభవాలు గలవు.

51) శ్యామలరత్న : క్రీస్తు తెలియని హిందువుగా ఉండి ఉద్యోగిగా ఉంటున్నపుడు క్రైస్తవ వ్యక్తితో వివాహం జరిగింది. అత్తగారి స్నేహితుల ద్వారా క్రీస్తును నమ్ముకుని వెంబడిస్తున్నారు.

52) వసంత నారాయణ : పియానో టీచరు క్రీస్తును గురించి బోధించగా రక్షణ పొంది క్రీస్తు ప్రేమ కనుగొన్నాడు.

# 1. క్రీస్తే నా జీవనాధారము నా జీవమని నా నమ్మకము

**సహోదరి. జెమిమా మనోహర్**

**"నశించిపోవు సువర్ణము అగ్ని పరీక్ష వలన శుద్ధపరచబడుచున్నది కద, దానికంటే అమూల్యమైన మీ విశ్వాసము ఈ శోధనల చేత పరీక్షకు నిలిచినదై యేసు క్రీస్తు ప్రత్యక్షమైనపుడు మీకు మెప్పును, మహిమయు, ఘనతయు కలుగుటకు కారణమగును".** 1పేతురు 1:6, 7



ప్రభువు నామంలో మీకు శుభములు. ప్రప్రథమముగా నేను సదా ప్రేమించే నా ప్రభువు దివ్య చరణాలకు నమస్కరించి సదా స్తుతించి ఆరాధిస్తూ నా సాక్ష్యాన్ని బాల్యం నుండి నేటి వరకు నేటి వరకు 8 దశాబ్ధాలు పైన 82 సంవత్సరాలుగా నన్ను సజీవంగా నిలిపిన నా క్రీస్తు పేర మీకు విన్నవిస్తున్నాను. బాల్యంలో మేమంతా మా తల్లిదండ్రులతో హైదరాబాదులోని లాలగూడలో గడిపాము. మా నాన్న గారు రైల్వే ఆస్పత్రిలో ఫార్మసిస్టుగా ఉద్యోగము చేసేవారు. నా తల్లికి 14వ యేట వివాహం జరిగింది. 15వ యేట నేను జన్మించాను. నా తరువాత 5 సం॥కు చెల్లి పుట్టింది. ఆ తరువాత స్వల్ప కాలము అనగా 6 నెలలు జీవించి అనారోగ్య కారణంగా మమ్ములను వదలి ప్రభువును చేరింది. మా తండ్రి వయస్సు 26 సంవత్సరములు మాత్రమే గనుక మమ్ములను పోషించు భారము పైన బడింది. మా అమ్మగారి తండ్రియైన తాత గారు కూడ రైల్వేలో ఉద్యోగిగా ఉండేవారు.

మా నాన్నగారి పరిస్థితి చూచి "నా కుమార్తె చనిపోయినను ఇద్దరు బిడ్డలను మనకిచ్చింది వారిని నేను సంరక్షిస్తాను మీరు చిన్న వయసులో ఉన్నారు మరలా వివాహం చేసుకోండి అని మా నాన్నతో చెపారు" మా నాన్నగారు దానికి అంగీకరించి తిరిగి వివాహం చేసుకున్నారు. మా తాతగారి దగ్గర మేము ఉండుట మా నాన్నమ్మకు ఇష్టం లేనందున మా పెద్దనాన్నకు

నలుగురు పిల్లలు ఉన్న సరే మా ఇద్దరి పాలన ఆయనకు అప్పగించింది. పసితనంలో తల్లి ప్రేమ నోచుకోలేని నాకు నా తల్లి అక్షర భ్యాసం ఆరంభించక ముందే బాల్య దినములలోనే సృష్టికర్తను స్మరణకు తెచ్చుకోవాలని నాకు అనేక వాక్యాలు నేర్పింది. నా నోటికి కంఠతగా నేర్చుకొనుటకు బైబిలులో మత్తయి 5:1-14 కొండ మీద ప్రసంగం కీర్తనలు 1 మరియు 23, 20, 29, 100, 121, 123 అధ్యాయాలతో పాటు పరలోక ప్రార్థన, పది ఆజ్ఞలు వల్లించుటలో నా తల్లి శ్రద్ధ వహించేది. ఆ వాక్య శక్తి వల్లనే నాటి నుండి నేటి వరకు నా భక్తి విశ్వాసాలను నిలుపుకొను ధన్యత ఇచ్చాయి. ఒంటరిగా దిగులుగా ఉన్న సమయాల్లో నాకిచ్చిన స్ఫూర్తికి ప్రతి తల్లి తమ బిడ్డలు 5 సం॥లోపు వాక్యాలు కంఠతగా నేర్చుకొనే నేర్పు పొందినచో వారి భావి జీవితానికి గొప్ప పునాదిగా నిలిచి బండ మీద కట్టిన గృహాలవలె నిలిచి ఉండు ధన్యత పొందగలరు. బాల్యంలోనే జ్ఞాపక శక్తి అధికంగా ఉంటుంది. అదే మనం వారికిచ్చే గొప్ప నిధి, అని నా అనుభవం నేర్పింది. నేను పెదనాన్నగారి ఇంట్లో పెరుగుచూ ఒకటవ తరగతి స్టేన్లీ స్కూలులో చేర్పించారు. మా చెల్లి చిన్నదైనందున మా అమ్మమ్మను పెంచమని చెప్పారు. నాన్నమ్మ చనిపోయిన వెంటనే నేను కూడ నేను కూడ అమ్మమ్మను చేరాను.

తల్లి లేని మా ఇద్దరిని తాతయ్య, అమ్మమ్మ చాలా దయతో ఆప్యాయంగా ప్రేమించేవారు. మా నాన్న రెండవ వివాహం తరువాత మహబుబ్ నగర్‌లో స్థిరపడ్డారు. సంతోషంగా స్వకీయులతో ఉన్న రోజులలో మా నాన్న తన భార్యకు పనులు చేయుటకు ఉండాలని నన్ను మాత్రమే వారి ఇంటికి తీసుకొని వెళ్ళాడు. నాకు తాతయ్య ఇల్లు వదలి వెళ్ళుటకు ఇష్టం లేదు. మారు తల్లికి పనులలో సహాకరించే దానిని ఆమె గర్భవతిగా ఉండగా చాలా పనుల భారము నాపై పడింది. ఇల్లు శుభ్రపరచుట, అంట్లు తోముట, నా చదువు బాధ్యలతో తీవ్రంగా అలిసిపోయేదాన్ని మహబుబ్ నగర్ మిషన్ స్కూల్‌లో 3వ తరగతిలో చేరాను.

**2. కఠిన పరీక్షల ఎదుర్కొన్న కాలము :**

నా తండ్రి రెండవ భార్య దగ్గర కష్టపడి పని చేసిననూ మెప్పులేక తీవ్రంగా

బాధించి నా పనులు నచ్చలేదని చాడీలు చెప్పి తిరిగి అమ్మమ్మ దగ్గరకు పంపారు. యోసేపు జీవితంలో ఆయన చూపిన ఓర్పు ఒంటరితనంలో దేవుని ప్రేమించిన రీతిగా నాకు ప్రభువు గొప్ప ఆదరణ ఇచ్చి ధైర్యపర్చేవారు నా తల్లి నేర్పిన వాక్యాలన్నీ నాకు బహు ఆదరణ ఇచ్చాయి.

నేను ఎన్నడూ దూర ప్రయాణాలు ఒంటరిగా చేయలేదు గానీ మా నాన్న నన్ను కొట్టి బాధించి ఒంటరిగా తాత గారింటికి పొమ్మని రైల్వే టికెటు కొని తన భారం తగ్గించుకున్నారు. ఏకాకిగా రైలు కిటికి దగ్గరకు చేరి ప్రతి స్టేషన్‌లో ఊరి పేరు చదువుచూ భయంతో ప్రయాణం కొనసాగించాను.

దారంతా కీర్తనలు 23, 91 వల్లె వేస్తూ భయం పోగొట్టుకున్నాను. తాత అమ్మమ్మల ప్రేమను పొందాలని ఆశతో నిరీక్షణతో చివరకు సికింద్రాబాద్ చేరాను. నా ప్రార్థన ఏదనగా నీవే నాకు దిక్కు నన్ను తాతయ్యగారింటికి క్షేమంగా చేర్చండి.

"నేనెల్లప్పుడు యెహోవాను సన్నుతించెదను నిత్యము ఆయన కీర్తి నా నోట నుండును" కీర్తనలు 34:1

కీర్తనలు 21, 91లో చెపిన రీతిగా వాగ్ధానాలను నెరవేర్చు దేవుడు దూతలకు ఆజ్ఞాపించి నన్ను సంరక్షించు రీతిగా నేను దారి తెలియక అటు ఇటు కలవరంగా ఉన్నప్పుడు స్టేషను మాస్టరు నన్ను సమీపించి పాప ఎక్కడకు వెళ్ళాలి అని ప్రశ్నించగా నా టికెటు చూపించి మా తాతగారి పేరు అడ్రసు చెప్పాను మీ తాతగారు ఉండే రైల్వే క్వార్టర్స్ అడ్రస్ నాకు తెలుసు అమ్మా అని నన్ను ఆదరించి తాత గారి ఇంటికి చేర్చారు. దిక్కు తెలియని స్థితిలో చిన్న పిల్లగా ఉన్న నన్ను ఆలింగనం చేసుకొని తాత గారు కన్నీరు కార్చారు బాధ పడ్డారు. నన్ను క్షేమంగా చేర్చిన టికెట్ ఇన్స్పెక్టరు గారికి కృతజ్ఞత చెల్లించారు.

**3. విద్యాభ్యాసం ప్రగతి :**

నేను తాత గారి ఇంట్లో లాలగూడ రైల్వే స్టేషన్ స్కూల్‌లలో 4వ తరగతిలో చేరాను. ఆ రోజుల్లో పాకిస్తాన్ ఇండియా విడిపోయే గొడవలు తీవ్రంగా ఉండేవి. నిజాం అధికారము ఎక్కువగా ఉండేది. హైదారాబాద్‌లో

ఉన్న ముస్లింలను పాకిస్తాన్ వెళ్ళాలని నిర్బంధం చేశారు. ప్రజల అసహనంతో చాలా గొడవలు ఆరంభమయ్యాయి. యుద్ధంలో చాలా మంది మరణించారు. క్రైస్తవుడు తమ ఇంటి ముందు సిలువ గుర్తును ఉంచారు. క్రైస్తవుల జోలికి ఎవరు వచ్చేవారు కాదు. కొందరు బాధితులు క్రైస్తవుల గృహాలను ఆశ్రయించే వారు. స్థానిక స్కూళ్ళను మూసి వేశారు. విద్యాలయాలలో 2 సంవత్సరాలుగా విద్య చెప్పు పరిస్థితి లేకుండా పోయింది. 1950వ సం॥ నాటి గొడవలన్నీ సద్దుమణిగాయి. విద్యాలయాలన్నీ తెరువబడ్డాయి. సెయింట్ ఫ్రేనిస్ కాన్వెంటులో హైస్కూల్‌లో చేరాను.

ఆధ్యాత్మిక అనుబంధాలు : నేను చదివే స్కూలులో క్వార్టర్లీ పరీక్షల తరువాత సెప్టెంబరు నెలలో 15 రోజుల సెలవు కాలంలో దైవజనులు భక్తసింగుగారు 30 మంది అనుచరులైన విశ్వాసులతో సువార్త సభలు నిర్వహించారు. సికింద్రాబాద్ క్లాక్ టవర్ దగ్గర సెయింట్ మేరీ బాపిస్ట్ చర్చి దగ్గర కూటములు జరిగాయి. వీరందరికీ వసతి భోజనం అందించే బాధ్యతలన్నీ లాలాగూడ చర్చి వారికి తప్పలేదు. మా తాతగారు ఆ చర్చి సభ్యుడైనందున నేను కూడ వారితో కాలము గడిపాను. ఉదయాన్నే అల్పాహారం తరువాత ఇద్దరు ఇద్దరు కలిసి సువార్తకు ఇంటింటికి వెళ్లేవారము. నాకు తోడుగా వనిత అనే గొప్ప విశ్వాసి మంచి సువార్తను అందించు సామర్థ్యము గలది. ఇంటింటికి వెళ్ళి తలుపు తట్టి దేవుని విషయాలను తెలిపి రాత్రి మీటింగు కొరకు ఆహ్వానించే వారము. కొందరు ఆప్యాయంగా ఆహ్వానించి వాక్యం శ్రద్ధగా వినేవారు. నేను కూడ ఆమె చెప్పిన వాక్యమును శ్రద్ధతో విన్నాను. యోహాను 3:10లో నికోదేము క్రీస్తుతో సంభాషించిన వాక్యం నన్ను ఆకర్శించింది. స్పష్టంగా క్రీస్తు బోధతో నీటిలో బాప్తిస్మం పొంది ఆత్మతో జన్మించాలి లేనిచో పరలోక రాజ్యం చేరలేము పాపినని ఒప్పుకొని రక్షకునిగా స్వీకరించాలి.

"పాపమునకు జీతము మరణము" రోమా 6:23

క్రీస్తే మన పాపాలకు ప్రాయశ్చిత్తముగా మనకు బదులుగా మరణించుటకు ఈ లోకానికి వచ్చారు. సిలువపై మరణించి విజేతగా తిరిగి లేచి సజీవంగా ఉన్నారు. నాలో పరలోకం చేరతానా లేదా అనే కలవరం మొదలైంది. గతంలో

నా కుటుంబమంతా పరలోకం చేరతామనే ఆశతో ఉండేది. క్రీస్తే లోకపాపాలు మోయు దేవుని గొఱ్ఱెపిల్ల గనుక గతంలో భవిషత్తులో వాస్తవంలో ఎవరు నమ్మితే వారికి రక్షణ నిత్యజీవమిస్తారని నమ్మాను అదే రాత్రి మీటింగు సమయంలో భక్తసింగు గారు వాక్యంలో "ఇంత గొప్ప రక్షణను ఎలాగు తప్పించుందము" హెబ్రీ 2:3 వాక్యాధారంగా బోధను విన్న వెంటనే పశ్చాత్తాపపడి క్రీస్తును రక్షకునిగా అంగీకరించాను. అది 1950 సెప్టెంబరు 6వ తేది ఆ క్షణాన చెప్పనాశక్యమైన ఆనందంతో తేలియాడాను. రక్షణ స్థిరత తరువాత బాప్తీస్మం అనుభవం సెప్టెంబరు 17 వ తేదిన భక్తసింగు గారి ద్వారా స్వీకరించాను. ఆ క్షణం నుండి నా రక్షణానుభవ సాక్ష్యాన్ని నా తోటి విధ్యార్థులతో పంచుకొనుట ఆరంభించాను. క్రీస్తు ఎవరు? రక్షణ ఎలా పొందాలి? ఈ వివరాలు చెప్పగా కొందరు రక్షణ పొందారు. మధ్యాహ్న సమయంలో భోజనం చేసిన తరువాత విరామ సమయంలో ప్రార్థించుకొనే వారము. మా ప్రార్థనలు సాక్ష్యాలు గమనించిన ప్రిన్సిపాల్‌గారు నన్ను పిలిచి మందలించారు. జెమిమా "నీవు ప్రథమ శ్రేణీలో రాణించే విధ్యార్థివి, అందుకని క్షమించి వదిలివేస్తున్నాను. లేనియెడల నిన్ను స్కూలు నుండి బహిష్కరించవలసి వచ్చేది" అని అన్నారు.

నేను మంచి మార్కులతో హైస్కూల్ విద్యాభ్యాసం ముగించినందున డాక్టరు కోర్సులో చేరాలని ఆశ  ఉండేది. మా తాతగారు "అమ్మా, నా ఆర్థిక పరిస్థితుల వలన నిన్ను డాక్టరు కోర్సు చదివించలేను గనుక ఉన్న పరిస్థితులలో సంతృప్తి కలిగి ఉండాలి. టీచరు ట్రైనింగులో చేరుస్తాను" అన్నారు. తాతగారి మాట గౌరవించి టీచరు ట్రైనింగులో చేరాను. నా జ్ఞాన పిపాస అధికమైనందున ఇంగ్లీష్ లిటరేచర్‌తో డిగ్రీ వరకు చదివి చిన్న ప్రైవేట్ స్కూల్‌లో టీచరుగా చేరాను. అది పర్మనెంటు ఉద్యోగం కాదు గానీ ఖాళీగా ఉన్న టీచర్ల పోస్టులో చేరి సెంట్రల్ రైల్వే కమీషన్ ద్వారా ప్రయత్నించి పర్మనెంటు ఉద్యోగినయ్యాను. ఈ పరిస్థితులలో దేవుని వాక్య ధ్యానాన్ని మరువలేదు. అతి భక్తితో దేవుని ఆరాధించేదాన్ని దిక్కులేని స్థితిలో యోసేపు పట్ల దేవుని దయ కటాక్షముంచిన ప్రభువు నా పట్ల చూపిన కృపను బట్టి మహారాష్ట్రలో జాల్నా అనే ప్రాంతంలో

ఉద్యోగం పొందాను.

నన్ను ప్రేమతో కనిపెట్టి చూస్తున్న తాతగారు వృద్ధుడైనందున నాకు చెల్లికి వివాహం చేయాలనుకున్నారు. మా తాత రిటైర్డ్ అయ్యే నాటికి మా ఇద్దరికీ మంచి కుటుంబీకులతో వివాహములు జరిగాయి. నాకు బదిలీ కావాలనీ భారంతో ప్రార్థన చేశాను. ఆ రోజుల్లో ఇన్ఫ్యూయెంజ జ్వరాలు అధికమై స్కూల్స్ మూసివేశారు. ఆ తరువాత నా ప్రార్థన ఆలకించిన ప్రభువు నన్ను కాజీపేటకు బదిలీ చేయించారు. నా భర్త మనోహర్‌గారు మ్యూజిక్‌లో నేర్పరీగా ఉంటూ ఆరాధనలలో వాయిద్యాలు వాయించేవారు.

**4. వివాహం తరువాత సంతానం :**

నా వివాహ జీవితంలో 5 సం॥ గడచిననూ సంతానము లేనందున నన్ను గొడ్రాలు అని అవమానించేవారు. నేను కన్నీటితో ప్రార్థన చేశాను. ప్రభువా ప్రతి అవసరానికి నేను నీపై ఆధారపడి జీవిస్తున్నాను. నిన్ను ఆశ్రయించి జవాబు పొందుకుంటున్నాను. ఈ నిందను తొలగించి నాకు బిడ్డను ప్రసాదించి తల్లిగా దీవించండి అని ప్రార్థన చేశాను. నా జీవితంలో ప్రభువు అద్భుత రీతిగా ఏ డాక్టరును సంప్రదించకుండానే అదే మాసంలో గర్భం ధరించాను. హల్లెలూయా దేవునికే సదా మహిమ కలుగును గాక ఆమెన్! చక్కని బొమ్మలాంటి బిడ్డను దేవుడు దయచేశాడు. ఆ పాపకు డాలీ అని పేరు పెట్టాము. తరువాత నేను నా అనుభవ సాక్ష్యాన్ని భర్తకు తెలిపి ఆయన రక్షణకై ప్రార్థించేదాన్ని మరొక 5 సం॥ వరకు బిడ్డను పొందనప్పటికీ చింతించలేదు. తరచుగా సంపూర్ణ రాత్రి ప్రార్థనలు, ఉపవాస ప్రార్థనలు ఇంకా సంఘ కార్యక్రమాలలో ఎడతెగక సేవిస్తూ ఉండే రోజులలో ఒక ఆంటీ నన్ను సంపూర్ణ రాత్రి ప్రార్థనకు ఆహ్వానించింది. మరి కొందరు విశ్వాసులు వస్తారని తెలిపింది. నా బిడ్డను నా భర్త సంరక్షణలో ఉంచి వాక్యం ప్రార్థన సహవాసంలో ఉన్న ఆసక్తిని బట్టి ఆరాధనలో పాల్గొన్నాను. ఆరాధన, వాక్య బోధన తరువాత ప్రార్థనా సమయంలో ఒక ఆంటికీ పరిశుద్ధాత్మ తాకినందున అన్య భాషలతో ప్రవచనాత్మకంగా మాట్లాడడం జరిగింది అదేమనగా "ఒక సంవత్సరంలో

జమాయమ్మకు కుమారుడు కలుగును" అంతే కాదు ఆ బిడ్డను దేవుని సేవకు సమర్పించాలి అని తెలిపారు. సంసోను తల్లిదండ్రులకు కూడా ఈ సందేశం అందింది కదా నేను నమ్మాను. నమ్మకమైన దైవ సేవకునిగా చేయాలని దేవుని ప్రార్థించి నిబంధన చేసుకున్నాను. ఒక నెలలో గర్భవతినయ్యాను ఆ సమయంలో వాంతులు, నీరసం నను బాధించగా ఆసుపత్రిపాలయ్యాను. 2 నెలలపాటు గ్లూకోజ్‌తోనే బ్రతికాను. పడకలో ఉన్నప్పుడు భక్తుల జీవిత గాధలను చదివేదాన్ని ముఖ్యంగా ఆస్వాల్డ్. జె స్మిత్ గారి జీవితం ఆసక్తిగా అనిపించింది. విదేశాలలో సువార్త బోదించిన మొదటి మిషనరీ ఆయనేనని తెలిపారు. నేను నా భర్తతో నేను బ్రతికినా మరణించినా నా బిడ్డకు దానియేలు ఆస్వాల్డ్ అని పేరు పెట్టాలి. దేవుని సేవకు అంకితం చేయాలి. నాకు మగ బిడ్డ పుడతాడని ప్రభువే వాగ్ధానమిచ్చాడు. ఇతర దేశాలలో మిషనరీ వలె దైవ సేవ చేయాలి అని నా కోరికను తెలిపాను.

నా భర్తకు మారుమనసు స్థిరత లేనందున నా మాటలు హాస్యాస్పదంగా తీసుకొనేవారు. వాయిద్యాలు వాయిస్తూ నామకార్థ క్రైస్తవునిగా జీవించేవారు. నేను నా భర్త రక్షణ కొరకు ఓ స్త్రీ నీ భర్తను రక్షించుకొందువేమో అనే వాగ్ధానం చేపట్టి ప్రార్ధనచేసేదాన్ని. ఆ తరువాత 4 సం॥లకు మరొక కుమారుడు జన్మించాడు. అతని పేరు జూడ్ సామ్యూల్ దేవుని స్తుతించువాడని అర్థము. నా భర్త నా మాటలకు ఎగతాళిగా సరే మొదటి బిడ్డను ప్రార్థన ద్వారా పొందావు దేవుని సేవకు సమర్పిస్తాను అన్నావు. ఈ మూడవ బిడ్డ అదనపు బిడ్డా? అలాగే పిలువనా అన్నాడు.

**నా భర్త మనోహర్‌గారి రక్షణ :**

నా భర్త రక్షణ కార్యం కొరకు చాలా ప్రార్థించేదాన్ని మార్పు చూడలేకపోయాను ఒకసారి ప్రార్థనా కూటానికి ఆహ్వానించాను ఆ రోజు ఆరాధనలలో పాడిన పాటలు ఆయనను చాలా ఆకర్షించాయి. దేవుని సముఖములోనున్న కవెలలో నీ పేరున్నదా? అనే అంశంపై దైవజనులు వాక్యం బోధించారు తిరిగి వచ్చునపుడు నా భర్తను ప్రశ్నించాను రక్షణ పొందుటకు ఆలస్యం చేస్తారు

ఎందుకండి అని మాట్లాడాను. నేను కూడ ఆ పాట పాడి వినిపించాను పాట ద్వారా పశ్చాత్తాప ప్రార్థన చేసుకొనుట గమనించాను. అదే క్షణంలో రక్షణానుభవాన్ని పొందారు. ఆయన హాస్యాస్పదంగా చూడు జమాయమ్మ నేను రాకెట్ లాగా పరలోకం చేరగలను నీవు ఒంటె ఎద్దుబండి మీద రాగలవులే అన్నాడు. నా రెండవ కుమారుని ఎప్పుడు ఎక్స్ట్రా బాయ్ అనే వారు. ప్రభువు దీవెన ద్వారా సికింద్రాబాద్ నుండి డోర్నకల్ స్కూలుకు ప్రమోషన్ వచ్చి బదిలీ చేశారు. నాకు ముగ్గురు చిన్న పిల్లలతో బదిలీ చాలా కష్టంగా తోచింది. నాకు చాలా పెద్ద రైల్వేక్వార్టర్స్ ఇచ్చారు. ఆసుపత్రి కూడ సమీపంగా ఉండేది. ప్రశాంతంగా సెటిల్ అయ్యాననే సంతోషంలో డోర్నకల్ ఉజ్జీవ సభలు నిర్వహించారు. మంచి అంశంపై ప్రసంగాలు జరిగాయి. అల్ప విశ్వాసం, గొప్ప విశ్వాసం గూర్చి సవివరంగా తెలిపారు. మరొక ఆరాధన కొరకు సిద్ధపడుచుండగా గొప్ప చేదు అనుభవాన్ని ఎదుర్కొన్నాను.

**5. నా భర్త అకస్మిక మరణము :**

నా భర్తతో కలిసి మీటింగుకు బయలు దేరు సమయంలో గుండె పోటు తీవ్రమయి బాధపడసాగారు. వెంటనే డాక్టరును పిలిపించాము. నా భర్త నన్ను పిలిచి తన కోసం ప్రార్థించమని అడిగారు. దు:ఖ భారంతో కన్నీటితో ప్రార్థన చేశాను. నా ప్రార్థనను అనుకరిస్తూ ఆయన కూడ ప్రార్థన చేశారు. కొన్ని గజాల దూరంలో ఉన్న ఆసుపత్రిలో చేర్పించాము. డాక్టరు గారు గుండె పోటు తీవ్రంగా వచ్చిందని చెప్పి సెలైన్ పెట్టారు. కాస్త నెమ్మదితో ఉన్న నా భర్త జమీమా నా గురించి చింతించవద్దు బిడ్డలను జాగ్రత్తగా చూచుకో నేనేప్పుడు మరణించిననూ నేరుగా పరలోకం చేరగలనన్న విశ్వాసం నాకు ఉంది అన్నారు. నా భర్తకు చాలా ధైర్యం చెప్పుచుండగానే మరొకసారి గుండెపోటు తీవ్రంగా వచ్చినందున వాంతి చేసుకొని కుప్ప కూలిపోగా ఆయన ప్రాణం దేవుని చెంతకు చేరింది. ఆఖరి శ్వాస ముందుగా మంచి మాటలు చెప్పి పరలోకం చేరగలనన్న నిశ్చయతతో ఉన్నందుకు నాకు ఎంతో నెమ్మది కలిగింది. కన్నీరు బాధలు లేని శృంగార నగరంలో చేరి దేవుని స్తుతించు భాగ్యం పొందారు.

అకస్మాత్తుగా జరిగిన సంఘటనతో అవాక్కయ్యాను. చిన్న వయసులో చిన్న పిల్లల తల్లిగా ఒంటరినయ్యాను. ఆ రాత్రి నా భర్త మృత దేహాన్ని తీసుకుని సికింద్రబాద్‌కు చేరాను. స్థానిక విశ్వాసులంతా చాలా సహాయం చేశారు. కేవలం 35 సం॥ వయసులో నా భర్త కేవలం 20 నిమిషాల వ్యవధిలో మరణం పొందుట నా జీవితంలో తీరని లోటుతో ఏకాంతంగా నేను నమ్మిన ప్రభువు తోడు ఆశ్రయించి నా సుదీర్ఘ జీవితాన్ని ఓర్పుతో కొనసాగించాను. సరిగ్గా నా భర్త మరణానికి ముందుగా గొప్ప విశ్వాసం అల్ప విశ్వాసం గురించి విన్నందుకు ధ్యానించసాగాను. ప్రభువు మెల్లని హెచ్చరికను వినయంగా స్వీకరించాను. వాక్యం ద్వారా సూటిగా స్పష్టంగా నాతో మాట్లాడేవారు. అమ్మా, నీవు స్థిర విశ్వాసం కలిగి నా కొరకు మంచి సాక్షిగా జీవించు ఈ క్లిష్ట సమయంలో నా కృప నీకు చాలును అన్నారు

మరోవైపు నాలో నిరుత్సాహము, నిరాశ, దు:ఖము ఆవరించాయి. ఏలీయా వలె తీవ్రంగా కృంగిన వేళలో మా అమ్మ మరణించినపుడు చిన్న వయసులో తీవ్రంగా దు:ఖించిన వేళ, మారు తల్లి చేయించిన చాకిరి, ఒంటరిగా ప్రయాణం చేసిన రోజులు గుర్తుకు వచ్చాయి. అమ్మ నేర్పిన వాక్య భాగాల ధ్యానము వింతైన ధైర్యము ఇచ్చిన రీతిగా మరలా జ్ఞాపకం చేసుకున్నాను. శోక సముద్రంలో మునిగిన నాకు క్రీస్తు ప్రేమ నుండి ఎవరు ఎడబాపలేరు అనేది రూఢిగా నమ్ముకున్నాను. ఆయన ప్రేమ కృపల నుండి నేనెన్నడు తొలగనని నిర్ణయించుకున్నాను. సహిచలేనని భయపడిన క్షణాలలో బాప్తీస్మ సమయంలో ప్రభువు నాకు ఇచ్చిన వాగ్ధానాన్ని నాకు క్రొత్త కోణంలో అవగాహణ కల్పించారు. జీవ మార్గమును తెలియజేసెదవు, నీ సన్నిధిని సంపూర్ణ ఆనందం కలదు కీర్తన 16:11

నీ కుడిచేతిలో నిత్యము సుఖము కలదు. ఆయన సన్నిధి వెదకుచూ, జీవమార్గము తెలుపు సజీవుడు నేనే మార్గము సత్యం జీవము వాగ్ధానాన్ని హత్తుకొని ధైర్యంగా జీవించాలని నిర్ణయించుకున్నాను. హెబ్రోను సహవాసంలో వాక్య బలంతో జీవించే రోజులలో గొప్పగా వాడబడి క్రీస్తు అనుచరుడై సహో. దాసన్ గారు నా దు:ఖ పరిస్థితిలో ఆదరించి ప్రార్థించాలని నా దగ్గరకు

వచ్చినారు. అందుకు యేసు నేను చేయుచున్నది. ఇపుడు నీకు తెలియదు గాని ఇక మీదట తెలిసికొందువు. యోహాను 13:7
ప్రభువు నాకు ఎన్నో విషయాలు తెలియచేస్తారన్న నమ్మిక కలిగింది. దావీదు చేసిన ప్రార్థన అనుకరించాను. నా ప్రాణమా నాలో నీవు ఎలా కృంగియున్నావు యెహోవాయందే నిరీక్షణ యుంచుము. ఈ నిరీక్షణ కలిగి దేవుని సంపూర్ణ చిత్తానికి విధేయులమై నేను నా పిల్లలు జీవిత యాత్ర కొనసాగించాము.
ముగ్గురు బిడ్డలతో ఒంటరి ప్రయాణం : అపజయమెరుగని రీతిగా ధైర్యంతో విశ్వాసంతో ప్రతి దినము ఆయన కుడి హస్తము అభయమివ్వగా సాతాను శోధనలు జయిస్తూ సాగిపోయాను. సాతాను నాలో పిరికితనం కలిగించాలని చాలా బలహీనత కలిగినపుడు నా చిన్న కుమారుడు నన్ను హత్తుకొని ముద్దాడిన రీతి ఊరటనిచ్చేది. నా తల్లి బాల్యంలో చనిపోయినపుడు తాతయ్య అమ్మమ్మల ప్రేమ, పెంపకంలో దీవించబడ్డాను కద! ప్రభువును క్షమించమని కోరి ఇక ఎన్నడూ నిరాశ చెందలేదు. నా జీవిత పరమార్థం గ్రహించి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించుటకు ప్రభువు అనుక్షణం నన్ను నడిపించి ఆదరించుట శక్తినిచ్చింది. నా గుండె గాయాలన్ని మాన్పుకున్న తరువాత తిరిగి బిడ్డలతో లాలాగూడ బదిలీ కోరాను. ఆ నెలలో పొందాను గాని అసిస్టెంటు టీచరుగా నా విధులు నిర్వహించవలసివచ్చింది. ఆ ప్రాంతంలో ఉన్న మా తాతగారు మరణించడం సంభవించింది. మా నాన్న గారి సహాయం కోరి పసిబాబుకు రెండు సంవత్సరాలుండగా మాంటిసోరి స్కూలులో చేర్పించి బాబు సంరక్షణ నా తండ్రి స్వీకరించి అండగా నిలిచారు. బాప్తిస్మం సమయంలో తీసుకున్న వాగ్దానం పదే పదే నన్ను బలపర్చి ధైర్యపరిచేది. నిత్యము సుఖమిచ్చి జీవమార్గం తెలిపేది నా దేవుడే కదా!
నేను రైల్వే ఉద్యోగిగా ఉండగా ఎ.సి. కోచ్‌లో రైలు ప్రయాణం చేయుటకు ఉచిత సదుపాయం ఉండుట వలన నేను నా బిడ్డలతో కలిసి హెబ్రోను కూటములకు ఎంత దూరమైన ప్రయాణం చేసేవారము ఆత్మీయంగా చాలా ఆనందించేవారము. నా బిడ్డలు నాకు విధేయులై క్రీస్తును రక్షకునిగా అంగీకరించగా వారికి వారి నాన్న గారి తలాంతును బట్టి రకరకాల

వాయిద్యాలతో క్రీస్తును ఆరాధన చేసి పాటలు పాడుటలో ప్రావీణ్యత పొందారు.

**6. దేవుని సేవలో బిడ్డలు కొనసాగుట :**

నేను ప్రార్థన చేసి పొందిన వాగ్ధాన పుత్రుడు డానియేల్ ఆస్వాల్డ్ నా కోరిక మేరకు అతి చిన్న వయసులో 17వ యేట ప్రసంగీకునిగా రాణించాడు. నా కుమార్తెకు హెబ్రోను సహవాసంలో విద్యావంతుడైన భర్తకు ఇచ్చి వివాహం భక్తసింగు గారు వివాహం జరిపించారు. బాబు ప్రసంగాల ద్వారా అభినందించబడిన విద్యావంతులైన యం.ఎ. యం.ఇ.డి చదివిన కోడలు విశ్వాసిగా బాబును వివాహం చేసుకున్నది. అందరూ దేవుని నమ్మిన హెబ్రోను విశ్వాసులుగా శాంతితో జీవించాము. చిన్న కుమారుడు జూడ్ సామ్యూల్ కూడా హెబ్రోను విశ్వాసితో వివాహం జరిగించగా క్రీస్తు ప్రేమలో కొనసాగు చుండగా చాలా సంతోషిస్తూ దేవుని స్తుతించే దానిని. సమర్థవంతంగా నా పదవి కొనసాగించి చివరకు 1997లో నా పదవి విరమణ తరువాత బిడ్డలు విదేశాలలో స్థిపడిన తరువాత ఆయా ప్రాంతాలు దర్శించే దానిని చిన్న కుమారుడి భార్య కుటుంబం చికాగోలో ఉంటుంన్నందున అక్కడే స్థిరపడ్డాడు. నా కుమార్తె కూడ 1986లో అమెరికా చేరింది. నా కుమార్తె సంతానం కూడ అమెరికాలో స్థిరపడ్డారు. ఒక కుమార్తె లండనులో స్థిరపడింది. చిన్న కుమారుడు విదేశి మిషనరీగా పాస్టర్లను తర్ఫీదు చేయుటకై గ్రేస్ క్రిష్టియన్ చర్చి తరుపున పని చేస్తున్నాడు.

ఒక సంవత్సరము హోలి కాన్వకేషన్ అమెరికాలో జరిగినందున 2002 అమెరికా చేరి 2012 సంవత్సరము వరకు విజిటర్‌గా వెళ్ళేదానిని ప్రభువు దీవించి ఇచ్చిన పది మంది మనుమ సంతానంలో తొమ్మిది మంది అమెరికాలో స్థిరపడ్డారు. ఇది దేవుని కృపయే.

**7. చిన్న కుమారుని మరణము :**

నా జీవితంలో బాల్యంలో తల్లిని, యవ్వనంలో భర్తను కోల్పోయి క్రీస్తు ప్రేమలో నిలిచి ధైర్యంగా జీవించే రోజులలో వృద్ధాప్యంలో 2014వ సంవత్సరంలో నా గుండెను బాధించిన సంగతి ఏదనగా చికాగోలో స్థిరపడిన

నా చిన్న కుమారుడు ఎక్స్ట్రా అని పిలువబడేవాడు ఒక రోజు నన్ను చూడాలని లేదా? నాద్గరకు వస్తావా? అని పిలిచాడు. బాబు అమెరికాలో చలిని తట్టుకోలేను వేడిగా ఉన్న రోజులలో వస్తానులే అన్నాను. ఎందుకో చాలాసేపు ముచ్చటించి నవ్వుకున్నాము. ఆ తరువాత ఆదివారము ఆరాధనకు సిద్ధపడే సమయంలో పెద్దబాబు నన్ను సమీపించి అమ్మా, జూడ్ ఆరోగ్యం సరిగ్గాలేదని కబురు వచ్చింది తక్షణం నీవు చికాగో వెళ్ళగలవా? ఆ ప్రశ్న విన్న వెంటనే సరే అన్నాను. టికెటు కొని నన్ను విమానం ఎక్కించారు. ప్రయాణంలో కన్నీటితో ప్రార్థిస్తూనే ఉన్నాను. చికాగోలో నా చిన్న కుమారుని బిడ్డలు నన్ను స్వీకరించుటకు వచ్చారు. నా కుమారుడేడి? రాలేదా? అన్నాను. నీవు ఇల్లు చేరాక తెలిసికోగలవు అన్నారు. నాకెందుకో ఆందోళన కలిగింది. సజీవంగా ఉన్నాడా? లేదా? దాచిపెట్టకుండా చెప్పండి అన్నాను.  నాన్న ఆరోగ్యంగానే నిద్రించాడు కానీ తీవ్ర గుండె పోటు ఫలితంగా నిద్రలోనే ప్రాణం పోయింది. అని ఏడుస్తూ తెలిపారు. నేను ఒక్క సారిగా దు:ఖ భారంతో కుప్ప కూలిపోయాను. నా భర్త వలె నాకుమారుని ఆకస్మిక మరణం నన్ను చాలా బాధపెట్టింది. నా కుమారుని కూడ నలుగురు సంతానం. 6, 9, 12, 14 సంవత్సరాల వయస్సులో ఉన్నారు. నాకు సరిగా నిద్ర పట్టేది కాదు. సమాధి క్రమము పూర్తయ్యాక ఎందరో విశ్వాసులు మమ్మలను ఆదరించేవారు. నాకు సరైన ఊరట కలిగేది కాదు గాని నా బాబు రక్షణానుభవం పొందినందున నెమ్మది కలిగింది. ఆ తరువాత ఇండియా చేరాను నాతో వాక్య రూపంగా ప్రభువు సూటీగా మాట్లాడేవారు ఆ వాక్యమే నన్ను బ్రతికించగా బాధలో నెమ్మది ఆదరణ పొందేదాన్ని.

“నానావిధములైన శోధనల చేత ప్రస్తుతము కొంచెం కాలము మీకు దు:ఖము కలుగుచున్నది. నశించుచున్న సువర్ణము అగ్ని పరీక్షల వలన శుద్ధి పరచబడుచున్నది కదా దానికంటే అమూల్యమైన మీ విశ్వాసము ఈ శోధనల చేత పరీక్షకు నిలిచినదై యేసు క్రీస్తు ప్రత్యక్షమైనపుడు మీకు మెప్పును మహిమయు, ఘనత కలుగుటకు కారణమగును” 1పేతురు 1:6, 7

“ఆయన కంసాలి వద్ద అగ్నివంటివాడు చాకలి సబ్బువంటివాడు వెండిని శోధించు నిర్మలము చేయు వాడైనట్లు కూర్చొనియుండును సాధారణంగా అగ్ని సమస్తాన్ని దహిస్తుంది, వెండి బంగారమును నిర్మలము చేయు రీతిగా నిర్మలలుగా చేయును ఈ శ్రమలన్నీ క్రీస్తు మహిమార్థమై అనుమతించారని నమ్మాను. ఆయన మార్గాలు సత్యమైనవి అతి వినయంతో తగ్గింపుతో నా శ్రమను అంగీకరించి దేవుని ఆరాధించుటకు ఆరంభించాను. దేవుని కొరకు సాక్షిగా ప్రకాశించాలని నిర్ణయించుకున్నాను. నా కుమార్తె అట్లాంటలో స్థిరపడినందున ఆమెకు తోడుగా నేను కూడ అమెరికా చేరాను. నాకు కుమార్తె కూతురు ఆలీవ్‌తో ఉంటూ మరొక కూతురు లండనులో ఉండగా ఆమె దగ్గరకు వెళ్ళాను. తరువాత నా కుమారుని బిడ్డలను చూచుటకు చికాగో కూడ వెళ్ళాను. గతంలో గాయాలన్ని మరచిపోవుచుండగా విపరీతమైన నీరసం ఆవరించింది. రొగగ్రస్థురాలినై ఆసుపత్రి చేరాను వైద్య పరీక్షలు చేయగా మూత్ర పిండాలలో 8 అంగుళాల కణతి ఉందని చెప్పారు.

**క్యాన్సరు వ్యాధి ప్రార్థన ద్వారా స్వస్థత పొందుట :**

నా బలహీనతలకై చికిత్స చేయుటకు ఆపరేషన్ అవసరమన్నారు. యూరాలజిస్టును సంప్రదించాము. నా కుమార్తె లండనుకు రాకముందే నాకు రక్త స్రావము అధికమై తీవ్ర జ్వరము పాలయ్యాను. నా కోడలు విధవరాలిగా నా బాధను చూచి చాలా కలవరంతో ఆందోళన చెందసాగింది. ఆ తరువాత ఆపరేషనుకు సిద్ధం చేశారు. ఆ సమయంలో మంచి విశ్వాసులు నన్ను దర్శించి ప్రార్థించి ఆదరించేవారు. ఆ రోజుల్లో ఫిలిప్పుగారనే విశ్వాసి మంచి పేరు గల యునైటెడ్ ఇంటర్‌సెస్సర్స్ సభ్యుడు నన్ను చూచి సూటీగా ప్రశ్నించాడు. ఆంటీ, క్రీస్తు రక్తము నీ పాపాలను కడిగివేసిందని నమ్ముచున్నారా? ఆయన పొందిన గాయాలు నిన్ను స్వస్థపర్చునని నమ్ముచున్నారా? దానికి నేను క్రీస్తును నమ్మాను ఆయన రక్త ధారల వలన రక్షణ పొందాను అని నేను చెప్పిన తరువాత భారంతో ప్రార్థన చేశారు. నమ్మిన యెడల దేవుని మహిమను స్పష్టంగా చూస్తావని అభయమిచ్చారు. ఫిలిప్పుగారి ప్రార్థన, మాటలు చాలా ధైర్యం

కలిగించాయి. నా శ్రమల ద్వారా కోడలికి భారము కలిగించక స్నేహితుల సహాకారంతో ఆపరేషన్ నిరాకరించి అట్లాంటా చేరాను. నా కోడలు చాలా బాధపడింది. అట్లాంటాలో వైద్య పరీక్షల ఫలితంగా భయంకరమైన క్యాన్సరు గర్భసంచి, ఊపిరితిత్తులు, మూత్రపిండాలకు వచ్చిందని చెప్పారు, వెంటనే హిజ్కియావలె కన్నీటితో ప్రార్థించాను. కన్నీటి ప్రార్థన మంచి ఫలితాలను ఇవ్వగలదనే ధైర్యంతో ఉన్నాను. అప్పటికే 81 సంవత్సరాలు వృద్ధాప్యంలో ఉన్నాను కాబట్టి కిమో చికిత్సకు సమ్మతించలేదు, మందులు కూడా స్వీకరించలేదు. నేను నమ్మిన దేవుడు నాకు స్వస్థత ఇస్తాడని నమ్మాను. అద్భుత రీతిగా ఒక సంవత్సరం తరువాత కేన్సరు లేకుండా జీవిస్తున్న నేను క్రీస్తు స్వస్థత శక్తికి ప్రత్యేక సాక్షిని.

నీతిమంతుడు విశ్వాసమూలముగా జీవించును" హబక్కుకు 2:19 అన్న వాగ్దానము నా పట్ల నెరవేరింది. ప్రపంచాన్ని రక్షించేది ఒక్కడే సృష్టికర్త ఆయన ప్రేమ వర్ణించలేము.

**పెనుయేలు ప్రార్థనా బృందంతో పరిచయం :**

అమెరికా అట్లాంటాలో ఆరోగ్యంగా, ఆనందంగా జీవించే రోజులలో నా కోడలు తండ్రి మే 2017లో మరణించాడని తెలిసింది. నా చిన్ననాటి స్నేహితురాలు మేరి బండి గారికి కూడ శ్రీ సుందర రాజు తెలుసు నేను ప్రయాణం చేయలేక ఆమెను ఆదరించుటకు చికాగోలో కోడలిని దర్శించాలని కోరాను. ఆమె నా యోగ క్షేమాలు విచారించి నా కోరికను మన్నిస్తూ గొప్ప ప్రార్థన సహావాసంలో సెల్‌ఫోను ద్వారా ఉదయం, సాయంత్రం వాక్య బోధన విజ్ఞాపన ప్రార్థన సహవాసానికి నన్ను పరిచయం చేసింది. నా జీవితంలో అత్యానందభరితురాలినై ప్రతి దినము సహ విశ్వాసుల సహవాసంలో పాల్గొని క్రీస్తు ప్రేమను సమృద్ధిగా అనుభవించు భాగ్యమును పొందుచున్నాను. 2017 జూన్ 17వ తేది నుండి నేను ఒక ప్రాముఖ్యమైన సభ్యురాలిగా క్రీస్తు ప్రేమతో శ్రీమతి పెర్సిస్ బండారి గారు క్రిష్టఫర్ బండారి గారి ఆధ్వర్యాన నిర్విఘ్నంగా కొనసాగుతున్న ఈ సేవా అనుభవంలో పాల్గొని ధన్యురాలికి దేవునికే కృతజ్ఞత

చెల్లిస్తున్నాను. చెప్పనాశక్యమైన ఆనందము, శాంతి ఉదయం 5.30 నుండి 8 వరకు కొనసాగుచూ, సాయంత్రం 9 నుండి 12 వరకు ఆయన సన్నిధి అనుభవిస్తున్నాను. దేవుని ప్రేమ నన్ను బాల్యము నుండి వెంటాడి అనేక శోధన, బాధలు, మరణాలు వ్యాధుల ద్వారా నాకు విలువైన పాఠాలు నేర్పించి నాకు అతి సన్నిహితులై కనుపాపగా కాపాడుచున్నారు.

నేను నా ప్రభువుకు సదా కృతజ్ఞతలు చెల్లిస్తూ క్రీస్తుకే మహిమ ఘనత సదాకాలము ఉండాలని ప్రార్థించుచున్నాను.

దేవునిలో జీవించుట, దేవుని వలె జీవించుట, దేవునితో జీవించుట, దేవుని కొరకు జీవించుట ఈ అనుభవాలు ప్రతి వ్యక్తికి అత్యవర ప్రాధాన్యతలు క్రీస్తే మన ఊపిరిగా జీవించాలి. క్రీస్తు కొరకు గొప్ప సాక్షిగా జీవించాలన్నదే నా యీ సాక్ష్యము యొక్క సారాంశము.

దేవుని కృప అందరికి సదాకాలము తోడుగా ఉండి నడిపించునుగాక ఆమెన్

# ౨. క్రీస్తే అందరికి రక్షకుడని తెలిసికొని ప్రభు క్రీస్తు కొరకు సాక్షిగా జీవిస్తున్నాను

**సహో. సాయి కుమార్**

"నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్యకుమారుడు లోకమునకు వచ్చెను". లూకా 19:10



ప్రభువు నామములో రక్షకుడైన దేవునికే సదా స్తుతి మహిమ కలుగును గాక. ప్రేమకు నిర్వచనం అర్థం ఒక అనుభవం కల కావచ్చు, భావన కావచ్చు అని నాకు అవగాహన కలిగింది. అకస్మత్తుగా ఆకాశంలో ఒక మాస్క అనగా ముఖాన్ని మరుగు పరిచే వస్తువు ఎగసి వస్తూ సముద్రాలు అలలు సముద్రాలు ప్రకృతిని దాటుచూ వచ్చింది. ఒక అమ్మాయి బెంజ్ కారులో ప్రక్కన ఉన్న కుర్రవానిని చేరింది. అబ్బాయి అందంగా లేడు మాస్క్ మరుగు పరుస్తూనే ఉంది. మరొక సంధర్భంలో అందమైన అమ్మాయిని శారీరక సుఖం కోసం మాస్క్ వేసుకొని ఉపయోగించడం జరిగింది. మూడవదిగా ఒక అబ్బాయి ప్రేమను అమ్మాయి తిరస్కరించిందని పొడిచి బాధించి చంపాడు. ఆ మాస్క్ ఏదనగా ప్రేమ అన్నారు. ప్రేమ అనే ముసుగులో ఎన్నో సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. అవసరాలకు వాడుకొనే దానిని ప్రేమ అని పేరు పెట్టి భ్రమలో ఉంటున్నారు.

1. నా బాల్యము : యేసు అనగా ఎవరో తెలియని హిందూ కుటుంబంలో జన్మించాను. ప్రేమ అనగా నిజమైన భావం నాకు తెలియని 10వ సంవత్సరం వయసులో ఏదో అసహనం, అశాంతి, కోపము చాలా తీవ్రంగా ఉండేది. నేనే ఇంటికి పెద్ద కుమారుడను సామాన్య కుటుంబంలోనే పెరిగాను. అకారణంగా తల్లిదండ్రులపై కోపం ఉండేది.

క్రీస్తు పరిచర్య కాలములో దోనెలో గెరాసేనుల దేశమునకు రాగా అపవిత్రాత్మ పట్టినవాడు సమాధులలో నివసిస్తూ ఉండేవాడు. సంకెళ్ళు అతనిని

బంధించలేక పోగా వాటిని తెంపి తుత్తునియలు చేయగా ఎవరు సాధు పరచ లేకపోయారు. కేకలు వేస్తూ గాయపర్చుకొనేవాడు. నా పరిస్థితి అంత తీవ్రంగా లేక పోయినా మంచి బట్టలు తొడిగిన పిచ్చివాడిని పోలియున్నానని తలంచాను. నేను కొరిందే జరగాలనే పంతంలో ఉండేవాడిని. నన్ను పిచ్చివాడిగానే భావించి తల్లిదండ్రులు బాధపడేవారు.

2. క్రీస్తుతో పరిచయం : ఒకసారి నా స్నేహితుడు అద్భుత రీతిగా క్రీస్తును గురించి తెలిపి క్రీస్తు అద్భుత ప్రేమను వివరించాడు. ఒకసారి నా పుట్టిన రోజు సంధర్భంగా పార్టీ ఇమ్మని బలవంతం చేశారు. అమ్మ నాన్నను అడిగితే ఒప్పుకోరు. అమ్మ పరమాన్నం గాని, సేమియా గాని చేసి పెడతాను అన్నది అవి తినేవారు కాదు. అవసరాల కోసం కుక్కకై వంద మందిని చంపివేసే మూర్ఖులు కూడా ఉంటారు. అవకాశం వెదుక్కుంటూ నా కోరిక తీర్చుకొనుటకు దొంగతనంగా ఇంట్లో డబ్బులు తీసుకొని ఖర్చు పెట్టాను. నేను చేసిన పని సమ్మతము కానందున ఎందుకు అలా చేసావని నిలదీసి అడిగింది అమ్మా. అమ్మ నాన్నలకు దురుసుగా సమాధానం ఇచ్చాను. మీ డబ్బులు నావి కావా? అని అడిగాను. నీవు మర్యాదగా అడిగి తీసుకోవాలి కదా అని మందలించారు. నేను గమనించిన సత్యం ఏమనగా ప్రతి యవ్వనస్థునికి దయ్యపు ఆలోచనలు వివిధ మోతాదులో తప్పక ఉంటాయి. నా అసహాయ అశాంతిని గూర్చి నా స్నేహితులు గమనించి ఇంటి నుండి వెళ్ళి స్వేచ్ఛగా జీవించు అని చెడు సలహాలను ఇచ్చారు. నాకు పొగరు ఉండేది డబ్బులు ఉండేవి.

తప్పిపోయిన కుమారుడు తండ్రికి దూరమై చివరకు ఆకలితో అలమటించాడు. నా స్థితి కూడ దాదాపు నా డబ్బులు ఖర్చు అయ్యాక ఖాళీ అయ్యాను. మీటింగులు జరిగే స్థలాలలో భోజనం పెడతారని ఆశతో కనిపెట్టు కొనేవాడిని. ఒకసారి నా నిస్సహాయ స్థితిలో యేసు ప్రభువును రూపము చూచాను. ఆకలి దహిస్తుంది ప్రార్థించుట తెలియదు అన్ని ప్రాంతాలు తిరిగి వెనుకకు వచ్చాను ఆకలి బాధ భరించరానిది దయ్యము పట్టిన వ్యక్తి స్థితిలోకి దిగజారాను. లోకమంటే విరక్తి కలిగింది తల్లిదండ్రులు కూడ జ్ఞాపకం రాలేదు. నేను మరణిస్తే మంచిది నా విలువను తల్లిదండ్రులు తెలిసికొంటారని భ్రమ

పడ్డాను. దుష్టతలంపులతో నిండిపోయాను. రైలు క్రింద పడి చనిపోదలచి ఆ దరికి చేరు వేళలో అకస్మత్తుగా ఒక స్వరము వినిపించింది. అది నా క్రైస్తవ స్నేహితుడి స్వరంగా గుర్తించాను. నా దగ్గరకు వచ్చి తేరి చూచాడు. వాస్తవం చెప్పుటకు అహం అడ్డు వచ్చింది. తప్పించుకోవాలని చూచాను క్రీస్తును నమ్మిన బిడ్డలలో అనిర్వచనీయమైన శాంతి, ప్రేమ దాగి ఉంటాయి. అతను నన్ను చూచి ఇలా అన్నాడు చూడు సాయి నీవు ఎదో ఇబ్బందిలో ఉన్నట్లు కనిపిస్తుంది నాతో వస్తావా? అని చాలా ఆప్యాయంగా ఆహ్వానించాడు. ఆకలితో అలమటిస్తున్న నాకు ఆనాటి భోజనం ఎంతో రుచికరంగా అనిపించింది. రొయ్యలు, చేపలు, గ్రుడ్డుతో తినిపించాడు. ఆ రోజు నుండి ఎప్పుడు అతను కలిసినా మనసారా కృతజ్ఞత తెల్పుతాను. నా లోపల తలంపులు మరణవాంఛ వేధిస్తున్నందున ఊరు వెళ్లాలని చెప్పి తప్పించుకోవాలని ప్రయత్నించాను. దేవుని ప్రేమ పిలుపు ద్వారా నన్ను బలవంతపెట్టినందున అతనితో మూడు రోజులు గడుపుటకు నిర్ణయించుకున్నాను. అది దేవుని అపార ప్రేమ ఫలితమని నా రక్షణకు పునాది అదేనని నాకు తెలియదు.

దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పముచొప్పున పిలువబడినవారికి, మేలుకలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము. రోమా 8:28

నేను క్రైస్తవ ఆరాధనలలో పాల్గొనుట అది మొదటి అనుభవం. అందులో చేరిన వారంతా చాలా ప్రశాంతంగా ప్రభువును ఆరాధిస్తూ పద్ధతిగా ఉన్నట్లు గ్రహించాను. అందరూ ఆప్యాయంగా పలకరించారు. ఎడారిలో సెలయేరు వంటి దైవ సన్నిధిలో గొప్ప నెమ్మది పొందాను. నాలో వింత శక్తి విస్ఫోటన శక్తిగా నేను చాలా కాలము ఏకాగ్రతతో ప్రార్థించి ధ్యానంలో గడిపే ధన్యత ఇచ్చింది. నాకే ఆశ్చర్యము కలిగింది. ఉదయం 9 గం।। నుండి సాయంత్రం 4 గం।। వరకు ప్రార్థిస్తూనే ఉన్నాను. నా హృదయాన్ని దేవుని సన్నిధిలో కుమ్మరించి నా పాత రోత అలవాట్ల గురించి పశ్చాత్తాపంతో క్రీస్తు పాదాలను నాశ్రయించాను. ఆ దినాల్లో చెప్పనాశక్యము కాని ఆనందంలో క్రీస్తు నా పాప జీవితాన్ని క్షమించగా క్రీస్తు బిడ్డగా మారిపోయాను. ఈ విధంగా 3 రోజులలో ఆత్మీయంగా బలపడి దైవ సన్నిధిలో పెన్నిధి లభించిన సంతోషంతో ఉండగా నాకు మంచి స్నేహితుడు రోజు వ్యాయమం చేసే స్థలంలో కనిపించి

యోగ క్షేమాలను విచారించాడు. ఆ రోజుల్లో ఫిలిప్పు ప్రేమతో నాకు ఆథిత్యమిచ్చి పోషిస్తూనే ఉన్నాడు. నేను అతని పర్యావేక్షణలో చాలా కాలం పోషించబడుట గిల్టిగా ఫీలయి తిరిగి ఇల్లు చేర దలిచాను. నాకు కలిసిన రెండవ స్నేహితుడు క్రీస్తు విశ్వాసి అయినందున కలిసి ప్రార్ధన చేసుకొనే అవకాశం కలిగింది. నావలె అతను కూడ ఇల్లు విడచి బ్యాగుతో వచ్చిన వాడైనందున ఏక మనస్సుతో దేవుని చిత్తము కొరకు కనిపెట్టి ఎట్టి సహాయం చేస్తాడోనని ఆశ పెట్టుకున్నాము. బైబిలులో దయ్యములు పట్టిన వ్యక్తితో క్రీస్తు అపవిత్రాత్మను గద్ధించగా అది వదిలిపోగా చిత్త శుద్ధుడైనట్లుగా నాలో క్రొత్త మనస్సుతో, కొత్త సాత్వికము, మర్యాద, ప్రేమ నిండుగా చేరాయి.

ఆయన దోనెయెక్కినప్పుడు, దయ్యములు పట్టినవాడు ఆయనయొద్ద తన్నుండనిమ్మని ఆయనను బతిమాలుకొనెను ఆయన వానికి సెలవియ్యకనీవు నీ యింటివారియొద్దకు వెళ్లి, ప్రభువు నీయందు కనికరపడి, నీకు చేసిన కార్యములన్నిటిని వారికి తెలియజెప్పుమనెను. మార్కు 5:18-19

అట్లే ఆ ప్రాంతము వారు విని ఆశ్చర్యపడ్డారు. నాకు వాక్యం బోధించగా నాలో కలిగిన దైవిక మార్పును పరమానంద భరితుడనై క్రీస్తు ప్రేమతో నింపబడిన సాక్ష్యమును నా ఇంటివారితో చెప్పాలని వాక్యముతో హెచ్చరించబడ్డాను. నా తల్లి దండ్రులు నేను లేని లోటుతో నాకై విచారించి పలు ప్రాంతాలు తిరిగారట నేను కూడ నా ప్రవర్తనలో సాధువుగా మారిపోగలరు గర్వము దూరమైనందున నన్ను చూచిన నా తల్లిదండ్రులు ఆశ్చర్య పడ్డారు. గతంలో క్రీస్తు ప్రేమ నన్ను మార్చిందని సవివరంగా తెలిపాను. నా పట్ల తల్లిదండ్రులకున్న ప్రేమ వల్ల నా మాటలన్నీ లక్షపెట్టింది.

అమ్మకు ప్రార్ధన ద్వారా స్వస్థత లభించింది : దేవుడు తన మహిమను కనపర్చుటకై కొన్నిసార్లు శ్రమలు, వ్యాధులు, అపనిందలు లేమి కల్గిస్తాడని ఆయన ప్రేమను చూపించగలరని గ్రహించాను. అకస్మాత్తుగా నా తల్లికి ఒక భాగమంతా శరీరంలో చచ్చుపడి లేవలేని స్థితిగా పక్షవాతం వచ్చింది. రక్తపోటు 300 దాటింది. ప్రాణాపాయ స్థితిలో నేను నమ్మిన నా రక్షకుడైన యేసు నామంలో భారంతో ప్రార్ధన చేశాను. సాధారణంగా పక్షవాతం వచ్చిన వెంటనే

వైద్యం జరగాలి లేనిచో కోలుకొనుట చాలా అసాధ్యం క్రీస్తు యేసుకు దయ్యములపై అధికారము, రోగము మానసికమైననూ, శారీరకమైననూ స్వస్థ పరచు అధికారము కలదు గనుక నా దీన ప్రార్థనను ఆలకించి నన్ను ప్రేమించిన క్రీస్తు నా తల్లికి ఒక వారంలో పూర్తిగా స్వస్థత ఇచ్చారు. అమ్మ నాలో ఉన్న క్రీస్తును నమ్మి ఇరుగు పొరుగు వారికి సాక్ష్యమిచ్చింది. అందరూ ఆశ్చర్యపడ్డారు

3. సినిమా జీవితంలోకి ప్రవేశించుట : ప్రభువును సేవిస్తూ చర్చికి వెళ్ళుట ప్రార్థన వాక్యము సహవాసములో ఉన్నను సాతాను ప్రలోభానికి గురైనందున సినిమా జీవితాన్ని ఆశించాను. కొన్ని కష్టాలు ఎదుర్కొన్నాను. పాత జీవితంలో అడుగు పెట్టి అశాంతి పాలయ్యాను. నీతిమంతులు ఎన్ని సార్లు పడిననూ తిరిగి లేస్తాడు కదా! రక్షణ పొంది బాప్తిస్మ అనుభవం పొందిన తరువాత ఆత్మ దీపము ప్రతి వ్యక్తిలో వెలుగుచునే ఉంటుంది. ఆత్మను ఆర్పక దానిని రగిలించు బాధ్యత వ్యక్తిగతమైనదై నాలో మనస్సాక్షి తిరిగి జీవించగా 10 కీ.మి. దూరము గల చర్చికి వెళ్ళాను. స్థానిక పాస్టరు గారు చాలా ప్రేమతో ఆహ్వానించారు. ఆయన బరీ రాజుగారు ఆ రోజుల్లో ఇల్లు లేదు. ఆదరణ లేదు ఒంటరి జీవితంలో కృంగిన నన్ను క్రీస్తు ప్రేమ గల విశ్వాసుల అండ ఆదరణతో తిరిగి ఉజ్జీవించబడి ప్రార్థనలను కొనసాగించాను. దేవుడి ప్రేమ వెదకి రక్షించి వెంటాడి సంరక్షించుచున్నదని గ్రహించి స్తుతించాను.
కొన్ని సార్లు నాలో నాకు ఆలోచన కలిగేది సినిమా రంగంలో నేను దేవునిని ఘనపర్చలేనేమో, వివాహమునకు అంగీకరించువారు ఉండరు కద! అనే ఆలోచనలలో ఉండగా పెండ్లి మానుకొన దలిచాను.

4. వివాహము – సేవ :

నరుడు ఒంటరిగా ఉండుట మంచిది కాదు. ఆది 2:18
వాక్యానుసారంగా ఆ రోజుల్లో ప్రేమలో పడ్డాను. ఆ లోకానుసారమైన ప్రేమ ఆకర్షణ చాలా లోతైనది. జిగట గల ఊబి నుండి దేవుడు మాత్రమే పైకి లేపగలడు. సినిమా రంగంలో అసలు క్రైస్తవులు ఉంటారా? నేను సినిమా రంగంలో ఉండినందున నేను ఆకర్షించే నిపుణతతో అమ్మాయితో పరిచయం పెంచుకోగలిగాను. నా హృదయంలో మాత్రము నా రక్షకుడైన యేసు క్రీస్తును వ్యతిరేకిస్తూ విరోధ భావంతో జీవిస్తున్నాననే బాధ ఉండేది. లోపల పిచ్చివాడిని

అని అనుకుంటున్నాను. నేను ప్రేమించిన అమ్మాయితో నేను క్రీస్తును ప్రేమిస్తున్నాను నిన్ను ప్రేమించలేను పెళ్ళి చేసుకోలేను అని తెలిపాను. ఆదేలా సాధ్యం ఈ స్థితికి తెచ్చి నిరాకరిస్తున్నావెందుకు అని అడిగింది. నేను నాతో పాటు ఆమెను చర్చికి ఆహ్వానించగా వెంటనే అంగీకరించింది. ప్రభువు ఆత్మ శక్తి గలది సౌలును దమస్కు మార్గంలో పౌలుగా మార్చగలిగిన క్రీస్తు ప్రేమ ఒక్క ప్రసంగం ద్వారా లూదియా హృదయం తెరువబడింది. అద్భుత శక్తి నా ద్వారా మందిరానికి వచ్చిన ఆమెను తాకగా రక్షకునిగా ఆమె తక్షణము అంగీకరించింది. నేడు ఎంతో గొప్పగా దేవునిని సేవిస్తూ దేవుని ప్రేమిస్తూ మహిమ పరచుట నికు ఆనందం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఆమెతోనే నా వివాహం జరిగింది. చర్చి వారు మా అవసరాలన్నీ తీర్చారు. నాకు సినిమా ఫీల్డ్‌లో చాలా డబ్బులు వచ్చాయి. పేరు ప్రఖ్యాతులు కలిగాయి. అవేమి సరైన ఆనందాన్ని ఇవ్వలేదు. అబ్రహాము జీవితము నాకు స్ఫూర్తిని ఇచ్చింది. ఎంతో ఎంతో సమృద్ధితో దీవించిన దేవుడు బయటకు రావాలని తాను చూపిన దేశానికి తరలి వెళ్ళమనగా మారు మాట్లాడక విశ్వాసంతో విధేయత చూపాడు. ఏ రంగంలో అయినా అభివృద్ధి కలిగినపుడు పాపము అంటినపుడు ఏ మాత్రము దేవునిని మహిమ పరచుట కుదరదని తెలిసింది.

అల్లరికి దేవుడు కర్త కాడు గనుక కొంత కాలము పేరు ప్రఖ్యాతులకు దూరమై విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడునైన యేసు వైపు చూచుచు నా జీవితాన్ని కొనసాగిస్తున్నాను. పూర్వ స్థితిలో ఉన్నప్పుడు చాలా ఇబ్బందులు ఎదురయ్యాయి. చెల్లి వివాహము చేయవలసి వచ్చింది. ఆ రోజు సంఘ సహవాసంలో ఉన్న విదేశంలో పని చేయు సోదరితో పరిచయం కలిగింది. మా వివాహ సమయంలో చాలా ఆదరించి విదేశానికి వెళ్ళక ముందే మా వివాహం జరగాలని ప్రోత్సహించింది. ఆ రోజుల్లో నాకు కావాల్సిన భార్య ప్రార్థనలో చాలా ఎదిగినందున ప్రార్థించి దేవుని చిత్తము తెలిసికున్నాక మాత్రమే తారీఖు నిర్ణయిద్దామని ప్రార్థించింది. మేమిద్దరము ప్రార్థనాపరులుగా మంచి సహవాసంలో ఉన్నందున డిసెంబరు 27వ తేదిన స్పష్టంగా ప్రభువు చూపించారని తెలుపగా ప్రభువు వివాహహు ఆదినమున జరిపించాడు. నన్ను ప్రోత్సహించిన అక్క 28న విదేశానికి వెళ్ళింది.

మా వివాహం కొరకు లక్షా 50 వేలు అప్పు చేయవలసి వచ్చింది. వారెపుడు వచ్చి మమ్ములను బాధ పెట్టలేదు. మేము వెళ్ళుచున్న సంఘము మా ఖర్చులన్నీ భరించారు. దేవుని ప్రేమ ఎంతో గొప్పది కదా దేవునికి కృతజ్ఞత తెలిపాము. మంచి పేరు ప్రఖ్యాతులు గల ధనవంతులుగా జీవించుట కన్నా యేసుతో నడచుట శ్రేష్టమైన అనుభవం అని గ్రహించాను. మా తల్లికి నా సాక్ష్యం చెప్పినపుడు మౌనంగా అంగీకరించినది. నీ ఇష్టం వచ్చినట్లు మంచి చేయి అని చెప్పి ప్రోత్సహించింది. గతంలో నా కడుపున చెడపుట్టావు ఎందుకు కన్నామో? అవిధేయుడవై బాధిస్తున్నావు? అని బాధ పడిన తల్లి నేడు నా ప్రభువుతో జీవిస్తున్న జీవితాన్ని బట్టి ఆనందిస్తూ సాక్ష్యమిచ్చింది. మనలో ఏదైనా బలహీనత ఉంటే పాపము మనలను ఏలుబడి చేస్తే దేవుని నడిపింపును కోల్పోతాము. పచ్చిక గల చోట్ల నాటబడి దేవునిలో పోషించబడుట జీవితా శయం కావాలి. మంచి దేవుని కనుగొన్నాను. భక్తి గల భార్య దొరికింది. మాకు ఒక బాబును దేవుడిచ్చారు. గతంలో పిచ్చివాడిగా నన్ను భావించిన స్వకీయుల మధ్య క్రీస్తు మారుమనస్సు ద్వారా క్రొత్త జీవితం క్రొత్త ప్రవర్తనను ఇచ్చి ఆశీర్వదించారు. ఏ ఉద్యోగంలో ఉన్ననూ, ఏ స్థితిలో ఉన్ననూ పాపము ఏలుబడి చేయరాదు. నాకు తెలిసిన వృత్తి సినిమా రంగం సినిమా తీయాలనే ఆశ ఉండేది దేవుని చిత్తానికి లోబడి ఆయన చూపించే మార్గములో పయనించ దలిచాను. దేవునిలో పరిపూర్ణంగా ఎదగాలని నా ఆకాంక్ష. గత జీవితంలో పాపిగా ఉన్న నన్ను క్రీస్తు రక్షించి లెక్కించలేని మేలులతో నింపారు. ప్రియ చదువరీ క్రిస్తే సర్వాధికారి క్రీస్తే నిత్యజీవమిచ్చు దాత. క్రీస్తును ప్రేమించి వెంబడించాలని సవినయంగా కోరుతున్నాను. నా కోసం నా కుటుంబం కోసం ప్రార్థన చేయండి.

ఆయన గూర్చి క్రొత్త కీర్తన పాడెదను ఆయన పరిశుద్ధుడని నిత్యము పొగడెదను. ఆమెన్.

# 3. ఎంతో గొప్ప రక్షణనిచ్చి ఆత్మీయంగా బలపర్చి సేవలో నిలబెట్టిన క్రీస్తు నా ప్రభువు

**పి. ఎ. స్వామి**

**"అక్కడ సింహముండదు క్రూరజంతువులు దాని ఎక్కవు, అవి అక్కడ కనబడవు విమోచింపబడినవారే అక్కడ నడచుదురు యెహోవా విమోచించినవారు పాటలుపాడుచు తిరిగి సీయోనునకు వచ్చెదరు వారి తలలమీద నిత్యానందముండును వారు ఆనందసంతోషములు గలవారై వచ్చెదరు. దుఃఖమును నిట్టూర్పును ఎగిరిపోవును". యెషయా 35:9-10**



ప్రభువు నామములో మీకు శుభములు.

నా వ్యక్తిగత సాక్ష్యమును వివరించు భాగ్యమిచ్చిన నా రక్షకుడగు క్రీస్తు స్తుతి నొందును గాక! నా అభిప్రాయము లో సాక్ష్యము భావోద్రేకము కలిగించును. త్వరలో మర్చిపోగలము గాని దైవ వాక్యము హృదయాలలో నాటుకొని స్థిరంగా నిలిచియుంటుందని నా నమ్మిక గతంలో వాక్య పరిచర్య చేసిన కృష్ణా జిల్లాలో చల్ల పల్లిలో ఒక కుటుంబంలో బెన్నీ అనే వ్యక్తి భార్యతో సరైన సఖ్యత లేనప్పుడు ప్రభువు ఇచ్చిన వాక్యం వారిని సరి చేసిందని రామ గుండంలో చాలా కాలం తరువాత సాక్ష్యము చెప్పారు.

దైవ వాక్యం విత్తినపుడు అది తప్పక ఫలిస్తుందని చాలా ప్రోత్సాహం కలిగింది "పూర్వ మందు యూదమతస్థుడనై యున్నప్పుడు నేను దేవుని సంఘమును అపరిమితముగా హింసించి నాశనముచేయుచు నా పితరుల పారంపర్యా చారమందు విశేషాసక్తి గలవాడనై, నా స్వజాతీయులలో నా సమానవయస్కులైన అనేకులకంటె యూదుల మతములో ఆధిక్యతనొందితినని నా నడవడినిగూర్చి మీరు వింటిరి". గలతియులకు 1:13-14

**నా బాల్యము, విద్యాభ్యాసము :**

నా తల్లి దండ్రులు శ్రీకాకుళం జిల్లాలో నరసన్న పేట గ్రామ వాస్తవ్యులు

సాంప్రదాయ హైందవ కుటుంబంలోనే జన్మించాను. నా తల్లి గర్భంలో 8వ నెలలో పెరుగుచున్న సమయంలో నా తండ్రి మరణించాడు.మా తండ్రిని నేను చూడలేదు. తండ్రిని చూడని వాడని పిలిచేవాడు. అమ్మ, తాత దగ్గర పెరిగాను. చిన్న వయసున్న అమ్మకు మళ్ళీ వివాహం చేశారు.

నన్ను ఆర్.యస్.యస్. హైందవుల హస్టల్‌లో చేర్పించారు. అన్ని రకాలవేదాలు భారతీయ సంస్కృతి రోజు నేర్పించేవారు. క్రైస్తవులు విదేశీయుల మతం స్వీకరించిన ద్రోహులని తలంచి అసహ్యతతో ఉండే వాడిని. డిగ్రీ చదువు వరకు అదే నమ్మకంతో ఉండగా నాతో పాటు 2వ తరగతి నుండి చదివిన స్నేహితుడు నన్ను కలిసికొన్నాడు, ఇ.యు. సహవాసంలో క్రైస్తవుడై తునిలో మారుమనస్సు పొందానని చెప్పాడు. క్రీస్తును నమ్మమని సువార్త చెప్పాడు.

క్రీస్తు ద్వారా పరలోకం (మోక్షం) ఉందని రక్షణలో ఆనందం ఉందని చెప్పగా కోపంతో మండి పడ్డాను. ఇద్దరము కలిసి హైందవ సిద్ధాంతాలు నేర్చుకున్నాము. నీవు మారిపోయి నన్ను కూడ విసిగిస్తున్నావా? అన్నాను. నా మీద కోపంతో రాలేదు కానీ తన స్నేహితులను కూడా ప్రార్థించమని చెప్పి అతను కూడ ప్రార్థించేవాడు. ఆ రోజుల్లో నేను మంచి ఆటగాడిగా పేరు తెచ్చుకున్నాను. టెన్నీసులో జిల్లాలో ప్రథమ స్థానం విజేతగా నిలిచాను. బాల్ టెన్నిస్ ఆడేవాడిని. మా ఇంటి దగ్గర బైబిలు స్టడీ జరుగుతుండేది. నా క్రైస్తవ స్నేహితుడు ఒకరోజు నన్ను రమ్మని ఆహ్వానించాడు. గతంలో నేను అతనిని బ్యాట్‌తో కొట్టి గాయ పరిచాను. అయినను నన్ను చాలా ప్రేమగా చూచాడు. ఆ ప్రేమ నన్ను కదిలించింది. తక్కువ కులస్తుల దేవుడు నాకు వద్దని తృణీకరించాను. నొప్పితో బాధపడుతూనే భారంతో నాకొరకు మోకరించి ప్రార్థించుటను బట్టి ఆశ్చర్యపడ్డాను. బాల్యంలో జ్వరంతో ఒంటరిగా పడి ఉన్నప్పుడు నన్ను చాలా ఆదరించేవాడు. ఎందుకు కొట్టి గాయపరిచాను అని ఆలోచించసాగాను. మేము చదివే కాలేజిలో ఒక కామర్స్ లెక్చరర్ పాఠాలతో పాటు దేవుని గురించి చెప్పుట నాకు ఆవేశం కలిగించేది. ఆమె నా కొరకు ప్రార్థన చేసేది క్రైస్తవ బోధలు చెప్పే లెక్చరరు అని కరపత్రాలు రాసి పంచ దలిచాను అల్లరి చేయుటకు చాలా శ్రమపడ్డాను. ఉదయ కాలం కరపత్రాలు పంచాను. ఇక ఆమె తన ముఖము చూపించలేదు అనుకున్నాను తల ఎత్తి చూడగా ఆమె తమ్ముడు ఆమెను కాలేజిలో దించునపుడు స్తోత్రము హల్లెలూయ అన్నది. నా నోట

మాట రాలేదు ఈ క్రైస్తవులకు సిగ్గు లేదా స్వామి బాగున్నావా అని అన్నది నాకు మరింత అవమానం చేయాలనిపించలేదు సరికదా నా హృదయంలో ఏదో స్పందన ఆరంభమైంది. ఇ.యు. మీటింగులకు నన్ను ఆహ్వానించింది. సూటిగా కాకుండా మా నాన్న ద్వారా ఆహ్వానించింది. మీ అబ్బాయి ప్రవర్తన సరి కావాలంటే నాతో మీటింగుకు పంపండి అని అడిగింది. నాకు మా నాన్న గారంటే భయంతో కూడిన గౌరవము. ఆ మీటింగుకు అమ్మాయిలు వస్తారు ఏడిపిద్దాం అన్నారు. నా స్నేహితుని సలహా నచ్చింది. ఆ మీటింగు సమీపంలో టెక్కలిలో జరిగింది. సరదాగా వెళ్ళాము ఆ ప్రాంతమంతా ప్రశాంతంగా ఉంది.

**క్రీస్తును గురించి తెలిసికొనుట :** ఆ ఆరాధనా సమయంలో క్రీస్తు ప్రేమను గురించిన మంచి పాటలు పాడారు. అందరూ ఆసక్తిగా వినుటకు వేగిరపడుట గమనించాను. సుధాకర్ అనే వ్యక్తి స్పీకరుగా వచ్చారని చెప్పారు. నాలో ఉన్న బలహీనతలన్నీ వివరించి అవన్నీ తొలగించుట అవసరమని బోధించారు. నేను చాలా అనుమానపడ్డాను నా గురించి ఎవరైనా చెప్పారా? నాకు తొందర ఎక్కువ గనుక సుధాకర్ గారిని సమీపించాను. ఎవరైన నా గురించి చెప్పారా? వెంటనే ఆయన ప్రేమతో తమ్ముడా! నీకెవరు నీగురించి చెప్పలేదు గాని దేవునికి నీలో మార్పు అవసరమని తెలిసి నా ద్వారా వివరించారు అన్నాడు. అంతే కాదు నేను కూడ అన్ని మత గ్రంథాలు బాగా చదివాను నీకు ఆలోచించే మనసు ఉంటే క్రీస్తును తప్పక తెలిసికోగలవు. సుధాకర్ గారు చదువుకోమని క్రొత్త నిబంధన కీర్తనల పుస్తకం ఇచ్చారు. ఎందుకో చదవాలనిపించి ఆరంభించి మూడు నెలలలో చదివిననూ అర్థం కాలేదు. రెండవ సారి స్పీడుగా చదివాను. మూడవ సారి విమర్శించుటకు చదవాలనుకున్నాను నా జీవితానికి పాప విమోచకుడు అవసరమని గ్రహించాను. పాపంలోనే పుట్టాను పాపిగా జీవిస్తున్నా నని స్పష్టంగా గ్రహించాను. నాకు ఎన్నో శ్లోకాలు తెలుసు అసతోమ సద్గమయా వల్లె వేసేవాడిని. కానీ ఏ శ్లోకము నేను పాపిని అని తెలుపలేదు.

పాపము చేయు ప్రతివాడును ఆజ్ఞను అతిక్రమించును ఆజ్ఞాతిక్రమమే పాపము. పాపములను తీసివేయుటకై ఆయన ప్రత్యక్షమాయెనని మీకు తెలియును ఆయనయందు పాపమేమియు లేదు. 1యోహాను 3:4-5

నేను పాపినని గ్రహించి పశ్చాత్తాపంతో రక్షణ కావాలని తెలిసి తెలియని మాటలతో ప్రార్థన చేశాను. రక్షణ తరువాత బాప్తీస్మం ద్వారా క్రైస్తవుడిని కావాలని తలంచి డబ్బు కట్టాలా? నాకు బాప్తిస్మం కావాలి అని అడిగాను డబ్బు అవసరం లేదు రక్షణ ఉచితం అన్నారు.

నాలో చెప్పనాశక్యము కాని ఆనందముతో తేలియాడాను. హృదయంలో పాప భారం తొలిగిపోయింది. దైవిక లక్షణాలు వేదాలలో బైబిలులో ఎక్కడా అధికమో బేరిజు వేయగా క్రీస్తులో ఉన్న దైవత్వానికి తల ఒగ్గాను. నాలో కల్గిన మారుమనస్సు క్రీస్తు ప్రేమను ఇతరులతో పంచుకొనుటకు బలవంతం చేయగా నా తమ్ముడికి బైబిలు సందేశాలు, రక్షణ మార్గం వివరించాను. తక్షణం నా మాటలు నమ్మి క్రీస్తును రక్షకునిగా స్వీకరించాడు. నా మారుటి నాన్నకు తన బిడ్డలు క్రైస్తవ మతం స్వీకరించుట నచ్చలేదు. చదువుచున్న రెడ్ బైబిలును దూరం విసిరేసాడు. యేసు కావాలా మేము కావాలా తెలుసుకో అన్నాడు. యేసే కావాలంటే మా ఇల్లు వదలి వెళ్ళు అని కఠినంగా చెప్పారు. ఇల్లు వదలి క్రీస్తునే వెంబడింపదలిచాను.

4. క్రీస్తును వెంబడించి శ్రమలు ఎదుర్కొనుట :

యెహోషువాతో నిన్ను విడువను ఎడబాయను నిబ్బరంగా ఉండు అనే వాగ్ధానము బహు ధైర్యం కలిగించింది. నన్ను ఇల్లువదలివేయమన్నారన్న కోపం లేదు గానీ దేవుడే నన్ను పోషించగలడనే నమ్మకము ధైర్యం కలిగింది. నాకు కొంత భూమి ఉండేది కాని దానిని వదలుకొని చిన్న సూట్‌కేసుతో బయటకు వచ్చాను. గతంలో మా నాన్న డబ్బులు సమృద్ధిగా ఇచ్చేవారు. నా పాత స్నేహితుని దగ్గరకు వెళ్ళి ఏదైనా పని చేసుకుందాం అనుకొని వెళ్ళాను అనుకొనని రీతిగా ఒక పాస్టరు గారితో పరిచయం ఏర్పడింది. ఆయన ప్రింటింగ్ ప్రెస్‌లో చిన్న ఉద్యోగం ఇచ్చి ఒక చిన్న గదిలో ఉండమని ఆశ్రయమిచ్చారు. నా మొదటి సంపాదన కేవలం 110 రూపాయలతో అన్నం గంజితో వండుకొని తినేవాడిని గతంలో సినిమాలు షికార్లకు స్నేహితులకు విచ్చలవిడిగా ఖర్చు పెట్టిన నేను ఇబ్బందుల పాలయ్యాను. కొన్ని సార్లు కారం తెచ్చుకొని తిని గంజి అన్నంలో కలుపుకొని తిని తృప్తి పొందేవాడిని. ఎవరైన కూటములు పెట్టుకున్నప్పుడు మంచి భోజనం పెట్టేవారు. మంచి భోజనం తిన్నప్పుడు చాలా సంతోషించేవాడిని.

నేపాల్‌కు చెందిన ఆఫీసరుగారి భార్య తమ పిల్లలకు బైబిలు గురించి చెప్పమని అడిగి భోజనం పెట్టేది. మా పాస్టరు సహించలేక నన్ను చాలా అవమానకరంగా మాట్లాడి బాధించేవాడు. సిగ్గు లేకుండా ఎవరు అన్నం పెడితే వారి ఇంటికి వెళతావా? అని నేను ఉంటున్న గదికి తాళం వేయమని వాచ్‌మెన్ రాముడికి చెప్పాడు. చర్చి దగ్గరకు రానీయకు అన్నాడు. నాకు ఆ రోజు రాత్రి దోమల మధ్య పండుకొనే గతి పట్టింది. రాత్రంతా ఏడిచి ప్రార్థన చేశాను. పాస్టరు గారిపై కోపం పెట్టుకోవద్దని ప్రభువు బోధించగా మౌనం వహించి ఉదయమున లేచాను. నిరాదరణ పరిస్థితులలో పాస్టరుగారి వద్ద రెండున్నర సంవత్సరాలు గడిపాను. గది తాళం ఇచ్చి ఆదరించాడు. సహనం నేర్పించాడని దేవుని స్తుతించాను. ఆ రోజులలో అద్భుతంగా వరల్డ్ విజన్‌లో చిన్న ఉద్యోగం లభించింది.

**వివాహము క్రీస్తు దీవెన :**

దేవుని చిత్తంలో ఉద్యోగంలో స్థిరపడిన తరువాత నేను వెళ్ళే సంఘంలో పెద్దలు నా పట్ల శ్రద్ధ కలిగి నాకు మంచి అమ్మాయితో వివాహం చేయాలని తలపెట్టారు. నా వలె ఒంటరిగా క్రీస్తును నమ్మిన తృణీకరించబడిన ఆత్మీయ విశ్వాసిని నాకు భార్యగా నిర్ణయించారు. ఆత్మీయ పెద్దల సహకారంతో నా పెండ్లి ఖర్చులు నేనే భరిస్తూ కట్నం ఆశించక చాలా శ్రమించాను. పెండ్లి రోజు ముందు రాత్రి వంట పనులన్నీ నేనే చేశాను. నా స్వకీయులు నా పెళ్ళికి సహకరించలేదు, రాలేదు. కొందరు విశ్వాసుల సమక్షంలో వివాహం అయిన తరువాత భోజన సమయంలో నా స్వకీయులు కనిపించారు గాని ఆప్యాయంగా పలకరించలేదు. విమర్శలతో బాధించారు. మౌనంగా సహించి క్రొత్త పెండ్లి కూతురుతో నా ఇల్లు చేరాను. నాకు దేవుడిచ్చిన భార్య సహకారిగా భక్తి గల విశ్వాసి గనుక ఎంతో ఆనందంగా తృప్తిగా జీవించసాగాము.

నా జీవిత గమనాన్ని గమనించిన నా తల్లి కూడా క్రీస్తును నమ్మింది నా భార్య అత్త మామలను ప్రేమించి దయతో చూడడం వల్ల వారు వారు క్రీస్తుకు దగ్గరయ్యారు మా తండ్రికి నడుము వద్ద వెన్నెముక గాయపడి పడకలో ఉండగా మా ఇంటికి వచ్చారు. నా భార్య చూపిన ప్రేమ, మేము చేయు ప్రార్థనలు ఆయనను ఆకర్షించాయి.

మా తండ్రి కూడ క్రీస్తును ప్రేమించసాగాడు. మారు మనస్సు అనుభవంలో అందరం కలిసి ఉండుట ఆనందం కల్గించింది.

సేవకు పిలుపు : 1994వ సంవత్సరంలో సంపూర్ణ సేవ చేయాలని ప్రభువు నన్ను ప్రేరేపించాడు. అప్పటికే మూడు రాష్ట్రాలకు సంబంధించి పనిలో బాధ్యత తీసుకున్నాను. నేను పూర్తిగా మాని వేసి సేవకు వెళ్ళుటకు ఆలోచించసాగాను. నా భార్య జీతంపై ఆధారపడాలంటే ఇష్టం లేనందున జాప్యం చేశాను. దేవుని చిత్తం తెలిసికోవాలని ఆదివారం వరకు కనిపెట్టాను. నా భార్య నా సేవను నిర్లక్ష్యం చేయవద్దని తెలిపింది. నాగటిపై చేయివేసి వెనుకకు తిరుగరాదని సూటిగా హెచ్చరించింది. ఆలయంలో సందేశం నా నిర్ణయానికి సహకరించ గలదని నమ్మి ప్రార్థించాను. రిజైన్ ఇచ్చి ప్రభువునే సేవించు ఆశను కల్గి యున్నాను. నా కొరకు ప్రార్థించమని అందరికి చెప్పుకున్నాను. ఆదివారము రోజు ప్రసంగం ఆశీర్వాదం ముగించిన గెస్ట్ స్పీకరు విదేశీయుడు పేరు జాన్ గర్బరు గారు ఆయనకు ప్రవచన వరం అప్పటి వరకు లేదు. బాప్టిస్టు శాఖకు చెందినవాడు. నన్ను పిలిచి ఒక విషయం నీతో చెప్పాలని దేవుడు పదే పదే ప్రేరేపిస్తున్నాడు. నాకు చాలా ఆశ్చర్యం కలిగింది. మూడు ప్రశ్నలు నన్ను కదిలించాయి.

1. దేవుడు తన సేవకు పిలిచినపుడు జాప్యం చేస్తున్నావెందుకు?
2. నీ సేవకు సహకరించే భార్యను దేవుడిచ్చినా సందేహిస్తున్నావెందుకు?
3. నీవు చేస్తున్న పని వదిలివేయుటకు వెనుకంజ వేస్తున్నావెందుకు?

ఈ ప్రశ్నలు నన్ను గాఢంగా వేధించసాగాయి.

దేవుడు తన చిత్తాన్ని స్పష్టంగా బయలు పరచి నన్ను ఆత్మీయంగా బలపరిచారు. నా సేవను ప్రోత్సహించిన సేవకులంతా సంపూర్ణ సేవకు వస్తానని చెప్పగా చాలా తృణీకరించుట ఆశ్చర్యం కలిగించింది.

**6. మొదట ఆరాధన ఆరంభము :** నా సేవ మొదట మామిడి చెట్టు క్రింద ఆరంభించాను. నా సంఘ సభ్యులు కేవలం నా భార్య. ఆమె నాకు దశమ భాగం ఇచ్చేది అదే నా ఆదాయం. ఆ గ్రామంలో ముగ్గురు నామకార్థ క్రైస్తవులు ఉండేవారు. 1996లో సేవ ఆరంభించిన రెండు సంవత్సరాలలో 150 మంది

సంఘంలో చేరారు. వారంతా పేదవారే. మందిర నిర్మాణం కొరకు ప్రార్థించాను. రైతు కూలీలు ఎక్కువ చందా ఇచ్చేవారు లేరు. గతంలో సన్నిహితులు మూడు చెక్కులు పంపగా 30, 60, 25 వేల సొమ్ము లభించింది. ఒక వృద్ధుడు నన్ను పిలిచి తాజ్ హొటలులో 2 లక్షల 20వేల చెక్కు సేవకై ఇచ్చాడు. సంఘమునకు దేవాలయ నిర్మాణం ఆరంభించాను. పరిసర ప్రాంతంలో 59 గ్రామాలలో క్రైస్తవ మందిరం లేదు. 8 లక్షల ఖర్చుతో గొప్ప ఆరాధన స్థలం నిర్మించుటకు దేవుడే సమకూర్చాడు. క్రిస్మస్ పండుగ సమయాల్లో పిల్లలు 250 మంది పెద్దలతో కలిసి 900 ఆకులు భోజనానికి వాడేవారము. సువార్త చెప్పకుండా నిద్రపోయేవాడిని కాదు. కర్మెలు ప్రార్థనా మందిరం అని పేరు పెట్టాను. కర్మెలు మాస పత్రిక ఆరంభించాను. 16 శాఖలుగా సంఘాన్ని దేవుడు విశాలపరిచాడు. సేవకులకు 1200 జీతము ఇచ్చి పోషిస్తున్నాను. ప్రతి నెల 5వ తేదిలోపు వారికి జీతము ఇస్తున్నాను. 16 మంది సేవకులకు 30 వేలు అవసరం నేను పుస్తకములు ఉంచుకొనే లైబ్రరీలో లక్షా 65వేల రూపాయల ఖరీదు గల పుస్తకాలు సేకరించి అనేకుల ఆత్మీయ మేలు కొరకు శ్రమిస్తున్నాను. దేవుడు అందరికీ ప్రభువు ఆయనకు పక్షపాతం లేదు. ఆయన కొరకు గొప్ప వాటిని ఆశించాలి. గొప్ప కార్యాలు తలపెట్టాలి. ప్రతి ఒక్కరిని దేవుని ప్రేమ కలుగునట్లు ప్రేరేపించాలి. దేవుని రాజ్య వారసులగుటకు ప్రతి ఒక్కరిని ప్రోత్సహించి సిద్ధపరచాలి. ఇదే నా జీవిత ధ్యేయం. ప్రియ చదువరీ యవ్వనంలో ఉన్నచో భక్తిగల అమ్మాయిని భాగస్వామిగా ఎన్నుకొని సాక్షిగా జీవించండి వృద్ధులయితే నిరుత్సాహం దూరపరచి మీ అనుభవాలు పంచుకొనుచూ అందరి లో ప్రేమను పంచి క్రీస్తునే సేవించి నిత్యత్వం కొరకు సిద్ధపడాలి. మనం నమ్మిన ప్రభువు గొప్ప దేవుడు ఆయన దేవుడుగా గల జనులము ధన్యులము. దేవుడు అందరిని దీవించునుగాక ఆమెన్.

# 4. క్రీస్తు చూపిన దివ్య మార్గమును గూర్చి తెలిసికొని ఆ ప్రభువును సేవిస్తున్నాను.

**భీముడు (అబ్రహాము)**

**"అంత్య దినముల యందు మనుష్యులందరిపై నా ఆత్మను కుమ్మరించెదను". అపొ 2:17**

ప్రభువు నామములో మీకు వందనములు



అన్యజనుల కుటుంబంలో జన్మించాను. మాది కర్నూలు జిల్లా క్రొత్తపాడు గ్రామం. సరైన క్రమము గల జీవితం లేక జూదము, త్రాగుడు వ్యసనములకు గురి అయ్యాను. నాటు సారా, బీర్లు త్రాగేవాడిని. మనుష్యులను చంపేవారితో స్నేహం చేసేవాడిని. పేకాటలో ఎక్కువ డబ్బులు నష్టపరచుకునేవాడిని. నా భార్య బిడ్డలతో చాలా కష్టాలు శ్రమలు పడేది. క్రీస్తును నమ్మిన విశ్వాసులు నా భార్య కన్నీరు తుడచి క్రీస్తును నమ్ముకుంటే నా భార్య జీవితం బాగుపడుతుంది అని సలహా ఇచ్చారు. క్రీస్తును నమ్మిన వారి ద్వారా సంఘమును కనుగొని పశ్చాత్తాపంతో రక్షణ అనుభవం పొంది 3 సంవత్సరాలుగా క్రీస్తును ప్రేమను గ్రహించి బాప్తీస్మము తీసుకొన్నది. నా జీవితం చాలా భయంకరంగా మారింది. దొంగతనాలు చేసేవాడిని. నా స్నేహితులతో పాటు హత్య నేరం క్రింద జైలులో వేసారు. భయంకరంగా కొట్టి రోడ్డుపై ఈడ్చుకొని వెళ్ళారు. ఒక పెద్ద మనిషిని చంపితే డబ్బులు ఇస్తామని ఆశ చూపించారు. ఆ సంగతి నా భార్య తెలిసికొని ఏమండి చాలా పెద్ద తప్పు చేస్తున్నారు. దేవుడు క్షమించడు అని శిక్ష తప్పదు అని ఏడ్చి చెప్పింది. ఎవరిని చంపదలిచామో వారి కొరకు నా భార్య ప్రార్థన చేసింది. నాకు కూడ ఆ పని చేయుటకు సమ్మతం లేదు. నా స్నేహితులు నాపై దాడి చేసి ఎందుకు ఆగిపోయావని నన్ను బాధించారు. నా అసలు పేరు భీముడు నా భార్యకు కూడ పని ఇవ్వలేదు. బెదిరించారు. నాకు డబ్బులు చాలనందున గొర్రెలు దొంగతనం చేసి ఆ డబ్బుతో త్రాగేవాడిని. నా పిల్లలకు సరైన తిండి

లేదు. నా కుటుంబాన్ని రక్షించుకోవాలని స్థలము మారితే మంచిగా అవుతాననే ఉద్దేశ్యంతో కర్నూలు చేరాము. సరైన ఇల్లు లేదు డబ్బులు లేవు. డేరా వేసుకొని కాపురం పెట్టాము. కొన్ని సార్లు అడవిలో చెట్ల మధ్య నివసించేవాడిని. ఒకరోజు ఇంటికి వచ్చినపుడు నా భార్య కనిపించనందున బిడ్డలను అడిగాను. చర్చికి వెళ్ళింది అన్నారు. ఆ చర్చికి వెళ్ళి జుట్టు పట్టుకొని ఈడ్చుకుంటూ ఇంటి వరకు కొడుతునే ఉన్నాను. ఇది చూచిన సంఘస్థులు భయపడ్డారు. నా భార్య మోకరించి కన్నీటితో ప్రార్థన చేసింది. ఒక్క మాట కూడ మారు మాట్లాడలేదు. రోజంతా బయట తిరిగినా రాత్రి 12గం॥కు ఇల్లు చేరేవాడిని. హత్య చేసే స్నేహితులతో 5000 అడ్వాన్సు తీసుకున్నాను. ఆ రాత్రి బాగా తిని త్రాగి పేకాట ఆడాను. కేవలం 100 రూపాయలు మిగిలాయి. ఆ డబ్బుతో మరలా కల్లు తాగి ఇల్లు చేరాను. భయంకరమైన దుర్వాసన ఉన్నందున మందు త్రాగలేకపోయాను. నా భార్య సంఘ విశ్వాసులతో కలిసి ప్రార్థించు సమయంలో నేను ప్రార్థించు వేళలో మొదటి సారిగా భయం ఆవరించింది. గతంలో 10 మంది పోలీసులు కొట్టినా భయపడని నేను ఆ రోజు భయం కలిగి త్రాగలేకపోయాను.

నా భార్య నా పరిస్థితిని చూచి నీకు గల భయం పోవాలంటే చర్చిలో పాస్టరు దగ్గరకు వెళితే ప్రార్థన చేస్తారు. నెమ్మది కలుగుతుందని ధైర్యం చెప్పింది. ఎందుకో నా మనసులో నా భార్య మాట వినాలనిపించింది. ఆమెతో పాటు చర్చికి వెళ్ళాను. ఆ సమయంలో ఆరాధన జరుగుతుంది, ఇశ్రాయేలు పేరు గల పాస్టరుగారు అర్థవంతమైన పాటలు పాడుట, ఆరాధన తరువాత సువార్త వాక్య సందేశాన్ని అందించారు వారు ఏమి చెప్తున్నారో నాకు అర్థం కాలేదు. చివరకు అయ్యా, యేసు క్రీస్తును నమ్మండి ఆయనే సజీవుడైన దేవుడు నమ్మిన వారిని బాగు చేస్తాడు. ఎంత పాపినైన క్షమిస్తాడు జీవితాన్ని పూర్తిగా మార్చగలడు. అప్పుడు నేను పాపిని క్షమించు ప్రభువా అని ప్రార్థన చేశాను నా పాపాలు క్షమించి భయాలు తీసివేసి ధైర్యం ఇచ్చాడు. ప్రశాంతంగా ఇల్లు చేరాను. త్రాగుడు మాని వేశాను. బీడిలు త్రాగడం మానలేకపోయాను. ఒక సారి మురికిలో పడియుండగా వృద్ధుడు కర్రతో లేపాడు కన్నీటితో ప్రార్థన చేసి వ్యసనాలన్నీ మాని వేశాను. మూడు సంవత్సరాలు క్రీస్తు ప్రేమలో

కొనసాగాను. తరువాత బాప్తీస్మం తీసుకొని భీముడు పేరును అబ్రహాముగా మార్చారు. నాకు ఆరు మంది సంతానము. పెద్దమ్మాయికి పెండ్లి చేశాను. పెద్దమ్మాయి 18 రోజులలో అనుమానస్పదంగా మరణించింది. నేను అల్లుడిని చంపాలనుకున్నాను నా కుమార్తె శవం ముందు ఉండగా దేవుని స్వరం విన్నాను దేవుడు నాతో నిన్ను క్షమించాను కదా నీవు నీ అల్లుడిని క్షమించు అని అంతరాత్మ బోధించింది. క్రీస్తును నమ్మిన తరువాత కష్టించి పని చేస్తూ డేరా ఉన్న స్థలములో ఒక ఇల్లు సంపాదించుకోగలిగాను. నా బిడ్డలు నాతో ఆనందం గా గడపసాగారు. నేను తీసుకెళ్ళిన 10 రూపాయలతో కుటుంబమంతా భోజనం తిని ఆనందంగా ఉండేవారము. నేడు నేను నా కుటుంబం యెహోవాను సేవిస్తున్నాము. ముగ్గురు బిడ్డలకు పెండ్లి చేశాను. 12 మంది మనుమ సంతతితో దేవుడు దీవించాడు. మన సమాజంలో కులం కాదు గుణము ప్రధానమైనది. నేను దొంగగా ఉన్నప్పుడు పోలీసులు వెంబడించి పట్టుకొనేవారు కొడవళ్ళు, చాకులు పట్టుకున్న చేతితో నేడు బైబిలు పట్టుకొని క్రీస్తు కొరకు సాక్షిగా జీవిస్తున్నాను. ఎంతో ఆనందం, సమాధానం, తృప్తి లభిస్తుందని తెలిసికొన్నాను. విగ్రహారాధన నుండి త్రాగుడు వ్యసనం నుండి సర్వ శక్తి గల దేవుడు నన్ను వెదకి రక్షించారు. నా పాత రోత జీవితాన్ని క్షమించి నూతన వ్యక్తిగా మార్చారు.

ఈ సాక్ష్యం చదువుతున్న చదువరీ ఎంత పాపినైననూ యేసు చేర్చుకొనునని ప్రకటించుచున్న నేను, మీరు మనం అందరం కలిసి క్రీస్తేసు ప్రేమను ప్రకటిస్తూ ధన్యులముగా పరలోక రాజ్యం చేరాలని నా దీన ప్రార్థన. ఆమెన్

# 5. నిత్య జీవమును వాగ్ధానముగా ఇచ్చి నరకమును తప్పించిన యేసు నా రక్షకుడు

**మాదారపు శ్యామ్ సుందర్**

**"యేసు క్రీస్తు అందరికి ప్రభువు". అపొ 10:36**

ప్రభువుకు స్తుతి మహిమ కలుగును గాక
మన ప్రభువువైన యేసు క్రీస్తు అనుగ్రహించిన ఉచిత రక్షణకు, అద్భుతాలు అనుభవించుటకు నేను ప్రత్యేక్షసాక్షిని, ప్రభువు సదా ఘనతకు యోగ్యుడు



పరిచయం: నేను హిందూ ఆచారములను పాటించు వ్యాపారస్తుల కుటుంబము లో జన్మించాను. వరంగల్ జిల్లాలో గీసుకొండ మండలం, వూకల్ హవేలి అనే చిన్న గ్రామంలో ఉండేవారము. మా తండ్రి పేరు మాదారపు కొమరయ్య మా తమ్ముడు ఆగయ్య. మా గ్రామంలో ఒక క్రైస్తవురాలుండేది. ఆమె అందరి క్షేమం కోరి కన్నీటితో ప్రార్థన చేసేది. కొందరి ద్వారా ఆమె ప్రార్థనలు కోరి మా నాన్న నా కొరకు, తమ్ముని కొరకు ఆశతో ప్రార్థనలు చేయించాలని తీసుకొని వెళ్ళారు. మేము బాగా చదువుకొని వృద్ధిలోకి రావాలని దేవుని దీవెన మాపై ఉండాలని నాన్న కోరిక. మాకు యేసు క్రీస్తు గురించి ఏమీ తెలియదు. ఆమె చేసిన ప్రార్థన అర్థము కాలేదు. ఎంతో ప్రేమతో, కన్నీటితో మా కొరకు ఆరీతిగా దేవునికి విజ్ఞాపన చేసిన జ్ఞాపకము మర్చిపోలేదు. మా నాన్న పెద నాన్న, చిన్నాన్నలంతా ఉమ్మడి కుటుంబంగా జీవించేవారము. కొంత కాలమయ్యాక ఆస్తులు పంచుకొని విడిపోయాము. నాకు ఒక అక్క ఆమె వివాహము జరిగించాము. దురదృష్ట వశాత్తు నేను ఇంటరులో ఉండగా నాన్నకు గుండెపోటు వచ్చి అకస్మాత్తుగా మరణించారు. మాకున్న కొద్ది సొమ్ముతో పిండి మరపెట్టి వ్యాపారము ప్రారంభించాము. కొంత కాలానికి నాకు వివాహం జరిగింది. ఏ వ్యాపారం చేసిననూ విపరీతంగా నష్టం వచ్చేది. మా స్వకీయులంతా ఏడు సంవత్సరాలుగా శని ఉంటుందన్నారు. పరిస్థితులేమి

మారలేదు పదనాలుగు సంవత్సరాలు కనిపెట్టమన్నారు. ఎన్నో నోములు పూజలు చేసేవారము. చాలా పుణ్య క్షేత్రాలు దర్శించాను. మరొక 21 సం॥ వరకు శని తప్పదు అన్నారు. మాకున్న పరిస్థితులు ఏమీ మారనందున ఉన్న కొద్ది ఆస్తిని అమ్మి వరంగల్‌లో స్థిరపడ్డాము. నేను నా తమ్ముడు భార్య చిన్న ఉద్యోగాలు చేసే వారము. అప్పు చేసి రెండు జీపులు ఒక పేపరు ట్రాన్స్ పోర్టు అందరం నడిపించేవారము. అప్పులు పెరిగాయి. షాపు మూసివేశాము. జీపులు అమ్మి వేశాము. నా కొక కుమార్తె జన్మించింది. నేను తమ్ముడు మరలా స్థలము మార్చి హైదరాబాద్ చేరాము. ఒక ప్రైవేట్ ప్రెస్‌లో ఉద్యోగం పొందాము. ఒక వ్యక్తితో పరిచయం అయిన తరువాత అప్పుచేసి ప్రెస్ ప్రారంభించాము. ఆ వ్యక్తి చెడు వ్యసనాలకు బానిస అయ్యాడు. మరొక కుమార్తెను దేవుడు ఇచ్చాడు. ప్రెస్ సరిగా నడవడం లేదు. ఒక క్రైస్తవ విశ్వాసి మా ప్రెస్‌లో దైవజనుని సాక్ష్యం ముద్రించాలని మాతో సంప్రదించాడు.

## క్రీస్తుతో పరిచయం :

ఆ దైవజనుని సాక్ష్యము ముద్రించి అనేకులకు క్రీస్తు ప్రేమను ప్రకటించాలని ఆశించి వచ్చిన వ్యక్తి నా తమ్ముడితో మాట్లాడాడు. మీ పరిస్థితి చూస్తే కష్టాలలో ఉన్నారని గ్రహించాను. క్రీస్తు యేసు గొప్ప రక్షకుడు ఆయనను నమ్ముకోండి మీ పరిస్థితులన్నీ చక్కబడతాయి ఇది నా అనుభవం అని చెప్పాడు. నా తమ్ముడు కాస్త నమ్మిన వెంటనే అంబర్ పేటలో ఉన్న హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చి పాస్టరు అబ్రహాం కె.డి.యస్ గారి దగ్గరకు మా తమ్ముడిని తీసుకొని వెళ్ళారు. ఆయన సవివరంగా సువార్తను బోధించారు. నా తమ్ముడు నమ్మి రక్షణ అనుభవం బాప్తీస్మం ద్వారా క్రీస్తు విశ్వాసిగా మారాడు కానీ పరిస్థితులు మారలేదు. నా ఆరోగ్యం క్షీణించింది ప్రెస్ నడువనందున అప్పుల వాళ్ళు తాళం వేసి తాళం స్వాధీనం చేసుకున్నారు. నా అసహాయ స్థితిని చూచిన నా తమ్ముడు తాను నమ్మిన సంఘానికి నన్ను తీసుకొని వెళ్ళాడు. సంఘంలో రక్షణానుభవం ద్వారా బాప్తిస్మం స్వీకరించ దలచిన వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించుచుండగా నేను వెళ్ళాను.

**రక్షణ బాప్తీస్మం పొందుట :** పాస్టరు గారు చెప్పే మాటలు నాకు అర్థము అయ్యాయి. ఎదో ప్రశాంతత నెమ్మది కలిగి ఆ మాటలు వినాలనే ఆసక్తి కలిగింది. గతంలో గొప్ప విగ్రహారాధికుడను గానీ క్రీస్తును గురించిన మాటలు నమ్మాలనిపించింది. మన ప్రభువైన యేసు క్రీస్తు నిజమైన దేవుడు, సృష్టికర్త, రక్షించే దేవుడు ఆ దేవుడు సజీవుడు, ప్రతి పరిస్థితిని చూస్తున్న దేవుడు ఈ మాటలు నాతోనే చెప్పిన అనుభూతి కలిగింది. నా గతంలో పిచ్చిగా సినిమాలు చూసేవాడిని. వ్యర్థమైన వ్యక్తులతో స్నేహం చేసేవాడిని పాస్టరు గారి మాటలు విని వెంటనే క్రీస్తును రక్షకునిగా స్వీకరించుటకు పాస్టరు గారు చెప్పినట్లు పశ్చాత్తాపంతో ప్రార్థన చేశాను. గొప్ప రక్షణానందం కలిగింది. అందరితో బాప్తిస్మం కూడ తీసుకున్నాను. ఆ తరువాత క్రీస్తును వెంబడిస్తూ ప్రార్థన వాక్యం, సహవాసం, రొట్టె విరచుటయందు ఎడతెగక ఆసక్తితో ప్రభును సేవిస్తూ గడపుట నాకిష్టమైనది.

నా అప్పుల బాధలు తొలగిపోలేదు. పాస్టరు గారు మా పరిస్థితి గమనించి చర్చిలోనే ఉండమని అనుమతించారు. పాస్టరు గారు చాలా మంది సమస్యల కొరకు, అవసరతలో ఉన్నవారి కొరకు, వ్యాధి బాధలలో ఉన్న వారి కొరకు ప్రార్థన చేసేవాడు. ఒక స్త్రీ కొరకు ప్రార్థించు సమయంలో నన్ను కూడ ఏకీభవించమని చెప్పారు. మీరు ఏ స్థితిలో ఉన్ననూ గతమంతా పాతిపెట్టి పాతవి గతించెను ఇదిగో సమస్తము క్రొత్తవాయెను దేవుని మనస్సుతో స్తుతించి ఆరాధించాలని చెప్పారు. వారం క్రితం బాప్తీస్మము తీసుకున్న నేను దేవుని ఆరాధిస్తునే ఉన్నాను. ఏడుస్తూ నా పరిస్థితి దేవునికి తెలుపగా వింతైన దర్శనాన్ని చూచాను. "బాబు నేను నిన్ను ఎత్తు కుంటాను రావయ్యా అని తెల్లని వస్త్రములతో ఉన్న ఒక వృద్ధుడు పిలచుట కనిపించింది. పాస్టరు గారు నా పరిస్థితిని గమనించి ఏమయింది అని అడిగారు నా దర్శనం అంతా వివరించాను. బాబు విచారపడవద్దు దేవుడు నిన్ను దర్శించాడు కదా నీ పరిస్థితులన్నీ మారిపోతాయి. ఇక ఇంటికి వెళ్ళు అని నాతో చెప్పారు. ఇంటి దగ్గర పరిస్థితులు మారలేదు. అప్పులవారు వచ్చి చంపుతామని బెదిరించేవారు చాలా బాధ కలిగేది. పాస్టరు గారు మా పరిస్థితిని బట్టి భారంతో ప్రార్థిస్తూ

సంఘ సభ్యుడైన పోలీసును పరిచయం చేశారు. పోలీసుల సహాయంతో అప్పుల వారి బెడద కాస్త తగ్గింది. నా పరిస్థితికి జాలిపడి మీరేమి చెల్లించనవసరం లేదని కొందరు క్షమించారు. నా భార్య కూడ ప్రభువును నమ్మి బాప్తీస్మం తీసుకున్నది. నెమ్మదిగా పని చేస్తూ అందరము కలిసి అప్పులన్నీ తీర్చుటకు ఆరంభించాము. 21 రోజులు, 40 రోజులు ఉపవాసం చేసి ప్రార్థన చేశాము. మొత్తం కుటుంబమంతా దేవుని సేవిస్తూ సంఘారాధనలలో క్రమంగా పాల్గొని ఆత్మీయ మేలులు పొందుచూ క్రైస్తవ విశ్వాసులుగా క్రీస్తును ప్రేమిస్తూ కాలం గడిపాము. మా పిల్లలు సండే స్కూలుకు వెళ్ళుచూ బైబిలు జ్ఞానం పొందుచూ ఆనందిస్తున్నారు. పాస్టరుగారు చెప్పినట్లు అవసరంలో ఉన్నవారి కొరకు ఆయనతో ఏకీభవిస్తూ ప్రార్థిస్తూనే ఉన్నాను. నా అప్పుల బాధ క్రమంగా సమసిపోసాగింది. మా కుటుంబమంతా మేలులను పొందుచున్నాము. ఆ రోజుల్లో నెనొక ప్రెస్‌లో పని చేస్తున్నాను. అందరూ మధ్యాహ్న సమయంలో భోజనం చేయు వేళలో మరొక సారి గొప్ప అనుభవాన్ని పొందాను.

**రెండవ సారి ప్రభువు దర్శించుట :** మరలా వృద్ధుడైన వ్యక్తిగా కాక ఈ సారి స్వరం విన్నాను. నిన్ను నీ కుటుంబ కొరకు మాత్రమే కాదు గాని అనేకుల రక్షణార్థము నీవు సేవ చేయాలని నిన్ను ఏర్పరచుకున్నాను. నా సేవ చేస్తావా? అన్నారు. దేవుని చిత్తం గ్రహించాలంటే ఉపవాస ప్రార్థన చేయాలనే ఆశతో 21 రోజులు ఉపవాస ప్రార్థన చేయు సమయంలో 18 దినమున మరొక దర్శనం పొందాను.

**మూడవ దర్శనం పొందుట :** నా దర్శనం గతంలో మా ఉమ్మడి కుటుంబాలు నివసించిన ఇల్లు కనిపించింది. పిండిమరలో పని చేస్తున్నవారు ఉరి వేసుకొని మరణించుట చూచాను. నన్ను ప్రభువు ప్రశ్నించారు. నీ వాళ్ళు ఈ రీతిగా మరణించుచుండగా నీకు చింత లేదా? నాలో అలజడి ఆరంభమైంది. నా దర్శనం గురించి పాస్టరుగారితో చెప్ప దలిచాను. 21 రోజుల ముగింపు రోజున మూడు విషయాలలో జాగ్రత్త వహించి బాధ్యత తీసుకోవాలని తెలిపారు. మొదటిగా దేవుని రాజ్యాన్ని, నీతిని వెదకాలి. రెండవదిగా జన్మనిచ్చిన తల్లిదండ్రులను స్వకీయులను గురించి ఆలోచించాలి. మూడవదిగా పుట్టి

పెరిగిన ప్రాంతాన్ని ఎన్నడూ మర్చిపోరాదు. పిల్లల చదువులకు భంగం చేయరాదని ఆలోచించుచుండగా పాస్టరుగారు 24 గంటలు ప్రార్థించాలని తెలియజేశారు. సంఘస్తులంతా వంతుల వారిగా సంఘంలో ప్రార్థించు బాధ్యతగా నా వంతు ఉదయం 4 గంటలకు ప్రార్థన ఆరంభించాను అదే సమయానికి ప్రార్థనలను నడిపించు బాధ్యతను నాకప్పగించారు. 200 రోజులుగా ప్రార్థనలు చేస్తునే ఉన్నాను.

**నాలుగవ దర్శనం :** దైవ దర్శనంలో ఒక వృద్ధుడు తెల్లని వస్త్రములతో కనిపించాడు. ఆయన ధరించిన చొక్కా ఎడమ భాగంపై అక్షరాలతో వ్రాసిన మాటను చదివాను. నన్ను ప్రేమిస్తావా? నాకు దు:ఖం కలిగింది. ఏడుస్తునే ఉండగా నా ప్రక్కన వచ్చి కూర్చున్నారు. ప్రార్థించుచునే ఉన్నారు. ఇక్కడ ప్రార్థన చేయాలంటే 40 రోజుల ఉపవాసం కావాలి అనగా? నేను ఉపవాసం చేసి 2000 సం॥ అయింది అని చెప్పారు. ఇదంతా దర్శనంలో చూస్తూ ఏడుస్తూ ప్రార్థించుచుండగా పాస్టరుగారు నన్ను సమీపించి ఏమి జరిగిందని ప్రశ్నించారు ఆ దర్శనం సంభవించిన సమయం 4 గంటలు నేను కళ్ళు తెరచి చూడగా ముసలి వ్యక్తి కనిపించలేదు. దేవుడే మాట్లాడారని స్పష్టంగా అర్థమయింది. రోజు తెల్లవారి లేచి ప్రార్థనలు చేయుట, నా పని చేసుకొనుటలో నిమగ్నమవు చుండగా నా ఆరోగ్యము సన్నగిల్లింది. డాక్టరును సంప్రదించగా ఏ రోగం లేదన్నారు. కేవలం పాస్టరు గారి ప్రార్థన ద్వారా పూర్థిగా స్వస్థత లభించింది

**7. సేవ కొరకు ప్రభువు పిలుపునందుకొనుట :**

పాస్టరు గారు నా జీవితంపై శ్రద్ధ వహిస్తూ దేవునికి నా సేవ పట్ల ఆయన చిత్తము నెరవేరునట్లు అని ప్రార్థించగా తప్పక పని మానివేసి సంపూర్ణ సేవ లోకి రావడము దేవుని చిత్తమని సూటిగా చెప్పారు. దేవుని చిత్తానికి లోబడి ఉద్యోగాన్ని వదలుకొని కాపరితో ప్రార్థన చేయించుకున్నాను. పాస్టరు గారు కొన్ని ప్రాంతాలకు పంపేవారు. నా స్వంత గ్రామంలో క్రీస్తు సువార్త బోధించాలని సూటిగా హెచ్చరించారు.

**అద్భుతముల ఆరంభం :**

విశ్వాస సహితమైన ప్రార్థన రోగిని స్వస్థపరచును. యాకోబు 5:15 ప్రభువు అతని లేపును అతడు పాపం చేసినవాడైతే పాప క్షమాపణ నొందును. నూనె రాసి యేసు రక్తముగా దేవుడు చేయునని నమ్మి ప్రార్థించిన వెంటనే పుట్టుకతో చెవుడు, మూగగా ఉన్న నాలుగు సంవత్సరాల పాప మొదటి సారిగా మాట్లాడింది. మరణపు అంచులో చనిపోతాడన్న వ్యక్తి బ్రతికాడు. దేవునికే సదా మహిమ కలుగును గాక. అద్భుతాలు జరిగే సమయంలో మమ్ములను నిరాశలోకి దిగజార్చుట కొరకు సాతాను కలుగజేసిన శోధనలు ఎదుర్కొన్నాము. నా భార్యకు చాలా పెద్ద ప్రమాదము జరిగినందున డాక్టర్లు బ్రతుకుట కష్టమని చెప్పారు. 32 కుట్లు వేసి మెదడు ఆపరేషన్ చేశారు. కోమాలోకి చేరునని డాక్టర్లు చెప్పారు. పాస్టరు గారి ప్రార్థనలు, నా కన్నీటి ప్రార్థనను దేవుడు ఆలకించి అంగ వైకల్యం లేకుండా చేసి దేవుడు కాపాడాడు. సంఘము ప్రార్థన చేసిన వెంటనే బంధింపబడిన పేతురు చెరసాల నుండి విడుదల పొందన రీతిగా పాస్టరు గారు మరియు సంఘ ప్రార్థన ఫలితంగా మా కుటుంబంలో ఆర్థిక స్థితి మారింది. నా రక్షణ సేవ, నా భార్య స్వస్థత ఇవన్నీ అద్భుతాలుగా అనుభవించి సాక్ష్యము చెప్పుట ద్వారా అనేకులు రక్షణ పొందసాగారు. దేవుడు నన్ను సేవకు రమ్మని పిలిచిన పిలుపుకు లోబడుటను బట్టి ఆయన నాకు ఇమ్మానుయేలుగా తోడుగా ఉండుటను బట్టి ప్రభుని సేవలో సత్ఫలితాలను చూస్తూ ఆనందిస్తూ కొనసాగుచున్నాను. ప్రభువు మాట చొప్పున స్వకీయుల రక్షణ భారము నాపై ఉంది గనుక ప్రార్థన ద్వారా దేవుని చిత్తము గ్రహించి ఆయనను సేవించు ధన్యత ఇచ్చిన నా రక్షకుని స్తుతించి కృతజ్ఞతలు సమర్పిస్తు న్నాను.

ప్రభువు కృప వలన నా జీవితంలో 10 సం॥ పూర్తి అయ్యాయి. ఇప్పుడు నేను వరంగల్‌లో సిదిపేట జిల్లా రాంపూర్ లోను వరంగల్ జిల్లా ఊకొల్లులో ఇంకా చుట్టు ప్రక్కల అనేక గ్రామాలలో దేవుని సేవ జరిగించుచున్నాను. ప్రభువు నా పిల్లలకు మంచి చదువులు మంచి ఉద్యోగములు ఇచ్చారు. దేవునికే మహిమ కలుగును గాక. ప్రియ చదువరీ, క్రీస్తు సజీవుడు మనలను రక్షించి నడిపించి నిత్య జీవానికి వారసులనుగా చేస్తారని నమ్మండి. ఆయనను వెంబడించి సేవించండి. ప్రభువు మీకు తోడుగా ఉండును గాక. ఆమెన్

# 6. ఎన్నిక లేని నన్ను ప్రభువు దర్శించి ప్రేమించి గొప్ప రక్షణ నిచ్చారు.

**బత్తుల వరలక్ష్మి**

**"మీరు నన్ను ఏర్పరచుకొనలేదు. మీరు నా పేరట తండ్రిని ఏమి అడుగుదురో అది ఆయన మీకు అనుగ్రహించునట్లు మీరు ఫలించుటకును మీ ఫలములు నిలిచియుండుటకును నేను మిమ్మును ఏర్పరచుకొని నియమించితిని". యోహాను 15:16**



ప్రభువు దివ్య నామములో మీకు వందనములు

పరిచయం : నేను సాధారణ హిందూ కుటుంబంలో జన్మించాను. సరైన ప్రేమ, ఆదరణ అందుకోలేని ఆడపిల్లగా బాధ నిండిన జీవితాన్ని ఎదుర్కొన్నాను బాల్యం నుండి దేవుడు ఎవరు? ఎలా కనుగొనాలి అనే ఆలోచన ఉండేది. మనుషులు భూమి మీదకు ఏరీతిగా వచ్చారు? ఎందుకు పుట్టాలి? ఎందుకు మరణించాలి, మరణం తరువాత ఎక్కడికి వెళ్తాము? సృష్టిని ఎవరు చేశారు? ప్రాణము ఎలా వచ్చింది? ఎలా కొల్పోతాము? జంతువులు, పక్షులు ఎలా సృజింపబడ్డాయి? సూర్య చంద్ర నక్షత్రములు ఎలా ఏర్పడ్డాయి ప్రకృతిలో పువ్వులు అంత అందంగా ఎందుకు ఉన్నవి? నాలో ఉన్న ప్రశ్నలు అలాగే మిగిలిపోయాయి. ఆరుబయట పండుకొని నక్షత్రాలు చూస్తూ ఆశ్చర్యపడేదాన్ని సృష్టిని నడిపించుచున్న దేవునిని నేను తెలిసికొనగలనా? నా తల్లిదండ్రులకు 6 మంది సంతానంలో ముగ్గురు మగ పిల్లలు, ముగ్గురు ఆడపిల్లలం నేను ఆడపిల్లగా రెండవ అమ్మాయిగా పుట్టాను. వరలక్ష్మి వ్రతం రోజు పుట్టినందున వరలక్ష్మి అని పేరు పెట్టారు. విగ్రహాలకు పూజలు చేసేవారము

బాల్యంలో దేవుని దర్శనం పొందాను. ప్రభువు బాల్యంలో నన్ను సమీపించారు. తెల్లని వస్త్రములు ధరించారు నా దగ్గరకు వచ్చి ప్రేమతో తన చేతులతో నన్ను ఎత్తుకున్నారు, అమ్మా, నేను ఎవరినో నీవు తెలిసుకోగలవు అని చెప్పారు. వస్త్రములు తెల్లగా ఉన్నవి నాకు కలలో ఆ రీతిగా మూడు సార్లు తెల్లని

వస్త్రములతో కనిపించారు. నీకు అన్ని పిచ్చి కలలు వస్తాయి, పిచ్చి ప్రశ్నలు వస్తాయి, అందరి పిల్లలవలె ఉండవు అని కోపపడింది అమ్మ.
నాన్నకు చెపితే తిట్టినారు. ఇంకా ఎవరికి నేను ఆ విషయాలు చెప్పలేదు. నేను 1978లో జన్మించాను. బాల్యంలో కుక్కలు గట్టిగా అరుస్తూ నన్ను చుట్టు ముట్టగా భయంతో దేవుడా నన్ను కాపాడండి అని గట్టిగా అరిచాను. కుక్కలు దూరం వెళ్ళాయి. దేవునికి వందనాలు. ఆ రోజులలో నిజమైన దేవుడు ఎవరో తెలియదు. నన్ను ప్రతి క్షణం కాపాడిన దేవునికి స్తుతి కలుగును గాక.

రెండవ అద్భుతము: నేను 11సం॥ వయసులో ఉండగా చాలా పెద్ద వర్షము వచ్చింది రోడ్డులన్ని మునిగిపోయాయి. బ్రతికి బయటకు రాగలననే ఆశ లేదు. దేవుడా నన్ను కాపాడు అని గట్టిగా ఏడుస్తూ అరుస్తూ ప్రార్థన చేశాను. ఎవరో ఒక వ్యక్తి నీటిలో నుండి పట్టుకొని నన్ను రక్షించారు. ఇది దేవుని హస్తమని నమ్మాను. నేను చదువుకొనుటకు ప్రభువే నాకు సహాయం చేశారు. నా పిన్ని కొడుకు మా అమ్మతో పెద్దమ్మ చెల్లిని బాగా చదివిస్తే మంచి జ్ఞానం వస్తుంది. మంచి భవిష్యత్తు ఉంటుంది అని చెప్పగా మంచి స్కూలులో చేర్పించారు మంచి మార్కులు వచ్చేవి. చాలా కష్టపడి చదివేదానిని. కొంచెం ఇంగ్లీషు కూడా నేర్చుకున్నాను. తెలుగు ఇంగ్లీష్ చదువగలను, వ్రాయగలను. నాకు ప్రకృతి దృశ్యాలన్ని గమనించి వ్రాయాలని కోరిక. సముద్రం, పొలాలు, చెరువు చూచి ఆనందించుట చాలా ఇష్టం. అక్క వివాహం అయిన తరువాత వాళ్ల ఊరిలో ఒక చెరువు ఉండేది. వారి ఇంటికి వెళ్ళినపుడు బంధువుల అమ్మాయి నాతో చెరువు దగ్గరకు వెళ్దామా? అని అడిగేది. ఆ అమ్మాయికి ఈత వచ్చు నాకు రాదు. కాసేపటికి నాతో వచ్చిన అమ్మాయి కనిపించలేదు. నీరు నా చుట్టు ఉంది భయం కలిగింది. మనసులోనే దేవుని తలచుకున్నాను. తెల్లని వస్త్రములు ధరించి తెల్లని తలపాగతో మెరుస్తున్న కళ్ళతో ఉన్న వ్యక్తి చిన్న బొమ్మను లాగినట్టు నీటిలో నుండి తన హస్తముతో లాగి ఒడ్డుకు చేర్చాడు. మరలా ఆయనను చూడాలనిపించెంత అందమైన ముఖమును చూచాను. ఎవరు అని గమనించగా అదృశ్యమయ్యారు. నేను ఈ విషయం ఎవరికి తెలుపలేదు. నాకు యేసయ్య ఎవరో తెలియనప్పటికీ యేసయ్యకు నేను

తెలుసు ఆపదలలో నన్ను కాపాడుచునే ఉన్నారు. దేవుడు నాకు చేసిన మేలులన్నిటిని మరువలేను. నా పెళ్ళి చేయదలిచిన నా తల్లిదండ్రుల వద్ద కట్నం ఇవ్వడానికి గాని ఖర్చులకు గాని డబ్బులేదు. వాళ్ళిద్దరు గొడవలతో అరచుకొనుట గమనించేదాన్ని వారికి నా వివాహం చేయుటకు భారమయింది. నీవు చనిపోతే నాకు భారము తగ్గుతుంది. లేకపోతే అమ్మ నన్ను బ్రతుకనీయదు. అని కోపంతో తిట్టేవారు. మా నాన్నకు గవర్నమెంటులో చిన్న ఉద్యోగం ఉండేది. బాగా త్రాగేవాడు గనుక ఖర్చులకు డబ్బులు ఇంట్లో ఇచ్చేవారు కాదు. తినడానికి కడుపు నిండా భోజనం దొరికేది కాదు. అన్నయ్య, అమ్మ చాలా శ్రమ పడేవారు. ఏ తండ్రి అయినా తన స్వంత కుమార్తెతో చనిపో అని చెప్పగలరా? నేను చనిపోతే 6 మందికి తండ్రి ఉండడు మీ అమ్మకు భర్త ఉండదు. నీవు చనిపోతే మాకు ఖర్చు తగ్గుతుంది అనేవారు చాలా ఏడ్చి బాధపడేదాన్ని. ఈ మాటలన్నీ మూడు నెలలుగా సహించి చివరకు మరణించాలని నిర్ణయించుకున్నాను. నేను ఇంట్లో ఉన్న మాత్రలను దాదాపు 100 తీసుకొని మ్రింగాను మా అన్నకు అనారోగ్యం ఉండగా నా పేగులు కోస్తే బాధ పడినంతా నొప్పి కలిగింది. వెంటనే డాక్టరు వద్దకు తీసుకొని వెళ్ళారు. డాక్టరు కోపపడి మందు ఇవ్వగా వాంతి అయింది. నా దేవునికి నా సేవ అవసరమని ఎంచి నన్ను బ్రతికించారు. నీ వెందుకు ఆత్మహత్య ప్రయత్నం చేశావు నీ బాధ ఏమి అని అడిగినను నేను జవాబు చెప్పలేదు. దేవుడు నన్ను కనికరించి బ్రతికించి నా వివాహము కూడ స్థిరపరిచారు.



**వివాహము శ్రమ జీవితము :** మా మేనత్త కుమారుడు నన్ను పెండ్లి చేసుకోవాలని ముందుకు వచ్చారు. చాలా ఘనంగా జూన్ 13 1993లో వివాహం జరిగింది. నా పెళ్ళి సమయంలో చాలా మంది బంధువులు సహాయము చేశారు. పెండ్లి పత్రిక ఇచ్చిన ఇంట్లో డబ్బులు, బియ్యము ఇచ్చి ప్రేమ చూపారు. అమ్మ వాళ్ళు ఇల్లు కట్టుకున్నారు. అమ్మ నాన్న ప్రశాంతంగా క్రొత్త ఇంటిలో జీవించుట నాకు పెళ్ళి చేసినందుకు ఆనందపడ్డారు. నాకు దేవుడు చేసిన మేలులు అనేకములు అవి వివరిస్తూనే ఉంటాను.

బాల్యంలో దురాత్మలు సంధించుట : చిన్నప్పుడు స్నేహితులతో ఆడుకొని చింతకాయలు తెంపడానికి వెళ్ళాము. చెట్టు క్రింద దురాత్మలు ఉన్నాయి అన్నది చింత చెట్టు వేరు నన్ను చుట్టుకున్నప్పుడు నా లంగాలో చింత కాయలు ఉన్నవి చాలా భయంతో దేవునికి ప్రార్థన చేశాను. దేవుడా నన్ను కాపాడండి ఆ మాట నా నోటికి అప్రయత్నంగా వచ్చింది. ఆపత్కాలములో నమ్మదగిన దేవుడు నా ప్రార్థన విన్నాడు. నా గుండె ఆగి చనిపోతానని భయ పడ్డాను. దేవుడు కాపాడినందుకు మనసులో కృతజ్ఞతలు చెల్లించాను. వివాహ జీవితంలో బిడ్డలు కావాలని ఆశించగా ఆగష్టు 9వతేది 1994లో ఆడబిడ్డను పొందాను. అనారోగ్యముతో ఉండేది. జ్వరముతో బాధపడేది. నాకు 7సార్లు గర్భం పోయింది. చాలా రక్త స్రావము అయినందుకు బలహీనమయ్యాను. కిడ్నీలో రాళ్ళు ఉన్నవి అన్నారు అందరు క్రీస్తును నమ్ముకో నీవు నీ బిడ్డ ఆరోగ్యము నెమ్మది కలిగిస్తుందని చెప్పారు. దగ్గరలో చర్చి ఎక్కడ ఉంది అని వెతికి పట్టుకున్నాను. ఉదయాన్నే భక్తి గీతాలు వినిపించుట వలన తెలిసికో గలిగాను. ముంబాయిలో ఒక ప్రాంతంలో అద్భుతాలు జరిగినవి తెలిసికోగలిగాను. క్రీస్తు నామంలో ప్రార్థన గురించి చాలా విన్నాను. ఆశ్చర్యము గల సాక్ష్యాలు విని ఆశతో ఎదురు చూచాను. క్రీస్తు ప్రభువు శక్తి గల దేవుడు సజీవుడు మాట్లాడగలడు. వ్యాధులన్నీ స్వస్థపరచగలడని తెలిసికొన్నాను. ఆ పాస్టరు గారు మా పాప ఆరోగ్యము గూర్చి ప్రార్థించారు. పాప గుండెలో రంధ్రము గురించి ప్రార్థన చేశారు. ప్రార్థన ముగించగానే పాప ఆడుకొనుట నాకు ఆశ్చర్యము కలిగించింది. పాస్టరు గారు ప్రార్థన చేయగా నాలో దురాత్మ పారిపోయిన అనుభవం కల్గి మనస్సు చాలా ప్రశాంతంగా నిండింది. అదే రాత్రి నాకు మరొక స్వరం వినిపించింది. భయపడకు నేను మీకు తోడుగా ఉన్నాను. ఈ మాట మూడు సార్లు వినిపించింది. మరణ స్థితిలో నన్ను బ్రతికించి మేలు చేశారు. మనసులోనే ప్రార్థించి కృతజ్ఞత తెలుపుకొనేదానను. బాల్యంలో గొప్పగా సుఖపడలేదు గాని మంచి భర్తను పొంది ఆయన ప్రేమను అనుభవించాలని ఆశించగా నిరాశ మిగిలింది. నేను యేసును నమ్ముకున్నాని తెలిసి ఇంగ్లీషు వారి దేవుడ మనకు కాదు అని కొట్టి బాధించాడు. శరీరమంతా గాయాలతో ఉండగా చాలా బాధ పడ్డాను. దెబ్బలు, మాటలు భరించలేక

మరలా చనిపోవాలని కోరుకున్నాను. నేనేమి తప్పుచేశానని నా భర్తను ప్రశ్నించాను. నన్ను ఆదరించి ప్రేమతో మాట్లాడేవారు లేకపోయారు. ఒంటరిగా ఎవరు లేని స్థలానికి వెళ్ళి బిగ్గరగా ఏడ్చుకొనేదానిని. నా దీన స్థితిని చూచి నాతో మరొక సారి మాట్లాడారు.

అమ్మా, భయపడకు నేను నీకు తోడైయున్నాను, బలమునిచ్చి ఆదరించువాడను అని విన్న తరువాత కొండంత ధైర్యము కలిగింది. అమ్మా నిన్ను బాధించు భర్త మారుమనస్సు పొంది అనేకులకు సాక్ష్యం ఇచ్చును అని చెప్పాడు. ఈ రీతిగా కలలు దర్శనాలు పాస్టరుగార్ల సందేశాలు బైబిలు వాక్యాల ద్వారా అనేక విషయాలు బయలు పర్చేవారు. దేవుడు నన్ను ఎంతగానో బలపర్చినారు దేవునికి స్తోత్రము కలుగును గాక. నాకు చీకటిని చూస్తే చాలా భయంగా ఉండేదాన్ని చాలా పిరికిగా ఉండే దాన్ని నా తల్లి నాతో అమ్మా నివేలా బ్రతుకుతావో అని బాధపడేది. నేను నా రక్షణ కావాలని కన్నీటితో ప్రార్థించేదాన్ని మరొక సారి స్వరము వినిపించింది. ఆ క్షణం నాకు ఒళ్ళంతా కరెంటు షాకు తగిలిన భావం కలిగింది. ఆ గదంతా గొప్ప వెలుగుతో నిండింది. అమ్మా, నీ భర్త మారుతాడు అని చెప్పాను కదా నాకు అసాధ్యమైనదేదైన ఉందా? అని చెప్పి ధైర్యం చెప్పారు. నాకు మొఱ్ఱపెట్టుము నేను నీకు ఉత్తరమిచ్చెదను నీకు మేలు చేసెదను అని అభయమిచ్చారు. ప్రభువా నేను అపనమ్మకముతో ఉన్నాను దయతో క్షమించుమని ప్రార్థన చేశాను. ఆ క్షణం నుండి నా భర్త పెట్టు బాధల వైపు చూడక నా భర్త తప్పులను చూడక దెబ్బలన్నీ ఓర్పుతో భరించాను. నా తప్పులేకపోయినా తగ్గించుకొని నేనే క్షమాపణ అడిగే దానిని నా భర్తకు దయ్యాలు ఆవరించి బట్టలు చింపుకొని శరీరానికి గాయం చేసుకొనేవాడు. ఇల్లు విడచి పారిపోతాననేవారు. యేసయ్య తప్పక బాగు చేస్తారని నమ్మి కన్నీటితో ప్రార్థిస్తూనే ఉన్నాను.

నా భర్త రక్షణ కొరకు ఏడ్చి ప్రార్థించగా ప్రభువు నాతో స్వరంతో మాట్లాడారు. మనుష్యులను నమ్మితే శాపగ్రస్తులవుతారు ఆ వాక్యం చదువలేదా అన్నారు. అప్పటి నుండి ఆత్మీయంగా ఎదిగాను. నా భర్త కఠినత్వమును బట్టి దేవుని స్తుతించాను ఆ శ్రమల ద్వారా దేవుడిని మాత్రమే ప్రేమించుట తెలిసికోగలిగాను. భర్తకు స్వస్థత లభించుట : నా భర్త పేరు బత్తుల కృష్ణ ఆయన సినిమాలు

ఎక్కువగా చూసేవాడు, నన్ను బాధించుట వలన దేవుడు గుర్తించారు. టి.బి. రోగము వల్ల చూపును పోగొట్టు కొనుట దేవుని తెలుసికొనుటకేనని గ్రహించాను జ్వరం వచ్చి దగ్గ తీవ్రమయ్యేది. చనిపోతానని ఏడ్చేవారు, నేను ఆయనకు యేసు ప్రభువు స్వస్థత పరుస్తాడని చెప్పగా నమ్మారు. ప్రార్థన ఫలితంగా స్వస్థత లభించింది తన పాపాలకు పశ్చాత్తాపపడి నా మాటను బట్టి దేవుని సువార్తను విని రక్షణానుభవం పొందారు. జులై 2వ తేదిన 2006లో నీటి బాప్తిస్మం తీసుకున్నారు. నా భర్త విపరీతంగా త్రాగేవాడు, గుట్కాలు, బీడి, సిగరెట్లు వదలి క్రీస్తును వెంబడించుటకు ఆరంభించారు. ఎక్కువగా ఉపవాస ప్రార్థనలు చేస్తూ ఆత్మీయంగా బలపడి ఒక సంఘానికి పాస్టరుగా ఉన్నారు. నా ప్రభువు మాట ఇచ్చి నెరవేర్చారు, ఆయన పరిచచర్యలో ప్రభువు మహిమార్థము గొప్ప స్వస్థతలు రక్షణానుభవాలు సంభవించుట దేవుని గొప్ప కృప. నా భర్తగారు అనేకుల మధ్య సాక్షిగా జీవిస్తున్నారు.

నా కుమార్తె దివ్య కుమారుడు అకిల్ జీవితంలో గొప్ప అద్భుతాలు ప్రభువు జరిగించాడు. మా పాప బాల్యం నుండి బలహీనతగా ఉండేది గుండెలో రంధ్రమున్నదని డాక్టర్లు చెప్పారు. చికెన్‌గున్యా జ్వరంతో బాధపడేది. ప్రార్థన ద్వారా స్వస్థత లభించింది. అమె కోరిన వాడిని నరసింహను చేసుకున్నది వారిద్దరు రక్షణ పొందారు నా కూతురు అత్తగారికి 7 మంది ఆడ పిల్లలు ఒక కుమారుడు. నా కూతురును వారు బాధించగా ప్రార్థన చేసింది, బిడ్డ ప్రార్థనా ఫలితాన్ని చూచి బాధించిన వారంతా అద్భుతాలు మేలులు గమనించి బాధించినందుకు క్షమాపణ కోరారు. ఆడపడచు కుటుంబంలో యేసయ్యను నమ్ముకుననందుకు మంచి జరిగింది. దివ్యకు గర్భఫలం లభిస్తుందని ప్రభువు ముందుగా కలలో చూపిచారు. చాలా స్పష్టంగా మంగళవారం బాబు పుట్టినపుడు మోషే అని పేరుపెట్టమన్నారు. బాబు ఆరోగ్యంగా, జ్ఞానంతో మాట్లాడేవాడు. దివ్య భర్త, అత్తగారు యేసును నమ్మవద్దని యేసును నమ్మవద్దని బాధించగా నేను నమ్మిన దేవునిని వదలనని బాధలన్నీ భరించింది.

2) నాకు మగ పిల్లలు లేరని బంధువులకు ఉన్నారని రెండవ వివాహం చేసుకుంటానని బెదించించేవాడు. నా కన్నీటి ప్రార్థన ఫలితంగా మగ బిడ్డ పుటునని బయలు పరిచాడు. నాకు కానుపు ఆపరేషన్ అని చెప్పగా కన్నీటితో

ప్రార్థన చేశాను. దర్శనంలో కళ్ళు తెరచి యుండగా తెల్లని వస్త్రములతో వృద్ధుడు నా తల దగ్గర నిలిచాడు. నా కుడి ఎడమ ప్రక్కగా తెల్లని వస్త్రములతో నిలిచి యుండుట చూచాను. నా కళ్ళతో వారిని కాన్పు అయ్యే వరకు చూచాను. నాకు చూపిన విధంగా మే 10, 2001సం॥లో బాబు ఆపరేషన్ లేకుండా సుఖంగా పుట్టడం వలన అందరూ ఆశ్చర్యపడ్డారు. నేను నమ్మిన గొప్ప దేవుని గురించి నా సాక్ష్యం ద్వారా ఘనపరచి కన్నీటితో కృతజ్ఞత చెప్పుకున్నాను.

3) మరొక అద్భుతమేమనగా నాకు బిడ్డలు లేకుండా ఆపరేషన్ చేయాలని తలంచగా రక్తం చాలదన్నారు. ప్రభువుకు ప్రార్థన చేయగా రక్తం పోసిన అనుభవం కలిగింది. అదే మాట నర్సుతో డాక్టర్లతో చెప్పి వారికి రక్తం పరీక్షించ మని సరిపోయినంత ఉందని ఆశ్చర్యపడ్డారు. నాకు లేజరుతో కాకుండా చేతితో ఆపరేషన్ చేసి కుట్లు వేశారు.

4) నా బాబుకు బాల్యంలో ఫిట్స్ వచ్చేవి ప్రార్థన చేయగా తగ్గిపోయాయి. నేడు భక్తిగా జీవించి పాటలు రచించి శ్రావ్యంగా పాడేవాడు. లోక స్నేహాలు లేక ప్రార్థన చేసికొనేవాడు. మంచి జ్ఞానంతో చదువుకుంటున్నాడు దేవునికే మహిమ కలుగును గాక.

5) నాకు కడుపు నొప్పి తీవ్రమయినందున అపెండెక్సు ఆపరేషన్ అవసరమన్నారు. చేతిలో డబ్బు లేదు. చాలా ప్రమాద స్థితికి చేరాను.
4 లక్షలు అప్పుచేయగా దేవుడే కాపాడాడు.

6) నా భర్తకు కారు యాక్సిడెంటు వల్ల 2012 మే నెలలో కన్ను ఆపరేషన్ చేయాలి అన్నారు. చాలా ఖర్చు అవుతుందన్నారు. దేవుని మహా కృప వల్ల ఆ కంటి డాక్టరు ఆసుపత్రి ఆరంభించి 4 సం॥ అయింది. ఒకరికైనా ఉచితంగా చేయాలన్న ఆలోచన ఉన్నందున మాకు ఆపరేషన్ ఉచితంగా చేశాడు. దేవుడే అద్భుతంగా సమకూర్చాడు.

7) నా బాబు అంకిత్ 7వ సం॥లో ఉన్నప్పుడు ప్రభువు బాబుకు దర్శనంలో కనిపించారు. తెల్లని వస్త్రములు, రెక్కలు ఉన్నవని పెద్ద నిచ్చెనపై ఎక్కుతూ దిగుతూ ఉండుట చూచాడట. తెల్లని ద్రవం త్రాగిస్తుండగా అమ్మ ఎందుకు నిద్ర లేపావు అన్నాడు. బాల్యం నుండి ఇద్దరి బిడ్డలను భక్తిలో పెంచాము. యేసు రక్తమే జయం అనేవారు. దేవుని సేవకుల గురించి బైబిలు భక్తుల

కథలు వివరించేదాన్ని.
8) సాతాను శక్తులు నాపై ఆడ రూపంలో దాడి చేయగా ప్రార్థన చేశాను. యేసు ప్రభువు నామం ప్రకటించవద్దు అన్నది చంపుతానని బెదిరించింది. ఎలా దాని నుండి విడుదల పొందాలో తెలియలేదు దేవునికి ప్రార్థన చేయగా శక్తినిచ్చాడు. దయ్యం వెళ్ళిపోయింది. మమ్మలను అనేకులు బాధపెట్టారు వారిని క్షమించాము. కొందరు మరణించారు కొందరు రక్షించబడ్డారు. నా ప్రాణమున్నంత వరకు యేసునే ప్రకటించాలని దేవుడు చేసిన మేలులను సాక్ష్యం ద్వారా తెలుపుచూ దేవునిని మహిమ పరచాలని నిర్ణయించుకున్నాము.
9) గతంలో ఏడుస్తూ ప్రార్థన చేయగా పరలోకం చూపించారు. ఒకసారి నరకాన్ని కూడ చూపించారు. అయోగ్యురాలనైన నాకు గొప్ప భాగ్యమిచ్చారు

పరలోక దర్శనం చూచుట :
ఎ) పరలోకం ప్రశాంతంగా ఉండుట కలలో చూచాను. చాలా పెద్ద గేటు చాలా వజ్రాలు కాంతివంతంగా అమర్చారు. నేను గేటుబయల ఉన్నాను లోపల ఎంత బాగుందో చూడాలనుకున్నాను. ఒక యవనస్థుడు గేటు దగ్గర నిలచి నీవు ఎందుకు వచ్చావమ్మా నీ సమయమింకా రాలేదనెను. నేను ఇక్కడే ఉంటాను అన్నాను వెంటనే మెళకువ వచ్చింది.
బి) రెండవ సారి పరలోకంలో ప్రవేశించాను చాలా మందికి రాజ కిరీటములు ఉండుట గమనించాను. చీకటి ఛాయలు లేవు అంతా గొప్ప వెలుగుమయంగా కాంతితో నిండి ఉంది. వ్యర్ధంగా ఎవరూ మాట్లాడుట లేదు. అందరూ దేవుని గురించి ముచ్చటించుట చూచాను. మూర్తి అన్నయ్య పరలోకంలో ఉన్నారు
సి) మూడవ సారి పరలోక రాజ్యంలో నా ఆత్మ నాలో నుండి బయటకు రావడం పరలోకంలో యేసు ప్రభువవ తెల్లని వస్త్రములు ధరించుకొని ఉన్నారు. వృద్ధులు ఉన్నారు తగ్గింపు ప్రేమతో సంతోషంగా ఉన్నారు. పచ్చని పొలాలు చెట్లు ఉన్నవి. పండ్లు గుత్తులుగా ఉన్నవి. తెల్లని వస్త్రములతో వ్యక్తులు కనిపించారు. 4వ సారి బంగారు వీధులు కనిపించాయి. ఆశ్చర్యంగా నాతో యేసు ప్రభువు మాట్లాడారు. అమ్మ, యేసును ప్రేమించేవారు బంగారు వీధులలో తిరుతారు అని చదువలేదా? 5వ సారి నీ కొరకు సిద్ధపరచిన ఇల్లు చూపిస్తాను. నీవు నా కొరకు నక్షత్రము వలె కనిపిస్తున్నావు. అనేకులను నా కొరకు త్రిప్పువారు

నక్షత్రములని చదువలేదా? నా మాటలు నీ నోటితో నీ పిల్లల పిల్లలతో ప్రకటించు. నేను నీకు తోడైయున్నాను నీకు విరోధముగా ఉన్న ఏ శత్రువు నిన్ను జయించలేడు. నీ పక్షముగా యుద్ధం చేస్తాను నన్ను ఘనపర్చుచున్నావు అలాగే నా గురించి సువార్త ప్రకటించు నా బాధలన్నీ మనస్సు విప్పి చెప్పుకున్నాను. అమ్మా, నేను నిన్ను ఆదరించువాడను నిన్ను దీవించువారిని దీవిస్తాను, శపించువారిని శపిస్తాను. 6వ సారి అనేక ఆత్మలను నీకు అప్పగిస్తాను. సువార్త బోధించు సదా నీకు తోడై యుంటాను అని అన్నారు. ఆరవసారి దర్శనంలో ఎంతో పెద్ద పరలోకం చూస్తూ నడుస్తున్నాను.

కాళ్ళు నొప్పిగా ఉండగా దగ్గరలో ప్రార్థనా గుంపు కనిపించింది. కాలునొప్పి తగ్గింది. అలసట కూడ లేదు. దూరం నుండి నరకంలో అరుపులు కేకలు వినిపిస్తున్నాయి. నేను ఆ ప్రాంతమునకు వెళ్ళగా మంటలు కనిపంచాయి. ఏడుస్తున్నారు, కాపాడండి అని అరుస్తున్నారు. ప్రభువు నాతో మాట్లాడి ధైర్యం చెప్పారు. యేసు క్రీస్తు నామమంలో రక్షణ ఉంది.

అమ్మా, నేను అందరి కోసం మరణించి తిరిగి లేచాను, నోటితో ఒప్పుకున్న వారికి పాప క్షమాపణ ఉంది. పరలోకానికి వారసులవుతారు. నీవు నా కొరకు జీవించు అన్నారు. దేవుని శక్తి వలన నా ద్వారా అనేకమైన అద్భుతాలు జరిగించారు. 300 కన్న ఎక్కువ ఆత్మలు రక్షణ పొందారు.

1. ఒక పిచ్చివాడి కొరకు ప్రార్థన చేయగా మామూలు మనిషిగా మారాడు,
2. ఒకామెకు బిడ్డ కడుపులో మరణించింది ప్రార్థన చేయగా బ్రతికింది.
3. విడిపోయిన కుటుంబాలు బాగుచేయబడ్డాయి
4. సంతానం లేని వారికి సంతానం కలిగింది. వివాహాలు లేని వారి కొరకు ప్రార్థన చేయగా వివాహములు అయ్యాయి,
5. రోగాలతో ఉన్న వారి కొరకు ప్రార్థన చేయగా స్వస్థతపొందారు.

పరలోక భాగ్యం కొరకు ప్రతి వ్యక్తి ప్రయాసపడి మంచి జీవితం జీవించుటకు ఆత్మీయంగా సిద్ధపడాలి.

ప్రభువు నాకు చూపించిన పరలోక దర్శనంలో అందరూ ప్రేమ సంతోషాలతో సమాదానంతో పరిశుద్ధుడని పొగడుచూ కీర్తించుచు బంగారు వీధులలో తిరుగుట చూచాను. బాల్యంలో మా నాన్న నేను మరణించాలని కోరకున్నారు

గానీ దేవుని చిత్తంలో నన్ను రక్షించి ఎన్నుకొని ఆయన మహిమ కొరకు నిలబెట్టారు. నా రక్షణను బట్టి బాధించిన భర్తను ప్రార్థన ద్వారా రక్షించుకున్నాను. నా బిడ్డలను భక్తిలో పెంచాను. నా బిడ్డ తన అత్తమ్మ ఇంటిలో మంచిగా ఉండడం చూచాను. మా బాబుకు దర్శనం ద్వారా భక్తితో జీవింప చేశారు. ఆయన నిన్ను కూడ వాడుకొని నిత్య జీవమిస్తారు.

అమెరికాలో ఉన్న గ్రేస్ అమ్మగారు చాలా సాక్ష్యమును వ్రాసి ముద్రిస్తున్నందుకు అమ్మగారికి హృదయపూర్వక వందనములు.

ఈ పుస్తకం చదివినవారిని దేవుడు దీవించి తన మహిమ కొరకు యేసు క్రీస్తు నామంలో వాడుకొనును గాక. యేసునకే మహిమ, ఘనత ప్రభావములు చెల్లిస్తున్నాము. ఆమెన్

# 7. క్రీస్తు యేసు సజీవుడగు దేవుడు ఆత్మతో నింపి గొప్ప సాక్షిగా నిలిపారు.

**మహమ్మద్ ఆజాస్ (సన్నీ) ఇంజనీరు**

**"మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలను గైకొందురు. నేను తండ్రిని వేడుకొందును, మీయొద్ద ఎల్లప్పుడు నుండు టకై ఆయన వేరొక ఆదరణకర్తను, అనగా సత్యస్వరూపి యగు ఆత్మను మీకనుగ్రహించును" యోహాను 14:15-16**



పరిచయం:తమిళనాడులో తిరుణవేలి ప్రాంతంలో సన్నీగా ముస్లీం మతంలో బాల్యం గడిపాను. మసీదులో నిత్యం నమాజు చేసే కుటుంబంలో జన్మించాను. ఖురాను సత్యాలను అనేకసార్లు చదివేవాడిని. సమయం ఉన్నప్పుడు నమాజు చేస్తూ అల్లాకు దగ్గర కావాలని తాపత్రయపడేవాడిని. రోజుకు 5 సార్లు క్రమంగా నమాజు చేసేవాడిని. స్కూలులో క్రైస్తవులను విమర్శించేవాడిని. ఎంత భక్తిగా ఉన్నను నా గుండెలో శూన్యం ఉండేది. నిజమైన ఆనందం లోపించేది. కుటుంబంలో కొన్ని సమస్యలుండుట నాకు మనసు చాలా బాధతో ఉండేది. ఈ జీవితం వ్యర్థమనిపించేది. నా బాల్యంలో 5 సంవత్సరాల వయసులో నా తండ్రి మరణించాడు. 19, 20 సంవత్సరాల వయసు వరకు ఇస్లాం మతంలోనే ఉన్నాను. దేవుడిని వెదకాలనే ఆశ ఉండేది. మహమ్మద్ ఏమి బోధించాడు అని తెలిసికొనుటకు ప్రయత్నించాను. ఒక ముస్లిం తన బాల్యం నుండి అరబిక్ చదవడం మరియు వ్రాయడం ఖచ్చితంగా నేర్చుకొనుట అనేది నిబంధన. నాకు 12 సం॥ వచ్చేనాటికి నా సహోదరి నేను 70 సార్లు కంటె ఎక్కువ సార్లు ఖురాన్ అరబిక్‌లో వ్రాసాము. అప్పుడే ఇతర ముస్లీంకు ఇస్లాం గురించి వివరించడం మరియు నేర్చుకోండి అని చెప్పడం కూడా మొదలు పెట్టాము. ప్రతివారము వేరు వేరు జాతి మతాలకు వెళ్ళి అక్కడ వారితో ఉండేవాడిని.

వివిధ వీధులలోకి వెళ్ళి అందరినీ ఒక మసీదులోకి చేర్చి వారికి ఇస్లాం ప్రకటించడం హదీస్ గురించి వివరించడం చేసేవాడిని. ఉద్యోగం కూడ చేసేవాడిని ఉదయాన్నే అందరిని డిస్ట్రబ్ చేసేవాడిని. నా దిన చర్యలో ఆ రోజు నమాజుకు రాని వారిని పలుకరించి ఎంతుకు రాలేదో అడిగి తెలుసు కునేవాడిని. ఇస్లాంలో అల్లా చెప్పాడా లేదా అని మత పరంగా సనాతన ఆచారాలు అనుసరించేవాడిని. మా కుటుంబం ఇతర విశ్వాసాల గురించి వినలేదు. నేను నా విశ్వాసంలో చాలా బలంగా ఉండేవాడిని. ఒక్కడే సృష్టికర్త అని అతడే అల్లా అని నమ్మేవాడిని. అదే మాకు నేర్పించబడింది. అదే నేను అనుసరించాను. ఒకే బైబిలు మరియు ఖురాను సృష్టికర్త ఒక్కడేనని బోధిస్తాయి. క్రైస్తవులు అబద్ధమైన దేవుడిని అనుసరిస్తున్నారని నమ్మేవాడిని ఎల్లప్పుడు సువార్త బోధించాలనే భ్రమలో ఉంటారని నమ్మాను. నేను సాధారణ జీవితం గడుపుచూ ఇస్లామును అనుసరిస్తూ సృష్టికర్త ఎవరు తప్పక తెలిసికోవాలని కోరాను. సృష్టికర్త నిత్యుడు ఎప్పుడు ఉండేవాడు, ఈ లోకంలో మరణించిన ఆయనతో ఆలోచించేవాడిని. నా గురువును చేరి ప్రశ్నించాను. ఎక్కువగా ప్రార్థనలో గడపాలని దినమునకు 30 సార్లు నమాజు చేయాలని సలహా ఇచ్చారు. కుటుంబ పరంగా కొన్ని నిరాశానుభవాలు ఎదుర్కొన్ననూ మతపరంగా నెమ్మది లేని స్థితిలో ఆత్మహత్య చేసుకోవాలని తలంచాను.

సజీవుడైన క్రీస్తుతో పరిచయం : ఒక సాయంకాలమున దూరంగా ఒక చెట్టు క్రింద చేరి నిజ దేవుడా నన్ను నీలో చేర్చుకో అని ఏడ్చాను చాలా కృంగిపోయి ఉన్నాను. నీ విచారాలన్ని సంతోషంగా మారును ఈ మాట ఒక బోర్డుపై స్పష్టంగా కనిపించింది. ఆ మాట గురించి ఆలోచిస్తూ ఉండగా కుమారుడా నీవు ఇంటికి వెళ్ళు నేను నీతో మాట్లాడుతాను. ఈ మాటలు చెప్పిన స్వరాన్ని విన్నాను. ఆ మాటలన్ని అమ్మకు చెప్పి అలిసిపోయిన నేను నిద్రపోయాను. ఆ క్షణంలో కళ్ళు మూయగానే యేసును చూచాను. గుర్తుపట్టినట్లు ఆయనే యేసు అని అర్థమయింది. గొప్ప వెలుగులో క్రీస్తు కనిపించారు. ఆ వెలుగు ప్రభావం నాలో పాపాలు జ్ఞాపకానికి వచ్చాయి. అన్ని పాపాల గురించి దేవుని

క్షమాపణ అడిగాను. తిరిగి పండుకొని నిద్రపోయాను. ఉదయాన్నే లేచి జరిగిన అనుభవాలను జ్ఞాపకం చేసుకున్నాను. తరువాత రోజు స్కూలుకు యధావిధిగా వెళ్ళాను. ఆ రాత్రి యేసు కనబడుట ఈ అనుభవాలను తిరస్కరించలేక పోయాను. యాదావిధిగా టి.వి. చూచుటకు ఆరంభించగా రాజ్ టి.వి.లో డి.జి.యస్ దినకరన్‌గారి వాక్యం క్రీస్తును గురించి, ఆయన ప్రేమను గురించి మాట్లాడసాగారు. ఈ యేసు ఎంతో ప్రేమ గల దేవుడని చెప్పగా విని ఆశ్చర్య పడి ఆలోచించుటకు ఆరంభించాను. ఆ రోజు నుండి ప్రతి రోజు ఆయన నన్ను దర్శించుచునే ఉన్నారు. కొన్ని సార్లు ఆప్యాయంగా నన్ను అలింగనం చేసుకొని ప్రేమగా ప్రవర్తించి ఆదరించిన తీరును బట్టి నాన్న లేని నాకు తండ్రి ప్రేమను ఇచ్చిన యేసు పట్ల ప్రేమ కలిగింది. ఆ రోజులలో మీటింగులకు వెళ్ళి యేసును గురించి తెలుసుకోవాలని అమ్మకు చెప్పగా నీవు ముస్లీంగా ఉండి క్రైస్తవునిగా మారితే మనవాళ్ళు నిరాకరిస్తారు. బాబు నేను కూడ వస్తాను అని అమ్మ నాతో పాటు మీటింగుకు వచ్చింది. వేదిక మీద ఉన్న దైవజనుడు ప్రసంగం చేస్తూ ప్రవచనాత్మకంగా ముగింపులో చివరి బెంచిపై ఉన్న నన్ను అమ్మను ఉద్దేశిస్తూ ఇద్దరు ముస్లీం సభ్యులు వచ్చారు. వారిద్దరు వారి నమ్మకాల నుండి పెరికివేయబడిన చెట్టువలె తిరిగి మరొక చోట నాటబడుదురు. అలాగున గొప్పగా ఫలాలు ఫలించువారిగా వారిని దేవుడు దీవిస్తాడు. సూటిగా మాతో మాట్లడగా నమ్మలేకపోయాము. క్రీస్తు సజీవుడు అని నమ్మాను. మరింత వివరంగా ఆయన గురించి తెలిసికోవాలన్న అభిలాష కలిగింది. ఒకసారి దర్శనంలో పరిశుద్ధ గ్రంథాన్ని తెలిపారు. నేను క్రమంగా చదువుటకు ఆరంభించాను గాని సరిగ్గా అర్థం కావడం లేదు. నాలో నా ప్రవర్తనలో మంచి మార్పు కలిగింది. చాలా కఠినంగా మాట్లాడే నేను సున్నితంగా మాట్లాడుటకు ఆరంభించాను. నాలో ప్రేమ, దయ, కరుణ చూసిన అమ్మలో కూడ నమ్మకం ఆరంభమయింది.

అమ్మ, చెల్లెలు కూడా నమ్మారు. ఒక మైనారిటీ ముస్లీం కాలేజిలో ఇంజనీరింగు కోర్సులో చేరాను. నాకు క్రీస్తు తల్లిదండ్రులు మరియ, యోసేపు తప్ప వేరే వివరాలు తెలియదు. బైబిలు అర్థము చేసుకొనుటకు దేవుని సహాయం కొరకు

ప్రార్థించాను. నేను ఒక రోజు నిద్రలో ఉండగా క్రీస్తు స్వయంగా కనిపించి నా ప్రక్కన నిలిచి నాలుగు సువార్తలు, రోమా పత్రిక చదివి వినిపించారు. ఉదయం 8.30 గం॥ వరకు చెప్పారు. ఆయన కృప చాలును అనే మాట స్పష్టంగా వినిపించింది. నా జీవిత శైలి మారుట గమనించిన మా కాలేజి ప్రొఫేసరుగారు ముస్లిం వారి సహాయంతో ఇంజనీరింగు చదువుతున్నావు కానీ మసీదుకు రావడం లేదు. కారణమేమి క్రైస్తవుల అమ్మాయిని ప్రేమిస్తున్నావా అని అడిగారు. నాలో పరిశుద్ధాత్మ మాట్లాడసాగింది. ఇదే సమయంలో నీ క్రైస్తవ విశ్వాసం ప్రకటించు బహిరంగంగా సాక్ష్యమిచ్చే సమయం ఆసన్నమయింది. నాలో భయం ఆవరించి ఎలా చెప్పాలని ప్రభువును ప్రార్థించాను. యేసు అడిగిన దానికి జవాబు ఇస్తారు గనుక వెంటనే దర్శించి ప్రతి మాటను నాకు వివరంగా చెప్పారు. ఒక పటాన్ని చూపించారు. దానిలో ఉన్న వాక్యమును బట్టి వివరించి చెప్పాను. బైబిలు కనబడిన తరువాత రెండు వారాలలో సంపూర్ణ క్రైస్తవుడనయ్యాను. ఆ తరువాత అమ్మ, 4 సంవత్సరాలకు అమ్మమ్మ, తాతయ్య కూడా క్రీస్తే దేవుడని నమ్మారు. ఈ సాక్ష్యాన్ని ప్రభువు చెప్పుచుండగా 5 రోజులు వ్రాసాను. అది ప్రచురించే కృపను ఇచ్చారు. 2014లో వివాహం జరిగింది పాపను బహుమతిగా ఇచ్చారు. క్రీస్తును నమ్మి పరిశుద్ధాత్మను పొందు అనుభవం వరకు 10 సంవత్సరాలు పట్టింది. నా భార్యతో కలిసి చేతులు పట్టుకొని పరిశుద్ధాత్మ కొరకు కన్నీటితో ప్రార్థించేవారము ఆ సమయంలో ప్రభువు గొప్ప కృప చూపించి అద్భుతాలు ఆరంభించారు. కొన్ని మాటలు స్తుతించు కృపను ఇచ్చిన దేవుని నిండు మనస్సుతో ప్రేమించే వారము. ఒకరోజు మీటింగు సమయంలో దేవుని ఆత్మ నా మీదికి వచ్చింది. ఆత్మలో స్తుతించుటకు ఆరంభించాము. నా భార్యకు నడుములో నొప్పి వెన్ను బలహీనమై ఆపరేషను జరిగు నీరస స్థితికి చేరింది. ప్రభువు స్వస్థత ప్రార్థన చేయమని ఆజ్ఞాపించారు. ప్రార్థించిన వెంటనే నా భార్య స్వస్థత పొందింది. ఆమె విశ్వాసం చాలా బలమైనది. నా ప్రార్థనా జీవితం నా భార్య స్వస్థతను గమనించిన కొందరు గృహాలకు ఆహ్వానించసాగారు. ప్రభువు చాలా ఆశ్చర్యకార్యాలు చేయసాగారు. ఒకసారి ప్రార్థనలో ఉండగా ఒక అద్భుతం

చూచాను. నా బార్య కళ్ళు మూసికొని ఉండగా యేసు ఆ గదిలోకి రావడం చూచింది. ఆమె కూర్చొని చేస్తున్న ప్రార్థనలకు తల ఊపుచూ ఆమెన్ అంటున్నారు. భాషలలో ప్రార్థిస్తున్నప్పుడు ఆత్మ కుమ్మరించబడుట అందరు గమనించారు. నా భార్య పరలోకం చూచింది. గతంలో టి.వి.లో సినిమాలు చూసేవాడిని. వాటిని మానివేవాను. లోకంలో ఉంటూ లోకాశలు మానుకున్నాను. దేవుడు లేకపోతే పరిశుద్ధ జీవితం లేదు. చెడు తలంపులు రాగానే క్షమాపణ కొరేవాన్ని. క్రీస్తు సజీవుడు, నిజమైన దేవుడు ఆయనను వెదకాలి, చూడాలి. ఆత్మను పొందాలి. యోహాను 14:21, 23 చదవండి. నాకు నా భార్యకు యేసు దూతలు కనిపించేవారు. పరిశుద్ధత, ప్రేమ, క్రైస్తవ జీవితంలో అత్యవసరాలు. హిందువులు, క్రైస్తవులు, ముస్లీంలు అందరికీ ఒకే దేవుడు సజీవుడు ప్రేమించే దేవుడున్నాడు. ఆత్మాభిషేకం అవసరం నీతి గల జీవితం అవసరం. యేసు నామంలో విజయముంది. మెజెస్టిక్ గాడ్స్ పవర్ మినిస్ట్రీస్ అనే పేరున వెబ్‌సైట్ స్థాపించాము.

http://mgpministries.com, mgpm.official@gmail.com

దర్శించి సాక్ష్యం వినండి.

హెబ్రీ 12:14 పరిశుద్ధత కావాలి

1పేతురు 1o16 పరిశుద్ధంగా జీవించాలి

1తిమోతి 6:3 పరిశుద్ధంగా జీవించడానికి పలిచాడు.

అందరిని దేవుడే పిలిచాడు

మత్తయి 6:33 మొదట దేవుని రాజ్యమును, నీతిని వెదకండి.

దేవుని కృప మీతో ఉండును గాక ఆమెన్.

# 8. నన్ను వెదకి రక్షించిన నా క్రీస్తుకే ఘనత మహిమ ప్రభావము కలుగును గాక

మంగ్లేష్ ప్రసాద్, హైదరాబాదు

**"ఆశగల ప్రాణాన్ని తృప్తిపరచియున్నాడు. ఆకలిగొనిన వారి ప్రాణమును మేలుతో నింపియున్నాడు" కీర్తనలు 107:9**



పరిచయం : ప్రభువు నామంలో మీకు శుభములు. నా పేరు మంగ్లేషు ప్రసాద్ వెస్ట్ బెంగాల్‌లో నా బాల్యం గడిపాను. 2010లో నా తల్లిదండ్రులను పోగొట్టుకున్నాను. హిదూ సాంప్రదాయలలో నా యవ్వనం వరకు జీవించాను. నాకు ఇద్దరు అన్నయ్యలు రాజేష్, కపిల్ ఉన్నారు. ఇద్దరు అక్కలు పుష్ప, మీనా ఉన్నారు. మేమందరము ప్రేమతో కాలం గడిపేవారము. రక్షణ పొందాక ఆపరేషన్ మోబిలైజేషన్ అనే క్రైస్తవ సంస్థలో సేవలో హైదరాబాదులో స్థిరపడ్డాను. నా గతం చాలా విషాదంగా ఉన్నను ప్రభువు నన్ను వెదకి రక్షించి ఆయన నా జీవితాన్ని సేవ చేయాలని కోరారు. ఆయన చిత్తం ద్వారా సేవలో ఆనందిస్తున్నాను.

క్రీస్తును అంగీకరించని గతం : విగ్రహారాధనలతో నిమగ్నమైన మా కుటుంబం అంకిత భావంతో పూజల క్రమము పాటించేవారము. నేను వ్యక్తిగతంగా భక్తి కలిగి చాలా పూజలు చేసేవాడిని. మా నాన్న సంపాదన చాలా ఉండుట వల్ల చాలా మంది స్నేహితులు, బంధువులు, మాతో సన్నిహితంగా మెలిగేవారు. ఇంటి వారికి కాక ఇతరుల కొరకు డబ్బు ఖర్చు పెట్టి ఇతరుల అభిమానం కావాలని తాపత్రయ పడేవారు. మాకు డబ్బు పరపతి ఉన్ననూ కుటుంబంలో శాంతి సమాదానం కరువయింది. ఇంట్లో గడుపవలసిన సమయాన్ని బయట గడిపేవారము.

క్రీస్తుతో పరిచయం : మా నాన్న చేయు పనులలో అకస్మాత్తుగా మార్పులు జరుగుట వల్ల మా ఆస్తులన్నీ కొల్పోయాము. గొప్పగా జీవించిననూ కుటుంబం

చాలా పేద స్థితికి దిగజారిపోయింది. మా తాతగారి ఊరిలో పల్లెటూరిలో మాకు పొలాలు, ఆస్తి ఉన్నాయి. అది ఉమ్మడిగా ఉంది. అది అమ్మి వ్యాపారము చేయాలని మా నాన్న తలంచారు. నాన్న గారి సోదరుడు పల్లెటూరిలోనే ఉండేవాడు. వారు ప్రేమలేనివారై ఆస్తిని పంచుటకు సమ్మతించలేదు. భయంకరమైన క్రూర మనస్సుతో మా నాన్న మరణాన్ని కోరి చంపుటకు ప్రయత్నించారు. ఒకే కుటింబీకులు, తోబుట్టువులు అన్నను చంపి ఆస్తి దక్కించుకోవాలని ప్రేమతో గ్రామము చేరిన అమ్మ నాన్నలపై తుపాకీ తూటాలను పేల్చారు. ఆ కాల్పులలో అమ్మ చాలా తీవ్రంగా గాయపడింది. నాన్న స్వల్ప గాయాలతో బయటపడి మేమున్న ప్రాంతం చేర్చారు. మంచి డాక్టరుకు చూపించి వైద్యం చేయించుటకు శ్రద్ధ వహించాను. డాక్టర్లు అమ్మను పరీక్షించి కొన్ని రోజులలో తప్పక మరణించే స్థితిలో ఉన్నది గనుక మీరు ఆసుపత్రిలో పెట్టుట కన్నా ఇంట్లోనే ఆమెను పెట్టుకోవాలని సూచించారు. ఏదో రీతిగా వైద్యం చేయాలని చాలా ఏడ్చి బ్రతిమిలాడాము కాని ఆమె స్థితిని బట్టి చాలా పరిచర్య చేయవలసి వచ్చేది. చాలా దు:ఖపడేవారము. మా విగ్రహాలకు తీవ్రంగా పూజలు చేస్తూ పుణ్య క్షేత్రాలు తిరిగేవారము. ఎంతో బాధ, శ్రమ ఆర్థిక లేమితో కృంగిపోయాము. మా పరిస్థితి అప్పులపాలయ్యాము పూజల కొరకు చాలా సొమ్ము దోచుకున్నారు. గతంలో స్నేహితులకు బంధువులకు ఎంతగానో సహాయపడిన నాన్న వారిని సిగ్గువిడచి డబ్బు కోసం వెళ్లినపుడు ఎవరు కూడ సహాయపడలేదు. కుటుంబం మొత్తం కఠిన పరీక్షలకు గురైనందున చాలా కృంగిపోయాము.

క్రైస్తవ విశ్వాసులతో సహవాసము లభించుట దేవుని చిత్తమని నేడు నమ్మి దేవునికి కృతజ్ఞత చెల్లిస్తాను. మా ఇద్దరు అన్నయ్యలకు క్రైస్తవ విశ్వాసంలో ఉన్న స్నేహితులు ఉండేవారు. వారి గ్రామాలలో క్రీస్తును గురించి సువార్త బోధించి సేవలో నిమగ్నులై యుండేవారు. నా తల్లి మంచం మీద అసహాయు రాలై బాధ పడుట చూచి చాలా భారంతో ప్రార్థించేవారు. వారు తరచుగా దర్శించి క్రీస్తు గొప్ప దేవుడనియు స్వస్థపరచు గొప్ప దేవుడనియు ఆశాభావం కల్గించేవారు. మాకు ఆ మాటలు అర్థమయ్యేవి కాదు. మా కొరకు చూపించే ప్రేమను గమనించి మా కుటుంబం చాలా శాంతిని నెమ్మదిని పొందుట వల్ల కాస్త కుదుట పడ్డాము. క్రీస్తు స్వస్థపరచు దేవుడే కాదు, దు:ఖమును

సంతోషముగా మార్చు దేవుడు గనుక ఈ క్లిష్ట పరిస్థితులలో క్రీస్తును నమ్ముకొనండి అని చెప్పిన అన్నయ్య స్నేహితుల మాటలను క్రమంగా నమ్మాము. వారి సలహాను బట్టి క్రైస్తవులు ఆరాధించే మందిరాన్ని దర్శించి ఆరాధనలలో పాల్గొనేవారము. గతంలో పూజలు చేసినా మార్పు చెందని పరిస్థితులను బట్టి క్రొత్త విశ్వాసంలో గొప్ప మార్పు కలుగుతుందనే ఆశతో విగ్రహారాధనలు కట్టిపెట్టాము. క్రీస్తును ప్రార్థించుటకు ఆరంభించాము.

అమ్మ పరిస్థితి ప్రమాదమునెదుర్కొనుట : ఒక రాత్రి అమ్మ ఊపిరి సరిగా చేయలేకపోగా శరీరమంతా చల్లగా మారింది. మరణించిందన్న భయంతో అందరం దు:ఖించి ఆసుపత్రిలో చేర్చాము. శరీరంలో నరాలు దొరకక వెదకితే కాలి నరం ద్వారా సెలైన్ ఎక్కించారు కాస్త నెమ్మది పొందింది. ఆ క్షణం నుండి అందరి ప్రార్థనల ఫలితంగా క్రమంగా కోలుకొని ఆరోగ్యవంతురాలు అగుట చాలా ఆశ్చర్యం కలిగించింది యేసును స్తుతించాము.

అమ్మ పరలోక దర్శనం పొందుట : అమ్మ ఆసుపత్రిలో పడక మీద ఉండగా ఆమెకు దర్శనంలో ఆకాశంలో పైపైకి పయనించుట ద్వారా ఒక పెద్ద ద్వారాన్ని చేరిందట ఆ ద్వారం వెనుక అత్యంత ప్రకాశవంతమైన వెలుగు కనిపించిందంట ఆమెకు వెలుగు తప్ప ఏమియు చూడలేక పోగా తెల్లని వస్త్రములు ధరించిన ఆకారము కనిపించి అమ్మా, నీ సమయంమింకా రాలేదు. నీవు భూలోకానికి వెళ్లిపోవాలి. కొంత కాలం అక్కడే జీవించాలని చూపించారట. ఆమె టీవిలో చూచిన క్రైస్తవులు నమ్మిన క్రీస్తు అని గుర్తించింది. ఆ మాటలు విని చాలా ఆనందించింది. ఈ దర్శనం తప్ప ఏమి జ్ఞాపకం లేవని చెప్పింది. ఆమె మరణించిందని అనుకున్న సమయంలో స్వస్థత కలిగింది. ఆమె పూర్తిగా కోలుకొని మాట్లాడసాగింది. మేము క్రీస్తును నమ్మి మందిరానికి వెళ్తున్నామని చెప్పాము. అప్పటి వరకు ఆమె వినే స్థితిలో లేదు. క్రీస్తు మాత్రమే నూతన జన్మ ఇచ్చే దేవుడు. ఈ అద్భుతం ద్వారా కుటుంబమంతా కేవలం క్రీస్తే దేవుడని రక్షకుడని నమ్మాము. ఆ క్షణం నుండి పూర్తిగా దేవునిపై ఆధారపడి జీవిస్తూ కుటుంబంలో శాంతి, సమాధానము ప్రేమ నిండినవారమై దేవునిని వెంబడించసాగాము. ఆర్థికంగా కూడా మా పరిస్థితులు చాలా మెరుగయ్యాయి.

నా విశ్వాసము క్రీస్తుతో స్థిరపడుట : నేను యవ్వనస్థుడిగా ఉన్నప్పుడు లోకాశలతో జీవిస్తూ లోక పోకడలతో సుఖానుభవాలను కోరేవాడిని. పాప స్థితిలో ఉండేవాడిని. విధ్యార్థిగా బాగా చదివేవాడిని. ఆటలు ఆడుటకు ఇష్ట పడేవాడిని బాస్కెట్ బాల్ ఆడుచూ జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో మంచి పేరు పొందాను. బాస్కెట్ బాల్, వాలీ బాల్, కోకో, ఫుట్‌బాల్ అథ్లెటిక్స్ ఆటలలో ప్రావీణ్యతను బట్టి స్కూలు పక్షంగా ఆయా స్థలములలో ఆడి మంచి బహుమతుల ద్వారా స్కూలుకు పేరు తెచ్చేవాడిని. స్కూలులో ప్రిన్సిపాల్‌గారు అధ్యాపకులు నన్ను చాలా అభిమానంతో చూచి, అభినందించేవారు. నేను 9వ తరగతిలో ఉండగా నాన్నకు నష్టాల వల్ల ఆర్థికంగా దిగజారిపోయి ఇంటి పరిస్థితి పేదరికంలో పడిపోయింది. స్కూలు ఫీజు కట్టలేక స్కూలు మానవలసి వచ్చేది. చిన్న షాపులలో పని చేసి డబ్బులు సంపాదించే స్థితి ఏర్పడి కృంగిపోయాను. 6 నెలలు కిరాణషాపులో పని చేసినా డబ్బులు సరిపోయేవి కాదు. ఆటలు ఆడటం మానివేశాను. చాలా నిరాశలోకి వెళ్ళాను. చాలా ఏడ్చి రాత్రి సమయంలో ఒంటరిగా గడిపేవాడిని. కొన్ని సార్లు మరణ భయం ఆవరించేది. అదే సమయంలో అమ్మకు తుపాకీ ద్వారా గాయాలు అయ్యాయి. మా అమ్మ నన్ను చాలా ప్రేమించేది. ఆ పరిస్థితిలో ఆమెను చూచి చదువుకోలేక షాపులో పని చేస్తే డబ్బులు చాలక ఇష్టమైన ఆటలు ఆడలేని పరిస్థితి. ఆర్థికంగా ఆదుకొనేవారు లేక నేను నా కుటుంబ దీన పరిస్థితిని మరువలేను. మా తల్లి బాగయితే చాలు నేను ఏ రకమైన త్యాగం చేయుటకైనా సిద్ధంగా ఉండేవాడిని. మా అన్న స్నేహితుల ప్రార్థన ద్వారా మా కుటుబంలో క్రీస్తు వెలుగు ప్రకాశించినదో ఆ క్షణం నుండి పరిస్థితులు మారిపోయాయి. క్రీస్తు నన్ను మార్చారు. నా కుటుంబమంతా క్రీస్తే రక్షకుడని పాస్టరుగారి ద్వారా సువార్త విని రక్షణ పొంది బాప్తిస్మ అనుభవాల ద్వారా సంఘంలో చేర్చబడ్డాము. నేను పాస్టరు గారికి పెద్దలకు ప్రీతిపాత్రమైన బిడ్డగా మారాను. నా విరామ సమయంలో బైబిలు జ్ఞాన సముపార్జనలో వినియోగించాను. ఎక్కువగా క్రీస్తు సందేశాలను నా హృదయంలో నింపుకొని ఆత్మీయంగా చాలా ఎదిగాను. నా జీవితంలో మరొక అద్భుతం జరిగింది.

పదవ తరగతిలోకి ప్రవేశము : నా చదువు 9వ తరగతిలో ఆపివేశాను. మా

తల్లి స్వస్థత తరువాత నా తల్లిదండ్రులు ఫీజు కట్టి తిరిగి మరలా చదివే అవకాశం కలిగించారు. నాకు లెక్కలు, సైన్సు నేర్చుకొనే అవకాశం రాలేదు. క్రమంగా స్కూలుకు వెళ్ళిన వారికి కూడ లెక్కలు, సైన్సు ఉత్తీర్ణులగుటకు ట్యూషన్లు చదువుట ద్వారా పాసవడం జరిగింది. 6 నెలలు స్కూలులో అడుగు పెట్టకుండా సంవత్సరం చివరలో పరీక్షలు వ్రాసి ఉత్తీర్ణుడగుట అసాధ్యం గనుక సైన్సులో ఫేయిల్ అయ్యాను. మరలా 9వ తరగతి చదవాలా అనే ఆలోచనలో ఉండగా ఆటల మాస్టరు వచ్చి బాబు నేను ప్రిన్సిపాల్‌ను పర్మిషన్ అడిగాను నీవు 10వతరగతిలో చేరవచ్చు అన్నారు. ఆటలలో స్కూలుకు మంచి పేరు తీసుకురావాలని ఎంతో ప్రేమగా మాట్లాడారు. నేను నమ్మిన యేసు ద్వారా నా పరిస్థితిని సుసాధ్యం చేశాడని దేవుని స్తుతించాను. దేవుని వాక్యం మధురమైనది శక్తిగలది, జీవితాలను ఉజ్జీవింపచేయు సమర్థత గలది. అనుభవంలో చాలా ధైర్యం వచ్చింది. నా జీవితంలో నన్ను ప్రభావితం చేసిన వాక్యాలు "మీరు దేవుని ఆలయమైయున్నారనియు, దేవుని ఆత్మ మీలో నివసించుచున్నా డనియు మీరెరుగరా? దేవుని ఆలయం పరిశుద్ధమైయున్నది మీరు ఆలయమై యున్నారు". 1కొరింథీ 3:16

మీరందరు నా మాట విని గ్రహించుడి వెలుపలి నుండి లోపలికి పోవునది మనుష్యుని అపవిత్ర పరచదు గాని లోపలి నుండి బయటకు వచ్చునది మనుష్యుని అపవిత్రునిగా చేయును. ఈ రెండు వాక్య భాగాలు నా జీవితాన్ని తలక్రిందులుగా మార్చి ప్రభావితం చేశాయి. దేవుడిచ్చి జీవితాన్ని పవిత్రంగా ఉంచుకోవాలని కోరుతున్నాడని గ్రహించాను. తాకుట, తినుట గురించి జాగ్రత్త పడి దేవుని ఆత్మ నాలో నివసిస్తుంది గనుక లోపల శుద్ధి అవసరత ఉంది అని నమ్మాను. ఆ జాగ్రత్తలు తీసుకొన్న తరువాత నా జీవిత గమనమంతా విజయవంతంగా మారింది. నేను పూర్తిగా పరిశుద్ధుడనని చెప్పలేను గాని పాపానికి బానిసగా లేను. నా స్వంత రక్షణను దిగ్విజయంగా కొనసాగిస్తున్నాను. ప్రతి దినం పరిశుద్ధంగా జీవించి ఆయనను మహిమపర్చుటకు ప్రయాస పడుచున్నాను. నా బలహీనతలో ఆయన శక్తి పరిపూర్ణముగా ఉండుటను బట్టి కృప ద్వారా సమస్తమును జయించగలుగుచున్నాను. నేను ఇంటరు చదువుట పూర్తయిన వెంటనే హైదరాబాదులోని క్రైస్తవ సంస్థలో పని చేసి దేవుని సేవకు అంకితం కావాలని ప్రోత్సాహమిచ్చారు. ఆపరేషన్ మోబిలైజేషన్

అనే మంచి సంస్థను సూచించారు. నాకయితే కాలేజి చదువులు చదివి స్పోర్ట్సు కోటలో మంచి ఉద్యోగం పొందగలనని టీచరు చెప్పగా విన్నాను. కొంత ఒత్తిడికి లోనయ్యాను. దేవుని సేవా? కాలేజి చదువా? చివరకు కాలేజి చదువుకు స్వస్థి చెప్పి దేవుని సేవకే అంకితం చేసుకొని హైదరాబాదు చేరాను. 2005లో నా సేవను ఆరంభించాను. పంజాబు ఓ.యం. సంస్థలో చేరగా చాలా క్లిష్టంగా తోచింది. తిరిగి ఇంటికి వెళ్ళాలి అనిపించేది. ప్రతి దినము మనుష్యులను చేరి దేవుని గురించి మాట్లాడి బైబిలు పుస్తకాలను పరిచయం చేయుటకు ఇంటింటికి తలుపు తట్టి వెళ్ళవలసి వచ్చేది. దేవుని గూర్చిన సినిమాను పల్లెటూరు ప్రజలకు చూపించి కొన్ని చర్చి ప్రాంతాలకు క్రైస్తవ సదస్సులకు వెళ్లుచూ పుస్తకాలు అమ్ముచూ తిరిగేవారము. కొన్ని సార్లు ఒంటరిగా ఉండి వంట చేసుకోవలసి వచ్చేది. ఈ పనులు అలవాటు లేవు. అమ్మ, అక్కలు చేసే పని నేను చేసుకొనుట వల్ల చాలా క్లిష్టంగా తోచేది. ఈ రీతిగా కొన్ని నెలలు గడిచాయి. కొన్ని రోజులకు సరదాగా చేసుకుంటు పనులను ఇష్టంగా చేస్తున్నాను క్రొత్త వ్యక్తులతో పరిచయం క్రీస్తు కొరకు సాక్షిగా జీవించుట మీటింగులు నిర్వహించుట అలవాటుగా మారింది. పంజాబులో దైవ కార్యాలు చేయుటకు నిమగ్నమయ్యాను. చివరకు హైదారాబాద్ హెడ్ ఆఫీసులో స్థిరపడ్డాను. 2009 నుండి 2014 వరకు అక్కడే ఉద్యోగం చేశాను. అదే ప్రాంతంలో విభిన్న డిపార్టుమెంటులలో వివిధ కార్యక్రమాలు చేపట్టాను. బైబిలు కాలేజిలో ఫెసిలిటేటర్, ప్రేయర్ వారియర్‌గా ఉన్నాను. ఐటి అడ్మినిస్ట్రేటరుగా, చర్చి అడ్మినిస్ట్రేటరుగా పని చేస్తూ బైబిలు ట్రైనింగులో బ్యాచిలర్స్ ఆఫ్ థియాలజి పూర్తి చేశాను. అన్ని రంగాలలో గొప్ప ప్రతిభ గుర్తింపులను సాధించుటకు దేవుని కృపయే కారణం. నాకు 2014లో భక్తి గల భార్య మీనా లభించింది. ఫిబ్రవరి 14వ తేది మా వివాహము జరిగింది. అది దేవుని కార్యముగా తలంచి స్తుతించాము. ఆమె కూడ హిందూ సాంప్రదాయం నుండి క్రైస్తవురాలిగా మారింది. దేవుని సేవ పట్ల ఆపేక్ష, శ్రద్ధ గల విశ్వాసి. సరిగ్గా 7 నెలల క్రితం మాకు ఒక పాపను ప్రభువు దయచేశాడు. మికేలా (దేవుని బహుమతి) అనే పేరు పెట్టాము. గతంలో బిడ్డలు కావాలని కోరినపుడు నా భార్య ఆరోగ్యం సరిగా లేదు పంజాబులో అన్ని ప్రాంతాలు తిరిగి వచ్చే సమయంలో వాంతులు అయ్యాయని పరీక్ష ద్వార 7 వారాల గర్భవతి అని తెలిసి చాలా ఆశ్చర్య

పడ్డాము. దూర ప్రయాణాలు చేసినా ప్రభువు నా భార్యను కాపాడి బిడ్డను దయచేశాడు. హైదరాబాదులో క్రీస్తు పరిచర్య చేస్తూ స్థానిక ప్రజలకు క్రీస్తు ప్రేమను చూపగలుగుచున్నాము. నా భార్య పని చేయు సంఘంలో సాక్షిగా జీవించుటకు ప్రయాసపడుచున్నది. దేవుని చిత్తంలో భవిష్యత్తులో మంచి కార్యక్రమం చేపట్టి మంచి పనులు ప్రభువు మహిమ కొరకు చేయుటకు సిద్ధపడుచున్నాము. దేవుని సంపూర్ణ చిత్తము మా జీవితాలలో జరిగించాలని దేవుని మా జీవితంలో ప్రథమ స్థానంలో ఉంచాలని మా ఆకాంక్ష మా కొరకు ప్రార్థన చేయండి. మేము దేవుని సేవ చేయునట్లు మా కొరకు ప్రార్థన చేయండి. ఎన్నికలేని విగ్రహారాధనలో ఉన్న మాకుటుంబాలను దేవుడు శ్రమల ద్వారా రక్షించి ఆయన బిడ్డలుగా మార్చుకొని నేడు ఆయన సేవలో సంతోషించే ధన్యత కొరకు స్తుతిస్తున్నాను. నా సాక్ష్యం అనేకులకు ఆశీర్వాదకరంగా ఉండాలని నా దీన ప్రార్థన.

ప్రభువు కృప మనకు సదా తోడై నడిపించును గాక. ఆమెన్



# 9. ఆత్మను పొందుటలో ఔన్నత్యమును ప్రార్థించగా ప్రభువు ఇచ్చారు.

**ఫ్లోరా, సీయోను ప్రార్థన సహవాసం**

**"అద్భుత కార్యములు చేయు శక్తియు, ప్రవచన వరమును మరియొకనికి ఆత్మల వివేచనయు మరియొకనికి నానావిధ భాషలను భాషల అర్థం చెప్పు శక్తి అనుగ్రహింపబడియున్నది."**

**1 కొరింథీ 12:10**



పరిచయం: క్రీస్తును గురించి తెలియచేయు సీయోను ప్రార్థనా గుంపు ద్వారా ఈ చిన్న సాక్ష్యమును వ్రాయుటకు కృప ఇచ్చిన దేవునికి వందనాలు ఈ సాక్ష్యం ద్వారా అనేకులు ఆత్మీయ మేలులు పొందాలని నా ప్రార్థన.

సాక్ష్యమిచ్చెదా నా యేసు స్వామి దేవుడంచు సాక్ష్యమిచ్చెదా, సాక్ష్యమనగా కనిన వినిన సంగతులను తెలుపుటయే. సాక్ష్యమిచ్చుటకు నన్ను ఏర్పరచుకొని పిలిచిన ప్రభువుకు వందనాలు. మేము మధ్య తరగతి జీవితంలో తల్లిదండ్రులగు విల్సన్, మేరి గార్లకు 8మంది సంతానము. మా నాన్నగారు దైవ సేవలో ఉండేవారు. నేను పుట్టినపుడు నా గురించి ఒక దైవజనురాలు నాగురించి ప్రవచనాత్మకంగా తెలిపిందంట. నాపై వెలుగు ప్రకాశిస్తుందని నేను దేవుని సేవలో వాడబడతానని తెలిపారు. అప్పటి నుండి నాకు దేవుని గురించి తెలిసికోవాలని ఆశ, తృష్ణ ఉండేది. యేసును చూడాలి, ఆయన దర్శనం పొందాలని కొరేదాన్ని.

బాల్య దినములందే సృష్టికర్తను స్మరించాలి ప్రసంగి 12:2 అనే వాగ్ధానం బాగా నమ్మాను. ప్రతి ప్రసంగాన్ని వ్రాసుకొని ధ్యానించేదాన్ని. నేను తెలుగు మీడియం చదివాను. వాక్యం ప్రకారం జీవించాలని ఆశ ఉండేది. పాపాన్ని అసహ్యాపడుతూ దావీదు రాజు వలె దేవుని స్తుతిస్తూ ఉండేదాన్ని.

మా నాన్న నన్ను జాగ్రత్తగా గమనించేవారు. కనీసం గోళ్ళు పెరిగినా చెప్పేవారు. కుటుంబ ప్రార్థనలో అల్లరి చేసినా గద్దించేవారు. నేను హైస్కూలు చదువు ముగించి కాలేజిలో చేరాక లోకాశలలో జారిపోయాను. అలంకరణపై ఆశ పెరిగింది. చెవులు కుట్టించుకొని కమ్మలు పెడితే అందంగా ఉంటావని తోటివారు ప్రలోభ పెట్టారు. లోపల భయం ఉండేది.

ప్రభువా నన్ను క్షమించు నీవు దర్శించినచో నీటి బాప్తిస్మం తీసుకోవాలని ప్రార్థించాను. నా పాపాలు జ్ఞాపకం చేశాడు అన్ని ఒప్పుకున్నాను. మా నాన్నగారి దగ్గర బాప్తిస్మం తీసుకున్నాను. బాల్యం నుండి ఆత్మల భారం కలిగిఉండేదాన్ని. అందరి కొరకు విజ్ఞాపన చేయాలని ఆశ ఉండేది. అసహాయంగా ఉన్న వారికి కౌన్సిలింగు ద్వారా ఆదరించాలనిపించేది. యెషయా గ్రంథంలో చాలా వాగ్ధానాలు నన్ను ధైర్యపరిచాయి. పరిశుద్ధాత్మ వరం పొందాలని కోరిక ఉన్న ఎగిరి గంతులువేసి అరచుటకు ఇష్ట పడేదాన్ని కాదు. అన్య భాషలతో మాట్లాడా లని కోరిక ఉండేది. ఎవరు చూడకుండా ఆత్మను పొందాలనే ఆశ ఉండేది. ఇతరులు ఏమి విమర్శించరాదని ఆశించాను.

అడిగినవారికి ఎంతో నిశ్చయముగా జవాబు ఇస్తాడని ఆశ ఉండేది. లూకా 11:13. ప్రతి దానికి చాలా భయపడేదాన్ని. పాట పాడుటకు భయపడేదాన్ని, అందరు పిరికిదానివి అని అన్నా అలాగే తలంచేదాన్ని. 1997లో మార్చి 20వ తేది వాక్య పరిచర్యలో పాల్గొన్నాను.

వెలుగు చీకటికి ఏమి పొత్తు దేవుని ఆలయంగా మనం జీవించాలి. ఈ వాక్యం నన్ను తాకింది. ఎవరికి తెలియకుండా చేసే పనులను బట్టి ప్రభువును క్షమించమని వేడుకున్నాను. ఒక మీటింగులో దైవజనుడు సేవ చేయాలని ఆశ ఉంటూ ముందుకు రమ్మని పిలిచాడు.

సజీవయాగంగా సమర్పించుకోవాలనే రోమా 12:2 ఆశతో అందరి కంటె చివరగా నిలబడ్డాను. ఒక్కసారిగా ఆకాశంలో గొప్ప వెలుగు పుట్టింది. షాకులా తాకింది క్రింద పడ్డాను. దేవుడు నన్ను దర్శించాడు, తాకిన స్పర్శ కూడ అనుభవించాను. ప్రభువా నీ చిత్తం నాకు తెలియచేయండని ప్రార్థించాను. నా గదిలో చేరి ఆత్మ తాకిడి కావాలని ప్రార్థించగా నాలుక తడబడింది క్రొత్త

భాష నాకు ప్రభువు ఇచ్చారు. ఎవరైతే ఆశ కలిగి ఆత్మ నింపుదల కావాలని ప్రార్థిస్తారో ఆయన వారికి ఇచ్చి సంతోషంతో నింపుతారని నా అనుభవం. మీకందరికి స్ఫూర్తి కావాలని నా ప్రార్థన. భాష వరం దయచేశారు.

కీర్తనలు 97 ద్వారా దేవునిని స్తుతించాను. 2005వ సంవత్సరం 12వ నెలలో ఆ వరాన్ని పొందాలని తరువాత ఆ రోజు నుండి రెండు పదాలు వాడుచుండగా భాషలలో క్షుణ్ణంగా ప్రార్థించు కృపనిచ్చారు. ఆ రోజు నుండి ధైర్యవంతురాలిని అయ్యాను. అపో 1,2 అధ్యాయాలలో పెంతెకోస్తునాటి ఆత్మ నింపుదల పేతురును గొప్ప సాక్షిగా మార్చిన రీతిగా గొప్ప శక్తి జనించిందన్న అనుభవం కలిగింది. నా ప్రార్థన శక్తివంతమైనది. బాగా ప్రార్థించి దేవునికి బలమైన సాక్షిగా జీవించాలని ప్రార్థించేదాన్ని. భాషలలో మాట్లాడేవాడు ఆత్మాభిషేకం పొందువాడు. జూలై 12వ తేదిన పొందుకున్న అనుభవం. 7 సంవత్సరాలకు నా ప్రార్థనలకు జవాబిచ్చారు. దేవునితో మాట్లాడుటకు భాష అవసరమని తెలిసింది. స్త్రీల మధ్య విజ్ఞాపన ప్రార్థనలు చేయుటకు ప్రోత్సహించినపుడు మార్పు చూడగలిగాను. నా జీవితంలో నూతన జీవితాన్ని ఇచ్చారు. నా స్వభావం మార్చారు. రాతి గుండెతీసివేసి మాంసపు గుండెను ఇచ్చారు. నాలో జాలి, తగ్గింపు, ప్రేమ, దయ నింపారు. ఆత్మ నింపుదలను ఇచ్చారు. ఆజ్ఞానుసారంగా జీవించడం నేర్పారు. ఆదరణ కర్త నాలో నిలిచి సర్వ సత్యములోనికి నడిపించారు. హృదయ శుద్ధి కలుగజేశారు. ఆ వ్యాధిని గ్రహించుట కష్టమే.

యోవేలులో ప్రవచనం ఆధారంగా వృద్ధులు కలలు కంటారు, యవ్వనస్థులపై ఆత్మను కుమ్మరించుదును వాగ్దానం నా పట్ల నెరవేరంది. నేను నమ్మకమైన సాక్షిగా జీవిస్తున్నాను. సీయోను ప్రార్థన సెల్ ద్వారా నా సాక్ష్యం అందిస్తూ అందరు ఆత్మను పొందుకోవాలని ప్రార్థిస్తున్నాను. ఆమెన్.

# 10. సకల వ్యాధులను స్వస్థపర్చు దేవుడు క్రీస్తును నమ్మి వెంబడిస్తున్నాను.

**శ్రవంతి, అమెరికా**

"నిన్ను స్వస్థపరచు యెహోవాను నేనే" నిర్గమ 14:15-16



పరిచయం:నేను సాంప్రదాయ హైందవ కుటుంబంలో జన్మించాను. మంచి బాల్యము, మంచి వాతావరణములో పెరిగాను. వివాహం తరువాత భర్తతో పాటు అమెరికాలో ప్రవేశించ గల ధన్యత దేవుడు ఇచ్చాడు. నేను వివాహం చేసుకునేంత వరకు యేసు క్రీస్తు గురించి ఎరుగను. ఆ తరువాత క్రీస్తును గురించి అవగాహన పొందాను. నా భర్త క్రీస్తును నమ్మి వెంబడించు విశ్వాసీ మోదటిగా ఈ సంబంధాన్ని అవిశ్వాసీతో ఏమి పొత్తు అని నిరాకరించారు. కానీ నా భర్త నేను దేవుని చిత్తంలో ఉన్నానని నన్ను వివాహం చేసుకున్నాడు. నా భర్తతో అన్యోన్యంగా కుటుంబాన్ని ఆరంభిచిన రోజులలో మా ఇంటికి మేరి అనే టీచరు ఆంటీ వచ్చేవారు. నా కోసం ప్రత్యేకంగా ప్రార్ధన చేశారు. ఆమెకు ప్రవచనాత్మకం ఉంది గనుక నా గురించి ప్రార్ధించి చాలా నిరీక్షణాస్పదమైన మాటలు నాకు వింతగా ఉన్ననూ ఆశ్చర్యం ఆనందం కలిగించాయి. ఆమె నాతో ఇలా అన్నది అమ్మా, శ్రవంతి నిన్ను ఇష్టపూర్వకంగా ఈ కుటుంబంలోకి తెచ్చాను. ఈ కుటుంబంలో సభ్యురాలుగా స్థిరపరిచాను. అన్నది. ఆమె మాటల ప్రభావం వల్ల 2 లేదా 3 నెలల తరువాత మా అత్తగారు భర్తతో సహా చర్చిని దర్శించుట కారంభించాను. నా జీవితంలో జరిగే ప్రతి సంఘటనతో దేవుడే నన్ను ఎన్నుకొని తెచ్చుకున్నారని సత్యమునువెంబడించే ధన్యతను ఇచ్చింది. ప్రతి సంఘటనలో దేవుని హస్తం నన్ను రక్షించుచున్నదని ఆ ప్రవచనాన్ని నమ్మాను. నేను ఉండేది గుంటూరు నా భర్త ఉద్యోగ రీత్యా బెంగళూరులోనే ఉండేవాడు. ఖర్చులకు డబ్బులు చాలా అయ్యేవి. నా భర్త

ఉద్యోగం పోయింది. క్రొత్త ఉద్యోగము వెదకుచూ దేవుని భక్తితో ప్రార్థించేవారు. నా భర్త ఎప్పుడూ బిజీగా ఉండేవారు. బైబిలు చదివి ప్రార్థించుటకు అలవాటు చేసుకున్నాను. దేవుడు మాకు మంచి చేస్తాడనే నిరీక్షణ వచ్చింది. నా భర్త భరత్‌తో నేను బైబిలు చదివి ప్రార్థించు వేళలో వింతైన శాంతి, సమాధానం లభ్యమగుట వల్ల నీతో కలిసి ప్రార్థించాలనే ఆశ ఉందని తెలిపాను. ఆ తరువాత 5 నెలలు ఇద్దరము కలిసి ప్రార్థించసాగాము. ప్రార్థన అంటే మాకు రోజు ఒక అలవాటుగా క్రమంగా ప్రార్థించుట అలవడింది. నాకొక కల వచ్చింది. కలలో ఏడుస్తున్న దృశ్యం కనిపించింది. నాకు స్పష్టంగా చెప్పిన అభయ వాక్కులను మరువలేను. నాకు వివాహం అయి ఒక సంవత్సరం అయింది. ఏ విధమైన అండదండలు లేవు. నా భర్తకు ఉద్యోగం లేదు. నాకు వినిపించిన మాటలలో అమ్మా, దేనికి నీవు భయపడవద్దు వచ్చే నెలలో నీ భర్త ఉద్యోగం లో స్థిరపడుతాడు. అని విన్నాను. ఎవరు ఎప్పారో తెలిసికొనలేకపోయాను.

మొదటి అద్భుతము : కలలో నేను విన్న రీతిగా ఒక నెలలో నా భర్తకు ఉద్యోగం లభించింది. నేను చదివిన బైబిలు వాక్యాలు నా నోటికి వచ్చి నేను ఉచ్చరించ గలుగుచున్నాను. సుభాషిణి నాకు సుపరిచితురాలు. ఆమె సియోను ప్రార్థనా సహవాసానికి నన్ను పరిచయం చేసింది. విలువైన సాక్ష్యాలు, వాక్య పరిచర్య, ప్రార్థనలు, బైబిలు స్టడీ నన్ను ఎంతగానో ఆత్మీయంగా బలపరిచాయి. అంతలో నాకు విపరీతమైన రక్తస్రావం వల్ల మందుల ప్రభావం వల్ల చాలా నీరస స్థితికి చేరాను. నెలసరి క్రమంగా లేనందున నా అనారోగ్యం గురించి ప్రార్థనా గుంపును ప్రార్థించాలని ఆర్థించాను. క్రమంగా 2 లేదా 3 వారాలు ఉపవాస ప్రార్థనలు ఆరంభించగా నేను ఏకీభవించి చాలా శ్రద్ధగా విజ్ఞాపన ప్రార్థనలు చేశాము. చాలా నెమ్మది ధైర్యం ప్రార్థనా ద్వారా పొందాను.
ఉపవాస ప్రార్థనల వలన శక్తిని పొందిన ఒక సోదరి నీవు మందులు వాడుట పూర్తిగా మానుకో కేవలం ప్రార్థన అనే మందును స్వీకరించు సలహా మేరకు అనుసరించాను.

రెండవ అద్భుతము : అందరి ప్రార్థన ద్వారా నాకు నెలసరి క్రమం చాలా సరియైనది. మందులు పూర్తిగా ఆపివేసి విశ్వాసంతో ముందుకు సాగిపోయేవారము. ప్రార్థనలో శ్రద్ధ వహించిననూ ఏదో నిరాశ ఆవరించి కొంత తగ్గినా ప్రార్థన అనుభవంతో శ్రమ ఎదుర్కొన్నాను. నిద్రపట్టేది కాదు. మా మామయ్యకు కాలులో నొప్పి ఉన్నందుకు సాధ్యమైనంత త్వరలో ఆపరేషను చేయించాలని డాక్టరు సలహా ఇచ్చారు. ఆయనతో కలిసి ఆసుపత్రి దర్శించుట వల్ల బైబిలు చదువులకు మంచి సమయాన్ని వినియోగించలేని అసహాయురాలిని అయ్యాను. మా అత్తగారి అమ్మాయికి కిడ్నీ చేడినందున మరణపుటంచులకు చేరి అసహాయురాలయింది. సియోను ప్రార్థన గుంపును ఆశ్రయించాను.

“విశ్వాస సహితమైన ప్రార్థన రోగిని స్వస్థపరచును” యాకోబు 5:13

నమ్మదగిన వాగ్ధానము గనుక ఒక్క నెలలో ఆమె కోలుకున్నది హల్లెలూయా. మా ఇంటిలో ఆర్థిక సమస్యలు అధికమయ్యాయి. మామయ్యగారి ఆపరేషను లక్షలు దాటవచ్చు అన్నారు. ఈ సమయంలో అడిగిన దాని కన్నా అత్యధికంగా దయచేయగల దేవునిని ఆశ్రయించాము. ప్రార్థన లోపం వల్ల విపరీతమైన భయం ఆవరించింది. చాలా అవసరాలు ఎదురయ్యాయి. దేవునికే అప్పగించాము. దేవునికి సమయం ఇవాలని, దేవుని వెదకాలని ప్రార్థన చేయాలని హెచ్చరించబడ్డాము. మందులు వాడకుండా కేవలం ప్రార్థన ద్వారా స్వస్థత పొందుట నాకు చాలా ఆనందాన్ని కలిగించింది. దేవుని స్తుతంచాను నా ప్రార్థన లేమిని నాకు నేను గుర్తించి పశ్చాత్తాపంతో క్రీస్తును క్షమించమని వినయంతో వేడుకున్నాను. నా పరిస్థితి దేవునికే అప్పగించాను.

నా పరిస్థితి దేవుడు గమనించి జవాబిస్తారని ఓర్పుతో కనిపెట్టాను. ఆర్థిక పరిస్థితి చాలా దిగజారింది. భారంతో ప్రార్థన చేసి ప్రభువా మా స్థితిని మార్చి మా అవసరాలు తీర్చుటకు నీవే సమర్థుడవని ప్రాధేయపడి అడిగాను. దేవుడు పరిశుద్ధాత్మ నడిపింపుతో మంచి సలహానిచ్చాడు. ఎన్నో ప్రయత్నాలు చేసి విఫలమయ్యాము. మా అత్తగారితో మా దగ్గర ఉన్న బంగారం తాకట్టు పెట్టి డబ్బులు పొందితే మామయ్యగారి ఆపరేషను ఖర్చులకు అయ్యాయి. సాధారణంగా బంగారము ద్వారా వచ్చే సొమ్ము బ్యాంకు అకౌంటులో వేస్తారు

అద్భుతంగా మా చేతికి మూడు లక్షల యాభైవేలు ఇచ్చారు. లోను పెట్టిన రాని సొమ్ము బంగారము ద్వారా పొంది మా అవసరాలన్ని తీర్చుకోగలిగాము. గతంలో అన్నయ్య పెండ్లి కొరకు ప్రిస్కిల్లగారికి చెప్పి అందరితో ప్రార్థన చేయించి సత్ఫలితాలు పొందాను. రెండవదిగా కిడ్నీలు పాడైన అత్తగారి కుమార్తె స్వస్థత పొంది వివాహానికి సిద్ధపడుట సంబంధం కుదురుట చాలా అద్భుత కార్యాలు ప్రభువు తన ఉచిత కృప ద్వారా అందించారు. నాకు కలిగిన కొంచెం నమ్మకము విశ్వాసంతో చేసిన ప్రార్థనలకే గణనీయమైన జవాబులు పొందుచుండగా ఒక్క సంవత్సర కాలంలో శాంతి, సమాధానం పొందగలిగినందుకు దేవుని స్తుతించాను. విశ్వాస జీవితంలో ప్రార్థన వాక్యం చాలా ప్రాముఖ్యమని గుర్తించాను. పరిశుద్ధంగా జీవించాలని తెలిసికోగలిగాను. ఆత్మీయ పాఠాలు నేర్చుకున్నాను. ఆలస్యం కాకుండా జవాబును పొందుటను బట్టి మరింత దేవునికి సన్నిహితంగా ఉండాలని నిర్ణయించుకున్నాను. ప్రార్థనా శక్తి గొప్పది సీయోను ప్రార్థనా గుంపులో గొప్ప విశ్వాస వీరులు ప్రార్థనాత్మ గలవారున్నారు. ప్రార్థన సహవాసానికి దూరమైతే తప్పక శోధనలకు గురి అవుతాము. ప్రార్థన ద్వారా గొప్ప ఉపశమనాన్ని పొందగలము. ప్రిస్కిల్లగారు, సుభాష్ అక్కగారు చాలా గొప్ప బృందం ద్వారా గొప్ప ప్రార్థనా సహకారాన్ని అందించారు. ఆదరించి ప్రేమతో బోధించి నడిపించి మంచి కాపరిగా మంచి స్నేహితునిగా క్రీస్తుకు నా హృదయంలో ప్రథమ స్థానమివ్వగలిగాను.

ఎప్పుడు దేవునితోనే సంబంధాలు కలిగి ఉంటూ పరిశుద్ధ జీవితాన్ని జీవిస్తూ ప్రార్థన, వాక్యం అనే యుద్ధోపకరణాలను పరిశుద్ధాత్మ క్రీస్తు రక్త శక్తిని ఆశ్రయించి మంచి వ్యక్తులముగా భక్తితో జీవించి చివరకు నిత్య రాజ్యంలో చేరి ఆనందించాలని నా ధీన ప్రార్థన. దేవుడు నిత్యం మనకు ఇమ్మానుయేలుగా ఉంటున్నందుకు నిండు విశ్వాసంతో జీవించాలి. ప్రభువు కృప సదా మనతో ఉండును గాక. ఆమెన్.

# 11. అసాధ్యాలను సుసాధ్యం చేయు క్రీస్తు నాకు అద్భుతంగా సహాయం చేసిన క్రీస్తు.

**సామ్యూల్, టెక్సాస్, అమెరికా**

**"కొండలతట్టు నేను కనులెత్తుచున్నాను" కీర్తనలు 121:1**

పరిచయం: ప్రభువు నామమంలో అందరికి శుభములు. దేవుని నామం సదా మహిమపర్చబడును గాక. నా ఒంటరి జీవితంలో నా వ్యక్తిగత అవసరాలలో రెండు అద్భుతాలు నా పట్ల జరిగించి నా విశ్వాస జీవితాన్ని మెరుగుపరచిన క్రీస్తును నమ్మకంగా సేవిస్తున్నాను. మంచి సహవాస ప్రార్థనలు జయ జీవితాన్ని ఇస్తాయి. సీయోను ప్రార్థనా గుంపులో నా అవసరాల కొరకు విజ్ఞాపన చేసినందున నేను అద్భుతాన్ని ఎదుర్కొన్నాను. వారి పట్ల కృతజ్ఞతతో నా సాక్ష్యం ద్వారా వ్యక్తపరుస్తున్నాను. మనం నమ్మిన దేవుడు సముద్రాన్ని పాయలు చేయగల సమర్థుడు. ఎంత కష్టమైననూ, బాధలునన్ననూ ఎండిన ఎముకలలో మాంసము, పౌలు మాట ద్వారా అద్భుతం చేయగలడు. ఎరికో గోడలను సుత్తి ద్వారా కూల్చగలడు. నీటిని ద్రాక్ష రసముగా మధురముగా మార్చగలడు. నా జీవితంలో నా అవసరంలో చేసిన అద్భుతంలో మొదటిగా సామాన్య కుటుంబంలో జన్మించి సామాన్య విద్యాభ్యాసం చేసిన నేను అమెరికా టెక్సాస్‌లో ప్రవేశాలను హైదరాబాదు నుండి వీసాకు దరఖాస్తు పెట్టాను. నేను 2016లో 1000 మందిలో నా నెంబరు ఆఖరిగా నిలిచింది. వీసా ఆఫీసులో కొందరు ఏడుస్తూ, కొందరు నవ్వుతూ కనిపించారు. చాలా ఒత్తిడిని అనుభవించాను. అమెరికాలో ట్రంప్ ఎలక్షన్ల అలజడిలో చాలా మంది వీసాను నిరాకరించేవారు. నేనున్న వరుసలో పదిమందికి వీసాలు తృణీకరించబడుట చూచాను. మౌనంగా ప్రార్థించి నీ చిత్తం దేవా అని తలస్తూ కనిపెట్టసాగాను. ఆఫీసులో ఇంటర్వ్యూ చేసే స్త్రీ 60 సం॥లోపు ఉంటుంది. నా పేపర్లు గమనించి ఎక్కడికి వెళ్ళాల

అని అడిగింది, టెక్సాస్ అమెరికా అని జవాబిచ్చాను. వీసా అంగీకరించినట్లు స్టాంపు కొట్టి నాకు ఇచ్చింది. నా నెంబరు తరువాత ఎవరు లేరు. నా ఇంటర్వ్యూ ముగిస్తే పని వారు ఊడ్చుటకు కనిపెడుతున్నారు. ఇది నమ్మలేని ఆశ్చర్యం అని తలంచి దేవుని స్తుతించాను. టెక్సాస్ చేరాను.

రెండవ శ్రమ, అద్భుతం :

నా అమెరికా జీవనంలో వీసా సమస్యలను ఎదుర్కొన్నాను. ఫిబ్రవరిలో వీసా రెన్యువల్ అప్లై చేశాను. వీసా క్యాన్సల్ అయింది. నాకు ఏ కాలేజిలో అడ్మిషను లభించే స్థితిలో లేదు. వీసా క్యాన్సిల్ అయింది చాలా కాలం నుండి కనిపెడుతున్నాను. అమెరికాలో పద్ధతులు ఖచ్చితంగా ఉంటాయి. నీ దగ్గర అన్ని డాక్యుమెంట్లు లేవు గనుక నీకు సహాయం చేయలేమన్నారు. ఐదు డాక్యుమెంట్లు ఉంటెనే తిరిగి వీసా పొందగలను. ఏ కాలేజి రెకమెండేషను లేదన్నారు. నేను సీయోను ప్రార్థన సహవాసం గుంపులో సభ్యులను నా కొరకు ప్రార్థించాలని కోరాను. నేను కూడ వారితో ఏకీభవించి నమ్మకంతో, ఆశతో ప్రార్థనలో పాల్గొనేవాడిని. మానవరీత్యా నా సమస్యకు పరిష్కారం సాధ్యం కాదనిపించింది. దేవునిపై పూర్తిగా ఆధారపడి ఊరకుండి రక్షణకై కనిపెట్టాను. నీకు సరిపడిన డ్యాలేవని తెలిపినపుడు నాకు కలిగిన భారాన్ని బట్టి నాకు కలిగిన పరిస్థితిని వివరిస్తూ దయతో మన్నించి నాకు వీసా ఇప్పించాలని ప్రాధేయపడుచూ ఉత్తరము వ్రాసాను. జవాబు పొందుటకు 2 నెలల వ్యవధి పట్టింది. నా జీవితంలో ఈ అద్భుతం పొందాలంటే నా జీవితం సరిచేసుకోవాలి. ఆయనకే ప్రథమ స్థానమిచ్చి ఆరాధించాలి. ఆ రోజులలో లాయరు నన్ను సంప్రదిస్తూ నీకు వీసా అసాధ్యమని గతంలో చెప్పిన వ్యక్తి నా కన్నీటి ప్రార్థన సహవాసం ప్రార్థనల శక్తి ప్రభావం వల్ల నాకు వీసా లభించిందని లాయరు తెలుపుట ఆశ్చర్యం కలిగించింది. వెంటనే ఇది నిజమా అని ప్రశ్నించాను. నా అనుభవాన్ని పంచుకొని ప్రిస్కిల్ల అక్కకు కృతజ్ఞతతో ప్రభువు అందరి ప్రార్థనల ఫలితంగా లభించిన గొప్ప అద్భుతం వీసా పొందుటకు ఈ రోజులలో సాధ్యమగుటను బట్టి వారితో కలిసి ఆనందించాను. నా సాక్ష్యము సీయోను

ప్రార్థన సహవాసంలో వివరించాలని కోరారు. ఆ ప్రార్థన గుంపులో ఉన్నవారు గొప్ప విశ్వాసులు విజ్ఞాపనలో ప్రావీణ్యులు. ఈ క్లుప్త నా సాక్ష్యం మీ ముందు ఉంచుటకు దేవుని ధన్యతను బట్టి వందనాలు. ప్రియ చదువరీ, మీరు ఏ సమస్యలలో, శ్రమలలో ఉన్ననూ భయంకర వ్యాధి పీడితులైననూ దేవుడు తప్పక సహాయం చేస్తాడు. సాతాను మన ఆశీర్వాదాలను దొంగిలించాలని తీవ్రంగా ప్రయత్నించి నిరూత్సాహం, అపనమ్మిక కలిగిస్తాడు. మెళకువగా ఉండి ఎడతెగక ప్రార్థన చేయాలి. క్రైస్తవ జీవితం ఆహ్లాదకరమైన యాత్రా జీవితం నిత్యం దేవుడు మనతో ఉండి నడిపించును గాక. ఆమెన్

# 12. బలహీనులను సంరక్షించి మంచి సాక్షులుగా నిలబెట్టిన క్రీస్తు నా రక్షకుడు

**శారోను, హైదరాబాదు**

**"నీతి సూర్యుడు నీపై ఉదయించును అతని రెక్కలు ఆరోగ్యము కలుగజేయును" మలాకీ 4:2**

పరిచయం: ప్రభువు నామమునకు స్తుతి, మహిమ కలుగును గాక.




నా బాల్యం హైదరాబాదులోనే గడిపాను. నేను చాలా బలహీన స్థితిలో 1987 మార్చిలో జన్మించాను. నిలోఫర్ ఆసుపత్రిలో 6 నెలలు ఉన్నప్పుడు చాలా పెద్ద ప్రమాదాన్ని ఎదుర్కొన్నాను. 8వ నెలలో తీవ్రంగా జ్వరం వచ్చింది. లక్ష్మీ నర్సింగు హోమ్‌లో చేర్చారు. వారు ఇచ్చిన కల్తీ గ్లూకోజ్ వల్ల మెదడులో తీవ్ర నష్టం కలిగింది. నేను బ్రతకనని డాక్టర్లు చెప్పారట. అమ్మతో పాటు ఆ సంఘమంతా అత్యాసక్తితో ప్రార్థించగా నేను బ్రతికాను. ఒక వేళ నేను సజీవురాలిగా ఉన్నను నేను నిర్జీవ ప్రాణిగా బ్రతకగలను అన్నారు. వ్రాయలేక, మాట్లాడలేక జీవితాంతం ఇతరులపై ఆదారపడాలని తెలిపారు. ఒకసారి ఎల్.కె.జి చదివే రోజులలో నాపై వేడి నీరు పడి కాలింది. మరో సారి కారు క్రింద పడ్డాను. అద్భుతంగా మేము నమ్మిన దేవుడు క్రీస్తు కాపాడారు.

వివాహ జీవితం : నా జీవితం సామాన్య ఆరోగ్యంతో ఉంది. వివాహం జరిగి అత్త గారి ఇంటికి వెళ్ళాను. దేవుని చిత్తంపై పూర్తిగా కనిపెట్టి వివాహం చేసినచో ఆశీర్వదించబడగలము. త్వరపడి చేసిన పనులలో నష్టము తప్పదు. నేను వెళ్ళిన ఇంటిలో చీకటిని చూచాను. దుష్ట శక్తుల ఉనికిని గమనించాను.

ఎవరికి చెప్పిననూ నమ్మేవారు కాదు. చర్చికి వెళ్ళి ప్రార్థించుకో అని సలహా ఇచ్చేవారు. ఎగతాళిగా మాట్లాడేవారు. మా నాన్న గారికి నేనంటే అపారమైన ప్రేమ ఉండేది. నేను ఎలా బ్రతుకుతున్నానో చూడాలని ఆశించేవారు. నేను ఎప్పుడైన ఫోను చేసి నాన్న నన్ను పలుకరించగానే చాలా ఏడ్చేదానిని ఏదో తెలియని వేధన బాధ నన్ను వెన్నంటి బాధించేది. కొన్ని సార్లు ఇంట్లో నిరాదరణ దెబ్బలు, విమర్శలు ఇవన్నీ భరించేదాన్ని. నన్ను మెంటల్ ఆసుపత్రికి చేర్చి నేను మామూలు మనిషిని కాదని నన్ను దూరం చేయాలని ప్రయత్నించారు. నేను స్వయంగా ఆత్మ హత్య ప్రయత్నం చేశానని నమ్మించుటకు నా చేత ఉత్తరం వ్రాయించాలని ప్రయత్నించారు. సీయోను ప్రార్థన గుంపుల ద్వారా నేను చాలా ఆదరణ, ధైర్యం పొందాను. నాకు అంచలంచల విశ్వాసం కలిగింది. దేవుడు నాకు గొప్ప భవిష్యత్తును ఇచ్చి దీవించగలరనే నమ్మకం నాకు ఉంది. వారి ప్రార్థన ద్వారా ప్రతి అడ్డంకులను ధైర్యంగా ఎదుర్కొనగలుగుచున్నాను. నా నిరీక్షణ విశ్వాసం గురించి భవిష్యత్తు గురించి ప్రార్థించండి. ఆమెన్.

# 13. నన్ను మరలా బ్రతికించి ఆయన సేవ చేయుటకు ఎన్నుకొని వాడుకుంటున్నారు

**హవీలా , హైదరాబాద్**

**"నేను యెహోవాను సర్వ శరీరులకు దేవుడను నాకు అసాధ్యమైనదేదైనా ఉండునా" యిర్మీయా 32:27**



పరిచయం: క్రీస్తునందు ప్రియులైనవారికి మధురమైన క్రీస్తు మహోన్నత నామమున శుభములు చెపుచున్నాను. నా పేరు ఝాన్సీరాణి, తండిగ్రారు జార్జి బాబు, తల్లి రిబ్కా కుమారీ. మంది తాళ్ళ పాళెం గ్రామం, నిడదవోలు మండలం. మా తల్లిదండ్రులు ప్రభువు యొక్క బలమైన పరిచర్యను శక్తివంతంగా జరిపించడం ద్వారా గొప్ప సంఘముగా ఏర్పడినది. ఇలా కొనసాగుతుండగా సంఘంలో విభేదాలు తలెత్తి సంఘం విభజింపబడింది. ఆ సమయంలో మా కన్నీటికి అవధులు లేవు. కొన్ని ఆత్మీయ పోరాటాలు, అవమానాలు, చింతలు మమ్ములను వేదనలకు గురి చేసినవి. ఆ పరిస్థితులలో కేవలం 5గురు మాత్రమే మందిరానికి వచ్చేవారు మా తండ్రి గారు, కృంగిపోయి వెరొక గ్రామం వెళ్ళి అక్కడ పరిచర్య చేయాలని అనుకొనుచుండెను గాని నేను ఇవేమి పట్టనట్లుగా ఉండేదానిని నా చదువు నా ఉద్దేశ్యములే తప్ప మరేది పట్టించుకొనేదానిని కాదు. దానికి తోడు అన్నిట్లో ఫస్టు క్లాసులో వచ్చేదానిని. నేను డాక్టరును కావాలని హుందాగా బ్రతకాలని వీలైనంతగా ప్రజలకు సహాయపడాలని అనుకున్నాను. దేవుని సేవ చేయాలని తలంచలేదు. అసలు సేవ అంటెనే నాకు గిట్టేది కాదు. నేను గర్విష్టిని కోపమెక్కువ ఎవ్వరిని లక్ష్యపెట్టేదాన్ని కాదు. అయితే నా తల్లిదండ్రులు గంటల తరబడి కార్చిన కన్నీరు, నా 15వ సం॥లో దేవుని బలమైన ఆత్మను పొందుకునేలా చేసి ఆయన మహా ప్రణాళికలో ఒక దానిగా తీర్చింది. నాటి

నుండి పరిశుద్ధాత్ముడు ఈ నా కఠిన హృదయాన్ని కన్నీటీ ధారలతో నింపి నాకు తెలియకుండానే అతి భారంతో సుధీర్ఘ ప్రార్ధనలు చేసే దాన్ని. అయితే స్త్రీ తన గర్భమున పుట్టిన బిడ్డను కరుణింపకుండ తన చంటిపిల్లను మరచునా? వారైన మరచుదురు గాని నేను నిన్ను మరువను. (యెషయా 49:15)లో చెప్పిన విధంగా మా కన్నీటిని చూచి మా దాహమును తీర్చుటకై అర్ధరాత్రి వేళ నా తల్లి మీదకు దేవుని ఆత్మ దిగి వచ్చి ప్రవచనాలు మాట్లాడారు. నీవు ఈ గ్రామంలోనే ఉండు నీ పక్షమున నేను కార్యాలు చేస్తాను గొప్ప ప్రవక్తవలె గొప్ప చరిచర్య ఇస్తానని 1990లో వాగ్దానం చేశాడు. ఆనాటి నుండి 12 సంవత్సరాలు కన్నీటితో నా తండ్రి ప్రియ ప్రభువు ఇచ్చిన వాగ్దానము లను స్వతంత్రించుకొనుటకై గంటల తరబడి దేవుని సన్నిధిలో పోరాడారు. 2002 సం॥లో నేను భయంకరమైన శక్తులతో బంధింపబడి ఆరు నెలలుగా ఆహారం లేక రాత్రింబవళ్ళు మరణముతో పోరాడాను. ఎన్ని ఆసుపత్రులకు తిరిగినా అన్ని నార్మల్ రిపోర్టులు వచ్చేవి. ఇంకా విసుగు చెంది మా నాన్న గారు దేవుని సన్నిధిలో విలపించేవారు. అయిననూ నేను కృషించిపోతూ మూలుగులతో ఎముకల నొప్పులతో బలహీనమై జీవమరణాల మధ్య పోరాడాను. నా కన్నీటికి అవధులు లేవు. అనేక దినములు నా జీవితంలో నిద్ర లేదు. నా బాధను చూడలేక మా ప్రక్కన ఆంటీ ఇది కేవలము చేతబడి అందువల్లనే తగ్గటం లేదు. దీనికి విరుగుడు కోసం మాంత్రికుని దగ్గరకు వెళ్ళండి అని చెప్పింది. మా తండ్రిగారు లేని సమయంలో మా తల్లి ఎలాగైనా నన్ను బ్రతికించుకోవాలనే ఆశతో నరసమ్మ అనే ఆమెను పంపి నాకొక మంత్రిచిన త్రాడు తెప్పించింది. దానికి పూజ చేసిన నిమ్మకాయలు కట్టి నా మెడలో వేసింది. మూడు రోజుల తరువాత జక్కలమేరి అనే సహోదరి మా ఇంటికి వచ్చి మా అమ్మగారితో మాట్లాడుతూ ఉండగా దేవుని మహా శక్తి ఆమె మీదికి దిగివచ్చి మా అమ్మ గారిని ప్రారంభించింది. నీ కుటుంబానికి నేను ఎన్నో వాగ్దానాలు చేశాను వాటిని నీవు ఎలా మరిచావు. నాకు విరోధముగా చేసి నీ కుమార్తెను ఎలా బ్రతికించుకుంటావో చూస్తాను. నేను రోషము గల

దేవుడను అని పరిశుద్ధాత్మ దేవుడు రోదించాడు. వెంటనే నా తల్లి ఒప్పుకొని క్షమించుమని ప్రార్థించి నా మెడలో ఉన్న తాడు తీసి కాలువలో పడేసి నాకు తల స్నానం చేయించి ఇంటిలోకి తీసుకొని వెళ్ళింది. దురాత్మ నాలో నుండి బయటికి రాగానే నేను ఒక్క క్షణంలో పరలోకం చేరింది. నాకు ఏమి తెలియడం లేదు. నా గుండె ఆగిపోయింది, నేను చనిపోయానని బిగ్గరగా ఎడవటం నేను పరలోకం నుండి చూస్తున్నాను. నా తల్లిదండ్రుల రోదన నాకు విసిగించినట్లు వినిపిస్తుంది. సుమారు నాలుగు గంటలు నా తల్లిదండ్రులు నన్ను బ్రతికించమని ప్రార్థన చేయుచుండగా పడియున్న నా శరీరం నా తండ్రితో ఇలా మాట్లాడసాగెను. నా కుమారుడా, నీకుమార్తె ఝాన్సీరాణి చనిపోయింది. ఈమె నా కుమార్తె నా పరిచర్య నిమిత్తము ఎన్నుకున్నాను. నా కొరకు జీవం ఇస్తున్నాను. ఈమెకు హవీలా అను పేరు పెట్టుచున్నాను. నేటి నుండి ఈమె హవీలా అని పిలువబడుతుంది. అని మాట్లాడి మరలా బ్రతికించారు. అయినప్పటికీ నేను పరిపూర్ణంగా ప్రభువుకు సమర్పించుకోకుండా నా చదువును కొనసాగించాను. యస్.వి.ఆర్.కె డిగ్రీ కాలేజిలో నేను చదువుతుండగా కొని జరుగబోయే విషయాలను దేవుడు నాకు ముందుగా బయలుపరిచేవాడు. డిగ్రీ ప్రాక్టికల్ పరీక్షలలో ఒక విధ్యార్థి కంట్లో యాసీడ్ పడుతుందని మూడు రోజుల ముందు బయలుపరిచాడు. అప్పుడు నేను ఎవరికి చేప్పాలి చెప్పిన నమ్ముతారా? నమ్మితే అది నిజంగా జరుగునా అని నాలో కలవరం పుట్టింది కానీ పరిశుద్ధాత్మ నన్ను ప్రేరేపించడంతో నా స్నేహితురాలు రాణికి చెప్పి అందరిని జాగ్రత్తగా ప్రాక్టికల్ చేయమని చెప్పాను. నేను మొదటి బ్యాచ్‌లో చేసి వెళుతుండగా పరిశుద్ధాత్మ దేవుడు కెమిస్ట్రీ మేడమ్ అంజలి దేవికి చెప్పమని ప్రేరేపించాడు. నేను మేడమ్‌కి చెప్పి వెళ్ళిపోయాను. రెండవ బ్యాచిలో భాస్కర్ అనే విధ్యార్థి ప్రాక్టికల్ చేయుచుండగా యాసీడ్ కంటిలో పడింది. వెంటనే ఫోను చేసి నా ప్రార్థన కోరారు. ప్రభువు నన్ను ఎన్నుకొన్నట్లుగా నిరూపిస్తూ అనేక అద్భుతాలు చేస్తూ వచ్చారు. ఇలా  కాలేజిలో అనేక మంది యవ్వనస్థులకు ప్రార్థన ద్వారా మేలులు చేశారు. మా కాలేజి సార్ మేడమ్ వాళ్ళు ప్రార్థనలు

కోరేవారు. ఇలా యేసయ్య నాకు ఇచ్చిన ప్రవచన వరాన్ని తెలియపరిచారు. మహిమ గల రాజైన క్రీస్తు బలమైన పరిచర్య సంపూర్ణంగా చేయమని చెప్పిననూ నేను పూర్తిగా సమర్పించుకోలేకపోయాను. అయిననూ జరుగబోయే అనేక విషయాలు నాతో చెప్పేవారు. 2003 ఎప్రిల్‌లో 40 రోజులు శ్రమల కాలంలో ఉపవాస ముండి ప్రార్థించాను. ఈస్టరు ముందు రోజు నా తండ్రి పరిచర్య నిమిత్తం వేరొక ప్రాంతం వెళ్ళారు. నేను మా తల్లి గారు ప్రార్థన జరిగిస్తుండగా మా సంఘంలో మేరి అనే సహోదరి అకస్మాత్తుగా ప్రవచిస్తూ బిగ్గరగా హవీలాను దేవుడు కొనిపోతున్నాడని సుమారు 45 నిమిషాలు చెప్పెను. నాకు చాలా భయం కలిగింది. ఆమె వైపు దీనంగా చూస్తూ నా గుండె పగిలినట్లు ఆమె వద్దకు వచ్చి ఏడుస్తున్నాను. అదే సమయంలో మరొక సహోదరి కూడ ప్రవచించారు. మిగతా వారిలో కొంత మందికి ఇది నిజమా అని అనుకొను చుండగా దేవుడు వారికి దర్శనాలు చూపించాడు తరువాత పది నిమిషాలలో వారు ప్రవచించిన రీతిగానే నా ఆత్మ పరమందు ఆసీనుడైన దేవుని యొద్దకు చేరెను అప్పుడు సమయం రాత్రి 9.30నిమిషాలు నేను సృహ కొల్పోవడం శాశ్వ పీల్చుకోలేకపోయాను సంఘం అంతా బోరున ఏడుస్తు ప్రార్థిస్తున్నారు. పరమందున్న నాఆత్మకు దగ దగ మెరుస్తున్న సింహాసనం నేను చూడలేనంత మండుచున్న అగ్ని జ్వాలలు సింహాసనం చుట్టు ఆవరించి యుండుట చూచాను. యేసయ్యా నా కొరకే అని తన మహిమ గల చాచిన చేతులు నాకు కనబరుచు చుండగా నాకు తన చేతులతో ఎత్తుకొన్నాడు. నేను తల ఎత్తి చూడగా వర్ణింప శక్యము కానటువంటి మహా ప్రకాశవంతమైన వెలుగు కలిగిన ప్రభువు ముఖం కనబడెను. ఆ వెలుగు నేను చూడలేకపోయాను. ప్రభువు నాతో సంభాషించుచుండగా ప్రక్కనే ధగధగ మెరిసే ఒక పల్లెము దానిలో ఎప్పుడు చూడని మహిమ కంటె తెల్లనైన ఒక పధార్థము చూచి ప్రభువు ప్రమేయం లేకుండానే దానిని తీసుకొని మెత్తగా తినివేసి తినివేసి దేవునివైపు దీనంగా చూశాను. నా ప్రమేయం లేకుండానే నా ఆహారం మొత్తం తిన్నావు కావునా నా పని అంతా సంపూర్ణంగా చేయాలి అని నాతో చెబుతూ ఉండగా నాకు

ఒకవైపు నుండి బిగ్గరగా అరుపులు వినబడ్డాయి. అయ్యో నన్ను రక్షించండి ఎవరో సమూహంగా అరచుచుండుట వినబడెను. ఈ అరుపులు ఏమని ప్రబువును అడుగగా ప్రభువు కన్నీళ్ళు పర్యాంతమైన నా వైపు చూచి వీరి కొరకు నిన్ను నియమించుకున్నాను అని చెబుతూ ఆయన రాజ్యాన్ని చూపించారు. మహిమగల బంగారు వీధులలో ప్రభువుతో నడుస్తుండగా నాకు వజ్రపు కాంతులలో ప్రకాశిస్తున్న కట్టడం కనిపించింది. దానిలో ప్రత్యేకించబడిన పరిశుద్ధులు దేవుని మహిమపరుస్తూ కీర్తించుట చూచాను. ఆ రమ్యమైన కట్టడలను చూచి ఈ మహిమ గల నీ రాజ్యమును విడచి నేను ఎక్కడికి వెళ్ళలేను. నిరంతరం నీతోనే ఉంటాను అని దేవుని బ్రతిమాలుకున్నాను. అప్పుడుపరకంలో వేదనతో మూలుగుచున్న ప్రజలను చూపించి వీళ్ళను ఎవరు విడిపిస్తారు. ఇలాంటి వారి కొరకు నిన్ను ఏర్పాటు చేసుకున్నాను. నా మహిమను నీకు ఇస్తున్నాను. నా కంటె బలమైన కార్యమును చేస్తావు అని ప్రభువు తన చేతులు నా మీద ఉంచి తైలముతో నన్ను అభిషేకించెను. తొమ్మిది కణికల్లాంటివి మేరుస్తున్నవి నా చేతులలో పెట్టారు. వీటితో నా రాజ్యాన్ని కట్టుమని నీవు ప్రార్థించగా సమసస్తమును చేస్తానని ప్రభువు తన దండమును నావైపు చూపించారు. నా రాజ్యము స్థిరమైనది. నా రాజ్యము మార్గములు నీకు తెలియపరుస్తున్నాను అని ప్రభువు నాతో చెప్పారు ప్రభువు మహా మహిమతో పట్టజాలని సూర్య కాంతి వలె ప్రభువు ప్రకాశించుట చూచి నేను భయపడి బెదరుచుండగా, భయపడకు నేను ఎల్లప్పుడు నీకు తోడైయుంటాను. నీవు సంపూర్ణంగా నా పరిచర్య చేసిన యెడల సమస్త ఈవులు నీకిస్తానని ప్రభువు నాతో చెప్పాడు. ఆ తరువాత మా సంఘము వారు నా కొరకు దు:ఖపడి ప్రార్థించుట ఆ ప్రార్థనలు దేవుని సన్నిధికి చేరుట ప్రభువు నాకు చూపించారు. ఇక నీవు వెళ్ళి నా పరిచర్య చేయి కుమార్తె ఇందు నిమిత్తమే నిన్ను నా అభిషేకముతో పంపుచున్నాను అని ప్రభువు నాతో చెప్పారు. అప్పుడు నేను ప్రభువు పాదములు పట్టుకొని నీ రాజ్యం నేను వెళ్ళనని బ్రతిమాలు కొనుచుండగా ప్రభువే స్వయంగా నా ఆత్మను బలవంతంగా క్రిందకు నెట్టారు

ఆత్మ తిరిగి నా శరీరంలో ప్రవేశించేటప్పటికి ఉదయం 6.30 నిమిషాలయింది. ఇలా నేను 9 గంటలు పరలోకమందు దేవుని సన్నిధిలో ఉన్నాను. ఆ విధంగా ఈస్టరు రోజున నన్ను ప్రభువు బ్రతికించి మా సంఘంతో ఇలా మాట్లాడారు. నా కుమార్తె హవీలాను నేను అభిషేకించి పంపుతున్నాను. నా కుమార్తెకు స్వస్థత వరం ఇచ్చాను. నా కొరకు బలంగా వాడుకుంటాను. గొప్ప పరిచర్చ చేయిస్తాను, మా సంఘంలో యవ్వనస్థుల పేర్లు పెట్టి పిలిచి అనేక ప్రవచనాలు మాట్లాడారు. అపో 8:17 లో చెప్పినట్లుగా అపుడు పేతురు ను, యోహానును వారి మీద చేతులుంచగా వారు పరిశుద్ధాత్మను పొందిరి. అదే విధంగా నేను కొంత మందిపై చేతులుంచి ప్రార్థించగా ప్రవచించిరి. అప్పుడు ఒక్కసారిగా 41 మంది యవ్వనస్థులు బాప్తిస్మం పొంది సంఘంలో చేర్చబడ్డారు. ఆ నాటి నుండి మహెూన్నతుడైన క్రీస్తు ప్రభువు పరిచర్యను విస్తృతపరిచారు. ఇలా ఫోను ద్వారా అనేక మంది స్వస్థత, అద్భుకార్యాలను పొందుకున్నారు. ఈ సాక్ష్యాన్ని మీకు తెలియపరచుటకు దేవుడు నాకిచ్చిన అమూల్యమైన అవకాశం కొరకు దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తున్నాను.

# 14. పగిలియున్న పాత్రనైన నన్ను పొంగి పొరలే సాక్షి పాత్రగా మార్చిన క్రీస్తు నా రక్షకుడు

**ప్రిస్కిల్లా, ముంబాయి**

"దినములు చెడ్డవి గనుక, మీరు సమయమును పోనియ్యక సద్వినియోగము చేసికొనుచు, అజ్ఞానులవలె కాక, జ్ఞానులవలె నడుచుకొను నట్లు జాగ్రత్తగా చూచుకొనుడి". ఎఫెసీయులకు 5:15-16



పరిచయం: ప్రభువు నామంలో అందరికి వందనాలు. నేను బాల్యమును ముంబాయిలో గడిపాను. తెలుగు హిందూ వ్యక్తిగానే పెరిగాను. రహస్య క్రైస్తవురాలివలె జీవించేదాన్ని. నాలో దేవుని గురించి తెలిసికోవాలనే తపన ఉండేది. దేవునికి ప్రార్థించే గుంపుతోకలిసి ప్రార్థనలో గడిపే దానిని. నాన్నకు నేనంటే చాలా ప్రేమ ఉండేది. నాకు ఇద్దరు అన్నయ్యలు ఉన్నారు. నాన్నకు క్రీస్తు పేరు చెప్తే కోపం వచ్చేది. ప్రైస్ ద లార్డ్ అంటే చాలా చిరాకు పడేవారు నాన్నలో మార్పు కొరకు ప్రార్థించే దాన్ని. ప్రార్థన ఉపవాసం చేయుట చాలా ఇష్టంగా ఉండేది. నేను 18వ యేట బాప్తిస్మం తీసుకున్నాను. అమ్మ, నేను ఇద్దరన్నయ్యలు క్రీస్తును ప్రేమించేవారము. బాప్తిస్మము తీసుకున్న విషయం నాన్నకు తెలియనీయలేదు. దేవునికి సన్నిహితంగా జీవించాలనే ఆశ ఉండేది. నాన్నకు చాలా పలుకుబడి ఉండేది. నేను డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగంలో చేరాను. ఆ సమయంలో ప్రార్థనా జీవితం తగ్గింది. లోకస్తులతో సమయం గడిపేదాన్ని. సినిమాలు చూడటం అలవాటయింది. లోక స్నేహం ఇష్టంగా మారింది. జాబ్ చేస్తూ బి.కామ్ డిగ్రీ పూర్తి చేశాను. ప్రార్థన లేని జీవితంలో నా పరిస్థితి నాకే అర్థమయ్యేది కాదు. కొన్ని రోజులు గడిచాకా నా గతం జ్ఞాపకం వచ్చింది. నా స్థితి నాకు అర్థమయింది. విలాప వాక్యంలో సందేశం తిరిగి నాలో

మేల్కొలుపు కలిగించింది. ఈ శోధనల భారి నుండి తిరిగి మరలా రక్షణానందం పొందాలన్న ఆశ నాలో చెలరేగింది. దేవుడు నా ప్రార్థన వింటున్నాడా? లేదా అన్న ఆలోచన ఆరంభమయింది.

సిగ్గుకరమైన అనుభవాలు : నేను ఇల్లు వదలి వెళ్ళిపోయి ఇంటిలో నాన్నకు అమ్మకు తీవ్రమైన అవమానం ఎదుర్కొనే రీతిగా జీవించాను. ఉన్నత స్థితిలో ఉన్న నాన్న చాలా దు:ఖ భారంతో కృంగిపోయారు. ఈ దు:ఖ పరిస్థితిలో నాన్న 91వ కీర్తన చదివినపుడు దేవుని భద్రత, ప్రేమను తెలిసికొని గతంలో ద్వేషించిన యేసును ఆశ్రయించారు. క్రీస్తు సజీవుడైన దేవుడని నమ్మారు. తప్పిపోయిన కుమారుడు భ్రష్టుడైపోయిననూ బుద్ధి వచ్చి తిరిగి వచ్చినపుడు తండ్రి చేర్చుకున్న రీతిగా నేను తిరిగి ఇల్లు చేరినపుడు అత్యధిక ప్రేమతో నన్ను చేర్చుకొని ప్రేమ చూపిన విధానాన్ని బట్టి దేవుని వైపు పూర్తిగా విశ్వాసం ఉంచాను. పశ్చాత్తాపంతో ఆయనను చేరాను. నేను చేసిన అవమానకరమైన క్రియలను బట్టి నాన్న స్వగ్రామమునకు నన్ను తీసుకొని వెళ్ళారు. అప్పటి నుండి నా స్థితి మారిపోయింది. క్రీస్తే సజీవుడని స్పష్టంగా నమ్మకంతో నాన్న ప్రార్థించుట అమ్మకు చాలా ఆనందం కలిగించింది. నేను కూడ పశ్చాత్తాపంతో క్రీస్తును ఆశ్రయించాను. నాకు ప్రభువు సమీప బంధువయ్యారు. క్రీస్తు వాక్యం ద్వారా మాట్లాడారు.

"అతడునా కుమారీ, యెహోవాచేత నీవు దీవెన నొందినదానవు కొద్దివారినే గాని గొప్పవారినే గాని యౌవనస్థులను నీవు వెంబడింపక యుండుటవలన నీ మునుపటి సత్ ప్రవర్తనకంటె వెనుకటి సత్ ప్రవర్తన మరి ఎక్కువైనది". రూతు 3:10

వాక్యమే నన్ను మరలా మానసికంగా బ్రతికించింది. పూర్తిగా దేవునివైపు తిరిగాను. కూలిపోయిన ఇంటిని మరలా కట్టుటకు శ్రమించవలసిన స్థితి వలె నా జీవితం మారింది. ఆత్మీయంగా నాలో జీవం పోసుకొని నా ప్రవర్తన ఆలోచన విధానం పూర్తిగా మారింది. చాలా మంది నాలో మార్పు కొరకు ప్రార్థించారు. నన్ను ఒక ఆంటీ ధైర్యపరచి ఆదరించింది. చాలా మనశ్శాంతి

పొందాను. నా పరిసర ప్రాంతాల వారంతా చాలా చిన్నచూపు చూసేవారు. ఇల్లు జైలుగా మారింది. నన్ను మామూలు వ్యక్తిగా మార్చాలని మంచి దైవజనుల ప్రార్థన సహవాసానికి తీసుకొని వెళ్ళేవారు. ఒక రోజు ప్రవచనాత్మకంగా నా గురించి వచ్చిన ప్రవచనం నా స్థితి గతిని మార్చింది. నన్ను పరిశుద్ధాత్మ తాకింది. క్రొత్త శక్తి వచ్చింది. భాషల వరం నన్ను తాకింది. నేను చాలా సమస్యలలో ఉన్నట్లు గుండెల్లో దు:ఖం ఉందని తెలిపినా దేవుడు కనికరించ గలడని నిరీక్షణనిచ్చి అభయమిచ్చారు. నాలో ఏమి జరుగుతుందో నాకు అర్థమయింది. అది పరలోక భాషగా తెలిసింది. నా పట్ల దేవుడు గొప్ప కార్యాలు చేయగలడని తెలిసింది. ఆమె ప్రవచనాత్మకంగా చ్చిన సందేశం " నా కుమారీ, నేను నిన్ను నా సేవకు ఉపయోగించుకోగలను. నిన్ను అభివృద్ధి చేసి గొప్ప చేస్తాను అన్నారు. ప్రార్థించి కనిపెట్టు దేవుడు నీ పట్ల గొప్ప కార్యాలు చేయనైయున్నాడు. నాలో ధైర్యం, నిరీక్షణ కలిగాయి. నా పరిసరాలలో వాతావరణం అనుకూలంగా లేదు. నా గురించి ఎన్నో విమర్శలు చెలరేగాయి. వ్యతిరేకతలు ఎదురయ్యాయి. నా హృదయం పగిలే మాటలు నన్ను మానసికంగా గాయపర్చేవి. నా సంఘస్థులు నన్ను ఉద్ధరించగలమనే ఆదర్శాల వల్లెవేస్తూ చెత్త సంబంధాలెన్నో తెచ్చి మీకు మేలు చేస్తున్నామని విర్ర వీగేవారు. పిల్లలున్న వ్యక్తులు, విడాకులు తీసుకున్న వ్యక్తులను వివాహమాడమని నీ స్థితికి వారే సరైనవారని చెప్పుట చాలా బాధ కలిగించేది. నాకు మంచి చేస్తున్నారో? చెడు చేస్తున్నారో అర్థమయ్యేది కాదు. మా తల్లితండ్రి దగ్గర ఇల్లు విడిచి వెళ్ళి వచ్చిన అమ్మాయికి ఇంతకంటె మంచి సంబంధాలు ఎలా వస్తాయి? అని ఎదరు మాట్లాడేవారు. నాతో మాట్లాడుటకు ఇష్టపడేవారు కాదు. నాకు మరణించాలా లేదా దూరంగా పారిపోదమా అనే ఆలోచన వచ్చేది. నేను మంచి సహవాసం వెదకి వెళ్ళి ఆదరణ కొరకు ప్రార్థనలో గడుపుచూ మనశ్శాంతి పొందేదాన్ని. ప్రార్థన సమయంలో మరొక ప్రవచనం వచ్చింది. దర్శనం కూడా పొందాను. ఒక దైవజనుని మాటలలో అమ్మా, చిన్న గుడిసెగా ఉన్న సంఘం నేడు గొప్ప సంఘంగా మారింది. ఏ సంబంధం

వచ్చినా నేను నిరాకరించాను. నేను నిన్ను ప్రేమిస్తున్నానన్న అభయం ధైర్య మిచ్చింది. ఆకాశం నుండి ఆశీర్వాదాలను కుమ్మరిస్తాను అన్నారు. దేవుని చిత్తానికి లోబడి కనిపెట్టాను. ఎక్కువ ప్రార్థనలో కనిపెట్టేదానిని. దినకరన్ దైవజనుని ప్రార్థన వివాహం కావాల్సిన వారికి ప్రత్యేకత గలది గనుక ఆశ్రయించి రోజు ప్రార్థించి నిరీక్షించేదాన్ని. నేనున్న ప్రాంతంలో నిమ్మిన వారు చేసే విమర్శలు తట్టుకోలేక దూరంగా వెళ్ళాలనిపించేది.

ప్రభువు చిత్తంతో వచ్చిన సబంధం :

ప్రభువు చిత్తానికి లోబడి కనిపెట్టుచున్న రోజులలో ముంబాయి నుండి మంచి సంబంధం వచ్చింది. ఒక రోజు నన్ను చూడటానికి వచ్చారు. ఆ రోజు విశ్వాసి ఎక్కడ అవమానం పొందావో అక్కడే గొప్ప దీవెన ఆశీర్వాదం, ఘనత పొందగలమని బోధ విన్నాక చాలా ధైర్యం కలిగింది. మధ్యవర్తిగా ఉన్న ఆంటీ మా కొరకు సంస్తాన్ని సమకూర్చింది. ప్రార్థనలో నాకొరకు ఈ సంబంధం కరెక్టేనా అని తెలిసికోగలిగాను. నా గత జీవిత వివరాలన్ని దాచిపెట్టకుండా వివరించాలని నిశ్చయించుకున్నాను. అబద్ధాలేమి చెప్పలేదు. వారు నన్ను చూచి వెళ్ళిపోయారు. ఎందుకో చాలా ఏడ్చాను. వారు నన్ను అంగీకరించ లేదేమి, ప్రభువు నాకు ఇదే నా చిత్తమని చెప్పారు కదా, ఎందుకు ఇలా జరిగిందని ఆలోచించాను. వాక్యం ద్వారా ధైర్యంగానే ఉన్నాను. ప్రార్థించే ఆంటీ చాలా ఆదరించారు. రెండు నెలలు గడిచాయి. మరొక సంబంధం వారు ఫోటోలు చూచి తిరిగి ఇచ్చారు. చాలా నిరుత్సాహంతో కృంగిపోయాను. ఆ సమయంలో దావీదు అనుభవం తెలిపి పాపం ద్వారా పుట్టిన దావీదు బిడ్డ మరణించగా మందిరానికి వెళ్ళి ధైర్యంగా ప్రార్థించి నెమ్మది పొందాడు. నీ జీవితాన్ని దేవునికి సమర్పించుకో అన్న ఆంటీ మాటలు పాటించాను. దేవుడు నా పట్ల తన వాగ్ధానం నెరవేర్చగలడని నమ్మాను. ఆ రోజు జాయిస్ మేయరు సాక్ష్యం విన్నాను. ఆమె సాక్ష్యం బోధ నాకు చాలా స్ఫూర్తినిచ్చాయి. మరొక మధ్యవర్తి గతంలో సంబంధం గురించి మాట్లాడి ఆ అబ్బాయి స్వయంగా

నాతో మాట్లాడతాడని చెప్పింది. నా మాటలన్ని నమ్మి ఇష్టపడి నన్ను



చేసుకొనుటకు ఆ అబ్బాయి సమ్మతించాడు. నన్ను బాధించి అవమాన పర్చిన వారి మధ్య ప్రభువు ఘనపరిచారు. నా తల ఎత్తుకునేటట్లు ఆశీర్వాన్ని ఇస్తున్నాడని దేవుని మనస్సునిండా కృతజ్ఞతతో స్తుతించి ఆనందించాను. సంబంధం అంగీకరించుటకు రెండు రోజులు కనిపెట్టారు. అందమైన కలగా నా జీవితం మారింది. నా వివాహం ఘనంగా వైభవంగా జరిగింది.

కన్నీటితో విత్తువారు సంతోషంగా పంట కోయుదురు. కీర్తన 126:1-4 మాట నా జీవితంలో నెరవేరింది. నా నోరు స్తుతులతో, నవ్వుతో నిండింది. నాకు మంచి సంబంధం రాదని తలంచినవారంతా సిగ్గుపడ్డారు. నాకు దేవుడు నిశ్చయించిన నా భర్త గొప్ప మనస్సు గల మంచి వ్యక్తి ఆయన నా జీవితంలో దేవుడిచ్చిన గొప్ప బహుమానం. నాకు ఇద్దరు బిడ్డలను ఇచ్చాడు, దేవుడు నన్ను ఆశీర్వదించాడు. నన్ను అవమానపర్చినవారు గౌరవించుట ఆశ్చర్యం కలిగించింది. ఒక బాబు, ఒక పాపను పొందిన నేను మంచి వివాహ జీవితాన్ని అనుభవిస్తూ సంతోషంగా ఉన్నాను. నా జీవితంలో ఏర్పడిన శూన్యాన్ని అద్భుతంగా దేవుడు పూర్తి చేశాడు. ప్రతి విషయంలో ప్రభువు వాక్యం ద్వారా సూటీగా మట్లాడేవారు. సాలాఉ ఎన్నో రీతులుగా సమస్యలు కలిగించిననూ దేవుడు సమయ స్ఫూర్తితో చేధించే జ్ఞానం, వివేకము, వాక్య ధ్యానం, ప్రార్థన ద్వారా నాకందిస్తూ నన్ను ధైర్యపరచుచున్నారు. సాతానుపై జయం పొందాలంటే, లోకంలో విజయం సాధించాలంటే దేవునితో సత్సబంధం నిరంతరం అత్యవసర మని గ్రహించాను. ఏ స్థితిలో ఉన్ననూ పెంట కుప్పలో పడి కృంగిన వారిని లేవనెత్తి హత్తుకొని ప్రేమించు దేవుడు మనకున్నాడు. ఆత్మహత్య చేసుకునే నిరాశను రానీయరాదు. ప్రతి పరిస్థితిలో జవాబు క్రీస్తే. ప్రసన్న థామస్ ఆంటీ నా జీవితంలో నిరాశలో ఆదరణ, నిరీక్షణ కలిగించి స్ఫూర్తినిచ్చారు.

“దేవుడు మమ్మును ఏ ఆదరణతో ఆదరించుచున్నాడో, ఆ ఆదరణతో ఎట్టి శ్రమలలో ఉన్నవారినైనను ఆదరించుటకు శక్తిగలవార మగునట్లు, ఆయన మాశ్రమ అంతటిలో మమ్మును ఆదరించు చున్నాడు”. 2కోరింథీ 1:4

1000 మంది ఉన్న వేదిక ఎక్కి సేవ చేయనవసరం లేదు. ఒక ఆత్మను రక్షించుటకు ప్రోత్సహించి ఆదరిస్తే చాలు. ఒక మంచి గింజ చాలు నాటబడి గొప్ప ఫలితాన్ని అందించి ఎన్నో గింజలను ఉత్పత్తి చేయగలదు. ఒక్కొక్కరిని ప్రేమించి వారికి క్రీస్తును పరిచయం చేయుట అవసరం. ఒంటరిగా, స్వార్థంగా జీవించుట మంచిది కాదు. బైబిలు చదువుటలో నిర్లక్ష్యం తగదు. క్రీస్తు సజీవుడని నిరూపించాలి. చిన్న విషయాలలో జాగ్రత్త వహిస్తే గొప్ప కార్యాలు సాధించగలం ఎన్నికలేని నా జీవితాన్ని ప్రభువు అద్భుతంగా మార్చాడు. నన్ను మంచి విశ్వాసిగా మార్చుటకు ఒక ఆంటీ, సంఘం గొప్ప ప్రోత్సాహాన్నిచ్చి, ఆత్మీయంగా స్థిరపరచి గొప్ప జీవితానికి సంసిద్ధం చేశారు. విలువైన భర్తను పొందుటకు నా ప్రార్థన జీవితం ఆధారమైనది.

ప్రియ చదువరీ, నా జీవితం ప్రతి యువతికి స్ఫూర్తి కావాలని నా ప్రార్థన గొప్ప ఆశీర్వాదాలను అందుకోవాలి. అదే నా దీన ప్రార్థన. అందరూ క్రీస్తు ప్రేమలో వర్ధిల్లాలని ఆశిస్తూ దేవుని ప్రార్థిస్తున్నాను. ఆమెన్.

# 15. క్రీస్తు కొరకు నిందలు సవాళ్ళను భరించగా క్రీస్తు కోరిన విశ్వాసిగా నన్ను నిలిపారు.

**జివా / ప్రిస్కిల్ల**

**"నేను మిమ్మునుగూర్చి ఉద్దేశించిన సంగతులను నేనెరుగుదును, రాబోవు కాలమందు మీకు నిరీక్షణకలుగునట్లుగా అవి సమాధానకరమైన ఉద్దేశము లేగాని హానికరమైనవి కావు ఇదే యెహోవా వాక్కు". యిర్మీయా 29:11**

పరిచయం: ప్రభువు నామంలో అందరికి వందనాలు.
నేను బాల్యము ప్రభువు ప్రేమను బట్టి సవ్యంగా కొనసాగింది.నాకు మంచి స్నేహితులుండేవారు. నాకు అతి సన్నిహితురాలు జీవా సాక్ష్యాన్ని ఇంగ్లీషులో చెప్పగలనని తెలిపింది. పెండ్లి సమయం నాటికి ఆత్మీయ ఎదుగుదల లేదు. ఆమె చెప్పిన అనుభవాన్ని మీకు తెలుపుటకు ఇష్టపడుతున్నాను.

నాకు వివాహ సమయం ఆసన్నమయినపుడు నా తల్లిదండ్రులు మంచి సంబందాలు వెదకుటకు ఆరంభించారు. నాకు చాలా భయంగా ఉండేది. ప్రిస్కిల్లను నా కొరకు ప్రార్థించమని కోరాను. ఆమె నా కొరకు ప్రార్థించింది. పాల్ యాంగిచోగారు కొరియాలో అత్యధిక సభ్యులు గల సంఘ పాస్టరుగా గొప్ప సాక్ష్యం కలిగి మంచి ఉజ్జీవం గల పుస్తకాలు వ్రాసారు. ఆ పుస్తకాలలో నాలుగవ కోణం కొన్ని భాగాలుగా ప్రచురించారు. ఆ పుస్తకాలలో నాలుగవ కోణం పుస్తకంలో అవివాహితులు మేలుపొందు సలహాలు ఉన్నాయి. ఒక యువతి తన భాగస్వామి కొరకు ప్రార్థించాలంటే ఎట్టి లక్షణాలు ఉండాలో వివరంగా అడిగి దేవుని పొందాలి. ఉదాహరణ ఎంత ఎత్తు, ఏ ఉద్యోగం చేయాలి, ఎటువంటి ఆశయాలు ఉండాలి, కుటుంబం ఎలా ఉండాలి ఇవన్నీ వివరంగా దేవుని అడగాలి. ఈ తలంపులు దేవుని అడిగి ప్రార్థించుటకు ధన్యత ఇచ్చాయి. నేటికి 10 సంవత్సరాలు గడిచాయి. ఆత్మీయంగా చాలా ఎదిగాను. దేవుని అడిగి అన్ని పొందగలిగాను దేవునికే మహిమ. ప్రార్థన వలన మంచి ఆదర్శాలు గల వ్యక్తి అదంరితో ఆత్మీయంగా ఎదిగినవాడు

కాకున్నను భక్తి గల భర్తను పొందాను. ఊహించని రీతిగా అద్భుతాలు చేస్తూ రక్షణనిచ్చి ఆనందం ఇవ్వగల ప్రభువు మన క్రీస్తు గనుక గత 10 సంవత్సరాలుగా నన్ను ఆత్మీయంగా హెచ్చరించి బలపర్చిన ప్రిస్కిల్లాను చూడాలని నా భర్త ఆశించేవాడు. నా వివాహం జరిగిన తరువాత రెండు సార్లు గర్భస్రావం జరిగింది. నాకు చాలా బాధ కలిగింది. ప్రక్కవారు, స్నేహితులు ఇంకా పిల్లలు కాలేదా? అని నిందించుటకు ఆరంభించారు. చివరకు బిడ్డలు పుట్టరని విమర్శిస్తూ చులకనగా మాట్లాడేవారు. నాకు 30 సం॥ నిండాయి. నేను గొడ్రాలిగా మిగిలిపోతానా? అని భయంకరంగా దు:ఖించాను. చాలా బాధపడ్డాను. ఎప్రిల్ 4వ తేది ప్రసూతి సమయం అని తెలిపారు. మార్చి 31వ తేది ఉమ్మనీరు కనిపించగా ఖంగారుపడ్డాను. ఎవరూ ఊహించని రీతిగా వైద్యులు ఎప్రిల్ 3వ తేది వరకు కనిపెట్టి ఆ రోజు డెలివరీ అయ్యాను. నిజానికి అమెరికాలో 3వ తేది ఇండియాలో 4వ తేది అవుతుందని ఆలోచించి దేవుని మాట ఎన్నడూ తప్పిపోదని నమ్మాము. ఇమ్మానుయేలు అనే పేరు ప్రభువు చెప్పిననూ చిన్న పేరు పెట్టదలిచాము అయితే ప్రభువు మరలా మాట్లాడి అదే పేరు పెట్టాలని తెలిపాడు. దేవుడు మీ విశ్వాసాన్ని బలపరిచాడు. ఆశ్చర్య రీతిగా 10 సం॥ తరువాత ప్రిస్కిల్లాను కలిసి బిడ్డతో భర్తతో నన్ను చూచి చాలా ఆనందించింది. అద్భుత ఘడియ అని తలంచాము. అరణ్యంలో హాగరు చేసిన ప్రార్థన చాలా విలువైనది, శక్తి గలది. హాగరు హృదయం కుమ్మరించి వెదకినది జవాబు పొంది దేవుని స్వరం విన్నది. దేవుని వెదరకు వారికి ఆయన తప్పక దొరుకుతాడు. అడిగితే ఇస్తాడు. పెద్దబాబు తరువాత మరొకబాబు జన్మించగా నతనియేలు పేరు పెట్టాము. ఇద్దరు బిడ్డల తల్లిగా ప్రభువు దీవించారు. ప్రేమతో జీవించు కృపను ఇచ్చారు. దేవుడు దర్శనం ద్వారా, వాక్యం ద్వారా సూటిగా మాట్లాడు రీతిని బట్టి ఎంతగానో దేవుని స్తుతించాను. శాశ్వతమైన ప్రేమతో ప్రేమించు ప్రభువు మనకున్నారు, విడువను ఎడబాయనని వాగ్దానం చేశారు. ప్రభువు కృపలో ఈ చిన్న సాక్ష్యం పంచుకొను కృప ప్రిస్కిల్ల ద్వారా పొందినందుకు మొదటిగా దేవునికి తరువాత ప్రిస్కిల్లాకు మరియు సీయోను ప్రార్థన సహవాసానికి కృతజ్ఞతలు తెలుపుచున్నాను దేవుడు అందరిని దీవించును గాక. ఆమెన్.

# 16. అసాధ్యమైన సమస్యలలో విజయం అందించిన క్రీస్తుకే మహిమ కలుగునుగాక

**ప్రసూన**

**"యెహోవాకు అసాధ్యమైనది ఏదైనా ఉన్నదా". ఆది 18:14**

పరిచయం: ప్రభువు నామంలో అందరికి వందనాలు.



నేను బాల్యమును బట్టి మంచి విద్యావంతురాలినయ్యే ధన్యత పొందిన రీతిని బట్టి దేవుని స్తుతిస్తున్నాను. నా ఉద్యోగం కొరకు వ్రాసిన పరీక్షలలో అసాధ్యమైన అద్భుతాన్ని పొందాను. నేను అమలాపురంలో ఉద్యోగం చేసేదాన్ని. పి. హెచ్. డి కోర్సులలో ప్రవేశ పరీక్షలు వ్రాయదలిచాను. పరీక్షలు జి. యన్. టి. వి. ఆవరణంలో వ్రాయలన్న షరతు మీద వెళ్ళగా అమ్మ, నీవు ఉద్యోగివి కాబట్టి హాల్ టికెటు ఉండదు. నీ జవాబు పత్రాలు దిద్ది నీకు వివరాలు అందజేస్తాము. పరీక్ష వ్రాయించి ప్రత్యేక బీరువాలో ఉంచారు. అందరితో పాటు నా రిజల్టు తెలుపలేదు. నేను స్వయంగా వెళ్ళి అధికారులను సంప్రదించాను. గతంలో అధికారులు మర్చిపోయారు. కొన్ని సంవత్సరాలు గడిచాయి. నీకు హాల్ టికెటు లేదు గనుక రిజల్టు తెలుపుట అసాధ్యం అన్నారు. నేను వెంటనే సంప్రదించక ఆలస్యం చేశాను. డైరెక్టరుగారు మారారు. బిల్డింగు స్థలం మారింది. 3 సం॥ గడిచాయి గనుక నీకు జవాబు రాదని తెలిపారు. నేను వ్రాసిన పరీక్ష వివరాలు. చాలా మందికి తెలుసు. మీకు దయ ఉంటే నా పత్రాలు వెదకి ఇవ్వండి అని ప్రాధేయపడ్డాను. అమ్మా, ఈ పరీక్షలు లక్షల మంది వ్రాశారు. రెండు పేపర్లు వెదకడం అసాధ్యం అన్నారు. సంతకం ప్రూఫ్ కావాలన్నారు. నేను నిరీక్షణతో ప్రార్థిస్తూ సీయోను ప్రార్థన సహవాసం సభ్యులకు ప్రార్థన మనవి కోరాను. ఫ్లోరా నాకు సుపరిచితురాలు. వీరంతా

నమ్మకంగా ప్రార్థించారు. అద్భుత రీతిగా కొద్ది రోజులు గడిచాక 2017 సం॥లో నా పరీక్ష పత్రాలు దొరికాయని సందేశాన్ని పంపారు. నా అపరిపక్వత గల ఆత్మీయ స్థితిని బట్టి తగిన జవాబు తగిన సమయంలో పొందలేదు గాని నన్ను నేను తగ్గించుకొని వినయంతో ప్రార్థించి సహవాస ప్రార్ధనలలో ఏకీభవించి ఆత్మీయంగా ఎదిగి దేవుని ఆశ్రయించి విశ్వాసంతో నిరీక్షించగా సంపూర్ణ దీవెనలిచ్చి నాకు ఘన విజయాన్ని దేవుడు ఇచ్చారు. ప్రియ చదువరీ నా జీవితంలో ఎన్నో మేలులు ప్రభువు చేస్తూనే ఉన్నారు. 3 సం॥ నిర్లక్ష్యంతో అధికారులు వదిలిపెట్టిన పరీక్ష పత్రాలు లభ్యమై ఫలితాలు పొంది ఉత్తీర్ణురాలనై నేడు సమర్థవంతమైన ఉద్యోగంలో నిలబెట్టిన ప్రభువుకు మహిమ, స్తుతి ఘనత చెల్లును గాక. మీరు కూడ భయభక్తులతో క్రీస్తును సేవించి దీవెనలు పొందాలని నా ప్రార్థన. ఆమెన్.

# 17. క్రీస్తు నన్ను వెదకి రక్షించి ఆయన పరిచర్యలో వాడుకొనే ప్రేమ చూపారు

**ఆమోసు గారు**

**"దేశమా, భయపడక గంతులు వేయుము". యోవేలు 2:21**

పరిచయం: ప్రభువు నామంలో అందరికి వందనాలు.

నేను బాల్యములో క్రీస్తుతో పరిచయం లేని జీవితాన్ని జీవించాను. నాకు 36 సం॥ వయసులో భార్య ఇద్దరు బిడ్డలతో ఉండగా వ్యాపారిగా జీవించేవాడిని. రెండు సార్లు నష్టపోయాను. ఆ లోటు ఆర్థికలేమి అసహాయత, స్నేహితుల నిరాదరణ నన్ను క్రీస్తు వైపుకు ఆకర్షించే అవకాశం కలిగించింది. నిజ దేవునిని అద్భుతాలు చేయు దేవునిని తెలుసుకోగలిగాను. 1989వ సం॥లో సువార్త విన్నాను. ముందుగా హైదరాబాదులో వ్యాపారం చేశాను. నష్టము కలిగింది. నా భార్య ఆ రోజులలో కలెక్టరు ఆఫీసులో జూనియరు అసిస్టెంటుగా ఆదిలాబాదులో ఉద్యోగం చేసేది. నేను 30వేలు ఆర్థికంగా నష్టపోయి ఆదిలాబాదుకు చేరాను. నాకు స్వయంగా ఫౌండరీ, వెల్డింగు ఉండేది. నేను ఒక ప్రైవేటు కంపనిలో పని చేసేవాడిని. మూడు షిఫ్ట్‌లు నడిచే వ్యాపారం జోరుగా సాగేది. ఆ తరువాత నష్టాలు వచ్చాయి. మరలా వ్యాపారము ప్రారంభించాను. ఆ రోజులలో పిల్లలు లేనందున ఇద్దరం ఉన్నప్పుడే సంపాదించాలనే తపన ఉండేది. బ్యాంకు లోనుతో మిషన్లు తెచ్చుకున్నాను. అల్మారాలు, ఎయిర్ కూలర్‌లు చేసేవాడిని. పనివారుండేవారు. అవన్ని నాకు కలిసి రాలేదు. తీవ్రంగా నష్టం వచ్చింది. స్కీము ద్వారా చాలా అప్పు ఇచ్చినందుకు వారికి చెల్లించకపోవుట వల్ల చాలా నష్టం ఎదుర్కొన్నాను. ఎక్కువగా పనివారిని నమ్మాను. వారు నిర్లక్ష్యం చేసినందుకు నష్టపోయాను. ఎవరు అప్పు ఇవ్వలేదు. నా అప్పుల వారు వస్తువులు తీసుకుంటామని చెప్పారు. అప్పుల వారి నుండి తప్పించుకొనుటకు చాటుగా దాగుకునేవాడిని. సందుల

గుండా తిరిగేవాడిని. ఎవరైనా అప్పు అడుగుతారని భయపడేవాడిని. నా నష్టాలు తీరాలంటే తాయత్తు కట్టుకోమని ముస్లీంవారు సలహా ఇచ్చారు. హిందువులు దీపారాధన పుస్తకం చదువమని సలహా ఇచ్చారు. 36 సం॥ల వయసులో దేవుని కృప వల్ల బాబు, పాప కలిగారు. నా భార్య అప్పుల బాధను తట్టుకోలేక దు:ఖంతో ఏడుస్తూ ఉండేది. ఒక్కొక్క రోజు గడుపుటకు భారంగా తోచేది. ఇద్దరము కలిసి ఏడ్చేవారము. ఏ దేవుడు ఆదుకోలేదన్న బాధతో మరణించాలన్న కోరిక కలిగింది. 3 రోజులు కనిపెడతాను అప్పు దొరికితే సరి లేదంటే ఈ బాధను తప్పించుకోవాలని నిర్ణయించుకున్నాను. దేవుడున్నాడా? తప్పించుకునే మార్గం చూపాలి కదా? ఎవరు సహాయపడుట లేదు, నాకే ఇన్ని బాధలు రావాలా? త్రాడు మెడకు వేసుకోవాలా? లేదా రైలు క్రింద పడి చావాలా? అని ఆలోచించసాగాను. విషం త్రాగాలనుకున్నాను గాని రైలు క్రింద పడుటకు రైలు పట్టాల ప్రాంతం చేరాను, ఆగష్టు నెలలో రాత్రి 7 గం॥ సమయంలో పాస్టరుగారు సైకిలు మీద వెళ్తూ కనిపించారు. సైకిలు పంచరు అయినందున మెల్లగా నడుస్తూ నా దగ్గరకు వచ్చాడు. ఎందుకు దిగులుగా ఉన్నావు అని ప్రశ్నించగా నేను ఎందుకు చేరానో వివరించాను. బాబు అన్ని సమస్యలకు పరిష్కారం ఉంది, కేవలం క్రీస్తును నమ్మితే చాలని చెప్పి క్రీస్తే సరైన మార్గమని చెప్పారు. ఆ రోజుల్లో 1982లో రక్త విరోచనాల వల్ల ఆసుపత్రిలో చేరాను. 8 రోజులుగా చికిత్స పొందినా తగ్గలేదు. డాక్టర్లు నర్సులను తిట్టాను, అసలు మీరు బాగు చేయగలరా? అని సూటీగా అడిగాను. అది క్రైస్తవ ఆసుపత్రి గనుక ప్రతి రూమ్‌లో ప్రార్థనలు జరిగాయి. చాలా ప్రశాంతంగా నిశబ్ధముగా ఉండే నుండే ఆసుపత్రిలో ఎందుకో పాస్టరుగారు మాటలు జ్ఞాపకం వచ్చాయి. ప్రార్థించువారు ఆసుపత్రిలో గిడియన్ బైబిళ్ళు పంచుట పరిపటి. ఆ బైబిలు తీసుకొని చదువుటకు ఆరంభించాను. అది చదువుచున్న సమయంలో వింతైన ప్రశాంతత ఆవవరించింది. మోకరించి నాకు తెలిసి తెలియని మాటలలో కనికరించాలని ప్రార్థించాను. నా ప్రార్థన ముగించగానే తలుపు చప్పుడు వినిపించింది. పాపలన్నీ ఒప్పుకోవాలనియు

పెదవులపై ఘనపర్చుట కాదు గానీ వారి హృదయంలో దేవునికి స్థానమిస్తూ నిర్లక్ష్యంగా జీవిస్తున్నారు. ఆ రోజు కీర్తనలు 51:5 చూపించి దర్శనమిచ్చారు. నేనేపాటివాడను. పాపంలో పుట్టాను, మంచి పాట వినిపించిన దర్శనంలో అర్థం చేసుకొనుట, లీనమగుట దర్శనంలో చూచాను. సిహాసనంపై క్రీస్తు కనిపించారు, వరుసగా మూడు రోజులు అన్నపానాలు పుచ్చుకోకుండా ఉండుటకు నిర్ణయించుకున్నాను. ముస్లీం వారు ఉపవాసం సమయంలో ఉమ్మి కూడ మ్రింగరు నేను కనీసం 72 గంటలు కఠిన ఉపవాసముండుటకు నిర్ణయించుకున్నాను. అతిక్రమములను దాచిపెట్టువాడు వర్థిల్లడు వాటిని ఒప్పుకొని విడిచిపెట్టువాడు కనికరం పొందును. నా పాపాలు ఒప్పుకొనుటకు ఆరంభించాను. గతంలో నేను చేసిన పాపాలన్నీ సినిమా రీళ్ళ వలె నా ముందు కనిపించసాగాయి. చిన్నప్పుడు నేను చేసిన దొంగతనాలన్నీ జ్ఞాపకం వచ్చాయి. క్షమించు ప్రభువా అని ప్రాధేయపడి అడిగాను. నా పాప స్థితిని బట్టి పంచగాయాలు అనుభవించాడని నమ్మాను. ఒక వ్యక్తి నా దగ్గరకు వచ్చాడు నాకు గాఢ నిద్ర వచ్చింది. 11.30 సమయంలో ఆమెన్ అనగానే మెళకువ వచ్చింది. ఇశ్రాయేలును కాపాడువాడు, కునకడు నిద్రపోడు మాట స్పష్టంగా వినిపించింది. ఆ మాట ఎక్కడ బైబిలులో ఉన్నదో తరచి చూచాను. సరిగ్గా కీర్తనలు 121లో ఉండుట చూచి ఆశ్చర్యము ఆనందం కలిగాయి. అప్పులవారు నాకెదురు రారదని ప్రార్థించాను, దేవుడే నా ప్రార్థన ఆలకించాడు. నేను పశ్చాత్తాపంతో ప్రార్థించి లేచి దర్శనంలో దేవుడు కనిపెట్టుచున్నాడని అభయము బట్టి ఆనందంలో ఏడుపు వచ్చింది. పాస్టరుగారు నన్ను చర్చిలో వాక్యం చెప్పమని అడిగారు గాలిలో తేలిపోతున్న అనుభూతి కలిగింది. నీకున్న అవయవాలు అభ్యంతర కారణాలు పెరికి పారవేయాలి అది కన్ను అయినా చేయి అయినా కాలు అయినా తప్పదు. అని మత్తయి సువార్తలో ఉంది. నా పాత నైజాన్ని బట్టి దేవునితో సవాలు చేసి ప్రార్థించాను. 8 రోజులలో నా స్థితి సరియైనచో క్రైస్తవునిగానే ఉంటాను, లేదా దేవునిని వదిలివేస్తానని తలంచుకున్నాను, అంతే కాదు నా చిటికెన వేలు కత్తితో సగం నరికివేసుకుంటానని

ఎవరైనా అడిగితే క్రీస్తు నాకేమి సహాయపడలేదని చెపుతాననుకున్నాను. నేను తలంచిన భావాలు తలంపులు పుట్టకమునుపే సరిగా గ్రహించగల దేవుడు సిలువ దర్శనం మరలా ఇచ్చారు. సమీపించరాని తేజసులో ఆ సిలువ నిలిచి నందున విభ్రాంతి పొందాను. వెంటనే తలవంచాను. పాస్టరుగారు నమ్మిన తరువాత బాప్తిస్మ అనుభవం కావాలని అడిగారు. వెంటనే నీటి బాప్తిస్మం తీసుకున్నాను. గుణదల సీయోను వేదాంత కళాశాలలో పాస్టరు కోర్సులో చేరాను. సేవ చేయు ఆశతో కొనసాగుచూ నాటి నుండి నేటి వరకు ప్రభువు పాదాలను ఆశ్రయించి బైబిలు సందేశాలను పొంది ప్రచురించుటలో తీవ్ర ఆసక్తి చూపుతున్నాను. నా భార్య బిడ్డలు విశ్వాసులు అయ్యారు. నా సేవకు పూర్తి సహకారం ఇస్తున్నారు. నా భార్య త్వరలో పదవి విరమణ చేస్తుంది. బాబు యం.యస్సీ. చదివి ఉద్యోగం చేస్తున్నాడు. పాప సైంటిస్టుగా ఉండి పూర్తి సమర్పణతో సేవలో నిమగ్నమయింది. నా ఈ సాక్ష్యం దీవెన ఉండి దేవునిని మహిమపర్చును గాక. ఆమెన్.

# 18. అశాంతిలో నుండి శాంతిలోనికి నడిపించిన ప్రభువు.

**రాజ్యలక్ష్మి**

**"పాపమునుండి విమోచింపబడి నీతికి దాసులైతిరి ఇందుకు దేవునికి స్తోత్రము". రోమా 6:17**

పరిచయం: ప్రభువు నామంలో అందరికి వందనాలు.



నా పేరు రాజ్యలక్ష్మి, నేను మామిడి వారిపాలెంలో జన్మించాను. నా తల్లిదండ్రులు మామిడి రాఘవరావు, రత్నమ్మ. నాకు ఒక అన్నయ్య, అక్క ఉన్నారు. నేను హిందూ కుటుంబంలో జన్మించాను. నా తల్లిగారు క్రీస్తును చిన్నతనంలో తెలుసుకోవడం వల్ల మా కుటుంబంలో విగ్రహారాధన జరుగలేదు. నేను ఇంటరు చదువుచుండగా నా తల్లి నాకు వివాహం సిద్ధపరచినారు, అప్పటికీ నేను నామకార్థంగా ప్రార్థించుకొనుట, బైబిలు చదువుకొను అనుభవం మాత్రమే నాకున్నది. క్రీస్తులో లోతైన అనుభవం లేకపోవుట వలన విగ్రహారాధన చేయు వారి వివాహనికి అంగీకరించాను. యెహోవాను విసర్జించి వెరొకని ఆశ్రయించువారికి శ్రమలు విస్తరించునని బైబిలులో వ్రాయబడినట్లు నా వివాహం తరువాత జీవితంలో శ్రమల కాలం ఆరంభమయింది. భర్తగారు ధనికులు, కాని మా కుటుంబంలో శాంతి, సమాధానం ఉండేది కాదు, పండుగలు, వేడుకల సమయంలో అన్ని రకాల వంటలు చేసుకొని తినబోయే సమయంలో ఒకరితో మరోకరికి సమాధానం లోపించి అందరము పస్తు ఉండేవారం. నేను ముసుగు వేసుకొని ప్రార్థిస్తే నా భర్తగారు అంగీకరించ పోవడం వల్ల ప్రార్థించుట మానుకున్నాను. ప్రార్థించుట మానిన కొద్ది దినాలకు

దొంగ వచ్చి మెడలో ఉన్న బంగారు గొలుసును దొంగిలించాడు. దేవుని కాపుదల లేక ఈ నష్టం సంభవించిందని గుర్తించి మరలా ప్రార్ధించుట ప్రారంభించాను. రహస్యంగా ప్రారిస్తూ బహిరంగంగా విగ్రహారాధనలో ఏకీభవించి అర్పించినవి తినేదాన్ని. ఇందువలన నాకు పేగులో క్యాన్సరుగా మారింది. మా కుటుంబలో ఇంటి నిండా ధనం, ధాన్యం సమృద్ధిగా ఉన్నను ఎవరి హృదయంలో ప్రేమ, సంతోషం ఉండేది కాదు. ఈ భయంకరమైన పరిస్థితిలో జీవించుట కన్నా మరణించుట మేలని ట్రీటుమెంటు తిసుకోలేదు. నా తల్లి ప్రార్థన వలన స్వస్థత లబించింది. నాకు వచ్చిన వ్యాధి నుండి స్వస్థపడుట వలన నాకు సహజ మరణం రాదు. కాబట్టి నేను చనిపోవాలని నిర్ణయించుకున్నాను. ఒక దినాన ఇంటిలో ఎవరు లేని సమయంలో గదిలోకి వెళ్ళి తలుపులు, కిటికీలు వేసి పురుగుల మందు తీసుకొని త్రాగబోయే ముందు కళ్ళు మూసుకున్నాను. ఆ సమయంలో ఆ చీకటి గదిలో గొప్ప వెలుగు ప్రకాశించింది. ఆ వెలుగులో ఒక హస్తం కనిపించింది. భయపడకుము నేనే నీకు తోడైయున్నాను. అన్న స్వరం వినిపించింది. అప్పుడు నేను ధైర్యం తెచ్చుకొని ప్రభువు కోసం జీవించాలని నిర్ణయించుకున్నాను. కొన్ని దినముల తరువాత పిల్లల చదువుల కొరకు మేము విజయవాడ రావడం జరిగినది, ఒక సహోదరీ ద్వారా గాస్పేల్ హాలుకు నడిపించబడినాను. దైవదాసులు చెప్పిన వాక్యం విని రక్షణపొందాలని నిర్ణయించుకున్నాను. రక్షణ కొరకు ప్రార్థించుకొనుచుండగా

మీరు పాపమునకు దాసులై యుంటిరిగాని యే ఉపదేశక్రమమునకు మీరు అప్పగింపబడితిరో, దానికి హృదయపూర్వకముగా లోబడినవారై, పాపమునుండి విమోచింపబడి నీతికి దాసులైతిరి ఇందుకు దేవునికి స్తోత్రము. రోమీయులకు 6:17-18 వచనముల ద్వారా రక్షించినాడు. ఆ సమయంలో నా బ్రతుకులో శాంతి, సమాధానం అనుభవించాను. నా చేతిలో బైబిలు కనబడిననూ, నా ముఖంలో బొట్టు లేకపోయినా నా భర్తగారు నన్ను బాగా శోధించేవారు. ఆయనకు అనారోగ్యం వచ్చినపుడు సంఘం ప్రార్థనల వల్ల

స్వస్థత లభించేది. ఆయన ప్రభువును అంగీకరించలేదు.


ఈ పరిస్థితులలో 1986లో కాశ్మీర్ టూర్ వెళ్ళి తిరిగి వచ్చుచుడగా మేము ప్రయాణం చేస్తున్న తమిళనాడు ఎక్స్‌ప్రేస్ నాగపూర్ దగ్గర బ్రిడ్జిపై నుండి క్రిందపడినది. ఆ దుర్ఘటనలో అనేకులు మరణించగా చాలా మంది క్షతగాత్రులై ఆసుపత్రి పాలవ్వగా కీర్తన 91:7 ప్రకారం మాకు చిన్న దెబ్బ కూడ తగలలేదు. ఈ సంఘటన చూచిన నా భర్తగారు క్రీస్తు ప్రభువునందు విశ్వాసముంచి రక్షించబడి బాప్తిస్మం పొంది క్రీస్తునందు ఆత్మీయంగా శారీరకంగా ఆనందిచు చున్నారు. నా ఇద్దరు కుమారులు రక్షించబడబి బాప్తిస్మం పొందారు. ఈ లోకంలో దేని వలన మేము పొందలేని శాంతి, సమాధానాలను, సంతోషం, ఆనందాలు క్రీస్తును నమ్ముకొనుట వలన పొందితిమి. మా కుటుంబమంతా అంతం వరకు దేవునిలో నిలిచి యుండునట్లు, ఇద్దరు కుమారులు దేవుని సేవ చేయునట్లు మా కొరకు ప్రార్థించమని కోరుచున్నాను. ఈ సాక్ష్యం చదివినవారరు క్రీస్తును నమ్ముకోవాలని నా కోరిక. ఆమెన్.

# 19. నేను యేసుప్రభువును రక్షకునిగా అంగీకరించిన విధం గొప్పది.

**యాలమంచిలి తిమోతి (తిమూర్తి)**

**"నశించినదానిని వెదకి రక్షించుటకు మనుష్యకుమారుడు లోకమునకు వచ్చెను". లూకా 19:10**

పరిచయం: ప్రభువు నామంలో అందరికి వందనాలు.



నా పేరు తిమోతి మాది అమరావతి ప్రక్కన ఉన్న నరుకుళ్ళపాడు అనే గ్రామం, నేను ఒక సంపన్న రైతు కుటుంబంలో జన్మించాను. నా తల్లిదండ్రులు యాలమచిలి కృష్ణారావు, కమలా మనోహరమ్మ. నా అసలు పేరు యాలమచిలి త్రిమూర్తి. నేను ప్రభువును అంగీకరించిన తరువాత తిమోతిగా పిలువబడుచున్నాను. నా భార్య పేరు రాజ్యలక్ష్మి, ఆమె మొదట ప్రభువును రక్షకునిగా అంగీకరించింది. ఆమె పేరు రాజ్యంగా మార్చబడింది. మాకు ఇద్దరు కుమారులు పెద్దకుమారుడు డా॥ సతీష్, రెండవ కుమారుడు జగదీష్. నేను బి.కాం. వరకు చదువుకున్నాను. డిగ్రీ అయిన తరువాత నాతండ్రి నాకు వివాహం చేయతలంచారు. పొన్నూరు దగ్గర ఉన్న మామిడివారి పాలెంకు చెందిన రాజ్యలక్ష్మిని చూచుటకు ఫిరంగిపురం వెళ్ళాను. అప్పటికే వారి కుటంబం ప్రభువును అంగీకరించారు. వారింటినిండా బైబిలు వాక్యాలు చూచి ఆమెను వివాహమాడుటకు నిరాకరించాను కానీ నా తండ్రి వారిది మంచి కుటుంబం అని అన్నాడు. వారింట్లో వాక్యాలు ఉంటే నీకెందుకు వివాహం తరువాత నీకు అనుకూలంగా మార్చుకో అని సలహా ఇచ్చాడు, గనుక రాజ్య లక్ష్మిని వివాహమాడాను. మాకు ఇద్దరు కుమారులు కలిగారు. వారి చదువుల కొరకు 1982లో విజయవాడ వెళ్ళాము. ప్రజాశక్తి నగర్‌లో ఇల్లు అద్దెకు తీసుకొని పిల్లలను స్కూలులో చేర్చాము. అయితే కొంత కాలానికి నా భార్య నాకు తెలియకుండా గాస్పేల్ అసోషియేషన్ అఫ్ ఇండియా చర్చికి

ప్రార్థనలకు వెళ్లడం మొదలు పెట్టింది. నాకు తెలియకుండా మా పిల్లలను కూడ సండే స్కూలుకు పంపేది. ఆదివారం రోజున నేను నా స్నేహితులతో కలిసి లోక సంబంధమైన ఆనందంలో తేలియాడుతుంటే తాను పిల్లలు చర్చికి వెళ్ళి వచ్చి నేను వచ్చే సమయానికి ఇంట్లో ఉండేవారు. నేను విజయవాడలో ఆటోఫైనాన్సు వ్యాపారం చేసేవాడిని. నా మిత్రులంతా సంపన్నులే. డబ్బు చాలా ఎక్కువగా ఉండుట వలన విలాసవంత జీవితానికి అలవాటు పడి డబ్బు విచ్చలవిడిగా ఖర్చు పెట్టేవాడిని. మాకు ఒక జీపు, రెండు కార్లు ఉండేవి. నా భార్య ప్రార్థనలు దేవుడు వినేవాడు. మా ఇంట్లో దేవుడు అనేక అద్భుతాలు చేసినప్పటికీ మొండిగా వాటికి ప్రక్కకు నెట్టేవాడిని. నేను చాలా మొండివాడిని. కోపిష్టిని, ఒక మాట నన్ను ఎవరైనా అంటే నాలుగు మాటలు అనేవాడిని. నాకు అనేకమైన జబ్బులు వచ్చాయి. నా భార్య, విశ్వాసులు నా కొరకు ప్రార్థించినపుడు దేవుడు నన్ను స్వస్థపరిచాడు. ఒక క్రిస్మస్ సమయంలో మా పిల్లలు క్రిస్మస్ కల్చరల్ ప్రోగ్రాం లో ఉన్నారు. ఆ ప్రోగ్రాములకు వచ్చి చూడమని మా పిల్లలు అడిగారు. ఈ దేవుడు గనుక నాకున్న వ్యసనాలు పేకాట, త్రాగడం, సినిమాలు మొదలైనవి నా ప్రమేయం లేకుండా మానిపిస్తే నేను నమ్ముతాను. లేకపోతే చర్చికి రమ్మని బలవంతం చేయవద్దు. అని చెప్పాను. అందుకు ఆమె మీరు కూడ ప్రార్థన చేసుకోండి అని సలహా ఇచ్చింది. నేను ఆ వేడుకలకు వెళ్ళాను. అక్కడ ప్రార్థన చేసుకున్నాను. యేసు ప్రభువా నీవు నిజంగా దేవుడవు అయితే నాకున్న వ్యసనాలు  పేకాట, త్రాగడం, సినిమాలు మొదలైనవి మానను. నీవే వాటిని నాకు దూరం చేయాలి. అలా చేయకపోతే నీలో ఏ ప్రత్యేకత లేదు. నీవు కూడ అందరి దేవుళ్లలాంటివాడవు అవుతావు అని ప్రార్థించుకున్నాను. అద్భుతం, ఆశ్చర్యం ఆ తరువాత రోజు నుండి నా మనసు ఏ వ్యసనం మీదకు పోలేదు. సిగరేట్ ప్రయత్నం చేశాను గాని అది అంటే అసహ్యం వేసింది. యేసు ప్రభువు దేవుడు కాదని నిరూపించుటకు నేను నా వ్యసనాలలో ఏదో ఒకటి చేయాలని సంకల్పం కలిగియున్నాను. అంతేకాదు నేను ఆ విధంగా చేసినట్లైతే నా భార్య నన్ను చర్చికి రమ్మని అడగదు. చర్చికి వెళ్ళకుండా ఉండడమే నా ధ్యేయం. కారణం మా కులస్తులు నన్ను వెలివేస్తారు ఎగతాళి చేస్తారు.

మందు త్రాగడానికి బార్ దగ్గరకు వెళ్ళాను గాని లోపలకు వెళ్ళలేకపోయాను. సినిమాలకు వెళ్ళాలని ప్రయత్నం చేశాను. థియేటర్‌లో టికెట్టు తీసుకునే సమయానికి మనస్కరించక బయటకు వెళ్ళిపోయాను. పేకాట ఆడదామని స్నేహితులతో కూర్చున్నాను కానీ ఆడుటకు మనస్సు లేక అక్కడ నుండి లేచి వెళ్ళిపోయాను. ఇదంతా యేసు ప్రభువు వలన జరుగుతుందని నమ్మకం కుదిరింది. దేవునికే మహిమ కలుగును గాక. నా వ్యసనాల నుండి దేవుడు నన్ను విడిపించాడు. దేవునికి నేను పెట్టిన షరతు కండిషను కూడ అదే. ఈ దేవుడు నిజమైన దేవుడు, నా వ్యసనాలు మానినప్పటికి ఈ విషయాలు నా భార్యతో చెప్పలేదు. దానికి కారణం ఇదంతా యేసు ప్రభువు వలన జరిగింది అని చెప్పి చర్చికి రమ్మని బలవంతం చేస్తుంది.

ఇది ఇలా ఉండగా ఒకసారి నా స్నేహితులు బంధువులతో కలిసి కాశ్మీరు టూరుకు వెళ్ళాము. ఆ టూరు నా భార్యకు ఇష్టం లేదు. నేను బలవంతం చేయగా ఒక షరతు మీద వస్తాను అన్నది. అదేమంటే తనను హిందు గుడులకు తీసుకొని వెళ్ళవద్దని అడిగింది. గత్యంతరం లేక అంగీకరించాను. ఒక దర్శనం ద్వారా నా భార్యతో ఒక గొప్ప తుఫాను రాబోతుందని దేవుడు హెచ్చరించాడు. కాశ్మీరులో నా మిత్రులంతా వివిధ వస్తువులు కొన్నారు గానీ నా భార్య నన్ను ఏమి కొననివ్వలేదు. కారణం ప్రభువు చేసిన తుఫాను హెచ్చరిక వలన మేము ఢిల్లీకి వచ్చాము. అక్కడ వివిధ ప్రాంతాలు చూచి తమిళనాడు ఎక్స్‌ప్రెస్‌లో విజయవాడ బయలు దేరాము. మధ్యాహ్నం బోజనం సమయానికి అందరికి ఆహారం ప్యాకెట్లు వచ్చినవి గానీ మేము తిసుకొయే సమయానికి ఒక్కటి కూడ మిగుల లేదు. ఇద్దరం ఆకలి బాధకు తట్టుకోలేకపోయాము. ఆహారం తిననందుకు కూడ నా భార్య దేవుని స్తుతించింది. మధ్యాహ్నం ఒంటి గంట దాటింది. ట్రైను నాగపూర్ దాటింది. ఒక బ్రిడ్జి మీదుగడా వెళ్తుంది. మా తోటి ప్రయాణీకులు అలసట వలన నిద్రపోతున్నారు. నాకు నా భార్యకు ఆకలి వలన నిద్ర పట్టలేదు, అపుడు ఒక సామాను పైనుండి క్రిందకు పడింది వారు కూడ క్రింద పడ్డారు. వారు కొన్న సామాను క్రింద పడింది. ఆ సమయంలో మా ఎదుటివారు మా ప్రక్కల వాళ్ళు కొందరు చనిపోయారు. అనేకులు తీవ్రంగా గాయపడ్డారు. నా భార్య ప్రార్థనల ఫలితంగా నాకు,

ఆమెకు, ఆమె సహోదరునికి గాయం కూడ తగలలేదు. దేవుడు మమ్మును ప్రాణాపాయం నుండి కాపాడాడు. దేవునికి స్తోత్రం మహిమ కలుగును గాక. ఈ ప్రమాదం గురించి దేవుడు ఆమెతో తుఫాను అని హెచ్చరించాడు. మేము మేల్కొని ఉండడానికి మాకు ఆహారం లేకుండా చేశాడు. నా భార్య ప్రార్థనల ద్వారా అనేక అద్భుత కార్యాలు చేస్తున్నప్పటికీ మా సమాజానికి బెదిరి నేను మారలేదు. అమెను అపహాస్యం చేసేవాడిని. ఆమె బొట్టు పెట్టుకోకుండా కనబడితే ఎక్కడలేని కోపం వచ్చేది. నిందించేవాడిని. అప్పుడు నాకుమారుడు సతీష్‌కు అంపెడిసైటిస్ ఆపరేషను చేయడం వలన ఆసుపత్రిలో ఉన్నాడు. గాస్పెల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా కూడికలు జరుగుచున్నవి అది 5వ రోజు చివరి రోజు దేవుడు నాతో మాట్లడకపోతే దేవుడు మాట్లాడుట అబద్ధమని రక్షణ అనునది లేదని నేను భావిస్తాను. నా కొరకు ప్రార్థించే వారితో కూడ ఈ విషయం చెప్పాను. నేను కూడ భారంతో ప్రార్థన చేశాను. నేను భారంగా దేవుడు అన్నాడు మూడు నెలలు తిరుగుతున్నారు, మూడు రోజులు నాతో గడపలేవా అని పలికాడు, నా దేవుడు నాతో మాట్లాడాడు. నా పాపాల కొరకు పశ్చాత్తాపపడి యేడ్చాను. ఇదే నా రక్షణదినం నేను కూడ ప్రార్థన చేయడం అలవాటు చేసుకున్నాను. గాస్పెల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా చర్చికి నా భార్య, పిల్లలు వెళ్ళేవాడిని. నా చేతిలో బైబిలు ఉంటే స్నేహితులు చూస్తారని భయపడేవాడిని. చర్చిలో చివర కూర్చునేవాడిని. ఒక ముసుగులో వేషాధారణ కలిగి ఉండేవాడిని. నేను బాప్తిస్మం తీసుకోలేదు. వాస్తవానికి బాప్తిస్మం తీసుకోవడానికి ఇష్టం లేదు. అందకు కారణం నేను నా బంధువులందరికి దూరమవుతాను. వారందరూ ప్రభువును ఎరిగినవారు కాదు. విశ్వాసులు సేవకులు, నన్ను బాప్తిస్మం తీసుకోమని మొహమాటపెడుతున్నారు. వాక్యం ద్వారా దేవుడు నాతో మట్లాడితే బాప్తిస్మం తీసుకుంటాను అని చెప్పాను. అందుకు వారు మీరు ప్రార్థన చేసుకోండి దేవుడు మాట్లాడుతాడు. మేము మీ కొరకు ప్రార్థన చేస్తాము అని అన్నారు. కొన్నిరోజులకు భయకరమైన స్కూటరు ప్రమాదంలో మరణం నుండి దేవుడు నన్ను కాపాడాడు. ఆ రోజు బుధవారం గాస్పెల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా చర్చికి వెళ్ళాను. వాక్యం ద్వారా దేవుడు నాతో మాట్లాడాడు. నీవు చనిపోతే ఎక్కడకు వెళతావు. పరలోకానికి వెళ్ళు

అర్హత నీకుండా అని మాట్లాడాడు. నాకు భయం వేసింది. పాస్టరు జశ్వంత రావు గారితో నేను బాప్తిస్మం తీసుకుంటానని చెప్పాను. ఎంతో చర్చ తరువాత మరుసటి రోజు అనగా గురువారం దైవ సేవకులు కొందరు విశ్వాసుల సమక్షంలో పాస్టరు జశ్వంత రావు గారితో నేను బాప్తిస్మం తీసుకున్నాను. ఆ తరువాత విజయవాడలో కె.పి. నగరులో ఒక ఇల్లు కొన్నాము. అందులోకి ప్రార్థనా పూర్వకంగా ప్రవేశించాము. నేను చేస్తున్న ఫైనాన్సు వ్యాపారము, షేర్ల వ్యాపారము దెబ్బ తింటుందని దేవుడు నా భార్యకు ముందుగానే తెలియచేశాడు. నేను ఆమె చెప్పిన మాట నమ్మమక హేళన చేశాను. ఆ సంవత్సరం షేర్ల వ్యాపారం కుప్ప కూలింది. నేను ఎప్పుడూ కోలుకోలేనంత నష్టం వచ్చింది. ఎంతో సంపద కలిగి ఉన్న నేను అప్పుల పాలైనాను. ఆస్తి హారతి కర్పూరంలా కరిగిపోయింది. ఇల్లు కూడ అమ్మి వేశాను. ఎంతో దు:ఖము, ఎంతో వెధన, యేసును నమ్ముమకొనుట వలన మేము బికారుల మయ్యామని మా స్నేహితులు, బంధువులు నిందించారు. కానీ నేను దానికి ఒప్పుకోలేదు. నా అవిధేయత వల్ల జరిగిందని అనుకున్నాను.
దేవుడు మాకు దర్శనం ద్వారా చూపించిన దానిని బట్టి నరుకూళ్ళపాడులో సంఘాన్ని స్థాపించాము. పాస్టరు నాగేశ్వరరావుగారు ఎంతో గొప్ప దైవ సేవకులు ఎంతో కృషి చేసి సంఘాన్ని నడిపించి దానిని బహుగా అభివృద్ధి చేశారు. అనేకులు ప్రభువును అంగీకరించి రక్షించబడ్డారు. మేము విజయవాడలో ఉన్నాము గాని పాస్టరు నాగేశ్వరరావు గారి బలవంతం ద్వారా మాకు దర్శనం ద్వారా చూపించిన దానిని బట్టి నరుకూళ్ళపాడు వచ్చాము. మా కులస్థులు నన్ను చూచి హల్లెలూయగాడు వస్తున్నాడు అని హేళన చేసేవారు సంఘాన్ని అభివృద్ధి పరచాలన్నదే మా ధ్యేయం. ఈ సంఘం ద్వారా అన్యులు రక్షించబడాలి. ఈ సంఘం కులాలకు, ధనికులకు తారతమ్యం లేనటువంటి సంఘంగా ఉండాలి. ఇది ప్రభువు సంఘంగా ఉండాలన్నదే మా ప్రార్థన.

సంఘం పేరు హోలి గాస్పెల్ చర్చిని దేవుడు అంచెలంచెలుగా అబివృద్ధి పరచాడు. పాస్టరు నాగేశ్వరరావుగారు మరణించారు. అయితే అనేక ప్రార్థనాపరులైన దైవజనులు ఈ సంఘాన్ని నడిపిస్తున్నారు. అదే సమయంలో నాకు బైపాస్ సర్జరీ చేయవలసివచ్చింది. నా దగ్గర ఆపరేషనుకు, అవసరతలకు

డబ్బులేదు. కుమారుడు సతీష్ చత్తీస్‌ఘడ్‌లో డాక్టరుగా నియమించబడినపుడు అపోలో హస్పిటల్ ఎంతో ప్రేమించి ఉచిత వైద్యం అందించారు. ఆపరేషను ఖర్చులు వారే భరించారు. నాకున్న ఆర్థిక స్థితిని బట్టి ఖరీదైన ట్రీట్‌మెంటు పొందడం అసాధ్యం. దేవుని మహా కృప వలన ఉచితంగా మంచి ట్రీట్‌మెంటు పొంది ఆపరేషన్ అయిన నెలలోనే ఆరోగ్యవంతునిగా, మామూలు మనిషిగా తయారయ్యాను. దేవునికే కృతజ్ఞతలు. ఇంత గొప్ప అద్భుతం చేసిన దేవునికి మందిరం కట్టించాలని బలంగా నిర్ణయించుకున్నాను.

ఏ గ్రామంలో అయితే మేము సమస్తము కొల్పోయామో యేసు ప్రభువు ను అంగీకరించుట వలన అవమానాలు పొందిన గ్రామంలో, వేదనలకు గురి చేయబడిన గ్రామంలో దేవుడు ఒక పెద్ద చర్చిని అనుగ్రహించాడు. మేసు ప్రభువుకే సమస్త మహిమ ఘనత కలుగును గాక.

పెద్ద కుమారుడు యానంలో గవర్నమెంటు డాక్టరుగా పని చేస్తున్నాడు. ఇండియాలో రెండే పోస్టులు ఉన్న జాబులో ఎటువంటి లంచం ఇవ్వకుండా ఒక జాబు కుమారునికి దయచేశాడు. సతీష్, శిరీషలకు ఇద్దరు కుమార్తెలు, జగదీష్, బ్యూలాకు ఒక కుమారుడు దేవుడు ఇచ్చాడు. వీరిద్దరు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా పని చేస్తున్నారు. ఇద్దరు కుమారులు సంఘాన్ని అభివృద్ధి పరచి అనాధలకు, వృద్ధులకు సహాయం అందించి అనాధ శరణాలయం నడపాలని వైద్య సహకారాలు అందించాలని భావిస్తున్నారు. అదే మా ఆకాంక్ష. సర్వ శక్తి గల ప్రభువు ఇవన్ని సమకూరుస్తాడని మా ప్రార్థన. మా విశ్వాసం. మీరు కూడ సంఘం అభివృద్ధి కొరకు ప్రార్థన చేయాలని నా సాక్ష్యాన్ని చదువుతున్న పాఠకులకు మనవి చేయుచున్నాను.

దేవునికే సమస్త మహిమ ఘనత కలుగును గాక. ఆమెన్.

# ౨౦. చారిత్రకంగా క్రీస్తు చరిత్ర నిజమని నమ్మి క్రీస్తుకు సాక్షిగా జీవిస్తున్నాను.

**జాషువ, అమెరికా**

"మీరు లోకమునకు వెలుగైయున్నారు" మత్తయి 5:14

పరిచయం: ప్రభువు నామమునకు స్తుతి, మహిమ కలుగును గాక.



నా బాల్యం శ్లోకాలు వల్లించే హైందవ కుటుంబంలో గడిపాను. బాల్యం నుండి గుడులు, గోపురాలు దర్శించేవారము. మంచి వ్యక్తిత్వం గల తల్లిదండ్రులు, తోబుట్టువులు ఉన్నారు. మా పెద్దమ్మగారు నన్ను పెంచారు. మంచి ఆదర్శం గల వాతావరణంలో పెరిగాను. సమిష్టి కుటుంబం గనుక బంధువులలో ఆహ్లాదంగా అన్యోన్యంగా ఆనందంగా నా బాల్యం గడిచింది. యుక్త వయసులో ప్రవేశించిన నాకు భక్తి పరంగా ఏదో తెలియని వెలితి ఉండేది. బాల్యంలో వల్లించిన శ్లోకములో పాపం, పాప ఖర్మ, పాప సంభవం వంటివి రోజు చెప్పేవారు. 18 సంవత్సరాల తరువాత నాకు అర్థమయింది. జీవిత పరమార్థం ఏమిటి, నా గమ్యమేమిటి? నాకు చాలా శూన్యంగా అని పించేది. నా పుస్తక పఠనంలో, దైవాన్వేషణలో దైవజనుడైన గణిత శాస్త్రవేత్త పాస్కల్ గారి వాక్యాణం నా జీవితం పట్ల నా ప్రశ్నలకు సరైన జవాబు లభించింది. మానవులంతా పాపం చేయగా దేవునికి దూరమయ్యామని పరితాపిస్తూ వారిలో శూన్యమైన ప్రాంత్రాన్ని ఏదో రీతిగా పూరించుటకు ప్రయత్నిస్తూనే ఉన్నారు. ఆయన చెప్పిన గొప్ప సత్యం ఏమనగా ఆ శూన్యాన్ని పూరించేది కేవలం క్రీస్తు మాత్రమే. శూన్యాన్ని పూరించు దేవుని గురించి సవివరంగా తెలిసుకోవాలని ఆశించాను. ఆయన పుట్టుక, నిరాడంబరమైన ఆదర్శాలు ఆయన విలువైన బోధలు, మరణం వివరాలు పునరుత్తానుడగుట చారిత్రాత్మకంగా ప్రవచనాల నిరూపణలను బట్టి విశ్వాసం

ఉంచాలని తపన కలిగింది. బైబిలులోని నూతన నిబంధన ఆరంభ సువార్త మత్తయిలో కొండ మీద ప్రసంగం వివరాలు 5, 6, 7 అధ్యాయాలలో సత్యాలు నా హృదయాన్ని తాకి రంజింపచేశాయి. ఆ సత్యాలు నా జీవితాన్ని ప్రభావితం చేశాయి. క్రైస్తవుల జీవిత సరళి ఇలా ఉంటుందా? బైబిలు పరంగా క్రీస్తు దేవుడని ఋజువులు తెలుసుకోవలసిన అవసరత లేదు. అన్ని సందేహాలకు జవాబు బైబిలు అందిస్తుందని నమ్మాను. క్రీస్తును నమ్మి అనుసరించుటను బట్టి చాలా వ్యతిరేకతలు కుటుంబంలో ఎదుర్కొన్నాను. వృత్తిపరంగా ఇంజనీరుగా ప్రగతి సాధించి ప్రగతి సాధించి ఉద్యోగం చేస్తూ వివాహము చేసుకొని ఇద్దరు బిడ్డలతో దైవ చిత్తానుసారంగా జీవించసాగాను. క్రీస్తు చారిత్రాత్మకంగా వివరించబడిన వివరాలు హెబ్రీ, గ్రీకు, ఆరామిక్ భాషలు నేర్చుకోవాలనే తపనతో బైబిలు పఠనం వేదాంత విద్య ఈ భాషలలో ప్రాధాన్యత ద్వారా క్రీస్తుకు మరింత సన్నిహితుడనయ్యాను. అనేక సదస్సులలో చర్చలలో వేదికపై బోధ చేయుటలో నిమగ్నమై ఉద్యోగం వదులుకొని స్వచ్ఛంధంగా అమెరికాలో డెలివర్ ప్రాంతంలో సంఘ కాపరిగా ఉన్నాను. ఆహ్వానించిన పరిధులలో క్రీస్తు ప్రేమను ప్రకటిస్తూ ఆనందిస్తూ దేవుని మహిమపరుస్తున్నాను. ఇటీవల సుధాకర్ మొండితోక గారు అమెరికా పర్యటనలో వారి ఆధ్యాత్మిక సంపద, వేదాంత పారాయణంలో దిట్టగా ఉన్నవారు. వారి సతీమణి, శాంత గారు గణనీయమైన విజ్ఞానవంతులు గా ఉండగా వారితో కలిసి చర్చలలో పాల్గొన్నాను.

సుధాకర్ గారు నామకార్థ క్రైస్తవ జీవితం నుండి గొప్ప దైవ జనులుగా ప్రపంచ వ్యాప్తంగా దైవ సేవలో ఉవడినందున మేము ఇటీవల క్రైస్తవ్యం నుండి వెనుకకు జారి బైబిలుపై వ్రాసిన పుస్తకాలు జనులు మార్గము తప్పు అవకాశము కలిగించ గలదనే ధ్యేయంతో వారి రచనలు గూర్చిన చర్చలలో వాస్తవాలు వెలికితీసే ప్రయత్నంలో నేను సధాకర్‌గారు వారి సతీమణి తీవ్ర ప్రయత్నాలు చర్చలు సవివరంగా తెలిపాము.



సుధాకర్ గారి సాక్ష్యము : నేను నామకార్థ క్రైస్తవుడను హైందవ సాంప్రదాయాలు మిళితమయ్యాయి. యవవనంలో ఎలా ఆనందంగా ఉండగలనో మార్గాలు వెదకుచూ సత్య దేవుని ఆరాధనకు దూరంగా జీవించాను. అవన్నీ సరైన తృప్తిని ఇవ్వని కారణాన చాలా విసుగు చెందేవాడిని. నిరాశతో ఆత్మహత్య ప్రయత్నం కూడ తలపెట్టాను. ఏరీతిగానైన తేలికగా మరణించి ఈ అంతర్గత అశాంతి నుండి దూరం కావాలని ప్రయత్నించేవాడిని. మా తల్లిదండ్రులు విధ్యావంతులే తల్లి సుశీలమ్మగారు హెడ్ మాస్టరుగా పని చేసేవారు. వారిద్దరు విప్లవాత్మకంగా క్రీస్తును అంగీకరించారు. వారి ప్రవర్తనల నాలో గణనీయమైన ప్రభావం చూపించింది. ఆత్మహత్య ప్రయత్నాన్ని విరమించాను. నేను విధ్యాభ్యాసం చేసే స్కూలు నుండి నన్ను బహిష్కరించగా మేమంతా ఒక గ్రామం చేరి అక్కడ స్థిరపడ్డాము. నాన్నగారు క్రీస్తు మార్గం, సత్యం, జీవమని సాక్ష్యమిస్తూ శాంతి ప్రధాత క్రీస్తును మహిమపరచుట గమనించేవాడిని. ఆ దినాలలో ప్రప్రథమంగా ఘోరపాపిని అనే గ్రహింపు కలిగింది. నా హృదయం స్పందించగా ప్రయోజనాత్మకంగా ప్రార్థన చేసుకోగలిగాను. అమ్మ, నాన్నలను మార్చగలిగిన శక్తి గల దేవా, అట్టి మార్పు నాకు కూడ కావాలి ప్రభువా అని మొఱ్ఱపెట్టాను. నాలో తిరిగి మరణ వాంఛ దూరమై జీవించాలనే కోరిక కలిగింది. క్రీస్తు దగ్గరకు చేరి పశ్చాత్తాపపడితే మారుమనస్సు పొందగలననే నమ్మికను బట్టి క్రీస్తు రక్షణానుభవాన్ని ఇచ్చారు. ప్రశాంతతో నా క్రొత్త జీవితాన్ని ఆరంభించగలిగి దేవుని స్తుతించగలుగు చున్నాను.

ఈ లనుభవం జరిగి 42 సుధీర్ఘ సంవత్సరాలయింది. నాటి నుండి నేటి వరకు పెల్లుబీకిన ఆనందోత్సవాలతో క్రీస్తులో జీవిస్తూ నాకున్న పరిజ్ఞానం తో సేవలో కొనసాగుచూ క్రీస్తును ఘనపర్చుచున్నాను. హల్లెలూయ.

క్రీస్తును ఎరుగని హైందవుడను సత్యదేవుని ఉనికికి ఆధారమైన హ్రబ్రీ, గ్రీకు, అరామిక్ భాషలను అధ్యయనం చేసి అనేక ప్రాంతాలలో సదస్సులలో పాల్గొని సంఘ పరిచర్య కొనసాగిస్తూ గొప్ప క్రీస్తు సేవకునిగా కొనసాగుచున్న రోజులలో

క్రీస్తు అనుచరుడిగా క్రైస్తవ జీవితం జీవించిన కరుణాకర్ సుగుణ గారు క్రీస్తు చరిత్రలో బైబిలులో వక్ర భావాలున్నాయన్న వివరణ నన్ను సుధాకర్ గారిని సతీమణి శాంత గార్లను కనబర్చిన రీతిని బట్టి చర్చలలో యూట్యూబ్ ద్వారా వివరాలు ఈ రీతిగా మా ముందుకు తెచ్చుట మా భాగ్యము. ప్రభువునకే మహిమ కలుగును గాక. కరుణాకర్ గారు బైబిలును అంతగా పరిశోధించి వ్రాయలేదని చెప్పగలను. వారి రచనలను సమీక్షించగా అర్థం చేసుకొని వ్రాయ వలసిన బాధ్యత కలిగియుండి పరిశోధనా విధానాలను అనుసరించలేదని నేను పూర్తిగా గ్రహించాను. అంతే కాదు సంధర్భాలు పట్టించుకోలేదు. నందిని పంది, పందిని నంది చేయు సమర్థులు కొందరుంటారు. బైబిలు చదివే విధానం లో కాలమాన ప్రకారం బైబిలు చదివి అర్థం చేసుకోవాలని ఆశిస్తారు గాని అనుసరించలేదు. అవగాహన సరిగ్గా ఉండదు. తెలుగు బైబిలు ఇంగ్లీషు కింగ్ జేమ్స్ వర్షను నుండి సేకరించారని కమలాకర్ గారు అన్నారు. అది వాత్సవం కాదు. నూతన నిబంధన గ్రీకు భాషలో వ్రాయబడింది. ఉదాహరణ : పౌలు భక్తుడు రోమియుడన్నూ, యుదుడన్నూ, బెన్యామీను గోత్రస్తుడన్నను అన్నీ నిజాలే. నన్ను భారతీయుడన్నను, హైదవుడన్నూ, ఒకటే. రచయిత తప్పక కొన్ని నియమాలు పాఠించాలి. సభ్య సమాజంలో బాధ్యత కలిగిన వారమే మత సంబంధంగా చర్చలు జరిగించేటపుడు భాషను పాటించాలి. గౌరవప్రదంగా మాట్లాడేవారిగా ఉండాలి. యెహూవా నిరాకరుడు బైబిలులో విరుద్ధంగా వ్రాయడం కరుణాకర్ గారికి సరికాదని నా నమ్మకము. ఈ రీతిగా క్రైస్తవులుగా ఉండి హిందూ మతం అంగీకరించడం నేను, సుధాకర్గారు, ఆయన సతీమణిగారు అసమ్మతితో చర్చించిన విధానాన్ని సహృదయంతో సవివరంగా నొప్పించక వాస్తవాలు వెలికితీయు ధన్యత ప్రభువిచ్చారు. ఇది చదివినవారు సహృదయంతో అభినందించి ఈ సాక్షుల పుస్తకంలో పొందు పర్చుట దేవుని చిత్తము. ప్రభువు సజీవుడు ఆయనను గూర్చిన సత్యాలు గ్రహించి అతి సన్నిహితంగా జీవించు ధన్యత కలిగిన ప్రతి విశ్వాసీ క్రీస్తును మహిమపరచుచూ జీవితయాత్రలో దిగ్విజయంగా ముందుకు సాగిపోతూ నిత్యత్వంలో జీవించుదుము గాక. ఆమెన్.

# 21. గురిలేని నా జీవితానికి అర్థమిచ్చి గమ్యం చేర్చిన రక్షకుడు నా యేసు అందరికి ప్రభువు

**వేణు/జకర్యా, కొరియో గ్రాఫర్**

**"అడుగుడి మీకియ్యబడును వెదకుడి మీకు దొరకును, తట్టుడి మీకు తీయబడును". మత్తయి 7:7**

నేను నమ్మిన నా రక్షకుడు, ప్రభువు నామములో మీకు వందనాలు.



పరిచయం : నేను ఈ సాక్ష్యము వ్రాయుటకు చెప్పుటకు సామార్థ్యమునిచ్చిన శక్తినిచ్చిన ప్రభువుకే స్తుతి మహిమ కలుగును గాక. నా తల్లిదండ్రులు వ్యవసాయం చేసుకొనే పేదవారు. నా తండ్రి రాఘవయ్య, తల్లి జయలక్ష్మి. నేను మారుమూల గ్రామంలో పుట్టాను. పూజలు చేయుటలో ఆసక్తిగా ఉండేవారు. నేను బాగా చదవాలని నాన్న ప్రోత్సహించేవారు. నేను నాటకాలపై ఆసక్తి చూపేవాడిని. ఒక ఆర్టిస్టుగా మారాలనే కోరిక ఉండేది. చదువు కన్నా డ్రామాలపై, డాన్సులపై మక్కువ ఉండేది. క్రైస్తవులు వారు నమ్మిన యేసును గురించి నాకు చెప్పలేదు. నాన్నకు గవర్నమెంటు ఉద్యోగం ఉండగా గూడూరు చేరాము. పల్లెటూరి విధులకు భిన్నంగా కరెంటు ఉండి, పెద్ద రోడ్లు బిల్డింగులు ఉండుట ఆనందం కలిగించింది. నాకు మంచిగా చదువు రావాలని ట్యూషను చదివించేవారు. ప్రతి శక్రవారము చిత్రలహరి ప్రోగ్రాము వచ్చేది. అద్దె ఇంట్లో ఉండగా ఓనర్ వారింట్లో పాటలు చూచి డ్యాన్సులు నేర్చుకొనేవాడిని. అమ్మతో పూజలు చేస్తూ సంతోష పెట్టెవాడిని. పదవ తరగతి వరకు చదివాను. దొంగతనంగా రకరకాల పువ్వులు తెచ్చి అమ్మకు ఇచ్చి సంతోష పెట్టెవాడిని. ఎక్కువ పూజలు చేస్తే ఎక్కువ వరాలు ఇస్తారని ఆశపడేవాడిని. నాన్న పర్సులో డబ్బులు దొంగతనం చేస్తూ సినిమాలు విపరీతంగా చూచేవాడిని. స్కూలుకు క్రమంగా వెళ్ళెవాడిని కాదు గాని ట్యూషన్లో శ్రద్ధగా చదివేవాడిని.

బాబు మాకు చదువు లేదు నీవు మంచిగా చదువుతావని ప్రైవేటు స్కూలులో

వేశాము. నీకు డ్యాన్సులు వద్దురా అని అమ్మా ఏడుస్తూ చెప్పేది. ప్రపంచంలో ప్రేమ ఉన్నదనుకొనుటకు గుర్తు తల్లి చూపే ఆప్యాయత అని స్పష్టంగా చెప్పగలను. నేను ఏది అడిగితే నాకు అది అందించి సంతోషపెట్టేది. నా కోరిక కాదనలేక డ్యాన్సు క్లాసులకు ఇష్టం లేకపోయినా నా కోసం అనుమతి ఇచ్చింది. డ్యాన్సు వేయుటలో చాలా ప్రావీణ్యత పొందాను. అమ్మ నేర్పిన పూజల క్రమాన్ని రకరకాల పువ్వులతో పూజిస్తూ ఎక్కువ దీవెనలు పొందాలని తాపత్రయపడేవాడిని. బాబాల చుట్టు తిరిగి భవిష్యత్తు గురించి అడిగేవాడిని. ట్యూషను ప్రభావం వలన ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడనవుతాను అని అందరు భావించగా దురదృష్టం వల్ల ఒక్క మార్కులో అపజయం ఎదుర్కొన్నాను. అందరూ ఆశ్చర్యపడ్డారు. ఎన్నో పూజలు చేశాను ఎందుకు ఈ అవమానం అపజయం కలిగినందుకు చాలా దు:ఖం కలిగింది. ఎంతో ప్రేమించిన నాన్న అమ్మలకు అవమానం కలిగించానన్న నేరభావం కలిగింది. నాన్న నాతో మాట్లాడుట మానివేశారు. డాన్సులు వేయుటలో శ్రద్ధను గమనించారు. నాకు చదువుకోవాలన్న ఆశ నశించింది. ద్వేషము ఆరంభమయింది. చివరకు అమ్మ కాస్త మాట్లాడుట వల్ల నా మనసులో మాట చెప్పాను. అమ్మా, నాకు సినిమాలో చేరాలని ఆశ ఉంది అని చెప్పగా చాలా బాధతో ఏడ్చింది. బాబు, నీకు సినిమా సరైన రంగం కాదు నాశనం అవుతావు అన్నది. బాగా చదివి ఉద్యోగం చేసి మమ్ములను సంతోషపెడతావనే అశ నిరాశ చేశావు. నాకయితే సినిమా రంగంలో తెలిసినవారెవరు లేరు. నాలో ఆశాభావం లేదు చాలా నిరీక్షణ ఉండేది. నా స్నేహితులంతా సినిమాలో రాణిస్తానని చెప్పేవారు. నేను అన్నం తిననని బెదిరించాను. చివరకు తన వద్ద ఉన్న బంగారము ఇచ్చి నీ ఇష్టంరా అని పంపివేసింది.

**2. సినిమా రంగంలో ప్రవేశము :** సినిమా రంగంలో తెలిసినవారెవరు నాకు తెలియదు ఎవరిని సహాయం కోరాలో తెలియదు. నాకు పిచ్చి పట్టిందని అమ్మ ఏడ్చింది. నేను నా ఆశయాలతో ఒంటరిగా పట్నం చేరి సినిమా ప్రయత్నం చేస్తూ ఉన్న బంగారమంతా ఖర్చు చేసినా డాన్సు రంగంలో ప్రవేశించలేదు. చేతిలో డబ్బులేదు. ఆకలి మంట తీవ్రమయింది. కడుపులో నొప్పి ఆరంభమయింది. నా స్నేహితుడు నాకు రెండు ఇడ్లీలు ఇప్పించాడు.

తిన్నాక నీరు త్రాగాను. కడుపు నొప్పి తగ్గింది. అది ఆకలినొప్పి అని అర్థం అయింది. నా దగ్గర డబ్బులేదని తెలిసికొని నా స్నేహితులంతా నన్ను వదలి వెళ్ళిపోయారు. నేను ఒక మిత్రుడు పౌలు మిగిలాము. ఎన్ని కష్టాలు వచ్చినా సినిమాలో డ్యాన్సరుగా చేరాలనే ఆశ పోలేదు. నా గదికి వెళ్ళాను. 15రూ. మెంబర్ షిప్ కట్టాను. ఇక అందరికి ఆధారమైన ఇందిరా పార్కుకు చేరాను. ఏలియాను కాకులతో పోషించిన రీతిగా అరటి పండ్లు అమ్ముకొనేవాడు మిగిలిన కొద్దిగా పాడైన పండ్లు ఇచ్చి తినమని చెప్పాడు. తరువాత ఒక క్యాంటీను యజమానితో పరిచయం ఉర్పడింది. నా దగ్గర డ్యాన్సు నేర్చుకొని నాకు భోజనం పెట్టేవాడు. ఆ తరువాత ఒక మిలటరీ వ్యక్తి పరిచయమయ్యాడు నా కొరకు 150 కట్టి సినిమా గ్రూపు డ్యాన్సులో ఒక మెంబరుగా చేర్చాడు. వ్యక్తి కనిపించలేదు. చాలా శ్రమలపాలయ్యాను. నా తల్లి వద్దని చెప్పినా వచ్చినందుకు నాకు శ్రమలు తప్పలేదని చాలా పశ్చాత్తాపంతో దు:ఖపడ్డాను. మెగాస్టార్ చిరంజీవి గారితో పరిచయం కావాలని చాలా ప్రయత్నాలు చేసి చివరకు ఆయన ఎదురవ్వగానే చాలా ఆనందపడ్డాను. పట్టుదలతో డాన్సులు చేసి గుర్తింపు పొంది కొన్ని వందల సినిమాలలో డాన్సులు చేశాను. డబ్బుకు కొదువ లేదు. ఎక్కువ స్నేహితులు చెడువ్యసనాలతో పాడైపోయాను. నేను నెంబరు వన్ కావాలనే కోరిక కలిగింది. ఒకసారి వీధి ప్రసంగాలలో దైవజనుని మాట నా చెవిని బడింది. నిన్ను వలె నీ పొరుగువానిని ప్రేమించు ఆహా ఎంత మంచి మాట నా చెవిని తాకింది. ఎక్కడ ఉన్నది ఎవరు చెప్పారు? నా సందేహాలు తీరాలంటే పాస్టరు గారిని సంప్రదించాలని నాకు ఆయనను పరిచయం చేశారు. బాబు ఈ మాటలు క్రీస్తు చెప్పారు. మనకు ఎలా జీవించాలనే కోరిక ఉందో దేవునికి చెబితే ఆయన అన్ని సమకూర్చి జరిగిస్తాడు. క్రీస్తు మానవ జన్మించి మనవలె జీవించి చాలా గొప్ప వాక్యాలు చెప్పారు. ఈ లోకం ద్వేషంతో ఆయనను సిలువ మరణానికి అప్పగించింది. దేవుని కుమారుడు 3వ రోజున మరణించి సజీవునిగా పరలోకం వెళ్ళాడు అని చెప్పాడు. చిరంజీవిని ఇష్టపడేవాడిని ఆయనను కలిసికోవాలన్న కోరిక ఫలించింది. ఆనందించే రోజులలో నాలో విశ్వాస భీజం అంకురించింది. పాస్టరు గారిని వెదకి క్రీస్తును గురించి తెలిసికొనగోరుచున్నాను. ఆయన చెప్పిన మాటను బట్టి నేనేలా ఉండాలని కోరుకుంటున్నాను. మనస్సారా దేవునికి

చెప్పుకోవాలన్నారు. క్రీస్తు మన రక్షణ కొరకు మానవునిగా జన్మించి రక్షించి సిలువ మరణం పొంది తిరిగి లేచి సజీవుడైయున్నారన్నారు. నేను నమ్మిన దేవుళ్ళు ఎంత పూజించిననూ ప్రభావితం చేయలేదు. నా కోసం మరణించలేదు. ఈ దేవుడే నా కొరకు ప్రాణమర్పించాడు వినగానే నాలో వింతైన వణుకు ఆరంభమైంది. నా జీవితం ఒంటరిగా మిగిలింది నా తల్లిదండ్రులు తోబుట్టువులు, స్నేహితులు అందరూ దూర మయ్యారు. భయంకర వ్యసనాలు దగ్గరయ్యాయి. త్రాగుబోతుగా, వ్యభిచారిగా, దొంగగా, అబద్ధాల కొరుగా, వ్యర్థ జీవితం జీవిస్తున్న నేను పశ్చాత్తాపంతో కన్నీటితో యేసయ్యా నన్ను క్షమించు అని పదే పదే ఉచ్చరించాను. బాల్యం నుండి చేసిన పాపాలు గుర్తుచేశారు క్షమించి ఆత్మలో మెల్లని స్వరము నాతో మాట్లాడసాగింది. నీవు నా కొరకు సాక్షిగా జీవించాలని ప్రభువు తెలిపారు. నాకు చెప్పశక్యము కాని శాంతి ఆనందం నా హృదయంలో నిలిచింది. పావురాలు ఆకాశంలో ఎగురు తున్నట్లుగా నా ఆత్మ నాలో ఎగురుచున్న భావం కలిగింది. నాలో స్వార్థపూరిత తలంపులు తొలగిపోయాయి. పరిశుద్ధ గ్రంథమును చదువుటకు ఆరంభించాను. ఎన్నో అమూల్య సత్యాలను కనుగొన్నాను. నమ్మి బాప్తిస్మం పొందాలన్న ఆజ్ఞను పాటించదలిచాను. పాస్టరుగారి బోధలలో ఆత్మీయ జ్ఞానం పొంది ఆయన సహకారంతో సీయోను ప్రార్థనా మందిరంలో నీటి బాప్తిస్మం తీసుకున్నాను. ఆత్మీయ సహవాసంలో స్థిరపడ్డాను. నిత్యజీవమిచ్చిన ధన్యత పొందాను. నా అలవాట్లు, నా కోరికలు పూర్తిగా మారిపోయాయి, నాకు తెలిసిన స్నేహితులు త్రాగుబోతులే గనుక నా స్నేహం క్రీస్తును నమ్మిన వారితో కొనసాగించాను. సినిమా రంగంలో నా జీవితం మారినట్లు తెలిసికొన్నారు. నా సాక్ష్యం నాటి నుండి నేటి వరకు కాపాడుకొనుచున్నాను. నేను యేసును ప్రార్థించి నా వృత్తి కొనసాగించేవాడిని నటరాజు విగ్రహం ముందు కొబ్బరికాయ కొట్టి పూజ చేసే సమయంలో ఏకీభవించుట మానుకున్నాను. సినిమా స్టూడియో వారంతా నన్ను చాలా ఆశ్చర్యంగా చూచేవారు. నాపై వ్యతిరేకంగా మాట్లాడుతూ సణిగేవారు. కుమారుడా నేను నిన్ను ప్రేమిస్తున్నాను. నీవు ఇతరులను ప్రేమించు, నేను నిన్ను క్షమించునట్లు నీవు ఇతరులను క్షమించు అన్నారు. దేవునిని శ్రద్ధగా ప్రార్థించి సేవించుటకు ఆరంభించాను. నేను నా దేవునిని ఘనపర్చుటను బట్టి ఆయన నన్ను ఘనపర్చు చున్నాడు. నా మెడలో ఉన్న

సిలువను చూచి క్రైస్తవుడనని గుర్తించి నా సాక్ష్యం అడిగిన వారికి వివరించేవాడిని. సినిమా రంగంలో ఉన్న ఆరు మంది సభ్యులను రక్షణలోకి నడిపించాను. నన్ను నా నమ్మకాన్ని గౌరవించేవారు. ఎన్నికలేని 250 మంది మధ్యలో ఏలికగా చేశాడు. నా ప్రవర్తనను బట్టి గౌరవించేవారు. ప్రజలలో నేను ఒక ప్రత్యేకతను సంపాదించుకోగలిగాను. మంచి విశ్వాసిగా జీవించగలుగుచున్నాను. గతంలో చీకటిలో జీవించినను వెలుగులో నడిపిస్తున్నారు. నా తల్లిదండ్రులు విగ్రహారాధనలో ఉన్నారని బాధపడి వారికి స్వకీయులందరికీ క్రీస్తే గొప్ప రక్షకుడు మార్గం చూపిస్తాడు అని చెప్పాను. అమ్మ ప్రేమ గొప్పది ఆమెను పలుకరించి ఎలా ఉన్నావమ్మా అని పలుకరించగా నాన్న వందనాలు అన్నది. ఎంతో ఆశ్చర్యపడి ఆనందించాను. పాస్టరుగారు నన్ను దర్శించి రక్షణలోకి నడిపించారు. నీ ప్రార్థన ఫలితమే అన్నది. నేను ఆమెకు క్రీస్తును గురించి చెప్పలేదు. ఆమె చెప్పిన రక్షణానందమును బట్టి చాలా స్తుతించాను. నా తమ్ముడు గవర్నమెంటు ఉద్యోగం వదలుకొని ప్రభువు పిలుపునందుకొని సంపూర్ణ సేవలో కొనసాగుచున్నాడు. దేవుడు తన సేవ కొరకు పిలచుకున్న వారిని ఆకలితో ఉంచడు తృప్తిపరుస్తాడు. పాస్టరు గారు నాలో కలిగిన మార్పును బట్టి సాక్షి జీవితాన్ని అనేక ప్రాంతాలలో నా సాక్ష్యము వివరించుటకు బహిరంగ సభలకు తీసుకొని వెళ్ళగా అనేక ప్రాంతాలలో దేవునిని ఘనపర్చు ధన్యత ఇస్తున్నాడు. సర్వ సృష్టికి వెళ్ళి సువార్త ప్రకటించాలనే భారంతో తపనతో ప్రార్థించుకొని దేవుని వెంబడించసాగాను. నేను దేవుని వెదకుచూ నిత్య జీవ ఊటను చేరాను. అమూల్య వాగ్ధానాలు గల బైబిలు వాక్యం క్రీస్తు నొద్దకు నడిపించగలదని నా నమ్మకము. మన బ్రతుకులను పూర్తిగా మార్చగలడు.

ప్రియ చదువరీ నా సాక్ష్యం మీకు మేలు కొలుపు కలుగాలని మీరు నిత్య జీవానికి వారసులు కావాలని దేవుని కృపకు పాత్రులు కావాలని మనసారా కోరి ప్రార్థన చేయుచున్నాను. దేవుని కృప సదా మనతో ఉండి ఆయన రాకడ పర్యంతం నడిపించును గాక. ఆమెన్

# 22. క్రీస్తు అందరికి ఉచితంగా రక్షణనిచ్చి నిత్య జీవము నివ్వగలరని నమ్మాను

**యలమంచి జగన్‌మోహన్, హైదరాబాద్**

**"మీరు భూదిగంతముల వరకు సాక్షులైయుందురు". లూకా 19:10**

ప్రభువు నామంలో మీకు వందనములు



పరిచయం : నా బాల్యం కృష్ణా జిల్లా కనుమూరులో గడిచింది. హైందవ కుటుంబంలో జన్మించి నిరంతర పూజల మధ్య గడిపాను. తాతముత్తాతల నుండి విగ్రహారాధన నోములు వ్రతాలు గల భక్తి అలవడింది. నా భార్య నేను నిత్యము పూజలలో కాలము గడిపే వారము. నేను ఇంజనీరింగు మంచి విధ్యాభ్యాసం అభ్యసించి 1982లో ఇంజనీరుగా హైదరాబాదులో లాలాపేటలో స్థిరపడ్డాము. దేవుడు మాకు ఒక అమ్మాయిని, అబ్బాయిని సంతానముగా ప్రసాదించాడు. నా భార్య భవాని ఇరుగు పొరుగు వారితో సన్నిహితంగా ఇంటిపట్టున గడుపుచూ ఉండే రోజులలో ఆమెకు క్రీస్తు సువార్త వినే అవకాశం కలిగింది. వినుట వలన విశ్వాసం కలిగిన రీతిగా ఆమె యేసు నామంలో గొప్ప ఆశీర్వాదాన్ని పొంది ప్రభువును ప్రార్థించుటకారంభించింది. ఆమె 26వ యేట దేవుని నమ్ముకోవడం ఆరంభించింది. తనకొక బైబిలు కొని పెట్టాలని కోరింది. క్రైస్తవులు నా ఇంటికి రాకూడదు ఇతరుల ఇంటికి నీవు ప్రార్థనలకు వెళ్ళకూడదు. ఆమె సమ్మతించి మౌనంగా ఉండేది. నేను నా పూజలను కొనసాగించాను. నా భార్య పూజలు పూర్తిగా మాని వేసింది. నేను ఆమె చెప్పిన క్రీస్తును గురించి మాటలు వినేవాడిని కాదు. మత స్వాతంత్ర్యం మనకుంది గనుక నీ ఇష్టం వచ్చిన మతం అవలంభిచుకో అని అనగలిగాను. ఆమె సినిమాలో 3గంటలు గుడపుట కన్నా క్రీస్తుతో సమయం గడుపుట ప్రశాంతత ఉంటుందని చెప్పేది. ట్రాన్సిడెంటర్ మెడిటేషన్ చేసేవాడిని. అందరిని ప్రోత్సహించి కాలం గడిపేవాడిని పూజారి లేకుండా పాస్టరు రాకుండా గృహ ప్రవేశం చేసుకున్నాము. నాకు నిరంతరం సత్యాన్వేషణలో దైవాన్ని కనుగొనాలనే ఆశ ఉండేది. తరువాత

రెండవ ఇల్లు కూడ కట్టుకున్నాము.

క్రొత్త సమస్యలను ఎదుర్కొనుట : 1985 సం॥ చివరి కాలంలో మాకు క్రొత్త సమస్యలు ఎదుర్కొన వలసి వచ్చింది. నా భార్య నా కొరకు ప్రార్ధన చేసి అభయమిచ్చింది ఆమె ప్రార్థించే దేవుడు గొప్పవాడని. మీకు ఏ హాని జరుగదు మీ స్నేహితులను, పరిస్థితులను ఆశ్రయించవద్దు దేవునినే ఆశ్రయించండి. మన పాపాలు ఒప్పుకొని ఆయనను నమ్ముకొనిన వెంటనే మన పాపాలకు పరిష్కారం లభిస్తుంది. ఈ బైబిలు గ్రంథం జ్ఞానం, వివేకం బోధిస్తుంది ఎన్నో పుస్తకాలు చదివే అలవాటు ఉంది గనుక దీనిని కూడ చదవండి అని ప్రాధేయ పడింది. ఎందుకో తన మాటలు నమ్మాలనిపించింది సరే చదివి చూద్దామని నిర్ణయించుకున్నాను, సాధారణంగా క్రొత్త సినిమా వస్తే ముందు వెళ్ళి చూసేవారము నాకు తోడు రమ్మంటే నా భార్య నిరాకరించేది ఆమెలో గొప్ప మార్పు చూచాను ఆమె ఆనందించుట, ఆమె సహనము, ఓర్పు, ప్రేమ, నెమ్మది గమనించేవాడిని. 1పేతురు 3:1-2 ప్రకారం భార్య సత్ప్రవర్తన వలన నాలో మార్పు తేసాగింది. గతంలో ఉన్నట్లు విందులు, వినోదాలు వృథా కాలక్షేపం తగ్గింది. ఇంటి సమస్యల గురించి దేవునికి ప్రార్థన చేసి నాకు మంచి సలహాలను ఇచ్చేది. నాకు ఆశ్చర్యం కలిగే విధంగా వివేకం, జ్ఞానంతో ఆమె మాట్లాడే తీరు దేవుని గురించి ఆలోచింపజేసేది.

ఆమె ప్రార్థనలకు వెళ్ళినను అభ్యంతరం చెప్పలేకపోయాను. ఆమె అనవసర ప్రాంతాలకు వెళ్ళేది కాదు. నూతన జీవితం ఆరంభించిన రోజులలో 1985లో క్రొత్త ఇల్లు కట్టుకోగలిగాము. ఆమె ప్రతి విషయంలో ప్రార్థించేది. నేనయితే మానవ సేవయే మాధవ సేవ అను దృక్పథములో హోమియో వైద్యం నేర్చుకొని అందరికి వైద్యం చేసేవాడిని. నేను బైబిలు తెరచినపుడు మత్తయి 5వ అధ్యాయంలో కొండ మీద ప్రసంగం వాక్యాలు కనిపించాయి. ఎన్నో అమూల్య విషయాలు చదివాను. నా అంతరాత్మలో నుండి ఒక మెల్లని స్వరం వినిపించింది నీలో అసూయ, ద్వేషము, కోరికలు ఉన్నాయా? అని వినిపించింది. అదే స్వరం నీవు మోకరించి ప్రార్థించు పాప క్షమాపణ పొందు అని చెప్పుట విన్నాను. అనుకోని రీతిగా స్వయంగా ప్రార్థన చేయాలనే భావం కలిగింది. స్వంత మతస్థుల నుండి స్వకీయుల నుండి నష్టాలు అవమానాలు ఎదుర్కొనవలసి వస్తుంది. నా వయసు 34సం॥ నాకు మరొక స్వరం

వినిపించింది ఇపుడే నిర్ణయం అవసరమా? వాయిదా వేయి ఈ రెండు స్వరాల సంఘర్షణ మధ్య కాస్త ఆలోచించి మొదటి స్వరానికి లోబడ్డాను. సత్యము మిమ్ములను స్వతంత్రులనుగా చేస్తుంది. మీరు సత్యమును గురించి తెలుసుకుంటారనే మాట నా జీవితంలో నిజమయింది. జన్మ కర్మ పాపినని ఒప్పుకున్నాను. అవమానంగా భావించిననూ పాపినని ఒప్పుకున్నాను. నన్ను నీ బిడ్డగా చేర్చుకో నా పాపాలన్ని క్షమించు అని స్వేచ్ఛగా ప్రార్థన చేశాను. ఆ క్షణంలో గొప్ప వెలుగు ఆ ప్రాంతమంతా ఆవరించింది. గొప్ప శాంతి నాలో నిలిచింది. నా అనుభవంతో నా భార్య చాలా సంతోషించింది. ఏ సమస్య వచ్చినా నా భార్య ప్రార్థించగా జవాబు లభించేది. నన్ను తన బిడ్డగా చేసుకున్నందుకు నిరీక్షణ శాంతి ప్రసాదించింది. క్రొత్త సృష్టిగా నన్ను మార్చింది. ఎవడైననూ క్రీస్తులో ఉంటే వాడు నూతన సృష్టి 2కొరింథీ 5:17

దేవునికేది ఇష్టమయిందో అదియే నాకు కూడా ఇష్టమయింది. బైబిలు బాగా చదవాలన్న కోరిక అధికమయింది. మోకరించి వినయంగా ప్రార్థన చేయుటకు ప్రారంభించాను. నేను క్రీస్తును నమ్మానని నా తోటి వారికి చెప్పగా చాలా చిరాకు పడేవారు. లోక వార్తలు చెప్పే రోజులలో ఆసక్తి చూపేవారు. క్రీస్తు సువార్త ప్రకటించగా నిర్లక్ష్యం చూపేవారు. మందిరానికి వెళ్ళి క్రీస్తును గురించి వినాలనే ఆశ కలిగింది. సమీపంలో హెబ్రోను ప్రార్థన మందిరానికి వెళ్ళి ఒక గంట ప్రసంగం వినే అవకాశం దొరికింది. కుటుంబమంతా కలిసి మందిరానికి వెళ్ళుట ఆరంభించాము. ఆది అపోస్తలుల వలె ప్రార్థన, వాక్యము, సహవాసము, రొట్టె విరచుటలో సహవాసం కల్గి ఉండుటకు ఆరంభించాము. పాస్టరు నాలో ఉన్న తపన ఆసక్తి గుర్తించి ఆయన పరిచర్యలో నన్ను సహకరించమని కోరారు. వాక్య పరిచర్య ఆరంభించాను. ఉద్యోగంలో ప్రమోషన్ అవకాశాలు వదులుకొని స్థానిక సహవాసంలో బలపడ్డాను. ప్రభువు నాతో తన వాక్యం ద్వారా మాట్లాడి సంపూర్ణ సువార్తకొరకు పిలిచారు. ప్రార్థించి కనిపెట్టాను. నా ఉద్యోగం వాలంటరీ రిటైర్‌మెంటు తీసుకొన గల్గినచో అది సాధ్యమగునని తలంచాను. 2006 ఏప్రిల్ 10వ తేదిన ఉద్యోగం విరమించి సేవ ఆరంభించాను.

1తిమోతి 3:16 వాక్యం ప్రకారం దేవుని ప్రత్యక్షత పొంది ఆత్మ విషయంలో వివేకంతో దేవుడు పరిశుద్ధుడు పాపం లేనివాడు మనము పరిశుద్ధులుగా జీవించాలని కోరుచున్నాడని స్పష్టంగా గ్రహించాను.

యోహాను 2:46 క్రీస్తు తన ప్రత్యక్షతను అందరికి బోధించు భారంంతో క్రీస్తు పాప రహితుడు కన్యకు జన్మించి సిలువలో అందరి కొరకు రక్తం కార్చి మరణించి తిరిగి లేచిన మృత్యుంజయుడు. సజీవుడు ప్రార్థన ఆలకించువాడు ప్రేమామయుడు మంచి కాపరి, స్నేహితుడని చాటి చెప్పాలనిపించింది. నా బిడ్డలకు మంచి విద్యాభ్యాసం, వివాహాలు జరిగించి దీవించారు. అబ్బాయి సింగపూర్‌లో మంచి ఉద్యోగంలో ఉన్నాడు. అమ్మాయి ముంబాయిలో స్థిర పడింది. ప్రభువును నమ్మిన బిడ్డలుగా ఉన్నారు. నా ఆత్మీయ నేత్రాలు తెరువ బడ్డాయి మంచి ఆత్మీయులతో సాంగత్యం లభించింది. శుభ ప్రదమైన సంతోషం కలిగింది. సాక్ష్యమిచ్చుటలో గొప్ప ఆనందం లభిస్తుంది. నిత్యం స్తుతించి కీర్తించుటలో ఆనందం లభిస్తుంది.

గలతీ 6:17 క్రొత్త సృష్టిగా నిలిచాము. ప్రియ నేస్తమా, నీకు ఆనందం, తృప్తి గల జీవితం కావాలంటే యేసును వెంబడించు దీవెనలు మెండుగా లభించును గాక ఆమెన్

# 23. కోయవాడిగా జీవించిన నన్ను క్రీస్తు రక్షించి ఆయన సేవకై సిద్ధపరిచారు

**క్రిష్ణం రాజు దొర (తిమోతి)**

**"నేను నిన్ను నిర్మూలము చేయకుండునట్లు నా నామ మునుబట్టి నా కోపము మానుకొనుచున్నాను నా కీర్తి నిమిత్తము నీ విషయములో నన్ను బిగబట్టు కొనుచున్నాను.". యెషయా 48:9**

ప్రభువు నామంలో మీకు వందనములు



పరిచయం : నేను హిందూ సంప్రదాయాలలో విగ్రహారాధన చేయు రోజులలో అడవి ప్రాంతంలో సంచరించేవారము. ఒకసారి నాకొక దర్శనం కలిగింది. మండుచున్న కొండను చూచాను. సమాధులు కూడ కనిపించాయి. మనుషులు కనిపించలేదు. మేము జ్యోతిష్యులము అని చెప్పి డబ్బులు సంపాదించి జీవించే వారము. గొప్ప ఇంటి వారికి, రాజకీయ నాయకులకు జ్యోతిష్యం చెప్పేవాడిని త్రాగుడుకు బానిసను. ఒకసారి తోటివారితో లారిలో ప్రయాణం చేస్తూ ఉండగా భయంకరమైన లారి ప్రమాదము ఎదుర్కొన్నాను. డ్రైవరు పక్క సీటులో కూర్చున్నాను. నేను ముఖం చూస్తూనే భవిష్యత్తు చెప్పేవాడిని వాహన ప్రమాదము ఉందని చెప్పినందున తిరిగి వచ్చి150 రూ॥ ఇచ్చాడు. త్రాగ వద్దని చెప్పాను మన భవిష్యత్తును దేవుడు అరచేతిలో చెక్కాడు నాలాటి వ్యర్థమైన జ్యోతిష్యమును నమ్మువారుండుటను బట్టి మేము బ్రతికేవారము.

ప్రసంగి 8:7 సభవింపబోవునది నరులకు తెలియదు అది ఎలాగు సంభవించునో వారికి తెలియచేయువారెవరు? ప్రమాదములో ఉన్న మాకు ప్రమాదము వాటిల్లింది. నా ప్రక్కవాడు క్రింద పడగా నడుము నుండి విరిగి ముక్కలుగా రక్తపు మడుగులో ఉన్నాడు. ఆ క్షణంలో ఎందుకో నా నోటి నుండి ప్రభువా అనే మాట వచ్చింది. ఆ ప్రభువే నన్ను సజీవంగా నిలిపి రక్షించి ప్రాణమిచ్చాడు. నా కాలు అడుగు భాగం మాత్రం తీవ్రంగా గాయమయింది. యేసయ్యా నన్ను కనికరించి రక్షించు అని మరలా అరిచాను.

ఆ క్షణంలో రోడ్డు ప్రమాదాన్ని గుర్తించి పోలీసులు వచ్చారు. ఇద్దరు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారని ఆ రోజు వార్త పత్రికలలో ప్రచురించారు. మిగిలిన వారు ఆసుపత్రిలో చేర్చబడినారని వచ్చింది. వారిలో నేను ఉన్నాను. తప్పిపోయిన కుమారుడు జీవితంలో తప్పిపోయిన రీతిగా తండ్రి చెప్పినట్లుగా లోకాశలకు చనిపోయినట్లుగా తప్పిపోయి బ్రతికాను. దేవుని వాక్యం ద్వారా మాట్లాడారు. భయంకర శ్రమ అనుభవించాను. గతంలోనొకరు గిడియన్ బైబిలు నాకు ఇచ్చినందున దేవుళ్ళలో ఒకరని తలంచుట పరిపాటి. ఆ క్షణంలో ఆ దేవుడే రక్షించుటకు సమర్థుడని నమ్ముటకు నా నోట నుండి యేసు పేరు పలికించి బ్రతికించారు. ఆ దేవుని నమ్ముకొనుటకారంభించాను. ఒక వారము గడిచిన తరువాత నా కాలు అడుగు భాగంలో ఎముక కనిపించింది. కాలు ఆపరేషన్ చేసి తీసివేస్తామన్నారు. నాకు చికిత్స చేయు డాక్టరు క్రైస్తవుడు ఆయన పేరు అంబేద్కరు. నేను భయంతో నా కాలు తీసివేయ వద్దని బ్రతిమిలాడాను. యేసు నామంలో ప్రార్థన చేయుటకు ఆరంభించాను. చాలా కాలము ఆసుపత్రిలో వైద్యము చేయించుకొనవలసి వచ్చింది. కాలు తీయలేదు గాని రెండు నెలలు ఆసుపత్రిలో గడిపాను. ప్రక్క జనులను చూచి బాధపడుట కంటె ఆకాశంవైపు కనులెత్తి ప్రార్థించు సదావకాశంగా భావిస్తే ప్రభువే లెక్క లేని అనుభవాలను ఇచ్చి ఆయన చిత్తం తెలుపుటకు ఇష్టపడతాడని నమ్మినపుడే స్వస్థత శ్రీఘ్రముగా లభిస్తుందని దృఢంగా నమ్మాలని అభిప్రాయపడ్డాను. మారుమనసు పొంది బాప్తిస్మం తీసుకున్న తరువాత నా పేరు తిమోతిగా మార్చారు.

నూతన జీవితం ఆరంభించుట : కల్లబొల్లి మాటలతో జ్యోతిష్యం చెప్పి డబ్బులు సంపాదించి బ్రతుకుటలో నిజమైన నెమ్మది శాంతి సమాధానము లభించవు గాని క్రొత్తగా జీవిస్తే జ్యోతిష్యుల మధ్య నమ్మకముగా క్రీస్తు కొరకు జీవించాలని ప్రభువు తెలిపాడు. కలల ద్వారా వివేకము నేర్పించాడు. పాస్టరుగా ఉండాలని బోధించారు. నా భార్యకు నేను గొఱ్ఱెల కాపరిగా ఉన్నట్లు కలలో చూపించగా సేవకు సిద్ధం కావాలని తెలిపినట్లు స్పష్టంగా గ్రహించాను. నేను సాక్ష్యం చెప్పుటకు ఆరంభించగానే నా తోటివారంతా మా జీవనానికి ఆటంకంగా ఉన్నావని మా కడుపుపై కొట్టావని చాలా నిందించారు. నీవు చేస్తున్న పని

మాని క్రొత్త మతంలో చేరావని వెలివేశారు. వేడుకలకు పిలవడం మానివేశారు. నేను ధైర్యంగా వారికి సమాధానం చెప్పాను. దేవుడు నాతో చెప్పినదే చేస్తాను. క్రైస్తవులు మతం మార్చేవారు కాదు దేవుడే మనుష్యుల మనస్సు మారుస్తాడు. జెకర్యా 9:13 దేవుని హస్తము సమస్తమును సాధ్యపరచగలదు. నాకు దేవుడు ఇచ్చిన ప్రతి కల దర్శనం నెరవేరింది. గతంలో త్రాగుబోతునైన నన్ను దేవుడు రక్షించాడు. త్రాగుడుకు దూరం చేశాడు. శ్రేష్టమైన దైవ గ్రంథంలో అమూల్యమైన సత్యాలు బయలు పరిచాడు. వాక్య పరిచర్యలో మెళకువలు అందించారు. సిలువను మోసుకొని సువార్తను చేపట్టి యేసును వెంబడిస్తూ జీవించుట ఎంత భాగ్యము ఇచ్చావు ప్రభువా అని పలు ప్రాంతాలలో క్రీస్తును ప్రకటించుటకు ఆరంభించాను. నా సాక్ష్యం ద్వారా కొందరు క్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. కొన్ని శ్రమల ద్వారా ఆయన కట్టడలను నేర్చుకొను భాగ్యమిచ్చారు. దేవునికే సదా స్తుతి చెల్లిస్తున్నాను.

ప్రియ చదువరీ, నామకార్థమైన క్రైస్తవ జీవితం వ్యర్థం క్రీస్తును ఆత్మతో సత్యముతో సేవించి ఆరాధించి నిన్ను వలె నీ పొరుగువానిని ప్రేమించి అగ్నిలో నుండి లాగినట్లు వారిని రక్షించాలి. వారి కొరకు ప్రార్థన చేయాలని నా మనవి. దేవుడు మీకు తోడై నడిపించును గాక. ఆమెన్.

# 24. నేను నా జీవితాన్ని క్రీస్తు సేవకై అంకితం చేసుకున్నాను

రెవ. బి.యన్. ఫిలిప్స

"నన్ను నిరాకరించి నా మాటలు అంగీకరింపని వానికి తీర్పు తీర్చువాడొకడు కలడు". యోహాను 12:48

"ఎవరిని నీతిమంతులుగా తీర్చెనో వారిని మహిమపరచెను" రోమా 8:29




ప్రభువు పాదములకు నమస్కరించి నా సాక్ష్యం వివరించుచున్నాను. నేను ఒక అన్య కుటుంబంలో జన్మించాను. గతంలో ప్రతి కుటుంబంలో ఎక్కువ మంది జన్మించినట్లు మా కుటుంబంలో 8 మందిమి జన్మించాము. నాకు ముందు ఇద్దరు అక్కలు నా తరువాత 5 మంది తమ్ముళ్ళు. ఇద్దరి అక్కల వివాహం చిన్న వయసులో జరుగుట వల్ల నేనే పెద్దవాడిగా ఉండేవాడిని. నా తల్లి చాలా ప్రేమగా పెంచింది. చాలా బాగా చదువకోవాలని కోరేది. నేను 1949వ సం॥లో 11సంవత్సరాల వయసు ఉండినపుడు మా ప్రక్క ఇంటివారు క్రీస్తును నమ్మినవారు. రాత్రిపూట పాఠాలు నేర్పించేవాడు నేను వెళ్ళి చదువుకొనేవాడిని. నాతో పాటు ఉన్న పిల్లలకు క్రీస్తును గూర్చిన పాటలు నేర్పించేవాడు. మా కుటుంబంలో పేదరికంలో జీవించేవారము గనుక ఏదో ఒక దేవుడు కావాలనే ఆశ ఉండేది. నా తోటి వారంతా రక్షణ పొంది నీటి బాప్తిస్మం పొందుట చూచి నేను కూడ సిద్ధపడి బాప్తిస్మం తీసుకొని క్రైస్తవుడ నయ్యాను. నాకు చాలా ఆనందంగా ఉండేది. విగ్రహారాధికుడైన మా నాన్న చాలా మండిపడ్డాడు. నాకు కష్టాలు ప్రారంభమయ్యాయి. 1954వ సం॥లో నా తల్లి మరణం నన్ను చాలా దు:ఖానికి గురిచేసింది. నా చదువు అర్ధాంతరంగా ముగించవలసి వచ్చింది. మా తండ్రి కూలీ జీతంతో పోషించుటకు చాలా బాధపడేవాడు. ఇది గమనించిన దైవజనుడు నా గురించి ఆలోచించేవాడు. మా నాన్నమ్మ ఇంటింటికి వెళ్ళి అన్నం తెచ్చి మా కడుపు నింపేది. నేను అన్నం మా తమ్ముళ్ళకు పెట్టి పస్తు

ఉండేవాడిని. దేవుని నమ్మినందుకు నాకు శ్రమలు వచ్చాయని నిందించారు. పేదరికము నుండి తేరుకొనుట : నన్ను క్రీస్తుకు పరిచయం చేసిన ఇస్సాకు మాస్టరు ఒక క్రైస్తవ ఇంటిలో నీళ్ళు మోయుటకు కూలీకి పెట్టారు. దయతో టీ కూడా ఇచ్చేవారు కాదు గానీ రోజుకు 40 పైసలు ఇచ్చేవారు. ఆకలితో నీరసంతో నీళ్ళు మోయగా కుండ పగిలితే క్రొత్త కుండ కొనమన్నారు. పనివాడు దయ చూపి సహాయం చేసేవాడు. వారు వేరే ఊరికి వెళ్ళగా మరొక మిషనరీ ఇంట్లో పనికి కుదిరాను. వారు క్రీస్తు ప్రేమ గలవారు నాకు బట్టలు కుట్టించి ఆదరించి మా గుడిసె చూచి దయతలచి మా తమ్ముళ్ళను నన్ను చదివించ దలిచారు. ప్రభువు దయను బట్టి కొంత జ్ఞానం పొందాము. నాన్న మాత్రం ఇతరుల సహాయం పొందుటకు నిరాకరించాడు. మిషనరీ ఇంటి వంట పాత్రలు కడుగు పని నుండి వంట చేయుట నేర్చుకున్నాను. మరొక మిషనరీ ఇంటికి పంపగా వారు నాకు బైబిలు జ్ఞానం బోధించారు. శ్రద్ధతో నేర్చుకున్నాను. 1956లో దైవజనులు బాధ్యత తీసుకొని ఒక పాస్టరు గారి బంధువుల అమ్మాయితో వివాహం జరిపించారు. పెండ్లి ఖర్చులు విశ్వాసులే భరించారు. స్వల్ప జీతంతో పని చేస్తూ చాలనందున ఆదిలాబాదు చేరి పని నేర్చుకొని టెలిఫోను ఆపరేటరుగా పని ఆరంభించాను కాని జీతం చాలలేదు. ఒక బంగ్లాలో వంట పని చేయుటకు పనికి కుదిరాను. ఆ యజమానురాలు కఠినంగా కనిపించింది. నా వంట రుచి చూచి నన్ను వంట పనివానిగా స్థిరపర్చింది. భయంతో పని చేసేవాడిని. దేవుని ప్రేమించి వాక్యం చదివి క్రమంగా ప్రార్థన చేసేవాడిని. ఆమె బదిలీ అయి వెళ్తూ కొన్ని సామాన్లు బహుమతిగా ఇచ్చింది. 1965 నుండి ఘట్‌కేసర్ స్థానిక సంఘంలో పరిశు ద్ధులతో స్థానిక సహవాసం కలిగి ఉండేవాడిని. నాకు నా తోబుట్టువులకు సహాయపడిన మిషనరీ రెవ. ఎపఫ్రా అయ్యగారి సహకారం దేవుని ప్రేమ వల్ల జరిగినది గనుక స్తుతించేవాడిని. డబ్బులు లేక మందులు వాడలేక ఒక తమ్ముడు మరణించాడు. ఇద్దరు దైవ సేవకులుగా దైవ సేవలో ఉన్నారు. నా పెద్ద కుమార్తె ఎస్తేరు కుమారుడు దావీదు తరువాత స్టీఫేన్, మూడవ కుమారుడు దానియేలు నాలుగవ కుమారుడు యోనాతాను చివరి కుమార్తె ఫ్రాన్సీనా అందరిని దేవుడు దీవించి తన సేవలో వాడుకుంటున్నారు. 1998లో నా పని నుండి రిటైర్డ్ అయ్యాను. పెన్షను డబ్బుతో సంఘము నిర్మించాలని ప్రభువు

ప్రేరేపించాడు. గతంలో పేదరికంలో గుడిసెలో నివసిస్తూ వస్త్రములు లేక ఆహారం కరువైన నన్ను లక్షలకు వారసునిగా చేసి మందిరము కట్టి దేవుని సేవించాలని ప్రార్థించాను. తమ్ముడు కూడ ఆర్థిక సహాయం చేశాడు. నా కుమారుడు అల్లుళ్లు సహాకరించారు. 1999 ఫిబ్రవరి 24వ తేదిన సంఘ నిర్మాణం పూర్తి అయి ప్రతిష్టత జరిగింది. ప్రభువు వాగ్దానం ఇచ్చి 22 సం॥ తరువాత నెరవేర్చి నన్ను సంతోషపెట్టారు. దేవుడు తగిన సమయమందు మిమ్మును హెచ్చించునట్లు తన బలిష్టమైన చేతుల క్రింద దీనమనస్కులై యుండుడి. నేను తగ్గింపుతో దేవుని సేవించినందుకు నన్ను స్థిరపరచి దేవుని సేవించు భాగ్యము ఇచ్చిన యేసయ్య గొప్ప దేవుడు.

దేవుడు అందరిని దీవించును గాక. ఆమెన్

# 25. నా జీవితాన్ని అద్భుతాల నిలయంగా మార్చిన నా రక్షకుడు క్రీస్తు

**డాక్టరు. యం.డి. పాల్ తమిళనాడు**

**"అయినను ఏవేవి నాకు లాభకరములై యుండెనో వాటిని క్రీస్తునిమిత్తము నష్టముగా ఎంచుకొంటిని. నిశ్చ యముగా నా ప్రభువైన యేసుక్రీస్తునుగూర్చిన అతిశ్రేష'మైన జ్ఞానము నిమిత్తమై సమస్తమును నష్టముగా ఎంచుకొను చున్నాను" ఫిలిప్పీ 3:7-8**

ప్రభువు నామములో శుభములు.



పరిచయం : నా జీవితంలో దేవుడు చేసిన దానిని గురించి సాక్ష్యమిచ్చుటకు ఇవ్వబడిన తరుణముకొరకు దేవునికి స్తోత్రము. నేను ఒక నామకార్థ క్రైస్తవ కుటుంబంలో జన్మించాను. నా బాల్యం తమిళనాడులోని తిరునల్వెలి జిల్లాలో గడిపాను. నా యవ్వనంలో దేవునిని వెంబడించక వ్యర్థంగా గడిపాను. దేవుని కట్టడలను నేర్చుకొనుటకు ఆసక్తి చూపలేదు. నైతిక విలువలు ఆలోచించక పైకి భక్తిగలవాడిగా ఉండి వేషధారణ జీవితం జీవించాను. బాల్యం నుండి బహు గర్వంతో ప్రవర్తించేవాడిని. నా తల్లి న ఆప్రవర్తనను గమనించి తగ్గింపు కలిగి జీవించమని హెచ్చరించేది. నన్ను విగ్రహారాధన అనే చీకటి ఆవరించింది. నేను చదువుకొని గొప్పవాడిని అవ్వాలి అనుకొనేవాడిని. మద్రాస్ విశ్వ విద్యాలయంలో పరిశోధనల ద్వారా 4 మాస్టరు డిగ్రీలను పొందాను. సంపన్న కుటుంబంలో ఉన్న వనితతో నా వివాహం జరిగింది. దేవుని కృప తల్లి ప్రార్థన వల్ల విద్యాశాఖకు అధికారిగా పదవిని స్వీకరించాను. జిల్లాలో అధికారిగా చాలా అతిశయించేవాడిని. నాకు ముగ్గురు పిల్లలు కలిగారు. మరింత గొప్ప కావాలనే ఆశతో అమెరికా వెళ్ళె అవకాశం పొందాను. నేను అమెరికాలో న్యూయార్కు పట్టణంలో ఉండేవాడిని. ఆ రోజులలో నాకొక గొప్ప శోధన రాగా నేను పతనమయ్యాను. నా భార్యకు వ్యతిరేకంగా పాపంలో పడిపోయాను. వాత వేయబడిన మనస్సాక్షితో నా మనోనేత్రాలకు గ్రుడ్డితనం

ఆవరించింది. ఏది అర్థము కాలేదు. ఈ లోక రీత్యా తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వంలో, కేంద్ర ప్రభుత్వంలో అత్యున్నత పదవులను అలంకరించాను. మొదటిగా రాష్ట్ర ఉన్నత శాఖకు డైరెక్టరుగా, అనతికాలంలోనే తమిళనాడు పాఠ్య పుస్తక సొసైటికీ మేనేజింగ్ డైరెక్టరుగా నియమించబడ్డాను. భారత ప్రభుత్వ విద్యా శాఖలో ఉప సలహదారుగా పని చేశాను. చాగ్లా విద్యా కమీషన్ మెంబరుగా సెక్రెటరీగా కూడ పని చేశాను. మానవ మేధా సంపత్తిని దైవ జ్ఞానముతో సరిపోల్చలేనని త్వరగా గ్రహించాను.

ఆకాశము భూమికి పైగా ఎంత ఎత్తుగా ఉన్నదో మీ మార్గముల కంటె నా మార్గములు మీ తలంపుల కంటె నా తలంపులు అంత ఎత్తుగా ఉన్నవి అని బైబిలు సెలవిస్తుంది. యెషయా 55:9

సౌలు కూడ జ్ఞానముతో ఎన్నో విషయాలు వెదకిననూ సమస్తం నష్టంగా ఎంచాడు. చదువు జీవిత సమస్యలను పరిష్కరించదని అమోఘమగు జీవిత సత్యాన్ని స్వీయానుభవంతో తెలిసికొనగలిగాను.

అమెరికా నుండి తిరిగి వచ్చిన తరువాత మద్రాసులోని సైదాపేటలో ఉన్న టీచర్సు ట్రైనింగు కళాశాలకు అధ్యాపకునిగా ప్రిన్సిపాల్‌గా ఉండి సాక్షిగా జీవించాను. నా సాక్ష్యము మళయాళం, తమిళం, కన్నడ భాషలలో తర్జుమా చేయబడింది. నవీన మనస్తత్వ గ్రంథము అనే పుస్తకము రచించాను. అయిననూ ప్రతి అనుభవం వ్యతిరేకించింది. ఆత్మ సంబంధమైన చీకటిలో ఉన్నందున ఇతరులను సరిగా అర్థం చేసుకొనలేక పోయేవాడను. ఎంత ప్రగతి సాధించినా నా ఇంటిలో నెమ్మది లేదు. నా బిడ్డలు రోగ గ్రస్థులయ్యారు. నా రాబడిలో ఎక్కువ భాగం వైద్యం కొరకు వినియోగించవలసి వచ్చేది. నా డిగ్రీలు నాకు సహాయం చేయలేదు. నాకు రావాల్సిన ప్రమోషన్ ఇతరులు అందుకున్నారు. నిరాశతో నిండినవాడనై వ్యాధి గ్రస్తుడనయ్యాను. నా శరీర ఉష్ణోగ్రత క్రిందికి పడిపోవుచుండుట చేత వైద్యులు నాకు సహాయం చేయలేకపోయేవారు. క్రైస్తవ పారంపచారాలతో ఉన్నవారు నాకెట్టి సమాయము చేయలేకపోయారు. నీకు పరలోకముందని భ్రమ కలిగించేవారు. ఆ రోజుల్లో మద్రాసులో లేమన్ ఎవాంజిలికల్ ఫెలోషిప్‌లో ఎన్. డానియేలు గారు గొప్ప దైవజనులు ప్రార్థనాత్మ తో నింపబడి పరిశుద్ధాత్మ శక్తితో ఉజ్జీవంతోనిండిన ఒక ప్రసంగమును విను అవకాశము లభించింది. ఆయన నాతో నా పాపములతో సూటిగా

మాట్లాడినట్లు స్పష్టంగా గ్రహించగలిగాను. యవ్వనుడా మన సమస్యలకు మనమే పూర్తి బాధ్యత వహించాలని ఎరుగుదువా? దేవునిని ఎన్నడు నిందించరాదు. ప్రతి దానికి మనమే బాధ్యులం. పశ్చాత్తాపంతో నీ పాపములు కన్నీటితో ఒప్పుకోవాలి. దేవుని వైపు తిరిగి పాపము మానుకోవాలి. నా పరిస్థితి గమనించి నన్ను హెచ్చరించి నా కొరకు ప్రార్థన చేశారు. బైబిలులో వాక్యాలను తీసి చదివి వినిపించారు.

"అతిక్రమములు దాచిపెట్టువాడు వర్ధిల్లడు, వాటిని ఒప్పుకొని విడిచిపెట్టువాడు కనికరం పొందును". దేవుడు నాతో మాట్లాడాడని నమ్మాను. క్రీస్తు సిలువలో నా పాపముల కొరకు ప్రాయశ్చిత్తము చెల్లించాడని గ్రహించాను. సిలువ చెంతకు చేరినపుడే నా కలుషములు కడిగివేస్తానన్న క్రీస్తు ప్రేమను ఆశ్రయించాను. ఆయనే నా నిజ స్వభావమును గ్రహంచేటట్లు చేశారు. క్రీస్తు పరిశుద్ధాత్మ ద్వారా ఒప్పింపబడి క్షమాపణ కోరి గొప్ప తగ్గింపుతో గర్వము విడచి కన్నీటితో ప్రార్థన చేశాను. నా పాపములకై క్రీస్తు గాయపర్చబడి నా సమాధానార్థమైన శిక్ష ఆయన మీద పడెను దేవుని ప్రేమ కలిగిన హృదయము నకు వ్యతిరేకముగా లోతుగా పాపం చేసి నొప్పించానన్న గ్రహింపు నాకు కలిగినది. నా పాపములను ఒప్పుకొని దేవునిని, నా భార్యను, తల్లిదండ్రులను క్షమాపణ కోరాను. ఇతరులకు సంబంధించిన అనేక వస్తువులు నా దగ్గర ఉన్నందున వాటిని తిరిగి ఇచ్చివేశాను. దశమ భాగం దేవునిదని మనస్సాక్షితో దేవునికే ఇచ్చాను. నా పాపములు క్షమించబడిన నిశ్చయత కొరకు ప్రార్థించాను. వాక్యం ద్వారా జవాబు అనుగ్రహించారు. 1పేతురు 2:25, యిర్మియా 33:8 లో "మీరు గొఱ్ఱెల వలె దారి తప్పితిరి గాని ఇప్పుడు మీ ఆత్మల కాపరి అధ్యక్షుడైన ఆయన వైపు మళ్ళియున్నారు.

వారు నాకు విరోధముగా చేసిన పాపదోషము నిలువకుండా వారిని పవిత్ర పరతును. వారు నాకు విరోధముగా చేసిన పాపాలను క్షమించెదను. ఈ గంభీరమైన సత్యవాక్కులతో ప్రభువు నా దోష నివారణ చేసి నిశ్చయతతో చాలా ఆనందంతో నింపబడగా దేవుని స్తుతించి ఘనపరిచాను. నా జీవితం ప్రగతి పథంవైపు మళ్లినది. పురుగులు తినివేసిన పంటను ఇస్తానన్న వాగ్దానమును బట్టి నా బిడ్డలకు మంచి ఆరోగ్యము లభించింది. ఉద్యోగంలో ప్రగతితో ప్రమోషను పొందాను. జీతము సరిపోయిన తృప్తి చెందాను. నా

భార్య బిడ్డలు మారుమనస్సు పొందారు. నా భార్యతో కోల్పోయిన సమాధానము తిరిగి పొందాను. దేవుని వాగ్ధానాలను స్వతంత్రించుకోగలిగాము. కీర్తన 18:17 బలవంతులైనవారు నన్ను ద్వేషిస్తున్నవారు నాకంటె బలిష్టులైనవారు యుండగా వారి వశము నుండి నన్ను రక్షించాడు. విశాలమైన స్థలమునకు నన్ను తోడుకొని వచ్చెను. నేను ఆయనకు ఇష్టుడను గనుక నన్ను తప్పించెను. నా మామ గారి యొద్ద నుండి పొందిన కట్నం తిరిగి ఇచ్చాను. భార భరితమైన బాధ్యత గల విద్యా డైరెక్టరుగా ఉండగా దైవ సేవకులు, విశ్వాసులు చాలా భారంగా ప్రార్థన చేసేవారు. 6 లక్షల మంది విధ్యార్థులు నా ఆధర్యంలో పోషింపబడ్డారు. ఈ పథకము అమెరికాకు చెందిన కేర్ సంస్థ మరియు రాష్ట్ర ప్రభుత్వ సహాయం చేశారు. ఈ సహాయం విదేశాలనుండి హార్బరుకు వచ్చిన గోధుమలు కరువు ప్రాంతమైన రాజస్థాన్‌కు మద్రాసు నుండి మరలించుట వల్ల దిగ్ర్భాంతి చెందాను. నాకు నిందతో పాటు బిడ్డలంతా నష్టపోతారని కన్నీటితో ప్రార్థన చేశాను. నా దీన ప్రార్థన దేవుడు ఆలకించారు. నా పరిచర్య కాలమంతా దేవుని హస్తం నాపై ఉండి సహాయం చేసిన నా రక్షకుడు స్తుతికి పాత్రుడు.

ముగింపు : నా పదవి విరమణ సమయంలో బాధ్యతలుండుట వల్ల మరలా అదనపు ఉద్యోగం చేయు శోధన రాగా ప్రార్థించాను. విధ్యార్థుల మధ్య వారి జీవితాలు క్రీస్తు వైపు మరల్చాలని క్రీస్తు నాకు బోధించారు. దేవుని చిత్తాన్ని గ్రహించి వాక్య బోధ పని నేటికీ కొనసాగిస్తున్నాను. నా రాబడిని దేవుడు బహుగా దీవిస్తున్నాడు. నా బిడ్డలను దీవించారు. చివరిగా నా సాక్ష్యంలో జీవం గల దేవుని పట్ల నాకున్న విశ్వాసం గొప్ప విమోచన శక్తి నన్ను నిలబెట్టింది నాకుమార్తెలు 5 మందికి దేవుడు ఘనంగా వివాహాలు జరిగించాడు. కట్నం లేకుండా వివాహాలు చేసుకున్నారు. దేవుడు నాకు తోడుగా ఉండి నడిపించారు. దేవునికే సదా మహిమ కలుగును గాక. ఆమెన్

# 26. క్రీస్తును రక్షకునిగా స్వీకరించిన తరువాత నా జీవితాశయాలు మారాయి

**సూర్య, మద్రాసు**

**"నేనే మార్గమును సత్యమును జీవనమైయున్నాను" యోహాను 14:6**



పరిచయం : ప్రభువు నామంలో మీకు శుభములు. నా పేరు సూర్య నేను సినిమా యాక్టరుగా ఉన్ననూ క్రీస్తు కొరకు ప్రత్యేకింపబడిన వ్యక్తిగా ఉన్నానని ధైర్యముగా చెప్పగలను. నా క్రైస్తవ విశ్వాస జీవితానుభవాలను మీకు చెప్పాలనే ఆశతో ఉన్నాను. గతంలో చాలా భయంకర అలవాట్ల నుండి క్రీస్తు నన్ను తప్పించారు. నా జీవితాన్ని పరీక్షించుకొనగా సినిమా రీళ్ళవలె నా పాప జీవితాన్ని క్రీస్తు స్పష్టంగా చూపించగా కన్నీరు పెట్టుకున్నాను. సినిమాలు చూచుట మానివేశాను. సినిమా చూచు 3 గంటల సమయంలో క్రీస్తుతో గడపుట నాకు ఆహ్లాదకరంగా తోచింది. గతంలో రోజుకు రెండు సినిమాలు చూచేవాడిని. ప్రతి వ్యసనం నుండి విడిపించబడ్డాను. క్రైస్తవులు కొందరు ఒకే తప్పు చేస్తున్నారు అది దేవుడు అర్థం చేసుకొనగలడనే భ్రమలో ఉన్నట్లుగా గమనించాను. ఆ ఒక్క వ్యసనమును బట్టి నరకం తప్పదని తెలిసికోవాలి. రక్షణ స్థిరత కలిగి దేవుని సన్నిధిలో వాక్యం ప్రార్థన సహవాసంలో ఆత్మీయంగా ఎదుగుచున్నందున కొన్ని సార్లు బైబిలు కోర్సు చదువుకొని సువార్త చాటించే పాస్టరుగా మారాలని ఆశించేవాడిని. సినిమా రంగం చెడ్డదని అనేకుల అభిప్రాయం ప్రభువు సూటిగా నాతో మాట్లాడారు. సినిమా రంగంలో ఉన్న వ్యక్తులకు ఏ పాస్టరు వెళ్లి ధైర్యంగా సువార్త చెప్పగలడు. నాలో మారిన జీవితం ద్వారా సువార్త చెప్పాలని సూటిగా బోదించాను. ఒక దర్శకుడు సినిమా షాట్ తీస్తున్న సమయంలో ఒక మూల కొందరు వ్యక్తులతో యేసు లేకపోతే పరలోకం లేదు అని చెప్పసాగాను. షాట్ తీస్తున్న దర్శకుడు నా దగ్గరకు వచ్చాడు. క్రీస్తును నమ్మిన వారంతా ఈ రీతిగా ఎందుకు బెదిరిస్తారు. అని ఎగిరిపడ్డాడు. నేను సాధ్యమైనంతా ప్రశాంతంగా ఏదైనా సంతోషకరమైన సంఘటన మీ జీవితంలో సంభవిస్తే చెప్పకుండా ఉండగలరా అని అడిగాను

అందరితో పంచుకుంటారు కదా. నేను క్రీస్తును రక్షణ ఆనందాన్ని తట్టుకోలేక ప్రతి వ్యక్తితో చెప్పాలని ఆరాటపడుతున్నాను అని చెప్పాను. సంధర్భం లేకుండా ప్రతిచోట మీరు క్రీస్తును గురించి చెబుతూనే ఉంటారు. అందుకే నాకు అసహ్యంగా ఉంటుందని విమర్శించారు. దేవుని ముందు తగ్గింపుతో తలవంచుట ప్రార్థన చేయుట నేర్చుకున్నాను. నా జీవితంలో గణనీయమైన మార్పు తెచ్చారు. ఆ రాజకీయ నాయకుడైన గొప్ప దైవజనుడైన పొగడరాదు గతంలో దర్శకునితో దొంగ మాటలు చెప్పి పొగిడితే సరదాపడే తత్వం మానుకున్నాను. ముఖ్యంగా ఈ లోకంలో వేటిని ప్రేమించరాదని బైబిలు వివరిస్తుంది. లోకాన్ని ప్రేమించుట ఏమి చేస్తారో అది అవలంబించుట పిల్లలు పెద్ద చదువులు చదవాలి. విదేశాలలో స్థిరపడి ధనం సంపాదించాలనే ఆశయం కలిగి ఉంటే అదే లోకాశ అనవచ్చు. నా బిడ్డలకు ఆ విధమైన ఆశలు దూరపరచి ఎంత మంచివారిగా జీవించాలో నేర్పుతున్నాను. యేసును పోలి ఎలా జీవించాలో తెలిసికోవాలని హెచ్చరికతో నేర్పుచున్నాను. వారు అమెరికా వెళ్ళాలని విసా కొరకు ఆశిస్తే మీ నాన్న మరణించింత అని చెప్పాను. అక్కడికి వెళ్ళి దేశాన్ని గౌరవిస్తూ భారత్ మహాన్ అనే మాటలు మోసం. దొంగ మాటలు అని నా నమ్మిక. నా దృష్టిలో నాకు అత్యంత ప్రీతిపాత్రమైన వాక్యం సంతుష్టి సహితమైన దైవ భక్తి లాభదాయకము. అంటే ధన్యమైన జీవితము తృప్తి కలిగి ఉండుట ఈ లోకంలో స్నేహం కావాలా? దేవునితో స్నేహం కావాలా? ఈ రెండిటిలో నాకు దేవునితో స్నేహం చేయుట అవసరమని తోచింది. నా రెండు కార్లు అమ్మివేశాను. 10 వేలు అద్దె వచ్చే ఇల్లు అమ్మి వేశాను. డబ్బులున్నప్పుడు మనశ్శాంతి లేదు. డబ్బులు లేనపుడు మనశ్శాంతితో ఆనందంగా జీవిస్తున్నాను. ఈ లోకంలో అతి ప్రాముఖ్యమైనది బంగ్లాలా? డబ్బా? బంగారమా? పదవియా? యోబు చెప్పినట్లు నగ్నంగా భూమిపైకి వచ్చాము మరణించాక ఏమి తీసుకొని వెళ్ళలేము. అన్ని సంపాదించి ఆత్మను కోల్పోతే ఏమి లాభం. దేవుడు సజీవుడు నిజమైన రక్షకుడు 40 మందిచే వ్రాయబడిన బైబిలు వాక్యం పరిశుద్ధ గ్రంథం చదివి ప్రార్థించి నిత్య జీవాన్ని అందరూ పొందాలని ప్రార్థిస్తున్నాను. ఆమెన్.

# 27. రౌడి షీటరుగా నున్న నన్ను క్రీస్తు ప్రేమతో రక్షించి సాక్షిగా నిలిపారు

**రాజేష్ కన్నా**

**"దేవా పాపినైన నన్ను కరుణించుము" లూకా 18:**

పరిచయం : ప్రభువు నామంలో మీకు వందనములు.




నా పేరు రాజేష్ కన్నా హిందూ ఆచారాలలో జీవించాను గాని పుట్టుకతో క్రైస్తవుడనే నా పాప జీవితం వల్ల పెద్దవారిని బెదిరించి రౌడిగా జీవిస్తూ మనుష్యులందరిని భయపెట్టేవాడిని. చాలా గర్వముతో జీవించుచూ ప్రతి వ్యక్తిని తూలనాడుటను బట్టి పెండ్లి చేసి బాధ్యతలను మోపినచో సరి కాగలనని నా తల్లిదండ్రులు బాగా ఆలోచించి 10వ తరగతిలోనే పెండ్లి నిర్వహించారు. నా కఠిన స్వభావము ప్రేమ హీనత తట్టుకొనలేక నన్ను వదలి నాభార్య వెళ్ళిపోయింది. నేను పాలకొల్లులో రౌడిగా పేరుమోసాను. హిందూ స్నేహితులతో బహిరంగంగా జరిగే విగ్రహారాధనలు ఊరేగింపులలో పాల్గొని క్రైస్తవులను హేళన చేస్తూ దైవ జనులను దూషించుచు జీవించసాగాను. దేవుడే లేడని వాదించేవాడిని. పగలంతా అందరితో మాట్లాడి అల్లరిగా తిరుగుచూ బెదిరిస్తూ భయం లేని స్థితి గడిపేవాడిని. మొదటి భార్య విడిచి వెళ్ళిన 10 సం॥ తరువాత మరలా పెండ్లి చేశారు. బాధ్యతలు తెలియగానే నాకు గర్వముతో నిండి దూషిస్తూ, హింసిస్తూ, కొట్టి బాధిస్తూ దుర్వ్యసనాలకు బానిసనై రెండవ భార్యను కూడ పోగొట్టుకొని ఒంటరినయ్యాను. రోజంతా రాజాగా గడిపి రాత్రి ఇంటికి చేరినపుడు చాలా ఒంటరితనం ఆవరించేది. నాకు ఎవరు దిక్కులేరా? నన్ను ప్రేమించేవారు ఎవరు లేరా? భార్య పిల్లలతో అందరూ ఆనందంగా ఉంటే నాకే ఈ గతి రావాలా? అని దిగులుతో రాత్రంతా 50 సిగరేట్లు త్రాగేవాడిని. నిద్రకు దూరమై బాధతో బ్రతికేవాడిని. జనం, పలుకుబడి, వాహనాలు, అంగబలం, డబ్బు ఉండిననూ శాంతి లేదు ఊరు వాడ అంతా అల్లరిపాలయ్యాను. నవ్వు లేని చీకటి జీవితాన్ని గడిపాను. గమ్యం తెలియని స్థితిలోనే ఉన్నాను. నేను బాల్యంలో క్రైస్తవ కుటుంబంలో పుట్టిననూ

ప్రార్థనా జీవితం లేదు. బైబిలు పఠనం గురించి తెలియదు. సభలలో దైవజనుల ప్రసంగాలు వినుట వల్ల నేను దేవుని గురించి ఆలోచించసాగాను. పరధ్యానంగా సెల్ ఫోను పట్టుకొని దూరంగా ఉండి చూచేవాడిని. రాజమండ్రిలో దేవుని సేవలో ఉన్న జాన్‌వెస్లీ గారు మా ఊరిలో బహిరంగ సభలు నిర్వహించారు. అందరు ఆయన గురించి గొప్పగా జ్ఞానంగా ఆత్మీయంగా బోధిస్తాడని దేవుడు నన్ను తన బిడ్డగా చేసుకొనదలచి నాకు వాక్యం విను బుద్ధి పుట్టించి మైకులో గంభీరంగా చెప్పుచున్న వాక్యం నాకొరకే నని తలంచాను. దేవుడే దైవజనుని ద్వారా నాతో మాట్లాడి నా పాత జీవితాన్ని తారుమారు చేయదలిచారని పూర్తిగా వాక్యానికి లోబడి విశ్వసించాను. మీరు దేవుని ఆలయమైయున్నా రనియు దేవుని ఆత్మ మీలో నివసించుచున్నాడనియు మీరెరుగరా? ఎవడైననూ దేవుని ఆలయమును పాడు చేసిన యెడల దేవుడు వానిని పాడు చేయును. దేవుని ఆలయం పరిశుద్ధమైయున్నది. మీరు ఆ ఆలయమైయున్నారు. దేవుడు మన హృదయాలలో నివసించగోరినపుడు నేను బహు వ్యసనాలకు బానిసనై వ్యర్థంగా జీవించి ఆయన ఆలయాన్ని అపవిత్రపరుస్తున్నానని గ్రహింపు కలిగి పశ్చాత్తాపంతో కన్నీరు కార్చాను. పాపి పశ్చాత్తాపపడి రక్షించబడుట దేవుని చిత్తమైనందున నాలో గొప్ప మార్పు కలిగింది. జాన్ వెస్లీ గారి చేయి తాకాలి అనే ఆశ కలిగింది. ఆయన బోధ విని ఆత్మీయ మేలు పొంది రక్షణానుభవం ద్వారా నమ్మి 2009 జనవరి 9వ తేదిన బాప్తిస్మం తీసుకొని మార్పు గల జీవితాన్ని ఆరంభించాను. నాపై రౌడీషీటరు అభియోగాలన్నీ దేవుడే వారందరి సమక్షంలో తీసివేసి నాలో నూతన శక్తి కలిగించారు. నేను పరిపూర్ణ విశ్వాసిగా క్రీస్తు బిడ్డగా జీవిస్తున్నాను. దేవునికే మహిమ కలుగును గాక.

ప్రియ చదువరీ నీవు ఇంకా రక్షణ పొందనట్లయితే ఇదే అనుకూల సమయం యేసుని నమ్మి పాపాలు ఒప్పుకొని మారుమనసు రక్షణ పొంది నిత్యజీవం పొందగలవని కోరుచున్నాను. ఆమెన్

# 28. చావు గోతి నుండి నన్ను రక్షించి ప్రభువు కొరకు నన్ను సాక్షిగా నిలిపారు

**డేవిడ్ ఎరిక్‌సన్ / మెర్లిన్**

**"నా ప్రాణమా యెహోవాను సన్నుతించుము ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము. ఆయన నీ దోషములన్నిటిని క్షమించువాడు నీ సంకటములన్నిటిని కుదుర్చువాడు" కీర్తనలు 103:2**

ప్రభువు నామంలో మీకు వందనములు.

ప్రభువు నా పట్ల చేసిన అద్భుత కార్యాలను బట్టి లెక్కించలేని స్తోత్రములు ఎల్లప్పుడు చెల్లించుటకు సిద్ధంగా ఉన్నను. దేవుని సన్నిధి కృప మాతో ఉండుటను బట్టి వినయంతో కృతజ్ఞత చెల్లిస్తున్నాను.



పరిచయం : నా పేరు డేవిడ్ ఇరిక్‌సన్ నాన్నగారు కడప వాస్తవ్యులు అమ్మ నాన్న ఒక చెల్లితో హైదరాబాదులో స్థిరపడ్డాము. ఎంతో భక్తి గల క్రైస్తవ విలువలు గల కుటుంబంలో పెంచిన అనుభవంలో సంఘంలో పెరిగాను. హైదరాబాద్‌లో మంచి విద్యను చేశాను. భక్తి గల క్రైస్తవ సాంప్రదాయం గల కుటుంబంలో నుండి వచ్చిన మెర్లిన్ నా వివాహం 1993లో జరిగింది. మాకు ఒక పాపను ప్రభువు బహుమానంగా ఇచ్చాడు. పాప బాగా పాడగలదు. నా భార్య జ్ఞానం గల గృహిణిగా చాలా సమర్థతగా ఇంటిని నడిపిస్తుంది. మారుమనసు అనుభవం గల నా భార్యతో నడిపింపుతో లోతైన భక్తితో మా కుటుంబంలో ఆనందంగా జీవిస్తున్నాము.

అమెరికాలో ప్రేమను పంచే యు.ఇ.సి.ఎఫ్ సంఘం కనుగొని సహవాసంలో సభ్యులమగుట మంచి అద్భుతము. 2012లో అమెరికాలో స్థిరపడిన తరువాత మంచి సంఘంలో సభ్యత్వం కోసం ప్రార్థించి కనిపెట్టాము. ఆదివారం సమీపంలో ఉన్న సంఘానికి వెళ్తున్నప్పటికీ ఇండియాలో ఉన్న

ఆదివారం క్రమము చర్చి కావాలనే ఆశ ఉండేది. నాకున్న అమ్మాయికి సండే స్కూలు సరియైనది కానందున మంచి ఆత్మీయ సత్యాలు బోధించే ఉజ్జీవం గల సంఘం కోసం తపించేవారము. కలలో చర్చిని చూచుట

నా భార్య మెర్లిన్ అనుభవం : కలలో చర్చిని చూచుట ఒక రాత్రి నా భార్య కలలో ఒక అందమైన చర్చిలో ఇండియన్ వస్త్రధారణతో కొందరు వ్యక్తులు శ్రావ్యంగా పాటలు పాడుట కనిపించారు. ముందుగా చక్కగా గుడి గంటలు వినిపించాయి. వారు పాడే పాటలు తెలుగులో ఉండుట చాలా ఆశ్చర్యం కలిగించింది. అత్యానందభరితులమయ్యాము. కొద్ది కాలం తరువాత నాకు రెండు చోట్ల ఉద్యోగం ఆఫర్స్ వచ్చాయి. లాస్ ఏంజిల్స్ మరియు న్యూయార్కు లాస్ ఏంజిల్స్ వెళ్ళుటకు నిర్ణయించుకొనే సమయంలో ఉద్యోగ అధికారి న్యూయార్కు నిర్ణయించుట వల్ల నా భార్య, కూతురు నిరూత్సాహపడ్డారు. అమెరికాలో న్యూయార్కులో నివాసముండుట క్లిష్టమైనపుడు న్యూజెర్సీలో ఉంటూ ఉద్యోగం కొరకు దూరం వెళ్ళుట పరిపాటి. అద్భుత రీతిగా న్యూ జెర్సీలో ఎడిసన్‌లో ఇల్లు దొరికింది. దేవునికి ప్రత్యేకమైన ప్రణాళిక ఉండవచ్చు నని సర్దుకొని నెమ్మదితో సమర్థించుకొని ప్రశాంతత పొందాము. మొదటిగా సమీపంలో మంచి సంఘం కొరకు యు.ఇ.సి.ఎఫ్ అనే వెబ్‌సైట్ ద్వారా 25 మైళ్ళ సమీపంలో ఉన్న సహవాసానికి వెళ్ళుట సంభవించింది. అకస్మాత్తుగా నాకు ప్రభువు చూపిన కల నెరవేర్పుగా అదే దృశ్యము నా కళ్ళ ముందు నిలిచింది. తెలుగువారు అందమైన చీరలు చుడీదారులతో ఉన్న సంఘస్థులు శ్రావ్యంగా తెలుగు పాటలు పాడుట చూసి పరవశం చెందాము. పెద్దవారేమి, చిన్నవారేమి నన్ను నా కుటుంబాన్ని ఆహ్వానించిన తీరు చాలా సంతోషమని పించింది. వారి కళ్ళలో అపురూపమైన మెరుపు, ఆనందం, మంచితనం క్రొత్తవారిని ప్రేమించే తీరు వారి పాటలు ఇవన్నీ మాటల్లో చెప్పలేనంత సంతోషంకలిగింది. కలఇచ్చి దానిని నెరవేర్చిన దేవునికి కృతజ్ఞతలు చెల్లించాను.

"దేవుని కట్టడలను నేర్చుకొనుటకు శ్రమనొందుట నాకు మేలాయెను" కీర్తన 119:71 అనే మాటను బట్టి మా కుటుంబంలో నాకు సంభవించిన భయంకర అనారోగ్య స్థితిలో కృంగిపోయాము. అకస్మాత్తుగా వచ్చిన వ్యాధికి

తట్టుకొనుట చాలా అసాధ్యంగా తోచింది. ఈ శ్రమ 2016లో జరిగింది. ఆ సమయంలో సంఘ సభ్యులు చూపిన ప్రేమ ఆదరణ మరువలేము.

ఘోర శ్రమ దినాలు పరిశోధన సమయాలు : ఆగష్టు 3వ తేది 2016లో జ్వరంతో 4 రోజులుగా బాధపడే సమయంలో ఎమర్జెన్సీకి వెళ్ళి పరీక్షలు చేయించాము. ఆ సమయంలో నా శరీరంలో అవయవాలు సరిగ్గానే ఉన్నాయి. 3 వారాలు పరీక్షలు చేయాలని డాక్టర్లు తెలిపారు. రక్త పరీక్షలకు రక్తం బాగా తీసేవారు. యాంటిబయాటిక్స్ వల్ల శరీరం బాగా క్షీణించింది. వారు బలహీనత గుర్తించలేక న్యూజెర్సీ నుండి ఫిలదెల్ఫియాలో సూపర్ స్పెషల్ హస్పిటల్‌కు తరలించారు. నా కుటుంబ వ్యవస్థ తాత్కాలికంగా స్థంభించింది.

క్రొత్త ఆసుపత్రి వైద్య పరీక్షల ద్వారా తెలిసిన విషలేమనగా లోపల రక్తస్రావము జరిగినందున గణనీయంగా తగ్గిపోయింది. ఊపిరి తీసుకొనుటలో లోపం కలిగేది. క్రొత్త బాధలు తల ఎత్తాయి. సరిగ్గా నా పుట్టిన రోజున ఆగష్టు 24 తేదిన నా స్థితి దిగజారింది. చివరకు అదే రోజు కోమా చేరాను. నా భార్య నా కుమార్తె అవాక్కయ్యారు. దు:ఖముతో కృంగిన వేళలో యు.ఇ.సి.ఎఫ్ సంఘ సభ్యులు మా స్థితిని గమనించారు. బ్రతికే అవకాశాలు తక్కువని డాక్టర్లు చెప్పుట వల్ల మరింత నిరాశకు దిగజారిన భార్యను ధైర్య పరచుటకు ప్రభువే నిర్ణయించారు. 12 రోజులు కోమాలో ఉన్నాను. అవిరామంగా నాపై శ్రద్ధ చూపి వైద్యం చేయసాగారు. పాస్టరు గారు ఫిలదెల్ఫియ వచ్చి మమ్ములను ఆదరించి ధైర్యపరచి భారంతో ప్రార్ధించి నిరీక్షణ ఉంచమని చెప్పారు. సంఘమంతా అత్యాసక్తితో ప్రార్ధన చేశారు. ప్రతి బుధవారం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనేక ప్రార్ధనా సెల్ బృంధాలు అవిరామంగా అకుంఠిత ధీక్షతో నేను బ్రతకాలి సాక్షిగా జీవించాలని కోరారు.

వీరందరి ప్రార్ధనా బలం వల్ల అద్భుతాన్ని ఎదుర్కొన్నాను. లేనిచో మరణము తప్పేది కాదు. ఆ తరువాత విభిన్న ఆసుపత్రులు చేరాము. 25 నెలలుగా పడకపై బాధ పడవలసి వచ్చింది. నేను దేవుని వైపు చూస్తూ ఓపికతో కనిపెట్టే వాడిని. నా భార్య అంచలంచల భక్తి విశ్వాసాలు, నా కొరకు కన్నీరు కార్చి ప్రార్ధన చేసిన సంధర్భాలు, నాలో సంచలనం కలిగి క్రమంగా కోమా నుండి

కోలుకొని నెమ్మది పొంది చివరకు చక్రాల కుర్చీ సహాయంతో లేచి నడిచే ధన్యత పొందాను. తిరిగి క్రొత్త జీవితం ఆరంభమయింది. మరణపుటంచులు తాకి తిరిగి సజీవంగా ఉండుట ఎంత గొప్ప భాగ్యమో అర్థమయింది. దేవుడిచ్చిన ఆరోగ్యమే మహా భాగ్యము అనే మాట అక్షరాల నిజమైన సత్యం ఫిలదెల్ఫియాలో అపరిచితులు కూడ ప్రార్థనా పరులుగా మమ్ములను దర్శించి ప్రార్థించి ధైర్యం చెప్పేవారు. ఇండియాలో గొప్ప దైవజనుడు అమెరికాలో ఉన్న మాతో ప్రతివారం ప్రార్థన చేసి ప్రత్యేక ప్రార్థనలు జరిపేవారు. ఎంతో మంది కన్నీటి ప్రార్థన వల్ల శారీరక ఆరోగ్యం పొందాను. మా సన్నిహితులు దైవ జనులు యు.ఇ.సిఎఫ్ సభ్యుల అవిరామ ప్రార్థనల వల్ల కొండంత ధైర్యము ఇచ్చాయి. దేవుని మహా కృప వల్ల వాక్యం ద్వారా నేను బలపడుట వల్ల చాలా ప్రశాంతతను, గొప్ప ఆనందాన్ని పొందాను.

"నేను నీతో చెప్పియున్నాను, నేను నీకు తోడై యున్నాను, భయపడకుము నేను నీ దేవుడనై యున్నాను, దిగులుపడకుము నేనునిన్ను బలపరచెదను. నీకు సహాయము చేయువాడను నేనే నీతియను దక్షిణ హస్తముతో నేను నిన్ను ఆదుకొందును". యెష 41:10-13

ఈ వాగ్ధానం ద్వారా దేవుడు నన్ను జీవింపచేసి ధన్యత ఇచ్చాడు. ఈ శ్రమ ద్వారా దేవుని ప్రేమను రుచి చూచాను. నా స్వస్థతకై శ్రద్ధతో ప్రేమతో ప్రార్థించి అనేక రీతులుగా ధైర్యం చెప్పి ఆదరించిన వారందరికి నా నిండు కృతజ్ఞతలు. నాకుమార్తె సండే స్కూలులో వాక్యం నేర్చుకొనుటకు తర్ఫీదు ఇచ్చిన సంఘ సహకారం ఆనందం కలిగించింది. నా స్వకీయులు ఫిలదెల్ఫియ, టెక్సాస్, ఇరుగు పొరుగు వారు తోటి ఉద్యోగస్థులు మాకు చూపిన ప్రేమ సహకారం మరువలేము. వారికి కృతజ్ఞత కలిగియున్నాము.

"ఈ వ్యాధి మరణమునకు వచ్చినది కాదు దేవుని కుమారుడు మహిమ పరచబడుటకు వచ్చెను" యోహాను 11:4

దేవుని వాగ్ధానాల ఆధారంగా జీవించు ధన్యత ఇచ్చారు. నేడు డయాలిసిస్ చేసుకోవలసిన స్థాయిలో జీవిస్తున్నాను. మిగిలిన రోజులలో సామాన్య ఆరోగ్యం ద్వారా డ్రైవింగు చేస్తూ చర్చికి సన్నిహితుల దగ్గరకు ప్రయాణం చేస్తూ

ఆనందిస్తున్నాను. నా పట్ల దేవుడు చూపిన కృప అద్భుత స్వస్థతను బట్టి ప్రతి చోట ప్రభువుకు సాక్షిగా ఉంటూ దేవుని ఘనపరుస్తున్నాను. వివిధ కూటములలో నా సాక్ష్యాన్ని చెప్పి దేవుని మహిమపరుస్తున్నాను. నా పూర్తి ఆరోగ్యం డయాలసిస్ నుండి విముక్తి పొందాలంటే కొలెస్ట్రాల్ చాలా తగ్గాలన్నారు. డాక్టర్ల సలహా మేరకు మెల్లగా కోలుకుంటున్నాను. నా కొరకు ప్రార్థించండి.

యు.ఇ.సి.ఎఫ్ సావనీర్‌లో నా సాక్ష్యం వివరించాను. అవకాశం ఉన్నంత వరకు మూడు నాలుగు స్థలాలలో నా ఆరోగ్యం సరిగా ఉండి నడవగలిగి కారు డ్రైవ్ చేయు ధన్యత పొందిన వరకూ సంతృప్తి కలిగి స్తుతించి సాక్ష్యమిచ్చాను. ఇటీవల పెనుయేలు మూడవ వార్షికోత్సవంలో సాక్ష్యం తెలిపాను. యు.ఇ.సి.ఎఫ్ చర్చిలో సాక్షిగా ఉన్నాను. నాకొరకు నా కుటుంబం కొరకు ప్రార్థించండి. దేవుడు తోడుగా ఉండును గాక. ఆమెన్.

# 29. వేదాల సారాంశం తెలిసినను క్రీస్తు నిజమైన వెలుగుగా గుర్తించి సాక్షమిస్తున్నాను

**లాజరస్ నటరాజన్ / లక్ష్మణ్**

"మీరు లోకమునకు వెలుగైయున్నారు" మత్తయి 5:14

ప్రభువు నామంలో మీకు వందనములు.




దీప స్తంభంపై వెలుగునుంచాలి. క్రీస్తే ఆ వెలుగైయున్నారు. పాలఘాట్ కేరళకు చెందిన వ్యక్తిని. నాన్న నటరాజన్ అయ్యగారు అమ్మ రాజ్యలక్ష్మి. మేము 5 మంది సంతానంలో కేవలం రామ లక్ష్మణ్‌లో లక్ష్మణ్‌గా పేరుంది. నాన్న 53 సంవత్సరాలుగా అయ్యప్ప సేవ చేశారు. హిందూ సాంప్రదాయాలలోనే పెరిగాను. భక్తి జ్ఞాన యోగం గూర్చి ఆలోచన చేసే ఆత్మకు పవిత్రత ఎలా వస్తుంది. క్రైస్తవులు సాధారణంగా పాపం గూర్చి మాట్లాడుతూ ఉండలేరు. నేనయితే అయ్యప్ప భజనలు చేసేవాడిని నన్ను రాజమండ్రి, అన్నవరము, మొదలగు ప్రాంతాలలో భజనలు చేయుటకు ఆహ్వానించేవారు. నేను పలికే శ్లోకాలఅర్థాలలో అనాలోచితంగా, తెలిసి తెలియక ప్రతి పాపం నుండి రక్షించు దేవా! ప్రతి రోగం నుండి విడిపింప బడాలని పాప భీతి నుండి విడుదల పొందాలని బైబిలు ఉనికి పూర్వము 4000 సం॥కు ముందే నాలుగు వేదాలు ఉనికిలో ఉన్నాయి. రామాయణం 1000 సం॥ ముందే వ్రాయబడింది. నేను గ్రహించిన సారాంశం పుణ్య నదులలో స్నానం చేసి నీరు తాకితే పునితులు కాలేరు గాని రక్తము చిందించబడాలి. నరునిలో ఉన్న జీవాత్మ పరమాత్మకు ఆ ఆత్మను అప్పగించాలి. క్రీస్తు ఈ లోకానికి వెలుగుగా వచ్చారు. నా జీవితంలో నేను జంధ్యము ధరించేవాడిని అన్ని నామముల కన్నా యేసు నామము పై నామము అని ఎంతో ఘనమైన దని బైబిలు వివరిస్తుంది. గజేంద్ర మోక్షంలో ఉన్న వెలుగు వెలుగని చెప్పిన క్రీస్తు వెలుగైయున్నది. ఈ లోక సంబంధమైన దేవత సాతాను మానవుల మనో నేత్రాలకు గ్రుడ్డితనం కలిగించగలదు. క్రీస్తును అమెరికా దేవుడు అని అంటారు

ఆత్మీయ నేత్రాలు తెరువబడకపోతే సత్యాన్ని గ్రహించలేము. ఉపనిషత్తులలో క్రీస్తును గురించిన సత్యాలు దాగిఉన్నాయి. ఓం అనగా  ఆరంభము దేవుని ఉనికిని తెలియచేస్తుంది. గొఱ్ఱె పిల్ల అనే పదం ఉంది. క్రీస్తు లోక పాపాలను మోసుకొని పోవు దేవుని గొఱ్ఱెపిల్ల అని వ్రాయబడింది. క్రీస్తు మత స్థాపకునిగా పుట్టలేదు. మనమే క్రీస్తు అనుచరులుగా మారాలి. గౌతముడు రాజుగా పుట్టాడు. వృద్ధుని చూచి మరణాన్ని గమనించి వైరాగ్యంతో బౌద్ధమత స్థాపకుడయ్యాడు. నా వెనుక వచ్చువాడు మోక్షము ఇస్తాడని వ్రాయబడింది. ఆశాభావంతో ధన్యత భావాలతో సత్యాలను తెలిసికొని అనుసరించాలి. పుట్టినప్పటి నుండి అందరము పాపులమే గొప్ప కృపను అనుగ్రహించువాడు దేవుడైన ప్రభు క్రీస్తు కృపకై శరణు వేడుకోవాలి. ఎందరో జ్ఞానవంతుల సమక్షంలో నేను మాట్లాడిన క్లుప్త ప్రసంగ సారాంశం వెఱ్ఱివాడిగా చెప్పలేదు. నా కృప నీకు చాలును అన్న క్రీస్తు మాటను గౌరవిస్తూ కృతజ్ఞతగా క్రిస్మస్ వేడుకల సమయంలో కాకినాడలో ఒక సదస్సులో ప్రసంగించమని ఆహ్వానించగా నేను విలువైన సత్యములను వివరించు భాగ్యమిచ్చిన దేవునికి వందనాలు. ఆమెన్.

# 30. ఎంత పాపినైననూ క్రీస్తు క్షమించగలడని తెలిసికొని క్రీస్తునే సేవిస్తున్నాను.

**జాషువ డానియేల్ గారు**

**"మీరు వెలుగులో నడచిన యెడల ఆయన వెలుగైయున్నాడు ఆయనతో అన్యోన్య సహవాసం గలవారం గనుక ఆయన రక్తం ప్రతి పాపం నుండి రక్షించును" యోహాను 1:7**

ప్రభువు నామంలో మీకు వందనములు.



మా తల్లిదండ్రులు జెకర్యాగారు, మేరమ్మ గారు క్రైస్తవ కుటుంబంలో జన్మించాను. గుంటూరు జిల్లా వెదురుపల్లి వాస్తవ్యులు నాకు ముందు పుట్టిన అన్నయ్య మరణించాడు. తల్లిదండ్రులు విడిపోయారు. అట్టి విచ్ఛిన్న కుటుంబముగా బాల్యంలో చేదు అనుభవాలు పొందాను. మేనమామ లాజరుగారు నన్ను చూచేవారు. క్రైస్తవులుగా భయభక్తులు కలిగి జీవించేవారు గనుక అమ్మమ్మ సుజ్ఞానమ్మ ప్రార్థన నన్ను పాపము నుండి విడిపించిందని చెప్పాలి. నేను 7 సం॥ వయసులో ఉండగా ఆమె నేర్పిన ప్రార్థన నా మనసులోనే ఉండేది. ఆమె నేర్పిన ప్రేమ నాకు నేటి జీవితానికి పునాదిగా నిలిచింది. కష్టాలు నష్టాలు వేదనలు పేద స్థితిని అనుభవించాను. తాతతో తోడుగా వెళ్ళి 100 కట్టెలు నరికితే కేవలం ఏడు రూపాయలు రాగా దానితో బియ్యం కొని అన్నం వండుకొని తిని ఆకలి తీర్చుకొనేవారము. మామయ్య చిన్న ఉద్యోగిగా హెూము గార్డుగా ఉండి సహాయపడేవాడు. నా బాల్యం నుండి సినిమాలు డ్యాన్సులు చేయాలనే పిచ్చి కోరికలుండేవి. నా జీవితాన్ని మొదటిగా ప్రభావితం చేసిన సినిమా ఖైదీ ఆ సినిమాలో రగులుతుంది మొగలిపొద ఆ పాటపై డ్యాన్సు బాగా నేర్చుకొని నేర్పుగా ప్రదర్శించుటకు అలవాటు చేసుకున్నాను. నన్ను చిన్న చిన్న వీధి కూడికలలో డాన్సు చేయమని డబ్బులు ఇస్తూ దండలు వేస్తుంటే నాలో అతిశయం మొదలైంది. బాగా చేయగలనని నిబ్బరము కలిగి అదే పనిని గురించి ఆలోచించేవాడిని. నా

చదువు తక్కువలోనే ముగించేశాను. అమ్మను, తోబుట్టువును తీసుకొని చీరాల చేరి 70 రూపాలయ అద్దెతో ఒక ఇల్లు తీసికొని చిన్న పనులు చేసేవాడిని. డ్యాన్సుల ద్వారా కొంత సొమ్ము లభించేది. నాకు పెద్దమ్మ కుమారుడైన ఆదాము అన్నయ్య కనిపించి వారి ఊరు తీసుకొని వెళ్ళి 1994లో పని చూపించగా ఉదయం నాలుగు గంటలకు లేచి రాత్రి లేచి రాత్రి 12 గంటల వరకు శ్రమించి 5 సంవత్సరాలుగా కష్టపడి పని చేశాను. రోడు రిపేరు పనులు, వేరు శెనగ కోతలు మొదలైన పనులు చేశాను. డ్యాన్సులు కూడా చేస్తున్నాను. 17 సం॥లలో పాపపు తలంపులు చోటు చేసుకున్నాయి. 1996వ సం॥లో అతి కష్టం మీద 5000 కట్టి సినిమాలో ప్రవేశం కొరకు అవకాశం కల్పించుకొని అసోసియేషన్ మెంబరు అయ్యాను. 1997 నుండి చిన్న చిన్న వేషాలు వేయసాగాను. చిరంజీవి నటించిన మాస్టరు సినిమాలో చిన్న పాత్ర దొరికింది. సిటిలో ఎందరికో డ్యాన్సులు నేర్పించి డబ్బులు సంపాదించుటకు ఆరంభించాను.

నాకు ఉన్న నైపుణ్యతను బట్టి 2000 మందికి డ్యాన్సు నేర్పించాను, డ్యాన్సు బేబి డ్యాన్సులో పాల్గొని గుర్తింపు పొందాను. లారెన్సు దగ్గర డ్యాన్సు మెళకువలు నేర్చుకున్నాను. చిన్న సినిమాలలో నటించాను. చీరాలలో కల్చరల్ చారీటి ప్రోగ్రాములు ఆరంభించి స్వచ్ఛంధ సేవ చేయసాగాను. 6 మందికి గుండె ఆపరేషన్ చేయుటకు ఆర్థికంగా డబ్బు సేకరించి సహాయపడ్డాను. 17 మందికి విద్యాదానము చేసి వారిని విద్యావంతులను చేశాను. నేను 10వ తరగతి కూడా ఉత్తీర్ణత కాలేకపోయాను, ఆ రోజులలో అమ్మ సోదరుడు మామయ్య చనిపోయాడు. తండ్రివలె ప్రేమించాడు. నేను యవ్వనంలో ఉన్నప్పుడు రౌడిగా, వ్యభిచారిగా, మోసాలు చేసేవాడిగా జీవితం కొనసాగించి అనేక చెడ్డ పనులు చేశాను. నేను చేసిన స్వచ్ఛంద సేవలు సమాజం గుర్తించింది 2008 వ సం॥ ఆగష్టు 15వ తేదిన 2009 జనవరి 26, 2011 జనవరి 26వ తేది ఒంగోలులో ప్రముఖుల సమక్షంలో అనేక సార్లు గొప్ప గుర్తింపుతో సామాజిక ఉత్తమ సేవ అవార్డు పొంది పద్మశ్రీ పదవికి రెకమెండ్ చేయబడ్డాను. దేవుడు నన్ను పిండముగా ఉన్నప్పుడే ఎన్నుకున్నాడు గనుక నాకు ఇంత ప్రోత్సాహం ఇచ్చారని కొన్ని సార్లు అమ్మమ్మ ప్రార్థనల ఫలితం. నేను కూడ మంచి డాన్సరుగా రాణించాలని ప్రార్థన చేసేవాడిని. నేను సేవా కార్యక్రమాలలో ఉన్నప్పుడు సాయిబాబ భక్తురాలు వనిత విద్యావంతురాలు నన్ను ప్రేమించింది.

ఆమె నాకు భార్యగా లభించుట నా జీవితంలో దేవుడు చూపిన ప్రేమ కార్యమని నాడు నేడు చాలాస్తుతిస్తాను. ఆమె బి.ఎ. బి,ఇడి. చదువుకున్నది ఆమెకు తన స్నేహితుల ప్రభావంతో క్రీస్తును ఇష్టపడేది. చర్చికి వెళ్ళేది అక్కడ ఏదో తెలియని ప్రశాంతత, సంతోషం లభిస్తుందని తెలిపేది. ఒకరోజు ఆమె మైకులో ఇంగ్లీషు బైబిలు చదువుట విన్నాను. నేను చాలా సిగ్గుపడ్డాను, నాకు చదువు లేదు బైబిలు లేదు దేవుడు లేడు, క్రైస్తవుడనే పాపిగా జీవిస్తున్నాను. ఆమె నా కంటె ఎంతో ఆధిక్యతలో ఉన్నదని గమనించాను. ఆమె క్రీస్తును ప్రేమిస్తూ ఆయన గొప్ప శక్తిని గుర్తించి ప్రార్థన నేర్చుకున్నది. ఆమెకు ఉద్యోగం వస్తే తప్పక క్రీస్తును మాత్రమే సేవించాలని నిర్ణయించుకున్నది. నేను బాల్యంలో ఒక దేవాలయం నిర్మించాలని తలంచేవాడిని. నేడు ఆ కోరిక ప్రభువు నెరవేర్చారు. గతంలో నా భార్య 70 వేలు కట్టి బి.యిడి. తరువాత ఉద్యోగ ప్రవేశ పరీక్షలలో 70% పైగా మార్కులు వచ్చిననూ ఉద్యోగము రానందున చాలా నిరాశకు గురైంది. రెండవ సారి క్రీస్తును ప్రార్థించి పరీక్షలు వ్రాయగా 61% మార్కులు వచ్చినవి ఉద్యోగం రాదనుకొని నిరాశపడే సమయంలో ఉద్యోగం వచ్చిన వారి లిస్టులో ఆమె పేరు చూచి చాలా ఆశ్చర్యపడ్డాము. హైస్కూలు ఇంగ్లీషు టీచరు ఉద్యోగం లభించింది. క్రీస్తును నమ్మి బైబిలు చదువుతూ ప్రార్థన చేస్తూ సహవాసంలో జీవించుట ఆరంభించగానే నేను కాపి కొట్టి 10వ తరగతి పాస్ అయ్యాను. మోసపు ప్రార్థనా జీవితం జీవించాను. నాలో సాతాను ఆలోచనలు ఆత్మనూన్యత భావాలు చెలరేగి నా భార్యను భయంకరంగా బాధ పెట్టుట వల్ల నా చిత్ర హింసలు భరించలేక దూరంగా వెళ్ళిపోయింది. మేము విడిపోయాము. 2010లో పాప పుట్టి చనిపోయింది. ఆమె తన పుట్టింటికి వెళ్ళిపోయింది. పోలిసులకు కంప్లైట్ ఇచ్చింది. నాకు తగిన శిక్ష రావాలని కాదు గాని నన్ను కాస్త బెదరించి మంచి మార్గములోనికి తీసుకొని రావాలని కోరింది. ఒక్కసారిగా నా హృదయంలో వేదన ఆరంభమయింది నా భార్య విలువను తెలుసుకొని ఆమె లేని లోటుతో చాలా కృంగిపోయాను. పశ్చాత్తాపం తో పాప భారంతో మొదటిసారిగా యేసు నామంలో ప్రార్థన చేశాను. అమ్మమ్మ చేసిన ప్రార్థన చెప్పిన సువార్త నాలో పని చేయగా మారుమనస్సు పొంది నా పూర్తి జీవితాన్ని మార్చుకొని క్రొత్త జీవితం ఆరంభించదలిచాను.నా భార్య తిరిగి వస్తే నేను బాప్తిస్మం తీసుకొని సంపూర్ణంగా సంఘంలో సభ్యుడనై నా

కుటంబంతో దేవుని సేవిస్తాను దేవునితో నిబంధన చేసుకున్నాను చేసుకున్నాను.

నా భార్య ప్రసూతి పట్ల అద్భుతము :

నా భార్యతో క్రీస్తును ప్రేమించు కాలంలో 2011లో జూలై 26వ తేది గర్భవతిగా ప్రసవ సమయంలో బి.పి. అధికమయింది. మంగళగిరి ఎన్.ఆర్.ఐ ఆసుపత్రిలో చేర్పించాము. ప్రమాదకరమైనందున బిడ్డ మరణించవచ్చు తల్లి పరిస్థితి కూడ విషమంగా ఉంది అని చెప్పారు. మా బంధువుల అమ్మాయి మాకు సహయంగా మాతో ఉంది. నేను ఆసుపత్రిలోనే మోకరించి కన్నీటితో ప్రార్థన చేశాను. నొప్పులు రావడం లేదు గనుక ఆపరేషన్ తప్పదు అన్నారు. నా ప్రార్థన ఆలకించిన దేవుడు నొప్పులు వచ్చి నార్మల్‌గా డెలివరీ అవ్వడానికి తోడ్పడి తల్లి బిడ్డను క్షేమంగా కాపాడాడు. ఆ రోజు కొంత దూరం వరకు వర్షం వచ్చినా ఆసుపత్రి ప్రాంతంలో మంచి వాతావరణం ఉండడం అద్భుతంగా చూచాను. ఆ తరువాత మంచి బైబిలు కొనుక్కొని శ్రద్ధగా చదువుటకు ఆరంభించాను. దేవుడు చేసిన అద్భుతాలను బట్టి నాలో నా భార్యలో విశ్వాసం అధికమయింది.

ఆత్మీయ జీవితంలో మంచిగా ఆనందంగా జీవించే సమయంలో మా ఆర్థిక స్థితి బాగా క్షీణించింది. ఆ దినాలలో తెలంగాణ స్ట్రయిక్ సంధర్భంగా కొన్ని నెలలుగా నా భార్యకు జీతం రాలేదు. ప్రార్థన ద్వారా జవాబు పొందగలను అనే ఆశతో కన్నీటితో ప్రార్థించాను. నాకు ఆత్మీయ సోదరుడగు తిమోతి గారికి ఫోను చేసి నా పరిస్థితి చెప్పుకున్నాను. దేవుడు ఆర్థికంగా సహాయం చేశాడు. రెండవ పాప జననం సమయంలో స్నేహితులు, విశ్వాసులు వారికి తోచిన డబ్బు సమయానికి అందించి అవసరానికి మించిన సొమ్మును అందుకొను అద్భుతం ప్రార్థన ద్వారా లభించింది. మూడవ సారి గర్భవతిగా ఉండి ఆసుపత్రి చేరగా నోరు వంకరగా ఉండే బేబి పుట్టింది. చాలా ఏడ్చి ప్రార్థన చేశాము. పాలు త్రాగలేని స్థితిలో ఉంది. నా కన్నీటి ప్రార్థనకు జవాబుగా కుమారుడా నా నామానికి మహిమకరంగా ఈ బిడ్డను ఉపయోగకరంగా జీవింపచేస్తానని వాగ్ధానమిచ్చి ధైర్యం చెప్పారు. ఆపరేషన్ ద్వారా పుట్టిన బిడ్డకు పాలు పట్టించగా పాలు ఊపిరితిత్తులోనికి వెళ్ళాయి. ప్రమాదకరమైన స్థితి

ఏర్పడింది. యేసు రక్తమే జయం అని మూడు సార్లు చెప్పి ప్రార్థన చేసి చూడగా నా కళ్ళు బయర్లు కమ్మాయి నా భార్య నిరాశ పడగా దేవుడు స్వస్థపర్చువాడని నమ్మి ప్రార్థించుదామని ధైర్యం చెప్పాను. ఆ క్షణం ఒక తండ్రికి ఆ రోజు పుట్టిన బిడ్డపై ఎంత మమకారం దాగి ఉంటుందో అనుభవించాను. నన్ను పుట్టించిన నా దేవునికి నాపై ఇంత ప్రేమ ఉన్నదా? నేను తప్పిపోయి తిరిగినపుడు ప్రభువు ఎంత దు:ఖపడ్డాడో ఆ క్షణం దేవుని ప్రేమ నాకు అవగాహన కలిగి దేవుని స్తుతించాను. ఒక వేళ నా బిడ్డ మరణిస్తే ప్రభువు చేతితో దాచగలడనే ధైర్యం వచ్చింది. చిదికిపోయిన నా జీవితానికి నీవే ఆధారము ప్రభువా అని ఎలుగెత్తి ఏడ్చి ప్రార్థన చేశాను. కారు కోసం ప్రార్థించగా కాస్త ఆలస్యం అయినా 2 గంటలు మాత్రమే బిడ్డ బ్రతుకునని చెప్పిన డాక్టరు ఆశ్చర్యపడే రీతిగా 4 గంటలలో గుంటూరు ఆసుపత్రి చేరాము. గతంలో నేను సహాయపడిన ఒక వ్యక్తి యేసు బాబు సహాయపడ్డాడు. అదే ఆసుపత్రిలో మరొకరి పాప ఊపిరి సలపని కారణంగా పాలు త్రాగుటలో పొలమారిన 3 నెలల పాప మరణించింది. అదే రోజు ఒక్కరోజు వయసున్న మా పాప జీవితం దేవుడు మహిమపర్చునన్న వాగ్దానం మరువలేదు. అదే ఆసుపత్రిలో యేసు బాబు సోదరి భూలక్ష్మిని ఆసుపత్రిలో పడకలో చూచాను. ఆమె 10 నెలల గర్భవతి అని చెప్పారు. గర్భం కనిపించలేనంత బలహీనంగా ఉంది. కడుపు కనిపించుట లేదు డాక్టర్లు మాత్రం నీ స్థితి ప్రమాదకరంగా ఉంది కనిన కనకపోయినా మరణిస్తావు అని తెలిపారంటా. ఆమె మంచంపై బైబిలు చూచాను. నేను ఆమె కొరకు ప్రార్థన చేయాలని తలంచాను. అమ్మా రేపు నీవు డెలివరీ అవుతావు ధైర్యంగా ఉండు అని చెప్పాను. నమ్ముట నీవలనైతే నమ్మువానికి సమస్తము సాధ్యమే అని తెలిపాను. ప్రభువు నా దీన ప్రార్థన అంచలంచల విశ్వాసాన్ని గుర్తించి ఆ రోజు ఆమెకు డాక్టర్లు ఆశ్చర్యపడు రీతిగా సామాన్య డెలివరీ ద్వారా బిడ్డను పొందగా డాక్టర్లు ఆశ్చర్యపడ్డారు. ప్రభువు నన్ను తన మహిమార్థమై సేవ కొరకు వినియోగిస్తారన్న గుర్తుగా మొదటి అద్భుతాన్ని చూపారు.

నా బిడ్డ పట్ల అద్భుతంగా నోటి ఆపరేషన్ జరుగుట :

నా మూడవ బిడ్డకు పెదవులపై తొర్రి ఉండి వికారముగా ఉన్న పెదవులను సరిచేయుటకు పాప బరువు 5.5 కిలోలు ఉండాలని షరతు పెట్టారు. ఆపరేషను

తేది నిర్ణయించారు. మేము ఆసుపత్రి చేరి బరువు చూడగా 5 కిలోలు మాత్రమే ఉంది. నెనొక అద్భుతం చూడాలని రేపటికల్లా 5.5 కిలోల బరువు చూపించి ఆపరేషను చేయగలవు. ఆ బిడ్డ పుట్టగానే ఏడ్చి ప్రార్థన చేయగా మహిమ కొరకే పుట్టింది అన్నారు కదా. ప్రభువా నేను నమ్ముతున్నాను. నమ్మువానికి సమస్తము సాధ్యము అనే మాట నమ్ముతున్నాను. దయచేసి ఒక అద్భుతం చేయండి దేవా అని ప్రార్థన చేశాను. డాక్టర్లు ఆపరేషను బల్లపై బరువు చూడగానే 5.5 కిలోలు ఉంది. నిర్లక్ష్యంగా 5 కిలోలు అని రాశారు అని నర్సులను తిట్టారు. ఆపరేషను చేశారు. ఆ తరువాత బరువు చూడగా మరలా 5 కిలోలు మాత్రమే ఉంది. సమయోచిత సహాయం చేసిన నా ప్రభువు ఆశ్చర్యకరుడు గొప్ప దేవుడు ఆయనకు అసాధ్యమైనదేమైనా కలదా!
ప్రభువు నాతో నుండి అద్భుత రీతిగా ప్రార్థనలకు జవాబిచ్చిన రీతిని బట్టి సాతాను నాపై దాడి చేసింది. నా పరిచర్యలో నా మేనల్లుడి ప్రేమ వివాహానికి సహాకరించినందున నాపై కిడ్నాప్ కేసుమోపారు. వారికి గతంలో పరీక్ష ఫీజు కట్టి సహాయ పడ్డాను. జైలులో ఉంచగా మంచి విశ్వాసిగా ప్రార్థనలో దీన స్థితిలో గడుపుట దేవుని కృప.

జైలులో ఆత్మలను రక్షించుట : ప్రభువు ప్రతి విశ్వాసిని కోరినదేమనగా భూదిగంతముల వరకు సాక్షులుగా ఉండుడి. ప్రతిచోట నీ సాక్షిగా ప్రభువా నేనుండునట్లు నీ ఆత్మతో నింపుమని క్రమంగా ప్రార్థన చేసేవాడిని. ఒంటరిగా దు:ఖంతో ఉన్న నాతో ప్రభువు తోడుగా ఉన్నారు. అంతర్జాతీయంగా నేరస్థులు 70 మందికి సువార్త బోధించే కృప ఇచ్చారు. కాలేబు గారితో క్రీస్తును గూర్చి సంప్రదించాను. గతంలో సామాజిక స్పృహతో అనేకులకు చదువు చెప్పించాను. గుండె ఆపరేషన్లు చేయించాను. రేషను కార్డులు ఇప్పించాను. కరెంటు స్తంభాలు వేయించాను. ఎన్నో సహాయాలు చేసిన వారెవరు నాకు ఎవరు సహాయపడేవారు కాదు. కష్టాల సమయంలో పారి పోయారు. అందరూ అవకాశవాదులుగా ఉండేవారు. నన్ను చూచినవారు ఎంతో మార్పుతో క్రీస్తును వెంబడించుటను బట్టి మతి భ్రమించిందని జీవితం పాడుచేసుకున్నాడని నిందించారు. హేళన చేశారు కొన్నిసార్లు మూడు తప్పులు చేసిననూ ఏడు మంచి పనులు చేశాను నన్ను హంతకునిగా నేరస్తునిగా పరిగణించారు. ప్రభువు మరొకసారి నాతో

మాట్లాడారు. నిన్ను బాధించి నేరస్థునిగా చేసినవారిని క్షమించాలి. శత్రువు లందరితో సమాధానంగా జీవించాలని నేర్పించారు. క్షమకు, ప్రేమకు నిలయమైన క్రీస్తు సందేశాలను పాటించి అందరి దగ్గర నా బలహీనతలను ఒప్పుకున్నాను.

ఒకసారి 2012 వ సంవత్సరములో వెనుకబడిన వారి పక్షంగా గొప్ప సదస్సు ఆరంభించిన సమయంలో ఆటంకాలు ఎదురయ్యాయి. మరలా జైలు పాలయ్యాను. అక్కడ గొప్ప సాక్షిగా ఉంచారు. దేవుడిచ్చిన దర్శనాన్ని బట్టి దైవ వాక్యములో ఏవిధమైన ట్రైనింగు లేకుండా వివరంగా బోధించు తలాంతునిచ్చి దీవించి సేవలో ఉంచగా 105 మంది ఆత్మల రక్షణ బాప్తిస్మం ఇప్పించి దేవుని ఘనపరిచాను. ప్రతి మీటింగులో ఆత్మలలో ఉజ్జీవం గమనించేవాడిని. భార్య ఉద్యోగం ద్వారా పోషింపబడుచూ సేవలో ఘనంగా కొనసాగుచున్నాను. స్వంత ఇల్లు చిన్న సంఘ నిర్మాణంలో నిమగ్నమయ్యాను. నా భార్య భక్తి సహకారాలను బట్టి దేవుని స్తుతిస్తున్నాను. 2012లో నేను నా భార్య నీటి బాప్తిస్మం తరువాత సేవలో గణనీయంగా ప్రభువు వాడుకుంటు న్నాడు. ఎన్నో అవమానాలు ఎదుర్కొన్ననూ ప్రభువు సత్ఫలితాలనిస్తున్నారు. అందరం దేవుని ప్రేమించి సేవించి నిత్య జీవానికి వారసులం కావాలని నా ప్రార్థన ఆమెన్.

# 31. నా జీవితాన్ని ప్రభువు కొరకు సంపూర్ణంగా సమర్పణ చేసుకున్నాను.

**సాధు బెన్ని**

"యెహోవావాక్కు నాకు ప్రత్యక్షమై యీలాగు సెలవిచ్చెను గర్భములో నేను నిన్ను రూపింపక మునుపే నిన్నెరిగితిని, నీవు గర్భమునుండి బయలుపడక మునుపే నేను నిన్ను ప్రతిష్ఠించితిని, జనములకు ప్రవక్తగా నిన్ను నియమించితిని." యిర్మీయా 1:4-5

ప్రభువు నామమునకే సదా ఘనత మహిమ కలుగును గాక.



నేను నా పూర్వీకులు కర్ణాటక రాష్ట్రానికి చెందినవారము. మైసూరు రాజుల కుటుంభీకులం మా తండ్రి గారి తల్లి నాన్నమ్మగారు సనాతన బ్రాహ్మణ పూజారుల వంశంలో బహునిష్టా గరిష్టులైన భక్తిపరురాలు. ఉదయాన్నే 3 గంటలకు లేచి తడి చీరతో పూజ చేస్తూ విగ్రహారాధన చేసేది. మా తాత పేరు శ్రీ పిచ్చేపల్లి గారు పూజలు చేసేవారు. చాలా గౌరవం మర్యాదలు పొందేవారు. ఆమెకు క్యాన్సరు వ్యాధి సోకినందున చాలా బలహీన స్థితికి చేరింది. గతంలో ఆ వ్యాధికి సరైన మందులు లేవు. యేసును నమ్మి ఆయనను వెంబడించువారు మౌనంగా ఉండలేరు. సువార్త ప్రకటించు వారి పాదములు అతి సుందరములైనవి. క్రీస్తు ప్రేమ బలవంతం చేయునది గనుక హిందూ దేశపు వీధులలో ప్రభువా నీవే రక్షకుడవు. స్వస్థపర్చువాడవని చాటి స్తుతిస్తాము. బూరలతో రండి రండి యేసుని యొద్దకు రమ్మనుచున్నాడు, ప్రయాసపడి భారము మోయువారలారా రండి విశ్రాంతినిచ్చెడి యేసయ్య సమస్యలు, బాధలు, రోగాలు నివారించు దేవుడు యేసు క్రీస్తు అని చెప్పగా నా తల్లి విన్నది. కానీ అంగీకరించుటకు మనస్సు రాలేదు.

స్వస్థపరచు యేసయ్య నానమ్మకు దర్శమిచ్చుట : మా నాన్నమ్మ బాధలో ఆ రాత్రి అందరి దేవతల నామాన్ని స్మరిస్తూ స్వస్థపర్చు యేసూ అని ఎలుగెత్తి

అరచింది. ఆ క్షణంలోనే ఆమెకు దర్శనంలో కనబడి ఆమె భయంకర వ్యాధి నుండి అద్భుత స్వస్థతను కలుగజేశారు. ఆమె వెంటనే ఆమె స్వస్థతను గురించి భర్తతోను, స్వకీయులతో చెప్పింది. ఆ రోజులలో రాజులుండేవారు. ఈ వార్త విని ఆ రాజు ఉగ్రుడయ్యాడు. రాజ భవనం నుండి తాతను నానమ్మను వెలి వేశారు. వారి వస్తువులు మూట కట్టి ఇచ్చి పంపివేయగా ఓడలో ప్రయాణించి బర్మా దేశానికి వెళ్ళి క్రొత్త జీవితాన్ని ప్రారంభించారు. మా తాతగారు విద్యా వంతుడైనందున పోస్టల్ సెక్షన్‌లో సూపరిటెండ్‌గా ప్రవేశించారు. నాన్నమ్మ పరిచర్య చేసేది. ఆ తరువాత ఫైన్ మనా ప్రాంతంలో నివసిస్తూ మా నాన్న పుట్టినపుడుదేవ సహాయం విలియమ్స్ అని క్రైస్తవుల పేరు పెట్టారు. మా నాన్న చాలా జ్ఞానం గలవాడైనందున ఇంజనీరింగు చదివి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. డిప్లొమా కోర్సు మెకానికల్ ఇంజనీరింగు పూర్తి చేసిన తెలుగు పూజారి వంశంలో అమ్మాయి లిల్లీని వివాహం చేసుకున్నారు.

**బర్మాలో జననం :** మా తల్లిదండ్రులకు 1941లో జూలై 6వ తేదిన జన్మించాను. అవి యుద్ధం జరిగే రోజులు నా తల్లికి నేను గర్భంలో ఉండగా ప్రమాద స్థితి ఏర్పడింది. సిజేరియన్ ఆపరేషన్ చేయాలని డాక్టర్లు చెప్పగా భయపడి నిరాకరించి ఏడుస్తుంది. ఆమె గుమ్మము దగ్గర ఒక బిక్షగత్తె ఆమెను చేరింది. పరిస్థితి గమనించి రెండు స్పూనులంతా ఆస్ట్రేలియా వెన్నను తినిపించి ప్రవచనాత్మకంగా అమ్మా, నీకు త్వరలో ఆపరేషన్ లేకుండా మగ బిడ్డకు జన్మనిస్తావు అని చెప్పి అదృశ్యమయింది. దేవుడే తన దూతను పంపి అద్భుతం సిద్ధపరిచాడని నమ్మి స్తుతించింది.

**నా బాల్యం విద్యాభ్యాసం :** నా బాల్యంలో చాలా బలహీనంగా ఉంటూ పెద్ద తల ఉండి అవయవాలు చిన్నగా ఉండగా నా తల్లి చాలా దు:ఖ పడుచూ దేవా దయచేసి నా కుమారుని స్వస్థపరచు అని ప్రార్థించేది. నాతో పాటు నా తల్లి తరగతిలో కూర్చుని జాగ్రత్తగా చూచుకొనగా 10వ తరగతి పాస్ అయ్యాను. ప్రభుత్వం వారు బర్మా నుండి ఇండియన్లు తిరిగి వెళ్ళాలని పంపివేయవలసి వచ్చింది. మంచి దేశం విడచి 1946వ సం॥ మాతృ భూమిని చేరాము.
**భారత దేశంలో మా జీవితం :** 1965వ సంవత్సరంలో వెల్లూరులో మేనమామ

గారైన గోపాలరావుగారు ప్రిన్సిపాల్‌గా ఉండగా సహాయం చేయగలరని ఆశించాము. చిన్న ఉద్యోగం లభించింది. నమ్మకంగా చేశాను భక్తిలో లోతైన అనుభవం లేదు. ఒకసారి స్నేహితునితో కలిసి పెంతెకోస్తు చర్చికి వెళ్ళాను. మారుమనసు, స్థిరత కలిగి ప్రార్థన ద్వారా గొప్ప శాంతి నెమ్మది పొందాను. గతంలో నా ఎడమ చేయి చచ్చు పడి బాధించేది. ఆపరేషకు 1.5 లక్ష రూపాయలు కావాలన్నారు. పైసా ఖర్చు లేకుండా ప్రార్థన ద్వారా గొప్ప స్వస్థత పొందాను. నా బలహీనతలు తొలగించుకొని దైవిక పరిచర్య చేయాలనే గొప్ప నిర్ణయంతో విశ్వాస జీవితాన్ని ఆరంభించాను. పేదలకు సహాయపడాలనే కోరిక ఉండేది. నన్ను గమనించి నా తల్లిదండ్రులు ఉజ్జీవంతో దేవుని సేవించుటకు ఆరంభించాను.

**ప్రభువు సేవ కొరకు పిలచుట :** నేను సియంసి వెల్లూరు ఆసుపత్రిలో బాధ్యత గల పనిలో ఉన్ననూ ఆసక్తిగా చేయలేకపోయాను. దేవుని సేవ చేయాలనే ఆసక్తి ఎక్కువైంది. ప్రభువు సూటిగా పిలిస్తేనే సేవ చేయాలని పాస్టరుగారు పెద్దలు సలహా ఇచ్చారు. దేవుని చిత్తం కొరకు ప్రార్థన చేశాను. ఒంటరిగా గదిలో ప్రార్థన చేసుకొనుచుండగా పిలిచారు. వృద్ధులకు నీ తల్లిదండ్రులకు ఆర్థికంగా సహాయం చేయుటకు ఉద్యోగాలను ఇస్తాను. నీవు సేవ చేయాలని చెప్పారు. ఆయన పిలుపుకు లోబడ్డాను. గొప్ప సేవ చేయాలంటే ప్రత్యేక ప్రేరణ అవసరం. నీకు చివరిగా నా సేవా భారం తీసుకొనుమని పిలుస్తున్నాను. గ్రహించు అనే హెచ్చరిక నన్ను ప్రేరేపించింది. దైవ శక్తి ప్రేరణ ప్రోత్సాహం విధేయత, సమర్పణ, త్యాగము అవసరమని గ్రహించాను.
మొదటి సారిగా మద్రాసు చేరి సేవ ఆరంభించదలచి జి. సుందరం పాస్టరు గారిని చేరాను. ఆయన నన్ను వంట చేయగలవా? బాత్‌రూమ్‌లు శుభ్రం చేయగలవా అని ప్రశ్నించారు. వినయంతో చేస్తానండి అన్నాను. కొంత కాలం కష్టపడి పని చేశాను. బైబిలు కళాశాలలో చేరాలనిపించింది. బెంగళూరులో బైబిలు కళాశాలలో చేరాను. వివిధ రాష్ట్రాలలో సేవ ఏ విధంగా చేయాలో తర్ఫీదు పొందాను. సంఘ కాపరిగా కొంత కాలం పని చేశాను. అమాయకులైన ప్రజలు ఆంధ్రప్రదేశ్‌లో ఎందరో ఉన్నారు. అక్కడ చేరి 10 సంఘాలు స్థాపించి పాస్టర్లను నియమించాను.

1982లో దేవుని దర్శనం పొందుట : నా ప్రభువు సేవలో విసుగక విరామం లేకుండా పని చేసేవాడను. ప్రభువుతో కలిసికొనువాడు ఆయనతో ఏకాత్మయై యున్నాడు అనే మాట బలపరచింది.
1కొరింథీ 6:17 వాక్యం నాలో నిలిచింది. క్రీస్తు స్వరూపం నాలో ఏర్పడుట నా ప్రార్థనలు విజయవంతమై స్వస్థతలు జరుగుట సమస్యలలో విజయం సాధించుట ద్వారా నా పట్ల గౌరవం గలవారు ఎక్కువయ్యారు. క్రీస్తువలె గడ్డం పెంచినపుడు నన్ను క్రీస్తుతో పోల్చుట గమనించి దేవుని ఘనపర్చాలని గడ్డం తీసి వేశాను. తల్లిదండ్రుల క్షేమం కనుగొనేవాడిని.

**సేవా వివరములు :** ఒక రాత్రి ఒక ఇంటివారు ఫోను చేసి ప్రార్థించమని కోరారు. వెళ్ళాలా, వద్దా అని దేవుని చిత్తం కొరకు కనిపెట్టుచుండగా ఒక స్వరం వినిపించింది. పదే పదే రమ్మని పిలుస్తుంది. పాము బుసకొడుతూ కనిపించింది ఆ ఇంటికి వెళ్ళాకా జారిపడ్డాను, దెబ్బలు తగిలాయి, పళ్ళు ఊడిపోయాయి. దేవుని మాట సరిగా గ్రహించక త్వరపడి వెళ్ళినందున కీడు పొందాను. అప్పటి నుండి స్పష్టంగా నడిపింపు కొరకు ప్రార్థించి వెళు ్ళకారంభించాను. బైబిలు మిషనులో రెవ. సజీవ రావుగారు ఒరిస్సా మధ్య ప్రదేశ్ అడవులలో గణనీయంగా సేవచేసేవారు. వారి సభలకు హాజరయ్యేవాడిని ఆయనను సమీపించగా నన్ను చూచి తైలము నా తలపై పోస్తూ ప్రార్థించి అభిషేకించారు. నన్ను పిలిచి నీవు వివాహం చేసుకొనక సేవలో అంకితం అయిపో. దేవుడు నిన్ను వాడుకుటాడన్నారు అదే మాటను బట్టి వివాహము దరికి రానీయక నా 73వ సంవత్సరంలో గౌరవించబడ్డాను. నన్ను ఆశీర్వదించినవారు పాస్టరు మృత్యుం జోయ్‌గారు, ఆశా కోట పాడ్ గారు నన్ను అభినందించారు. యేసన్నగారు 300 సంఘాలు స్థాపించిన దైవజనుడు 2012లో 12 లక్షల మంది హాజరయ్యారు. ఆ కూటములలో నేను వాక్య పరిచర్య చేశాను. కేరళలో కొట్టయం, తిరువల్లి, కొచ్చిన్, తమిళనాడులో సేవ చేశాను. ఆంధ్రాలో బిషప్ అజరయ్య ఆచార్య, ఆర్.ఆర్.కె మూర్తి గారు డి. జి. ఎయస్. దినకరన్ గారు సభలలో వాక్య బోధన చేశాను. ఎవరైనా ప్రభువుతో ఎడతెగని విశ్వాసంలో జీవించగలిగితే ఆ వ్యక్తి ద్వారా దేవుడు ఘనంగా మహిమ పొందగలడు. చనిపోయిన ఒక బిడ్డను బాపట్ల ఆనంద్ నగర్‌లో నా దగ్గరకు

తెచ్చి ప్రార్థించమన్నారు. ప్రభువును ప్రార్థించగానే లేపుతానని చెప్పారు. అద్భుతంగా పాప బ్రతికింది. హిందువుల పాప అయినా బ్రతికింది. విశ్వసించకుండా మరలా పూజలు చేయడం వల్ల మరణించింది. అనేక స్వస్థతలు జరిగాయి నూతన మందిరాలు స్థాపించబడ్డాయి. చర్చీలు తెరువ బడ్డాయి. అనేకులు రక్షణ భాగ్యాన్ని పొందారు. కొంత కాలానికి నా తండ్రి మరణించాడు. నా తల్లి కూడ 2012లో మరణించి బాపట్లలో సమాధి చేయబడింది. నేను బాపట్లలోనే చర్చి ఇన్ బాపట్లను నిర్వహిస్తూ మైక్‌లో సువార్త బోధిస్తూ దేవుని సేవలో కాలం గడుపుతున్నాను.

చివరిగా నేను చదువరులకు ఇచ్చే సందేశం ఏమనగా ప్రభువు త్వరలో రాబోవుచున్నారు. పాప జీవితాన్ని వదలాలి క్రీస్తు కొరకు జీవించాలి. ఆప్రభువే ముక్తి ప్రదాత. డబ్బుపై ఆశతో పాపంలో పడరాదు. గర్వానికి తావియ్యరాదు, దేవునికి మానవులకు విశ్వాస పాత్రలుగా జీవించాలి. మోసము దరికి రానీయకూడదు.

బుద్ధిమంతులైతే ఆకాశమండలము లోని జ్యోతులను పోలినవారై ప్రకా శించెదరు. నీతిమార్గము ననుసరించి నడుచుకొనునట్లు ఎవరు అనేకులను త్రిప్పుదురో వారు నక్షత్రమువలె నిరంతరమును ప్రకాశించెదరు.
దానియేలు 12:3

నీ వంతుగా కొన్ని ఆత్మలను రక్షించుటకు నేడే తీర్మాణం చేసికొనుము. అన్ని విషయాల పట్ల మితంగా ఉండాలి. శ్రమించాలి, పరిచర్య చేయాలి, కుటుంబ బాధ్యతలు, ఉద్యోగ బాధ్యతలు నమ్మకంగా కొనసాగించాలి. దేవుడు నిన్ను సమృద్ధిగా దీవించి ఆశీర్వాదమునకు కర్తనుగా చేయును గాక. ఆమెన్

# 32. దొంగలను, హంతకులను వెదకి రక్షించి బోధకులనుగా చేయువాడు క్రీస్తు

యం. సుధాకర్, స్టువర్టు పురం

**"యేసు క్రీస్తు అందరికి ప్రభువు." అపో 10:40**

ప్రభువు నామమునకే సదా ఘనత మహిమ కలుగును గాక.



నా పేరు సుధాకర్ నేను గతంలో గజ దొంగగా జీవించాను. మా ప్రాంతము స్టువర్టుపురం గజదొంగల నిలయం 1914 నుండి తాతముత్తాల నుండి గజ దొంగలముగా చరిత్ర కలిగిన వంశంలో జన్మించాను. అది ఏజేన్సీ ప్రాంతం మానవత్వానికి అతీతంగా మూర్ఖులం గా జీవించేవారము. అవమానం, సిగ్గు బిడియం అనగా తెలియనివారం మాకు లేని చెడు అలవాట్లు లేవు. ఆడ, మగ తేడా లేకుండా త్రాగుడుకు బానిసలయ్యే వారము. పచ్చి మాంసం కాల్చి తినేవారము. క్రీస్తు ప్రేమ బలవంతం చేయగా కొందరు మిషనరీలు మాప్రాంతానికి వచ్చారు. స్వదేశాన్ని వదలి ఆహార నియమాలు భిన్నంగా ఉన్ననూ శ్రమలకు ఓర్చి దొంగలను దొరలుగా క్రీస్తు విశ్వాసులుగా మార్చుటకు ప్రత్నించిన వారిలో స్టువర్టు దొరగారు ఒకరై యున్నారు. దొంగలకు ఆ వృత్తిని మాన్పించి జీవనోపాధి కలిగించి మానవత్వమున్న మంచి వ్యక్తులుగా మార్చాలని తీవ్రంగా ప్రయత్నించారు. చీరాల, బాపట్ల సమీపంలో దగ్గర ఉన్న పొలాలు ఇండ్ల స్థలాలను తీసుకొని స్కూళ్ళు, హస్టళ్ళు, ఆసుపత్రులు కట్టించి సహాయపడాలని చాలా ప్రయత్నించేవారు మాకు అనేక వసతులు కలిగించేవారు. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకొనుటకు పెట్టుబడులు పెట్టేవారు. ఎంతో శ్రద్ధతో కనిపెట్టిననూ ఎవరిలో మార్పు తెలేకపోయారు. కుల వృత్తి మానలేము అనేవారు. కొన్ని తరాలుగా దొంగలుగానే ఉన్నాము అలానే జీవిస్తాము అనేవారు. వీరందరిని ఒకే స్థలంలో ఉంచితే మార్పు తెలేమని తలంచి విభజించారు. విజయవాడ తాడేపల్లిలోను, సీతాపురం నెల్లూరులో బిట్ర గుంట,

కావలి, మద్రాసులో వెల్లివాకం, తిరువత్తురు వెస్టు గోదావరి లక్కవరం, ఈ రీతిగా విభజించి వృత్తులు కలిపించారు. సాల్వేషన్ ఆర్మీవారు గణనీయమైన సేవలు చేసేవారు. ఆ రోజులలో సీతా నగరం నుండి మద్రాసుకు పంపారు. చిన్న ఉద్యోగం చూపించారు. మా తల్లిదండ్రులు స్థిరపడ్డాక పది మంది సంతానం కలిగారు. నేను 6వ కుమారునిగా జన్మించాను. మగవారిలో రెండవ వాడిని. మా నాన్నకు ముగ్గురు భార్యలు ఉండేవారు బంధువులు, మేనమమాల దయతో పెరిగాము. మా అన్న కూడా దొంగగా మారాడు తల్లి భిక్షమెత్తి మాకు భోజనం పెట్టేది. గ్రామస్థులంతా పేకాట, త్రాగుడు బానిసలుగా, దొంగలుగా జీవించేవారు. చదువుపై ఆసక్తి లేదు. 4, 5 తరగతిలోనే త్రాగుట వల్ల టీచర్లు కొట్టేవారు బడికి వెళ్ళుట మానివేశాను. నన్ను చదువుకోవాలని ప్రోత్సహించేవారు గాని దొంగ డబ్బులతో స్వేచ్ఛగా జీవించుటకు అలవాటు పడ్డాను. నా కన్నా పెద్దలంతా దొంగగా తర్ఫీదునిచ్చారు. పట్టపగలే దొంగగా మారాను. మా ప్రాంతంలో 30 మందిని సమకూర్చి వారికి లీడరుగా ఉండి వారికి తర్ఫీదునిచ్చి లోబడకుంటే చిత్ర హింసలు పెట్టి బాధించేవాడిని. పిల్లల తల్లిదండ్రులు నన్ను గౌరవిస్తూ వెంబడించాలని పిల్లలను బలవంతపెట్టి దొంగతనాలు నేర్పించుటకు ప్రోత్సాహం ఇచ్చేవారు. నా తమ్ముళ్ళలో ముగ్గురిని దొంగలుగా మార్చాను. దొంగతనం చేసే స్థలాలు, వస్త్రధారణ వేష భాషలు మార్చేవారము. ప్రాముఖ్యంగా చేసే స్థలాలు బ్యాంకులు సమీపంలో కాపలా కాసేవారము. డబ్బు సంచి ఉన్న వారి మీద కిళ్ళి నమిలి ఊసి మురికిగా ఉన్నదని డబ్బు సంచి ప్రక్కన పెట్టి శుభ్రం చేసుకొనే సమయంలో ఆ సంచి దొంగిలించేవారము. కొన్ని సార్లు దురద పొడి చల్లి ఖంగారు పెట్టి లాగేవారము. భోజన సమయంలో యజమాని లేనపుడు గల్లాపెట్టె దొంగిలించేవారము. మోటరు సైకిలుపై పయనించువారిని కనిపెట్టి ఆయా దారులలో వ్యక్తులుగా ఉండి దోచుకునేవారము. డబ్బులు పడేసి వారి డబ్బులే పడిపోయాయని భ్రమ పరచి దొంగతనం చేసేవారము. చాలా డబ్బు, బంగారము ఉండిననూ శాంతి, సమాధానం, నెమ్మది ఉండేది కాదు. అన్ని భాషలు నేర్చుకొని అన్ని ప్రాంతాలలో సంచరిస్తూ ఎందరినో దోచుకొని దు:ఖ పెట్టిన పాపిగా జీవించాను. పోలీసువారు దొంగలను వెంటాడి జైలు పాలు చేసేవారు. తప్పించుకొని సమాధులలో, అడవులలో తిరిగేవారము. సమాజానికి దూరంగా

ఏకాకిగా బ్రతికేవాడిని. మహారాష్ట్రలో ఒక కిలో బంగారము సంపాదించాను. ముంబాయిలో వజ్రాలు సంపాదించి వ్యర్థంగా ఖర్చు చేశాను. త్రాగుడు, వ్యభిచారం, సకాలమునకు భోజనం లేని స్థితి వలన నా ఆకృతి మారిపోయింది. వృద్ధుడి రూపం కలిగింది. చేతులు సన్నగా మారి పోలీసుల బేడిలు జారి పోయేవి. స్టువర్టుపురం దొంగల కుటుంబంలో ఒక అమ్మాయిని వివాహం చేసుకున్నాను తల్లిదండ్రులకు పూర్తిగా దూరమయ్యాను. రాత్రి దొంగలుగా స్థిరపడి ఇళ్ళలో బీరువాలో సొమ్ములు, వస్తువులు దొంగిలించేవారము. కొన్ని సార్లు పోలీసుల కళ్ళలో కారం చల్లి తప్పించుకొనేవారము. షాపుల తాళానికి అడ్డంగా వేసి తాళం తీసేలోపు దొంగతనం చేసేవారము. భార్య కూడా నాతో సహకరించి సారాయి త్రాగేది. ఇంత క్రమం లేని వ్యర్థ జీవితాన్ని ప్రభువు మారుస్తాడని ఎప్పుడు అనుకోలేదు. నా భార్య ముందు క్రీస్తు గురించి తెలుసుకొని తరువాత నన్ను మార్చింది. హల్లెలూయా.

పోలీసుల కుక్కలను ఉపయోగించినపుడు నా బదులు వేరే వాళ్ళు పట్టుబడి నపుడు చూచి ఆనందించేవాడిని. చాలా కఠినమైన మనసు ఉండేది. ట్రైన్‌లో మొదటి కంపార్టుమెంటులో కత్తి చూపి డబ్బు దోచుకొనేవారము. వేసవిలో బయట పండుకున్న స్త్రీల గొలుసులు దొంగిలించేవాడిని. బావ మరిది ప్రసాదుతో కలిసి మధురైలో గుడులలో డబ్బులు దొంగిలించడానికి ప్రయత్నించగా చివరిగా మా పాపం పండింది. మా వేలి ముద్రలు దొరికాయి జైలుపాలయ్యాము. అన్ని రాష్ట్రాల నుండి నేరాల రిపోర్టులు వచ్చాయి. నా భార్య నాతో పాటు దొంగతనాలు చేయగా మా అందరి పేర్లు ప్రకటించి దొరికిన వారిని పట్టుకుంటే బహుమతులు ఇస్తామని ప్రకటించారు. చివరిగా విశాఖ రైల్వే స్టేషన్‌లో బంధీనయ్యాను. ఎన్నో సార్లు తుపాకీ కాలుపులు తప్పించుకున్నాను. నా వల్ల అనేక కుటుంబాలు శ్రమలు, ఇబ్బందుల పాలు అయ్యాయి. చాలా ద్రోహం చేసిన పాపిని. ఒక్కసారి కలలో గొప్ప సుడిగుండంలో చిక్కుకొని బాధతో ఉండగా రెండు చేతులతో లేపి రక్షించినట్లు చూచాను. దుష్టులు నశించుట దేవుని చిత్తం కాదు. చాలా సార్లు నెమ్మది లేని జీవితం మరణం కావాలని కోరుకునేవాడిని. నా అక్క మరణం నాలో మార్పును తెచ్చింది. కుటుంబంతో జీవించాలని ఆశ కలిగింది. మా అన్నయ్య ద్వారా

లొంగిపోయాను. ఇంటి ఖైధీగా ఉంచారు. వివిధ పేర్లతో డబ్బు బ్యాంకులో ఉంచినందున డబ్బుతో స్థలం కొని స్టువర్టుపురంలో స్థిరపడ్డాను. నాకు ఇద్దరు బిడ్డలు కలిగారు. ప్రేమ ఉండేది కాదు. రాత్రివేళ ఇంటిలో ఉండే స్థితి కాదు. ఆరోగ్యం బాగా క్షీణించింది నన్ను ప్రేమించేవారు లేరని ఏడ్చేవాడిని. నాకున్న డబ్బుతో సినిమాలు తీయాలని కోరుకున్నాను. నా శరీరంలో స్పర్శ కోల్పోయాను. భార్య సారాయి కేసులో జైలు పాలయింది. ఆ సమయంలో ఆమెకు ప్రథమంగా క్రీస్తు సువార్త బోధించు కానిస్టేబుల్ ద్వారా తన బ్రతుకు మార్చుకున్నది. నా భార్య తన పాప స్థితిని ఒప్పుకొని పశ్చాత్తాపపడి రక్షణ పొంది బైబిలు చదివి ప్రార్థించుట కారంభించి నూతనంగా తన ప్రవర్తనను మార్చుకున్నది. ఆమెలో మార్పు నాకు ఆశ్చర్యం కలిగించింది. నన్ను కూడ క్రీస్తును నమ్మి మారుమనస్సు పొందుటకు ప్రార్థన చేయమని చెప్పింది. గతంలో మా పితరులు ఆయుధాలు వాడి వాటిని పూజించేవారు. బ్లేడును కూడ దేవునిగా పూజించేవారము. ఇటుకను ఇసుకలో పూడ్చి బొట్టు పెట్టి పూజిస్తూ ఆయుధాల కొరకు పూసి సాంబ్రాణి చల్లి దేవుడని కొలిచేవారము. నా భార్య మాటవిని ఆమె వెంబడిస్తున్న సంఘమును చేరి వారి ఆరాధనలో పాల్గొన్నాను. నా పాప జీవితం నాకే అసహ్యం అనిపించింది. సాల్వేషన్ ఆర్మీ సంఘం మా ప్రాంతంలో ఉండేది ఆర్. జోషప్ సేవకుడు వచ్చి ఆరాధన వాక్యం, ప్రార్థన జరిగించాడు. మేము ఆయనను చేరి నేను ఎంతో ఘోర పాపిని యేసు నన్ను క్షమిస్తాడా అని అడిగాను. ఎంత పాపినైన యేసు క్షమిస్తాడని సువార్త చెప్పి ప్రార్థన చేశారు. నాలో మార్పు ఆరంభమయింది. నా పాపాలన్నీ జ్ఞాపకానికి వచ్చాయి కన్నీటితో ఒప్పుకొని క్షమాపణ కోరాను. ఒక సహోదరి మంచి పుస్తకాలు బైబిలు నాకు ఇచ్చింది. నా భార్య బైబిలు ముట్టుకుంటే హేళన చేసేవాడిని సిగరేటు చేతితో బైబిలు తాకేవాడిని. ఆ రోజు బైబిలు తాకగానే షాకు వచ్చినట్లు విరచుకు పడి పోయాను. నా భార్య నన్ను సమీపించింది. బైబిలు కొట్టిందని చెప్పలేక పోయాను. ఆ రాత్రంతా తీవ్రమైన తలనొప్పితో బాధ పడ్డాను. ఆ రాత్రి ప్రభువు దర్శించాడు యోహాను 1:1 ఆదియందు వాక్యముండెను వాక్యం దేవుడై యుండెను అనే వాక్యం స్పష్టంగా చూపించారు. అపవిత్రమైన చేతులతో పవిత్రమైన బైబిలు తాకావని సూటిగా మాట్లాడాడు.

ప్రభువా, నేను ఘోర పాపిని దొంగను, హింసకుడను, హానికరుడను

నన్ను క్షమించు అని ఎలుగెత్తి ఏడ్చాను. ప్రభువు తన గాయపడిన హస్తంతో ప్రతి పాపం తుడిచి వేసినట్లు సినిమా రీలువలె కనిపించింది. నాకు తెలియకుండగానే చాలా రోజులు మోకాళ్ళపై నిలిచి ప్రార్థన చేయుట నా తోటివారు, భార్య బిడ్డలు గమనించి ఆశ్చర్యపడ్డారు. అదే రోజు దైవ సేవకుడు మా ఇల్లు చేరి నూనె రాసి ప్రార్థన చేస్తూ వచ్చాడు. నా పాప భారం పోయి నిత్య సమాధానం పొంది అపరిమితానందభరితుడనై దేవునికి కృతజ్ఞతతో వందనాలు చెల్లించాను. వాక్యం చదువుట, ప్రార్థన చేయుట, సంఘ ప్రార్థనలలో పాల్గొని పాస్టరుకు సహకరించుచు దేవుని సేవలో కొనసాగుచున్నాను. రక్షణ తరువాత నేను నా భార్య నీటి బాప్తిస్మం తీసుకున్నాము. నాతోటి దొంగలు ఆశ్చర్యపడు రీతిగా నమ్మకమైన క్రీస్తుకు సాక్షిగా జీవిస్తున్నాను. నేను నా కుటుంబం యేసును సేవిస్తున్నాము. నా భార్య సుగుణ నా రక్షణకు పునాదిగా నిలిచింది. మేము ఆత్మీయంగా ఎదిగి అనేక స్థలాలలో సాక్షులుగా ఉండి ఆత్మల జాలరులుగా ఉండునట్లు ప్రార్థించండి. ఆమెన్.

# 33. హృదయ వేదనలు తీసివేయు శక్తి యేసునకే ఉన్నదని నమ్మి క్రీస్తును వెండిస్తున్నాను.

**ఫాతిమా**

**"ప్రయాసపడి భారం మోసుకొనుచున్న సమస్త జనులారా నా యొద్దకు రండి నేను మీకు విశ్రాంతి కలుగజేయుదును" మత్తయి 11:28**



ప్రభువు నామంలో మీకు వందనములు. నిజ దేవుని గురించి తెలుసుకోవాలని ఆశ బాల్యం నుండి వెంటాడేది. ఇరానులోని ముస్లింగా జీవించాను. తల్లిదండ్రుల విశ్వాసానికి వ్యతిరేకంగా ఆలోచించి విసిగించేదాన్ని ముస్లిం సాంప్రదాయాలతో పెరిగినందున ఖురాను మాత్రమే తెలుసు వేరే మతాలతో సంబంధముండేది కాదు. నా మనసులో ఎల్లప్పుడు అశాంతిగా ఉండేది. ఎందుకో పెద్ద బండ రాయి నా గుండెకు తగిలించి ఎవరో క్రిందికి లాగుచున్న భావం ఎల్లప్పుడూ కలుగుచూ చాలా కలవరంగా దిగులుగా ఉండేది. మౌనంగా నేను చూడలేని దైవాన్ని ప్రార్థించేదాన్ని నీవు నా కళ్ళముందే ఉన్నావు. నేను చూడలేకపోతున్నాను నీవే నాకు ప్రత్యక్షపరచుకో దైవమా అని అడిగేదాన్ని. నా అజ్ఞాత ప్రార్ధనలకు జవాబుగా సజీవుడు సర్వ శక్తి గల దేవుడు నాకు ప్రత్యక్షమయ్యాడు.

ఆప్యాయంగా నన్ను తన చేతితో పట్టుకొని అందమైన గులాబీ తోటలో నన్ను నడిపిస్తూ సంభాషించారు. అమ్మా, నీకు నాతో రావాలని ఉందా నన్ను వెంబడించు అన్నాడు. ఖురాన్‌లో యేసు క్రీస్తు ఒక ప్రవక్త అని నమ్ముతాము. వెంబడించమన్నారు గాని ఎలా వెంబడించాలో తెలుపలేదు అని ఆలోచించాను. తరచుగా కలలో కనిపించి ఏదో ఒకటి చెబుతుండేవాడు. నాకు తెలిసిన ఒక క్రైస్తవ విశ్వాసీ క్రీస్తును గూర్చిన సువార్త వివరించి క్రీస్తును నమ్ముకొనినచో గొప్ప శాంతి సమాధానం లభిస్తుందని తెలిపారు. అన్నిటికి మించిన రక్షణ ఉచితంగా లభించి పరలోకానికి వారసత్వం లభిస్తుందని క్రైస్తవుల నమ్మకం. ఎవరైనా క్రీస్తును వెంబడిస్తే చాలు ఆయన తోడుగా ఉండి సమస్యలలో నుండి

తప్పించి అనారోగ్యం వాటిల్లినపుడు స్వస్థతనిస్తూ సజీవంగా ఉంటూ మంచి విషయాలు గల బైబిలు ద్వారా సూటిగా మాట్లాడగలరని తెలిసికున్నాను. నా స్నేహితురాలి సలహా మేరకు రక్షణ పొందుట ఎట్లు అని అడిగాను. పాప క్షమాపణ కొరకు పశ్చాత్తాప హృదయంతో ప్రార్థన చేయగా ఆయన సిలువలో కార్చిన రక్త ధారల వలన రక్షణానుభవంనిచ్చి పరమానంద భరితులను చేస్తారు. నమ్మి బాప్తిస్మం తీసుకోవాలి. నీ హృదయంలో ప్రార్థించుకో అని నన్ను ప్రోత్సహించి ధైర్యం చెప్పింది. ఆ స్నేహితురాలి మాటలను ప్రతిఘటించలేక పోయాను. వినయంగా ఆ రాత్రి ప్రార్థనలో గడిపాను. చాలా కాలంగా నా గుండెలో ఉన్న బరువు లాగినట్లుగా పోయింది. అది కలలో తొలగించబడినట్లు చూచాను. శాశ్వత నిరీక్షణ కలిగించిన ఎన్నో విషయాలు ప్రభువు నాకు కలల ద్వారా బోధించారు. నేను పూర్తిగా నమ్మాను. క్రీస్తును నమ్మిన భర్తను పొందాను. ఇద్దరు బిడ్డలతో ప్రశాంతమైన జీవితాన్ని నేను నమ్మిన యేసు క్రీస్తు ద్వారా పొందాను. క్రీస్తును నమ్ముట ద్వారా పొందిన శాంతి ఆనందం వివరించలేను. మనం నమ్మి ఆశ్రయించి ప్రార్థించినపుడు దేవుడు చాలా అందుబాటులో ఉంటాడని అనుభవం ద్వారా తెలిసికొన్నాను. హృదయ శుద్ధి గలవారు ధన్యులు వారు దేవునిని చూస్తారని బైబిలులో ఉన్న ప్రకారం ఆయనే మనలకు కనబర్చుకొని ఆలోచన బోధిస్తారు. నేనే రక్షకుడనని ఋజువు చేసుకుంటారు. నాకు ప్రత్యక్షమైన క్రీస్తు నా నమ్మకాలను మార్చిన క్రీస్తు నన్ను క్రైస్తవ విశ్వాసిగా మార్చిన క్రీస్తు గొప్ప దేవుడు. హృదయ భారాన్ని తొలగించు శక్తి జీవితాలను తొలగించు శక్తి క్రీస్తుకే కలదు. ఎన్నో మతాలను చూస్తాము గాని క్రీస్తు ఒక్కడే దేవుడు. హృదయ శుద్ధి కలిగి ఆత్మీయ నేత్రాలతో దేవుని చూచుటకు ఆశపడాలి. ప్రేమామయుడైన దేవుని కనుగొనుటకు ఆసక్తి చూపుతూ ప్రార్థించండి. ఆయన మనలో నివసించు దేవుడు మన ప్రార్థనలను ఆలకించు దేవుడు. ప్రభువు కృప ఎల్లప్పుడు ఆయనను నమ్మిన వారికి తోడుగా ఉండును గాక. ఆమెన్.

# 34. యేసు సాతాను శక్తులపై విజయమిస్తాడని తెలిసికొని ఆయనను వెంబడిస్తున్నాను.

**లలిత**

**"మీరు ఆపద్దినమందు వారిని ఎదిరించుటకును, సమస్తము నెరవేర్చినవారై నిలువబడుటకును శక్తిమంతులగునట్లు, దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనుడి" ఎఫేసి 6:13**



యేసు నామమునకే సదా మహిమ కలుగును గాక. నా ఆజీవితంలో చేతబడి శక్తులపై ప్రభావం వల్ల చాలా శ్రమలకు గురైయ్యాను. చేతబడులు, క్షుద్ర శక్తులు ఇతరులకు హాని తలబెట్టుటను బట్టి ఇతరుల ఎదుగుదలను సహించలేని స్థితిని బట్టి ఎందరో వ్యక్తులు శ్రమలకు వేదనలకు రోగాలకు గురై జీవించుట గమనించాను. నా బలహీనత కూడా ఆశక్తి ప్రభావమని గుర్తించాను. ఏది తిన్ననూ వాంతి వచ్చేది అన్న వాహిక ఎండిపోయింది. నా పరిస్థితి దిగజారి పోయింది. ఆ పరిస్థితి నుండి బయటకు రాలేకపోయాను. నేనొక నామకార్థ క్రైస్తవ కుటుంబంలో జన్మించాను.బైబిలు చదువుట, ప్రార్థన చేయుటకు అలవాటు లేదు, మందిరానికి కూడా వెళ్ళేదానిని కాదు. నిర్లక్ష్యంగా జీవించేదానిని. క్రీస్తు నామంలో ఉన్న క్రైస్తవులు ఆ రీతిగా జీవిస్తే సాతాను లోబరచుకొని బాధించుట తప్పదు కదా. క్రీస్తు నాకు నా బాధలో జ్ఞాపకం రాలేదు. నాకు మరణించాలనే ఆశ ఉండేది. నా బిడ్డలు ఏ రీతిగా ఆ స్థితి మారిపోతుందోనని తల్లిలేని స్థితిలో ఎలా జీవిస్తారోనని దిగులు ఆవరించేది. ఒకసారి ఇల్లు సర్దు సమయంలో పైన అటకపైన కొన్ని పుస్తకాలు జారిపడ్డాయి. దాని ఒక పుస్తకం దేవుడు బాగు చేసిన సాక్ష్యాలు ఉన్నవి. క్యాన్సరు వ్యాధి నయమగుట, పక్షవాతం వచ్చిన రోగులు లేచి నడచుట, దయ్యాల బారి నుండి క్రీస్తునామంలో విడుదల పొందుట గూర్చి ఆసక్తితో చదివాను. ఆ పుస్తకంలో భక్తులు ప్రార్థించిన తీరు నన్ను ఆకర్షించింది. దైవ శక్తి నన్ను ఆవరించింది. ప్రార్థన చేయాలన్న మనసు కల్గింది. అద్భుతంగా నా శరీరానికి

స్వస్థత లభించింది. నా పరిస్థితులన్ని మారిపోయాయి. ప్రభువే తెలియని ఉత్సాహన్ని ఇచ్చారు. క్రీస్తు రక్తంలో నా పాపాలు కడుగబడుట నా నిర్లక్ష్యాన్ని కడిగివేసి నాకు క్రొత్త మనసునిచ్చారు. గొప్ప ఆనందం గొప్ప నిరీక్షణ నాలో నిలిచాయి. మంచి సహవాసంలో ఆత్మీయంగా చాలా ఎదిగాను. నాకు తన సేవ చేయాలని ప్రభువు బోధించారు. పసిపిల్లలకు బోధించి వాక్యాన్ని నేర్పాలని ప్రత్యేకంగా ఆ పరిచర్య చేయమని నాకు తెలిపారు. నేను నా భర్త నాటి నుండి నేటి నుండి అదే పరిచర్య కొనసాగిస్తున్నాము. మా జీవితాలను క్రీస్తేసుకు అంకితం చేశాము. నన్ను వెదకి రక్షించి ఉజ్జీవాన్నిచ్చి క్రొత్త మార్గలో పయనించే ధన్యత అనేకులలో ఆత్మ దీపాన్ని వెలిగించే ధన్యత ప్రభువిస్తున్నారు. ఆత్మీయంగా ఎన్నో మెళకువలను అందిస్తున్నారు. గొప్ప పరలోక ఆనదం భూలోకంలో అనుభవించు ధన్యత ఇచ్చారు. ఆయన సేవ చేయుటను బట్టి నిత్య జీవమిచ్చి నన్ను పరలోక వారసురాలిగా చేసినందుకు దేవుని స్తుతించి ఘనపర్చుచున్నాను. దేవుడు మిమ్ములను దీవించును గాక. ఆమెన్.

# 35. సువార్త ప్రకటించుటకు ఆయన సేవ చేయు విశ్వాసిగా మార్చారు.

**రమేష్**

**"యెహోవాకు అసాధ్యమైనదేదైనా నున్నదా?" ఆది 18:14**

యేసు నామమునకే సదా మహిమ కలుగును గాక.



బైబిలు ప్రకారము నశించే ఆత్మల భారము గలవారు దేవుని మార్గంలో గొప్ప పరిచర్య చేయు విశ్వాసులను పరిచయం చేసిన దైవజనుల ప్రేమ సహకారంతో నా యీ సాక్ష్యం వివరించుటకు ధన్యతనిచ్చిన దేవునికే సదా స్తుతి మహిమ కలుగును గాక. నేను పేదరికంలో జన్మించాను. కాబట్టి 2వ తరగతి వరకే చదివాను. అక్షరాలు, గుణింతాలు మర్చిపోయాను. వేలి ముద్రలకు పరిమితమయ్యాను. బస్సు నంబర్లు కూడా గుర్తు పట్టలేని స్థితిలో ఉండగా దేవుని కనుదృష్టి నాపై పడింది. 1991 సంవత్సరంలో చిన్న ఉద్యోగిగా కార్పెంటరు పని చేసి బ్రతికేవాడిని. నలుగురు సోదరులం, ఒక సోదరి, నేను నా పరిస్థితులలో స్వంతగా బ్రతకాలని ఇల్లు వదలి వచ్చేశాను. నా స్నేహితుడు క్రైస్తవుడు హేబేలు అనే పేరుగలవాడు. నాపై జాలిపడి వారింటిలో ఆశ్రయం ఇచ్చాడు. ఆయన తల్లిదండ్రులు దయగలవారు. వారు నన్ను స్వంత కుమారుని కన్న మంచిగా చూచుకొనేవారు. వారు కుటుంబ ప్రార్థన చేయునపుడు వారితో ఏకీభవించగా పరిశుద్ధ గ్రంథంలో మంచి వాక్యాలు చదివి వినిపించేవారు. నేను చాలా ఆసక్తితో ఉండుట గమనించేవారు. హేబేలు వదిన గారు ప్రత్యేక శ్రద్ధతో పరిశుద్ధ గ్రంథంలో మంచి వాక్యాలు చదివి వినిపించేవారు. నేను ప్రతి అక్షరం గమనిస్తూ చదువుటకు ఆరంభించాను. బైబిలు చదువగలిగిన ధన్యత లభించింది. అక్షర జ్ఞానంలేని నాకు ప్రభువు ప్రేమ అర్థమయింది. నేను పశ్చాత్తాపంతో ప్రభుని చేరగా మారుమనస్సు అనుభవం పొందాను. 7 సార్లు పూర్తిగా బైబిలు చదివాను. నా తల్లిదండ్రులు అనుకోని రీతిగా మరణించారు. నేను పాస్టరు వద్ద బాప్తిస్మం

తీసుకున్నాను. సంఘ పరిచర్యలో పాల్గొనేవాడిని. వాక్యం బోధించుటకు చక్కని విషయాలు ప్రభువు ఆత్మ నాకు బోధించేవారు. ఆయన ఇచ్చిన తలంపులలో 145 కీర్తనలు 18 వ వచనం నిజముగా మొఱ్ఱపెట్టువారికి ఆయన సమీపముగా ఉండువాడు. మన అవసరాలు ఇబ్బందులను దేవునితో చెప్పుకొవడం నేర్చుకోవాలి. అదే నిజమైన ప్రార్థన. ఆ రీతిగా మొఱ్ఱపెట్టుటకు నేర్చుకున్నాను. పరిస్థితులను ప్రక్కకు పెట్టి ప్రభువువైపు చూడటం నేర్చుకున్నాను. దేవుని యెడల భయభక్తులు కావాలి. లేదా శాశ్వత నష్టం ఎదుర్కొంటాము. మరణం తరువాత నరకానికి వెళ్ళకుండా పరలోకానికి చేరు నిరీక్షణతో జీవించాలి. శాశ్వత జీవితం కొరకు ఆశించాలి.

మత్తయి 15:21లో కానాను స్త్రీ గోజాడి అడిగిన రీతిగా అడిగితే దేవుడు దయచేస్తాడు. నశించిన దానిని వెదకి రక్షించు దేవుడు చేస్తాడని నమ్మి సహనంతో నిరీక్షించింది. గొప్ప విశ్వాసంతో ప్రశంసలనందుకున్నది. నాకు అట్టి విశ్వాసం ఇచ్చి అనేక ప్రాంతాలలో సేవ చేయు ధన్యత ఇచ్చారు. ఎన్నిక లేని అనాధగా ఉన్న నన్ను ప్రభువు కనికరించి గొప్ప సాక్షిగా నిలిపిన క్రీస్తు నా సర్వస్వం. హల్లెలూయా ఆమెన్.

# 36. నేను నమ్మిన క్రీస్తు సజీవుడు అద్భుతాలు చేయు సర్వశక్తిమంతుడని తెలిసికున్నాను.

**కన్నయ్య**

**“సమస్తము దేవుని మూలముగా కలిగెను కలిగియున్నదేదియు ఆయన లేకుండా కలుగలేదు” యోహాను 1:2**

ప్రభువు నామమునకే స్తుతి, మహిమ కలుగును గాక.



మేము రాజమండ్రిలో నివసించేవారము. సంచుల వ్యాపారము పెద్ది రాజు వీధిలో చేస్తూ జీవనం జరుపుకున్నాను. నా పూర్వీకులెవరు యేసును నమ్మకోలేదు. చదువు లేదు, వేలి ముద్రతోనే వ్యాపారము చేయు నేర్పు పొందాను. నా ఇద్దరు బిడ్డలు చదువుకున్నారు గనుక వారు చదివి వినిపిస్తే అర్థం చేసుకొనేవాడిని. నేను ప్రభువును గురించి తెలిసికొని ఆయనను ఆశ్రయించి మంచి క్రైస్తవుడను అయ్యాను. నా బిడ్డలు బైబిలు చదివి వినిపించగా విని అర్థం చేసుకొని ధ్యానించేవాడిని. ప్రార్థించుట నేర్చుకున్నాను. ఎన్నో అద్భుతాలు చేయు దేవుని కనుగొని ప్రభువు ప్రేమలో అందరము ఆనందం పొందుతున్నాము.

నేను క్రీస్తును కనుగొనుట : నేను హిందువుగానే బాల్యం గడిపాను. నా తల్లిదండ్రులు కూడా విగ్రహారాధికులే వివాహం జరిగిన తరువాత 1989లో గుండె పోటు వచ్చింది. అసహాయుడనయ్యాను. అది పుష్కరాల సమయం డాక్టరు రామారావు గారు ప్రముఖ వైద్యుల ద్వారా వైద్యం చేయించుకొనుటకు ఆరంభించాను. నా నోరు సరిగా లేనందున మాట సరిగా వచ్చేది కాదు. నా బంధువులంతా నన్ను చూచి సానుభూతి చూపుట నాకు చాలా సిగ్గుగా ఉండేది. వారు చూపే జాలి భరించలేకపోయేవాడిని. నలుగురు డాక్టర్లు చెప్పిన మందులు వాడినా తగ్గలేదు. నా తల్లి అనుకోని రీతిగా క్రీస్తు విశ్వాసుల సహకారంతో క్రీస్తును నమ్మినందున నాకు కూడా అదే నమ్మకం కలిగితే నా

జబ్బు నయం కాగలదని ఆశించింది. నా తల్లి నిరంతరం దేవునికి ప్రార్థన చేయుట గమనించేవాడిని. అమ్మా నేను అన్యుడుగా మరణించగలనుకానీ క్రైస్తవుడను కావాలనే ఆశ నాకు లేదు. నాకు ఆ క్రీస్తు గూర్చి చెప్పవద్దు అని ఎదురు చెప్పేవాడిని. మరణించాలనే కోరిక కలిగింది. ఒక రోజు నది జలాలలో దూకి మరణించాలని ఒక చెట్టు దగ్గర నిలబడ్డాను. ఆ రోజు సమయం 3 గంటలు దాటింది. చల్లని గాలి వీచింది. ఆ క్షణంలో నాకు నాతల్లిదండ్రులు తోబుట్టువులు క్రొత్తగా పెండ్లి అయిన భార్య అనాథ కాగలదని తలంచాను. ఆ క్షణికావేశంలో కలిగిన మరణవాంఛను మానుకొని ఇంటికి తిరిగి వచ్చాను. అమ్మను చేరి ఆమె ఒడిలో తల దాచుకొని ఏడ్చాను. అమ్మా, నిజంగా దేవుడా అడిగాను దానికి ఆమె జీవిత సాక్ష్యం వివరించింది.

అమ్మ చెప్పిన సాక్ష్యం : అమ్మకు సంతానం కలిగిన తరువాత రక్త స్రావం వల్ల చాలా నీరసమయింది. బాధతో ఏడుస్తూ గుమ్మం దగ్గర కూర్చునప్పుడు డ్రమ్ము వాయిస్తూ క్రీస్తు సువార్త వివరిస్తూ పాటలు పాడుతూ కనిపించారు. ప్రయాసపడి భారము మోసుకొనుచున్నవారలారా నా యొద్దకు రండి నేను మీకు విశ్రాంతిని కలుగజేయుదును అని వాక్యం చెప్పి రండి రండి యేసుని యొద్దకు రమ్మను చున్నాడు పాట వింటున్న అమ్మ దగ్గరకు చేరారు. అమ్మ దు:ఖానికి కారణం అడిగి తెలుసుకున్నారు. అమ్మతో క్రీస్తు ప్రభావం గలవాడని రోగాలు నయం చేయగలడు. సమస్యలను పరిష్కరించగలడు. ఆయన నమ్మదగిన రక్షకుడు. మీరు నమ్ముకుంటే మీ వ్యాధి తప్పక నయం కాగలదు. నమ్మకంగా తెలుపగానే అసహాయ స్థితిలో మేలు కలుగునన్న ఆశతో ఆమె క్రీస్తును ఆశ్రయించింది. ఆమె మరణిస్తే మేము దిక్కులేనివారమయ్యేవారము. కానీ ప్రభువు నా తల్లికి స్వస్థత నిచ్చారు. మారుమనసు ఇచ్చి, గొప్ప రక్షణ ఇచ్చి క్రీస్తును రక్షకునిగా దేవుడు బయలుపర్చుకున్నాడు. నమ్మి బాప్తిస్మం పొంది స్వయంగా క్రీస్తును రక్షకునిగా స్వీకరించి క్రీస్తును ధ్యానిస్తూ ప్రార్థన ద్వారా వాక్యాలు తెలుసుకొని ఎంతో నిబ్బరం శాంతి సమాధానం కలిగి ఇంటిలో తిరుగుట చాలా ఆనందం కలిగించింది. ఆమె నా కొరకు కొబ్బరి నూనె క్రీస్తు రక్తముగా భావించి ప్రార్థించి నాపై నూనె రాసింది. అమ్మకు స్వస్థత లభించినట్లు నాకు కూడ లభిస్తుందని స్వల్ప నిరీక్షణ కలిగింది. ఆ రోజులలో 130 రూపాయలతో చిన్న జీతము

చేసేవాడిని. ఆ ప్రార్థన ఫలితంగా నా శరీరంలో మార్పు వచ్చింది. నోరు కదిలింది. గతంలో నోటితో చపాతి అనే మాట కూడ పలుకలేని నోరు మంచిగా అయింది. పూర్తి స్వస్థత లభించింది. అందరూ ఆశ్చర్యపడ్డారు. నా దగ్గర డబ్బు ఉండేది కాదు. ఒక్క పూట భోజనం చేసి మధ్యాహ్నం టీ త్రాగి బ్రతికే వాడిని. ఏదైనా చిన్న వ్యాపారం చేయాలన్న తలంపు కలిగింది. బ్యాగుల వ్యాపారం చేయాలన్న తలంపు ప్రభువే ఇచ్చారు. అన్నయలు మాట కలిపారు. కొందరు ఉచిత సలహా ఇచ్చారు. చదువు లేదు, డబ్బులు లేవు గాని ఏ వస్తువులు కావాలో లిస్టు వ్రాయించాను. ఒక అన్నయ్య భార్య బంగారు గొలుసు 3000 రూపాయలు పెట్టుబడిగా ఇచ్చింది. అద్భుత రీతిగా రోజుకు 100, 150 రూపాయలు లాభం వస్తుందని ఆనందపడ్డాను. నేను నమ్మిన దేవుడు ఆశ్చర్య కార్యములు చేయు దేవుడు అని నమ్మాను. పనుల భారం వల్ల ప్రార్థించుట తగ్గింది. 1993లో రెండవ సారి గుండె పోటు వచ్చింది. అది నా అవిశ్వాసానికి తగిన ఫలితం. గతంలో నేను దేవునిని మరచినందు వల్ల అపవాది నాపై చెలరేగింది. పశ్చాత్తాపంతో దేవుని చేరాను. వెంటనే బాగు పడ్డాను. 1995లో తిరిగి పోటు వచ్చింది. నీ జీవితం సరిచేసుకో కృతజ్ఞత కల్గి జీవించనిచో మరణం తప్పదని చెప్పారు. ప్రభువు మాటలకు శిరసా వహించాను. ప్రభువా మరలా పాపం చేయను అని తీర్మానం చేసుకున్నాను. చివరిగా అవకాశమిచ్చి ఆరోగ్యం ఇమ్మని అడిగాను. నాతో పాటు మందిర విశ్వాసులు ఏకీభవించి చేసిన ప్రార్థన ఆలకించిన దేవుడు వాక్యం ద్వారా మాట్లాడాడు. ఆ వాక్యం స్వరం ద్వారా వినిపించగా భయపడ్డాను.

శృంగారమైనపాగా ధరించుకొనిన పెండ్లికుమారుని రీతిగాను ఆభరణ ములతో అలంకరించుకొనిన పెండ్లికుమార్తెరీతి గాను ఆయన రక్షణవస్త్రములను నాకు ధరింపజేసి యున్నాడు నీతి అను పైబట్టను నాకు ధరింపజేసియున్నాడు కాగా యెహోవానుబట్టి మహానందముతో నేను ఆనందించుచున్నాను నా దేవునిబట్టి నా ఆత్మ ఉల్లసించుచున్నది. యెషయా 61:10

గొప్ప వాగ్దానం ఇచ్చి ఆదరించారు. ఇంత ఆశ్చర్య రీతిగా నా పాపం క్షమించి స్వస్థతనిచ్చి సూటిగా మాట్లాడు దైవము నా స్వంత రక్షకుడైనందున నా హృదయం నిండా కృతజ్ఞతతో స్తుతించి ఆరాధించాను.

పాస్టరు గారు నా స్వస్థత, సమర్పణను బట్టి సాక్ష్యం చెప్పుటకు తర్ఫీదు

ఇచ్చారు. ఆయన వాక్యం ప్రకటించే స్థలములలో నేను నా సాక్ష్యం వివరించగా అనేకులు ఆశ్చర్యంతో ఆలకించేవారు. కొందరు రక్షణ పొంది దేవునిలో స్థిరపడ్డారు. నా జీవితం ఒక పత్రికగా చదివారు. నాన్న అమ్మ తరుపున బంధువులంతా కలిసి యేసే నిజ దేవుడని నమ్ముట వలన చాలా సంతోషం కలిగింది. నీవును నీ ఇంటివారును రక్షణపొందుదురు అనే మాట నెరవేరింది. దీనులను దీన స్థితి నుండి లేవనెత్తు దేవుడు. అమ్మ మొదట క్రీస్తును నమ్ముట ద్వారా మా అందరికి రక్షణ లభించింది. ప్రభువు నమ్మదగిన రక్షకుడు నేను నా పాపాలు క్షమించమని కన్నీటితో అడిగిన వెంటనే నా ప్రార్థనను మన్నించి అడిగిన వెంటనే స్వస్థతనిచ్చారు. ఉజ్జీవ జ్వాలలను రగిలించారు. ఫలభరిత సేవ ద్వారా ఆశీర్వదించుచున్నారు. ప్రభు సదా నిన్నే సేవిస్తాను. కీర్తిస్తాను. ఆరాధిస్తాను. అందరిని కాపాడు తండ్రి, పరలోకం చేర్చండి తండ్రి ఆమెన్.

# 37. దుష్టసాంగత్యము వల్ల వినాశనంలో ఉన్న నన్ను క్రీస్తు రక్షించి సేవలో నిలబెట్టారు.

**శ్రీశైలం, హైదరాబాదు**

**"అతడు నాకు మొఱ్ఱపెట్టగా నేనతనికి ఉత్తరమిచ్చెదను శ్రమలో నేనతనికి తోడైయుందును" కీర్తనలు 91:1**

ప్రభువు నామమునకే స్తుతి, మహిమ కలుగును గాక.

నా పేరు శ్రీశైలం నాన్న పేరు నరసింహం, చండూరు గ్రామంలో మారుమూల హిందూ వాతావరణంలో పెరిగాను.



కొండాపురమనే మారుమూల గ్రామం మేనత్త ఇంట్లో చదివాను. 7వ తరగతిలో ఉన్నప్పుడు నల్గొండ జిల్లా ఎర్ర జెండా ప్రారంతంలో పేదల పాలిట జెండా అంటారు. రేడికల్ యునియన్‌లో చేరాను. కొదువలేని కుటుంబంలో గారాభంగా పెరిగాను. 9వ తరగతిలో స్కులుకు వెళ్ళుట మాని రేడికల్స్‌లో తిరిగాను. 10వ తరగతి 3 నెలలు చదివి ఆపివేశాను. నేను ఏరియా కమాండర్‌గా హాస్టలు పిల్లలకు సహాయపడేవాన్ని. విప్లవాలలో వీరుడవ్వాలని విధ్యార్థులను పోరాటాలకు పురికొల్పి కొన్ని నెలలలో 23 మందిని తయారు చేశాను. 2003లో పార్టి పనిలో ఉండగా పోలిసులు పట్టుకున్నారు. లోపల నా పేరు విక్రమ్. వెంకట రమణ లాడ్జి దగ్గరకు వచ్చి తీసుకెళ్ళారు. చాలా చిత్ర హింసలు పెట్టి భాధించారు. హైదరాబాద్ అడవులకు తీసుకొచ్చి పారిపో అన్నారు. వెనుక నుండి కాల్చాలని ప్రయత్నం చేశారు. అమ్మ ప్రభువును నమ్ముకొన్నందున 40 రోజులు టీత్రాగి ఉపవాసంతో ప్రార్థించి భాషలలో ఆత్మలో ప్రార్థన చేస్తే విసుగుకొనేవాడిని సంఘ ప్రార్థన నన్ను సజీవంగా బ్రతికించింది. ఒక అధికారి నిన్ను చంపలేక పోయాను అన్నాడు. 18 రోజులు జైలులో ఉంచారు. మోకాళ్ళతో తల క్రిందులుగా నిలిపి కొట్టేవారు. చర్మం బయటకు వచ్చేది. బ్రతుకుట కంటే చావు మేలని తలంచేవాడిని. అన్నం సహించేది కాదు, కన్నీరు ఆగేది కాదు. 14వ రోజు మరొక జైలులో 3 నెలలు ఉండాలి. చాలా కేసులున్నవి. బేయిలు ఇస్తే వెళ్ళవచ్చు అన్నారు. ఆ క్షణంలో ఒక స్వరం

విన్నాను. నీవు నా సొత్తు నా రక్తముతో వెల పెట్టి కొన్నాను. నీవు నీ జీవితాన్ని మార్చుకో అన్నారు. సేవకులు అమ్మ కొరకు వస్తే చాలా బాధ పెట్టేవాడిని ఆ సృష్టికర్త నా తల్లి ప్రార్థన విన్నాడు. నా తల్లి నా కొరకు ప్రార్థించినది జ్ఞాపకానికి వచ్చి మోకరించి యేడ్చి పశ్చాత్తాపంతో ప్రార్థన చేశాను. మనశ్శాంతి కలిగింది. ఎస్పిగారు వచ్చి అడిగారు నిన్ను వదిలేస్తే ఏమి చేస్తావు. మార్పు కలిగి మంచిగా బ్రతుకుతానని చెప్పాను. కేసులన్ని కొట్టివేసి విడుదల చేశారు. నాన్న గారాభంగా చూచేవాడు ఉడికిన ఆకుల నీటితో గాయాలు కడిగి బాగా ఏడ్చారు. నేను చనిపోతే మర్చిపోయేవారా అని అడిగాను. హైదరాబాదులో హౌస్ ఆఫ్ ప్రేయర్ ద్వారా బాప్తిస్మం పొందాను. ప్రభువా నీ చిత్తం బయలు పరచు అని ప్రార్థన చేశాను. దర్శనంలో ఆ గది నిండా వెలుగు కరెంటు షాకువలె ప్రవహించింది. దాదాపు 30 నిమిషాల తరువాత తేరుకున్నాను. పరమానంద భరితుడనయ్యాను నన్ను అభిషేకించి దేవుని కొరకు జీవించు అన్నారు. నాకు 2003 నుండి ఈ రోజు వరకు సేవలో కొనసాగుతున్నాను. కాడి క్రింద ఎద్దువలె సజీవంగా సమర్పించు కున్నాను. వివాహము ప్రభువే సిద్ధపరిచారు. స్వస్థతా వరాలు ఇచ్చారు. సేవ అంటే ఏటికి ఎదురు ఈదడం వంటిది. కత్తి మీద సాము వంటిది. క్రొవ్వత్తివలె కరిగించుకున్నాను. దేవుని ప్రేమ తోడై యుండి నన్ను ఆదరించింది. ప్రభువు చేయిపట్టి నడిపించారు. నాకు కవితలు వ్రాసే వరము ఇచ్చారు. నా బావ ఇంటి రావద్దని తరిమివేశారు. 21 రోజులు ఉపవాసముండి ప్రార్థన చేశాము. నన్ను స్వంత ప్రాంతానికి వెళ్ళమన్నారు. చాలా కుటుంబాలు రక్షింపబడ్డారు. మాకు తెలియని ప్రాంతంలో సేవ చేశాము. ఆర్థికంగా స్థిరత లేదు. బాబుకు రవ్వ జావ చేసి పెట్టి మేము ఉపవాసముండేవారము. దేవుడు వారికి చూపినందున పాల్ అనే వ్యక్తితో అనిల& కుమార్ గారు 50 కిలోల బియ్యం తెచ్చి ఇచ్చారు. మా చర్చిలో ప్రార్థన జరిగినపుడు దయ్యాల విడుదల, గర్భాలు తెరువడుట, ఎన్నో రకాల స్వస్థతలు జరుగుతున్నవి. 4 ప్రాంతాలలో సేవ కొనసాగుతుంది. అప్పటి నుండి పోలీసులు పిలువలేదు. కేసులు లేకుండా చేశారు. బైబిలు ఇచ్చి పాటల కేసెట్లు ఇచ్చి జైలు అధికారులకు సువార్త చెప్పాను. అడుగడుగునా దేవుని కొరకు కరిగిపోతూ గాయాలతో ఒక్కొక్క మాట రప్పించి పాటలు వ్రాయగలిగాను. ఈ సాక్ష్యం దేవుడు దీవించాలని నా దీన ప్రార్థన. ఆమెన్

# 38. క్రీస్తు పాపముల నుండి రక్షించి అవసరాలు తీర్చు దేవుడు నా రక్షకుడు

**లెనిన్ పాల కొలన్**

**"యెహోవా నా కాపరి నాకు లేమి కలుగుదు." కీర్తనలు 23ం1**

ప్రభువు నామమునకే వందనములు.



క్రీస్తు అందరిని ప్రేమిస్తారు. నమ్మిన వారిని సంతోషపెట్టి దీవిస్తారు. జయం పొందిన వారి సాక్ష్యాల సమయంలో నా జీవిత సాక్ష్యం చెప్పు భాగ్యం కలిగించిన దేవునికి వందనాలు. నమ్మి ప్రార్థించిన వారిని దీవిస్తాడు. నా పేరు లెనిన్ 6 సం క్లీనరుగా ఉండేవాడిని ఉదయం 6 నుండి రాత్రి 10 వరకు కష్టించి పని చేసేవాడిని. శబరిమలై చాలా సార్లు వెళ్ళాను. బీడిలు త్రాగేవాడిని. మోహనుగారు వాక్యం వినే అవకాశం కలిగి వాక్యం ద్వారా రక్షణ పొందాను. నా భార్యకు బిడ్డలు పుట్టరని డాక్టరు చెప్పారు గాని దేవుడు ఈ స్త్రీకి వాగ్దానమిచ్చారు. ప్రార్థన ద్వారా మంచి బిడ్డను పొంది స్తుతించాను. మత్తు పదార్థాలు త్రాగేవాడిని. బయటకు రాలేని స్థితిలో వివాహం అయింది. భార్యకు పిల్లలు లేరు. ప్రార్థన ద్వారా పొందాము. క్రీస్తు తెలియని కుటుంబంలో 11 సం॥లో నడిచి సబర్‌మలై వెళ్ళాను. భక్తితో ఉండేవాడిని. మరణించినచో స్మశానానికి వెళ్ళాలి. అక్కడ ఒక కరపత్రము ఇచ్చారు. నలుగురు క్రీస్తును నమ్మరాదన్నారు. క్రీస్తును వదలనని చెప్పగలిగాను. క్రీస్తు బోధలు విని నమ్మి స్థిరంగా విశ్వసించాను. ఒక వ్యక్తి బట్టలు కొనడానికి డబ్బు కొసం అడిగాడు. అవసరంలో సహాయపడినందుకు నా మాట విని క్రీస్తును నమ్మారు. నాకు గతంలో అమ్మ నాన్న లేరు ఒక రోజు 20 రూపాయలతో దొసెలు వేయమని చెప్పాను. కొరోసిన్ లేక పొయ్యి ఆగింది. ఒక స్నేహితుడు 12 రూపాయలు ఇచ్చాడు అపుడు కిరోసిన్ తెచ్చి దోశలు వండుకొని తిన్నాను. బిడీలు అలవాటు ఉండేది. శబరిమలై ఆటోలో తీసుకొని వెళ్ళాను. దారిలో పండుకున్నప్పుడు దైవజనుని వాక్యం విన్నాను. పొగ త్రాగడం మానుకో అని విన్నాను. వెంటనే

బీడి పడేశాను. నాలో కలవరం కలిగింది. ఆ దైవజనుని మాటలు పని చేయసాగాయి. నా భార్యతో దేవుడు మాట్లాడాలి అని కోరుకున్నాను. అదే రాత్రి నా భార్య దగ్గర ఉన్న చర్చికి వెళ్తానని అడిగింది. నా భార్యకు 6 సార్లు గర్భస్రావం అయింది. మోహాను గారు ప్రసంగిస్తు అన్నారు మీరు కష్టంలో ఉన్నారు మేలు కలిగి బిడ్డను పొందుతారని చెప్పాడు. సరిగ్గా 10 నెలలకు బిడ్డను ఇచ్చారు. ఒక సం॥ తరువాత వ్యాపారస్తుల మీటింగుకు వస్తావా అపి అడిగారు. నేను ఆసక్తిగా వెళ్ళాను. దైవ జనుడు ప్రార్థిస్తున్నాడు. క్రొత్త వ్యాపారం కావాల్సినవారు ప్రార్థన చేయించుకోండి అని అడిగారు. నా దగ్గర 200 మాత్రమే ఉన్నాయి. పెట్రోలు వేయించుకొని వెళ్ళాను. ఆటోకు డిమాండ్ ఉంది. నాకు ముందుగా లాభం వచ్చే వ్యాపారము ఆరంభించాను. 2014లో క్రొత్త వాహనాలు కొని అమ్మనపుడు లాభం వచ్చేది. నిజాయితీ పనులు చేయాలని దైవజనుడు చెప్పాడు. ఆడపిల్ల పుట్టింది అమ్మ నాతో మాట్లాడేది కాదు. బాబు పుట్టకపోతే నా ముఖం చూడవద్దు అని అమ్మ అన్నది. క్రీస్తును నమ్మి రక్షణ పొంది బాప్తిస్మం తీసుకొని సంఘప్రార్థనలకు వెళ్ళుట వలన బంధువులంతా దూరమయ్యారు, నీకు పిల్లలు వద్దు ఆరోగ్యం సరిగా లేదు నా భార్య బలహీనంగా ఉందని తెలిపారు. నా భార్య గర్భంలో ఆడపిల్ల అని తెలిసికొని ఆడ పిల్ల అన్నారు. బైబిలు చదివి ప్రార్థించి బయటకు వెళ్ళేవాడిని. దేవుని బిడ్డగా సాక్షిగా జీవిస్తున్నాను. ఆమెన్

# 39. భయంకర పాప జీవితంలో నున్న నన్ను వెదకి రక్షించి క్రీస్తు సేవకునిగా నిలిపారు.

**పాల్ పృధ్విరాజ్**

**"నీవు యెహోవాయందు ఆనందించెదవు." యెషయా 58:14**

ప్రభువు దివ్యనామంలో వందనములు.



ఎంత పాపినైననూ యేసు చేర్చుకొనును. ఇదే నా సాక్ష్యం చిట్యాల అనే చిన్న గ్రామంలో కృష్ణా జిల్లాలో జన్మించాను. చాలా గొప్పగా చదివించాలని దల్లిదండ్రులు కోరుకునేవారు. సరైన ఆర్థిక స్థితి లేదు, ఎవరైనా బట్టలిస్తే వాటిని ఉపయోగించుకొనేవాడిని. మనశ్శాంతి ఉండేది కాదు. మేము జొన్న అన్నం తినేవారము. ఒక రోజు రాత్రి పెళ్ళిలో అక్క ఇంటిలో బస చేసి కాలేజికి వెళ్ళేవాడిని. బావగారు వదిలిన వేసిన బట్టలు ధరించగా నన్ను మా స్నేహితులు హేళన చేసేవారు. మంచి స్నేహితులతో కలిసి భోజనం చేసి, మంచి వస్త్రములు ధరించాలని ఆశ ఉండేది. ఎవరైనా సహాయం చేస్తారేమోనని ఆశించేవాడిని. ఆయన ఏమి చెబితే అది చేస్తావా అన్నారు. ఇతరులను కొట్టుట, అల్లరి చేయుట త్రాగుడు నేర్పించేవారు. పట్టణంలో వ్యాపారస్తులను బెదరించి డబ్బులు దండుకొనేవారు. తిరునాళ్ల సమయంలో స్నేహితుల గొడవకు నేనే కారణమయ్యాను. నాపై కత్తిని విసిరారు. నా స్నేహితుడు సురేష్ కాపాడాలని చూడగా కత్తి అతనికి తగిలింది. ప్రేగులు బయటకు వచ్చాయి. అందరూ పారిపోయారు. విజయవాడ తీసుకొని రాగా చనిపోయాడు. పోలీసుల బారిన పడి జైలుపాలయ్యాను. నన్ను నడిపించిన బాస్ నాతో చెప్పింది చేయుట నేర జీవితంలో లీనమయ్యాను. గొడవలు చేసే గుంపుగా మా పేర్లు నిలిచాయి. నేరస్తులు మాతో చేతులు కలిపారు. తిరువూరులో ఒక హత్య కేసులో నన్ను బంధించారు. గొలుసులు కట్టి కొట్టి బాధించారు. లాఠి దెబ్బలకు కృంగిపోయాను. నన్ను రెండవ ముద్దాయిగా నూజివీడు చేర్చారు. దెబ్బ మీద దెబ్బ కొట్టగా రక్తంతో దేహం అంటి ఉ

ండేది. ఈగలు వాలేవి. ఆహారం కుక్కవలె తినేవాడిని. శరీరం దుర్వాసన రాగా ఏడ్చేవాడిని. నావారెవరు రాలేదు. ఎందుకు ఈ పరిస్థితి అని ఏకాంతంగా ఏడిచి అలిసిపోయేవాడిని. ఆకలి ఉండేది కాని తీరేది కాదు. నాతో పాటు ముద్దాయి లోపలికి తెచ్చిన తరువాత పోలీసులు కాల్చి చంపారు. తరువాత నా వంతు అని అర్ధమయింది. భోజనం వస్త్రములు గురించి పాపపు మార్గం వైపు నడిచినందున నాకీ శిక్ష అని గ్రహించాను. రక్తం నా కాళ్ళ ముందు చిందగా నా ఉంగరం మీద సిలువ గుర్తు ఉండేది. యేసును నమ్మలేదు గాని అన్ని దేవుళ్ళను పూజించేవారము. యేసు సిలువ ఉన్న రింగుపై లాఠీ దెబ్బ తగిలింది. ఎస్.ఐ గారు ఆ ఉంగరాన్ని తీసి చూచారు. ఆ రోజు గోడపై సిలువ ద్వారా వ్యక్తి కనిపించగా నీది కూడ నీది కూడ నీవు క్రైస్తవుడవా? అని అడిగారు. అవును అన్నాను. పోలిసులతో చెప్పి నా ఒళ్ళు అంతా కడగమన్నారు శుభ్రమయ్యాక యేసు ప్రభువు నా దగ్గరకు వచ్చి నాతో మాట్లాడారు. యేసు నిన్ను ప్రేమించి విడిపించమని చెప్పారయ్యా అని అన్నాడు. నన్ను చంపుటకే విడిపించారా? నా వారిని చూడలేదు కదా అని అడిగాను. పోలిసులు ఎస్.ఐ గారి ఇంటికి తీసుకొని వెళ్ళారు. నడువలేని స్థితిలో ఉన్నాను. ఒక వాక్యం చూచాను. భయపడకుము నేను నీకు సహాయం చేయువాడను. అని యేసు రక్షించాడు. నీవు నీ ఇంటికి వెళ్ళిపో అన్నారు. నా ఇల్లు చేరాను. యేసును పూర్తిగా నమ్ముకున్నాను. క్రీస్తు రక్షణ ఇచ్చారు. శ్రమతో, ఆకలితో ఉన్నాను, హిందూ పెళ్ళిలో భోజనం కొరకు చూచాను. నా చేతిలో బైబిలు చూచి తరిమి వేశారు. యేసు నాతో మాట్లాడారు నేను నిన్ను కాపాడగలనన్నారు. నాతో ప్రభువు మాట్లాడేవారు. గతంలో నా స్నేహితులను రక్షించాలని ఆశ కలిగి వారికి ప్రభువు గురించి సాక్ష్యం వివరించాను. నేను నా అనుభవంలో చెబుతున్నాను. నా తల్లిదండ్రుల మాట విననందున నా జీవితంలో గతిలేని స్థితికి చేరాను. నన్ను చూచి ప్రేమతో నా సాక్ష్యం వివరించుటకు అవకాశమిచ్చి నందుకు కృతజ్ఞతలు. నా కోసం, పరిచర్య కొరకు, కుటుంబం కొరకు ప్రార్థించండి. యేసు అంటే తెలియని ట్రైబల్ ప్రజల మధ్య సేవలో ఉంటున్నాను సరిగ్గా నిలబడలేను. జైలులో క్రీస్తు ప్రేమ చూపి రక్షణానుభవం ఇచ్చారు. నా జీవితం సరిచేసికున్నాను. నా వలె ఎవరూ నశించక రక్షణ స్వీకరించండి. ప్రభువు దీవించును. ఆమెన్.

# 40. గొప్ప శ్రమానుభవం వల్ల గొప్ప ప్రేమ, గొప్ప సాక్ష్యము కలిగి యుండగలమని క్రీస్తు నేర్పించి సేవకు పిలిచారు.

**విజయ భాస్కర్ బాబు, భార్య స్వర్ణ**

**"నీతిమంతునికి కలుగు ఆపదలు అనేకములు అయినను వాటి అన్నిటిలో నుండి యెహోవా వానిని విడిపించును" కీర్తనలు 34:19**

ప్రభువు దివ్యనామమునకు సదా మహిమ కలుగును గాక.



నా పేరు విజయ భాస్కర్ బాబు నా భార్య పేరు స్వర్ణ సామాన్య క్రైస్తవులుగా నామకార్థులుగా జీవించే వారము. స్టేటు బ్యాంకులో 33 సం॥ ఆఫీసరుగా పని చేశాను. హైదరాబాద్‌లో జీవించాము. నా భార్య స్వంత వ్యాపారం బ్యూటి పార్లర్ నడిపించేది. ఆమె 16 సం॥లో వివాహం అయింది. ఇద్దరు బిడ్డలు 22సం॥ నాటికి మంచి విద్యాబ్యాసం, ఉద్యోగంతో ఆనందంగా జీవించేవారము. సరిగా 2009 సం॥లో నా భార్యకు తీవ్రంగా జ్వరం వచ్చింది. నేను 2014వ సం॥ వరకు ఉద్యోగంలోనే ఉన్నాను. చాలా నిర్లక్ష్యంగా ఉన్నాను. భార్య చెప్పగా అన్ని పరీక్షలు చేయించాను. రక్త పరీక్షల గురించి సుధీర్ డాక్టరు గారు నన్ను ఫోన్ చేసి పిలిచారు. లాబ్‌వారు చెప్పాలి గానీ డాక్టరు చెప్పడం ఏమిటని ఆలోచించగా క్రియాటినిన్ ఎక్కువగా ఉందన్నారు. అపోలో ఆస్పిటల్ నఫ్రాలజిస్టును కలవాలి అన్నారు. రక్తం శుద్ధిగా ఉన్నది తెలిపే పరీక్ష 2–3 ఉండాలి కానీ 10–15 కు చేరింది కిడ్నీ పూర్తిగా ఫేయిల్ అయింది అన్నారు. చివరకు కోమాలోకి వెళ్ళు స్థితి కలిగింది. చికిత్స ఆరంభించారు. మెడ వెనుక ఉన్న భాగంలో గాట్లు పెట్టి రెండు ట్యూబులు అమార్చారు. డయాలసిస్‌కై సిద్ధపరిచారు. చెడు రక్తం తీసి మంచి రక్తం

ఎక్కించే పనిలో ఉన్నారు. నా భార్య శరీరం క్షీణించి బరువు తగ్గింది. జ్వరం తీవ్రమయింది. ప్రభువును ప్రార్థించుట కూడ తీవ్రమయింది. నామకార్థ ప్రార్థనలలో లీనమయ్యాము. శ్రమ కలిగినందుకు మొఱ్ఱ పెట్టుటకు ఆరంభించాము. స్వస్థత ప్రభువే ఇస్తాడని నమ్మి ప్రార్థించుట మానలేదు. టి.బి. కూడా వచ్చిందన్నారు. డయాలసిస్ పడుటలేదు. సోడియం, పొటాషియం ఉన్న పదార్థాలు తినుట పూర్తిగా మాని వేయాలని చెప్పారు. నీరు కూడ ఎక్కువ త్రాగుట లేదు. కిడ్నీలు మార్చడానికి బయటి వాళ్ళ కిడ్నీలు పడవు అన్నారు. స్వకీయులలో ఒకే రక్తం గ్రూపు ఉన్నవారు కావాలి అన్నారు. నాది బి పాజిటివ్, నా భార్యది ఓ పాజిటివ్ కావడం వల్ల నేను ఇవ్వలేను. నా బంధువులను డబ్బులు గాని, కిడ్నీ గాని అడుగుతామని తలంచి మాకు దూరమయ్యారు. ఏదో పాపం చేసి ఉంటారు అందుకే ఇలా అయింది ఎందుకు ఈ బ్రతుకు అని నిందించారు. నా భార్య తల్లి 67 సం॥ కిడ్నీ ఇవ్వాలని ముందుకు వస్తే డాక్టర్లు నిరాకరించారు. అనేక రాష్ట్రాల నుండి వెదకగా సావిత్రి అనే స్త్రీ కనుగొనుట ద్వారా కిడ్నీ ఇవ్వడానికి ముందుకు వచ్చింది. ఆమె రేషన్ కార్డు ఆమె స్థితి ప్రశ్నించాలనియు సమయం కావాలన్నారు. ఒక చెల్లి భర్త చాలా కఠినంగా ప్రవర్తించాడు. మరొక అక్క డాక్టరు సౌభాగ్యలత ఆస్ట్రేలియాలో సైంటిస్టుగా పని చేస్తుంది. సహృదయం గలది తోబుట్టువు పరిస్థితి గమనించి సమ్మతించింది. ప్రభువు దర్శనం పొంది కిడ్నీ ఇచ్చుటకు సిద్ధపడింది. చెల్లి ప్రాణం కాపాడుటకు సాహసించిన ప్రేమ బంధం ఎంత గొప్పది. క్రీస్తు తన స్నేహితుని కొరకు ప్రాణం ఇస్తాను అన్నాడు. తోబుట్టువులను కుటుంబస్తులను ఒప్పించిన ప్రేమమయురాలు. ఆస్ట్రేలియాలో భర్త గుండె బలహీనత గలవాడు. పిల్లలు చిన్నవారుగా ఉన్నారు. అయిననూ వారిని ఒప్పింప చేసింది. తనకు రాని రోగం అయినా ఆపరేషన్ కొరకు కిడ్నీ త్యాగం చేసిన ఘనురాలు. కిడ్నీ అమర్చిన కొన్ని రోజులు బాగానే పని చేసింది. వెంటనే ఆగిపోయింది ఏమి చేయాలో అర్థం కాలేదు. కన్నీటితో ప్రార్థించాము. మానసికంగా నలిగిపోయాము. డాక్టర్లు పరీక్షించి రిజెక్టెడ్ అని నిర్ధారణ చేస్తూ మేము దేవుళ్ళము కాము ఇలా అవుతుంది అనుకోలేదు. 2009 అక్టోబరు 19వ తేది మా గృహం చేరుకున్నాము. డయాలసిస్ తిరిగి ఆరంభించాము. ప్రభువు మా ప్రార్థన ఆలకించి ఆయన సమయంలో ఆయన పద్ధతిలో

జవాబిచ్చాడు. మా పట్ల నిరూపించాడు. మా కన్నీరు తుడచి మా మూలుగు విన్నాడు. మాకు చాలా బాధ్యతలు ఉన్నాయి. నా భార్యకు ఏరీతిగా ఆరోగ్యం మంచిగా అవుతుందో అర్థం కాలేదు. ప్రార్థన కొనసాగించాము. కన్నీటి ప్రార్థన ఫలితాలను ఇస్తుంది. దేవుని అనుగ్రహం మాపై ఉంచినందున మా కుటుంబ మంతా యెహోషువ వలె యెహోవాను సేవించుటకు ఎన్నుకొని గొప్ప అద్భుతం తరతరాలు ఆశ్చర్యపడు రీతిగా 2009 అక్టోబరు 23వ తేది కిడ్నీ పని చేయుటకు ఆరంభమయింది. డాక్టర్లకు మాకు అత్యంత వింతైన అద్భుతముగా భావించి స్తుతించాము. గాయపర్చి, స్వస్థపరచి విలువైన పాఠాలు నేర్పించి అతి సన్నిహితులుగా దేవుని హత్తుకొని జీవించుటకు నేర్పించారు. మరణ శయ్య నుండి లేపి పరమానంద భరితులను చేశారు. మా జీవితంలో చేసిన అద్భుతమును బట్టి సాక్ష్యమివ్వాలని ఆయన సేవ చేస్తామని నిబంధన చేసుకున్నాము. నా ప్రభువు భార్యతో సూటిగా మాట్లాడి స్వగ్రామంలో చర్చి నిర్మించి హైదరాబాదులో ఉన్న నివాసం వదలి పల్లెటూరులో నివాసం చేస్తున్నాము.

కిడ్నీ దానము చేసిన డాక్టరు సౌభాగ్యవతి ఆస్ట్రేలియా సాక్ష్యం : నా భార్య స్వర్ణలత అక్కగారు ప్రభువు దర్శనం పొందారు.

ప్రభువు నామంలో మీకు శుభములు  నా చెల్లి స్వర్ణ స్వస్థతలో నన్ను ఒక పాత్రగా వాడుకున్నాడు దానికై దేవుని స్తుతిస్తున్నాను. నా పాత్రలో నేను నా చెల్లికి చూపిన త్యాగము ప్రేమ కన్న నేను నమ్మిన నన్ను సృజించిన దేవునికి విధేయత చూపాలన్న కృతజ్ఞతతో తృప్తిగా దేవుని ఘనపర్చుచున్నాను. ఈ సంఘటన ద్వారా దేవుడు నాకు గొప్ప పాఠాలు నేర్పి గొప్ప అనుభవ జ్ఞానం ఇచ్చి నా విశ్వాసాన్ని అధికం చేశారు. మొదటి సారిగా చెల్లి ఆరోగ్యం గురించి విని చాలా దు:ఖ పడ్డాను. వారిది ఆదర్శ కుటుంబం చాలా ప్రేమ గలవారు బాల్యం నుండి నా చెల్లి భర్త గారికి నా చెల్లి పట్ల శ్రద్ధ, ప్రేమ డబ్బు లెక్క చేయకుండా ఖర్చు పెట్టడం గమనించి చాలా ఆశ్చర్యపడ్డాను. భర్తలు శ్రద్ధ తీసుకొనుట అరుదుగా గమనిస్తాము. నేను ఒక సైంటిస్టుగా ఉన్ననూ కిడ్ని పని చేయు విధానం గురించి కొన్ని పుస్తకాలు చదివాను. ఇంటర్‌నెట్ ద్వారా

అది ఎలా పని చేస్తుంది, ఎందుకు పని చేయదు అనే దాని గురించి తెలిసికున్నాను. నా ఇద్దరు చెల్లెల్ల పట్ల అపార ప్రేమ ఉంది. ఫోను ద్వారా ఎప్పుడూ మాట్లాడుతునే ఉండేదానిని. నా చెల్లి కుటుంబాన్ని దేవుడు దీవించారు అని అతిశయపడేదాన్ని. బాల్యంలో సండే స్కూలులో శ్రద్ధగా బైబిలు చదివి ప్రార్థించేవారము. నాకు దేవునితో సంబంధం కలిగి ఉండుట దేవుని చిత్తం గా భావించి శ్రమలు, కన్నీరు, కష్టాలు అనుమతించారని నమ్మాను. శ్రమలో నుండి తప్పించేవాడు దేవుడే. నేను పని చేయు సంస్థ అధికారి ఒక డాక్టరు మాత్రమే కాక సైకాలజిస్టుగా ఉండేవారు. నేను ఆయనను సంప్రదించాను. అమ్మా, ఇంత త్యాగం చేయడం అవసరమా? ఒకవేళ పని చేయకుంటే అది లాభముండదు అన్నాడు, అయితే నేను దేవునిని సంప్రదించి ఉపవాసముండి ప్రార్థన చేశాను. నేను ప్రభువును తండ్రివలె ప్రేమించేదానిని చెల్లికి ఈ విధంగా ఎందుకు వచ్చిందని ఈ శ్రమలో నా పాత్ర ఏమిటి? 30 రోజులు రాత్రి భోజనం మాని ప్రార్థించాను. ఈ కుటుంబం పట్ల దేవునికి ప్రత్యేక ప్రణాళిక ఉందని తెలిసింది.

దర్శనం చూచుట: ఒక రాత్రి ప్రార్థించి నిద్రించు వేళలో పూర్తిగా మెళకువ లేదు ఆ సమయంలో ప్రభువు దర్శనం ద్వారా స్వరంతో మాట్లాడి ప్రార్థనకు జవాబిచ్చారు. నేను మగతగా ఉన్న వేళలో ఒక ఆజానుబాహుడు నా ముందు నిలిచుట కనిపించింది. ముఖం ఆకృతి గుర్తించలేదు గాని స్పష్టంగా స్వరం వినిపించింది. నీవు వెళ్ళి సమాధానముగా ఉండుము అనే మాట సూటిగా అర్థమయింది. నా ప్రార్థన సంధిగ్ధ స్థితిలో ఉండగా నాకి జవాబు వచ్చింది వెంటనే దేవుని చిత్తమని గ్రహించాను. నా భర్తను సంప్రదించాను ఆ సమయంలో మా మామగారు ఉన్నారు. అమ్మా, నీవు చేయు పని చాలా మంచిది ప్రాణ దానం చేయుట చాలా విలువైన అనుభవం అని ప్రోత్సాహ మిచ్చారు. నా చెల్లి దగ్గరకు చేరాను. ఆపరేషనుకు ముందు రోజు మరొక దర్శనం ఇచ్చారు ఆజాను బాహుడై నన్ను పట్టుకొని నడిపించారు. నాకు జయమిస్తానని చెప్పారు. నాకు ఏమాత్రము నొప్పి లేదు. నేను ఆదివారం ఆరాధన మానరాదని స్పష్టంగా చెప్పారు. నిజానికి నాకు ఆపరేషన్ ఆదివారం నిర్ణయించారు. ప్రార్థించగా సోమవారానికి మార్చబడింది. దేవుని చిత్తమని

గ్రహించి ఆపరేషను తరువాత మరలా ఆదివారం నిలబడి ఆరాధన చేశాను. నా చెల్లికి కిడ్నీ రిజెక్టు అయిందని తెలిసి కలవరపడ్డాను. నా పని నేను చేశాను అనే తృప్తి మిగిలింది. వారి పెద్ద పాప పెళ్లి ప్రయత్నాలు జరుగుచుండగా నిరాశ కలిగింది. చాలా ఓర్పుతో ప్రార్ధనతో ఓటమిని ఎదుర్కొన్నారు. బాగుగా ఉండుట పాడవుట మానవుని చేతిలో లేదు దేవుని ఆధీనంలో ఉన్నదని గ్రహించాను. దేవుడిచ్చే స్వస్థత ఒక్కరోజు ఉండేది కాదు ఎల్లప్పుడు ఉండేదని అర్థమయింది. ఆ తరువాత దేవుడు అద్భుతం జరిగించి పని చేయునట్లు చేశాడు గనుక గొప్ప సాక్ష్యం కలిగి అనేకుల జీవితాలలో క్రీస్తు ఉజ్జీవాన్ని కలిగించి ఆళ్ళగడ్డలో గొప్ప సంఘం స్వంత ఖర్చులతో నిర్మించి భార్య భర్తలు విలాసవంతమైన జీవనం వదలి పేదల మధ్య సేవ చేయుట ఆశ్చర్యం కలిగిస్తుంది. ఎంత గొప్పగా దేవుడే అద్భుతం చేయగా నన్ను పాత్రగా వాడు కున్నాడు. దేవుని స్వరం వినే కృపనిచ్చారు. దేవుని చిత్తానికి విధేయత చూపుట తెలిపారు. రక్త సబంధులకు ముఖం దాచరాదని నేర్పారు. చెల్లెలు రక్షణ స్వస్థతకు నన్ను భాగంగా ఎంచుకున్నారు. నా జీవితంలో విశ్వాసం మరింత అధికమై క్రీస్తునే ఘనపర్చుచున్నాను. హల్లెలూయ. ఆమెన్.

# 41. నన్ను వెదకి రక్షించి నాకు దొరికిన నిజ దేవుడు క్రీస్తు.

**పద్మ పాల్ రెడ్డి, అమెరికా**

**"నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్యకుమారుడు లోకమునకు వచ్చెను" లూకా 19:10**

ప్రభువు దివ్యనామములో వందనాలు.




నా పేరు పద్మ మాది హైందవ కుటుంబం. మా నాన్న గారు వ్యవసాయం చేసేవారు. మా నాన్నగారి పేరు రామ చంద్రా రెడ్డి. అమ్మ పేరు నిర్మలమ్మ, మేము నలుగురం సంతానం, ఒక అన్నయ్య, ముగ్గురం ఆడ పిల్లలం. నా విద్యాభ్యాసం పులి వెందులలో జరిగింది. డిగ్రీ ఫస్ట్ ఇయర్ వరకు విగ్రహారాధన చేసేదాన్ని. మా అక్క ఇంటరులో ఉన్నప్పటి నుండి యేసయ్యను నమ్ముకుంది. ఆమె చర్చికి వెళ్తు నన్ను కూడ రమ్మని పిలిచేది. టైంపాస్‌కి వెళ్ళేదానిని కానీ ఏమి అర్థమయ్యేది కాదు. ఆరాధనలో పాటలు నాకు నచ్చేవి.
సెలవులలో మా ఊరు కృష్ణగారి పల్లెకు వెళ్ళేవాళ్ళం. అక్కడ మా అక్క రేడియోలో విశ్వ వాణి ప్రోగ్రాంలో దేవుని వాక్యం వినేది. నేను మాత్రం సినిమా పాటలు వచ్చే సమయంలో ఈ గోల ఏమిటి అని విసుక్కునేదాన్ని. ఒకసారి మా అక్కనుఇంత మంది దేవుళ్ళు ఉండగా యేసు ప్రభువును ఎందుకు నమ్ముకున్నావు అని అడిగాను. ప్రత్యేక ప్రార్థన కూటము లకు పిలిచినపుడు వెళ్ళేదాన్ని గాని నా హృదయం తెరువబడలేదు గనుక నాకేమి అర్థమయ్యేది కాదు. నేనైతే యేసు ప్రభువు మన దేవుడు కాదు అనే ఉద్దేశంతో ఉండేదాన్ని.

నేను తెలుగు మీడియం స్టూడెంట్‌ని డిగ్రీ నుండి ఇంగ్లీషు మీడియం తీసుకున్నాక నా చదువు చాలా కష్టమయింది. ఫస్ట్ ఇయర్‌లో కొన్ని సబ్జెక్టులు తప్పాను. 1990 డిసెంబరు 19వ తేది, నేను సెకండియర్‌లో మా అక్కతో పాటు సెమి క్రిస్మస్‌కు వెళ్ళాను. అక్కడ మా అక్క ఫ్రెండ్ రూతు అక్క పరిచయం

అయింది. ఆమె ముస్లిం కుటుంబం నుండి క్రీస్తును రక్షకునిగా అంగీకరించింది. ఆ రోజు వాక్యంలో ప్రభువైన క్రీస్తు పాపులను రక్షించుటకు లోకానికి వచ్చాడని నీతిమంతులకు కాదు పాపులకు ఆయన అవసరత ఎంతో ఉందని ఆరోగ్యవంతులకు కాదు అనారోగ్యం గలవారికి వైద్యుడు అవసరం అని చెప్పాడు అప్పటి వరకు నా దృష్టిలో దేవుడంటే దుష్ట శిక్షణ – శిష్ట రక్షణ చేసే వాడని అనుకునేదాన్ని. కానీ క్రీస్తు **"నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్య కుమారుడు లోకమునకు వచ్చెను" లూకా 19:10** వాక్యంలో వివరించారు. ఆ రోజు దేవుడు నాతో సూటిగా మాట్లాడినట్లు అనిపించింది.

ఆ రోజు మాతో పాటు మా అమ్మ కూడ వచ్చింది. ఆరాధన తీర్మానంలో రక్షణ తీర్మానం కొరకు పిలుపునిస్తూ సందేహమేలా, సంశయమదేలా అనే పాట పాడుతుండగా అనే పాట పాడుతుండగా నా కన్నీరు పారుతుంది. రక్షణ కావాల్సినవారు చేతులెత్తమన్నప్పుడు మా అమ్మ నా ప్రక్కన ఉండటం వలన భయమేసింది. కానీ పాట ముగింపులో నా ప్రమేయం లేకుండా చేతులెత్తాను. తరువాత మా ఇద్దరి కోసం ప్రార్థించి పంపారు.

అప్పటి నుండి నేను సినిమాలకు వెళ్ళడం మానేశాను. రూతు అక్క తరచూ నా దగ్గరకు వచ్చి నాకు బైబిలు చదివి వినిపించడం వివరించడం, ప్రార్థన నేర్పించడం చేసేది. ఆమె నర్సింగ్ స్కూలులో ట్యూటర్‌గా పని చేసేది. ఆమె నన్ను చాలా బాగా గైడ్ చేసేది. క్రమ క్రమంగా చర్చికి వెళ్ళేదాన్ని. వాక్యం చదువుకునే దానిని చదువులో కూడా చాలా చురుకుగా ఉండేదాన్ని కాని బొట్టు పెట్టుకునే దాన్ని. నాలోని పరివర్తనను గమనించిన మా అమ్మ సంతోషించింది గానీ తరువాత భయపడి చర్చికి వెళ్ళకుండా కట్టడి చేసేది. అయినా ఏదో ఒక అబద్ధం చెప్పి చర్చికి వెళ్ళేదాన్ని. తరువాత మా అమ్మకు తెలిసినా మౌనంగా ఉండేది. మా అన్నయ్య మాత్రం ఈ విషయంలో గొడవ పడేవాడు.

డిగ్రీ సెకండియర్ మంచి మార్కులతో పాస్ అవడం మాత్రమే కాకుండా ఫస్ట్ ఇయర్‌లో మిగిలిన సబ్జెక్టులు పాసయ్యాను. నా ఫ్రెండ్స్ అందరూ నీ దేవుడు గొప్పవాడు అనేవారు. డిగ్రీలో ఉండగానే బాప్తిస్మం తీసుకున్నాను. డిగ్రీ తరువాత బి.ఇడి కోసం కర్నూల్ వెళ్ళాను. అక్కడ దేవుని బిడ్డల సహవాసం దొరికింది. నా లోని ఆత్మ ప్రేరణను బట్టి బొట్టు తీసివేశాను. సెలవులలో ఇంటికి

వెళ్ళినపుడు బొట్టు గురించి ఇంట్లో వాళ్ళు ఎంతో శోధించేవారు. మా అన్నయ్య నాతో నువ్వు బొట్టు పెట్టుకొని బైబిలు వదిలేస్తే నేను నా వ్యసనాలను వదిలేస్తాను అని పందెం వేశాడు. నీవు నీ చెడు అలవాట్లు మానుకుంటే నీకు మంచిది కానీ నేను నా యేసయ్యను వదిలేస్తే నరకానికి వెళతాను అని జవాబిచ్చాను. వాళ్ళే నన్ను బాదించటం మానుకున్నారు. బి.ఇడి అయిన వెంటనే బోటనీ లెక్చరర్‌గా ఉద్యోగం వచ్చింది. నేను చదువుతున్న, ఉద్యోగం చేస్తున్నా బైబిలు స్టడీస్‌లో వాక్యం చెప్పడం సువార్త పత్రికలు పంచడం యవ్వనస్తులకు క్రీస్తును గురించి చెప్పడం ఇలా దేవుని పరిచర్య ఉత్సాహంగా చేసేదాన్ని.

వివాహం విషయంలో చాలా శోధనలు ఎదుర్కొన్నాను. నేను దేవుని చిత్తంలో ఉన్న వ్యక్తినే మా పెద్దల అంగీకారంతో వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్నాను. మా పెద్దవాళ్ళు కొంత సమయం ఇచ్చి ఈ లోపు పెళ్ళి జరిగితే సరే లేదా మేము ఎవరిని ఇచ్చి పెళ్ళి చేస్తే వారినే పెళ్ళి చేసుకోవాలని షరతు పెట్టారు. దేవుని కృపను బట్టి మా అక్కకు విశ్వాసితో వివాహం జరిగింది. నాకు మాత్రం కొద్దిగా గాబరాగానే ఉండేది. నా వయసు 24 సం॥ ఆ పాటికి వివాహలు చేసేవారు. నా వివాహం కొరకు నేనెంతో భారంగా ప్రార్థన చేసేదానిని. మా కాస్ట్‌లో ప్రభువును నమ్ముకున్నవారు లోకస్తుల కంటె ఎక్కువ కట్నం అడిగేవారు. ఎట్టకేలకు నా వివాహం కుదిరింది. మా చర్చిలో సోదరి ఎలిజబెత్ (అమ్ములు అక్క) చిత్తూరులో ఎవరో తెలిసిన విశ్వాసికి మా చెల్లెలు ఉందని చెప్పింది. నాకు మాదిరిగానే సౌదీ నుండి యేసయ్యను నమ్ముకున్న అబ్బాయి విశ్వాసీ అయిన అమ్మాయినే చేసుకుంటానని అన్నాడని వాళ్ళ బంధువు ద్వారా తెలిసికొని ఆయన నా విషయాన్ని వారికి చెప్పారు. వారు వెంటనే నన్ను చూడటానికి వచ్చారు. పెళ్ళి చూపులలో మొట్ట మొదటిగా నేను ఆయనను అడిగిన ప్రశ్న మీరు ఏ సం॥లో రక్షించబడ్డారు ఆ ప్రశ్న ఆయనకు బాగా నచ్చింది.

1996లో మా వివాహం జరిగింది. నా భర్త పేరు పాల్. ఆయనది చిత్తూరు ఇంజనీరింగ్ అయ్యాక సౌదీ నుండి వచ్చి ఉద్యోగం వెదకుతున్నారు. మా వాళ్ళు ఆందోళన చెందినా నేను మాత్రం ధైర్యంగా ఉన్నాను ఎందుకంటే ఆయన దేవుని నమ్మిన వ్యక్తి గనుక మంచివాడే అయి ఉంటాడు. మేమిద్దరం చదువుకున్నాం. దేవుడే మమ్ములను ఆశీర్వదిస్తాడని నిబ్బరంగా చెప్పేదాన్ని.

మా ఇంట్లో వాళ్ళు మొదట్లో నా భర్తను అంతగా ఇష్టపడకపోయినా ప్రస్తుతం ఆయనను చాలా అభిమానిస్తారు. ఎందుకంటే వారికి సహాయకరంగా ఉంటాడు. మనం దేవుని కోసం నిలబడినపుడు దేవుడు మనలను తలగా నిలబెడతాడని అనుభవ పూర్వకంగా తెలుసుకున్నాను. మాకు ఇద్దరు పిల్లలు పుట్టాక జమైకా వెళ్ళడానికి దేవుడు సహాయం చేశారు.

2001 సం॥ జమైకాకు వెళ్ళాము. అక్కడ 5సం॥ ఉన్నాము. తరువాత అమెరికాలో సెటిల్ అయ్యాము. ఆ రోజులలో అక్కడ హారీకేన్ ఐవాన్స్ (తుఫానులు) వచ్చాయి. కింగ్స్టన్ దగ్గర ఆగుతుందని వాతావరణం కేంద్రం వాళ్ళు హెచ్చరిక చేశారు. విపరీతమైన వర్షం ఆ సమయంలో మా కుటుంబంతో పాటు మరికొన్ని విశ్వాసుల కుటుంబాలు ఉన్నవి. మేమంతా కలిసి ప్రార్థన చేసే వాళ్ళం. కింగ్స్టన్ మునిగిపోతుంది అనుకునే సమయంలో తుఫాను మేమున్న ప్రాంతం వరకు వచ్చి ఆగి ఎవరో చేతితో ఆపినట్లు తొలగిపోయిందని వాతావరణ వార్తలలో నమ్మలేని నిజంగా అభివర్ణించారు.

ఆ తరువాత ఆదివారం ఆరాధనలో పాస్టరు గారు వాక్యంలో మాట్లాడుతూ జమైకా చాలా చిన్న ఐలాండు ఎప్పుడో మునిగిపోవాల్సింది. అయినా దేవుడు కాపాడుతున్నాడు అంటే దేవుడు మీ కొద్ది కుటుంబాల విశ్వాసం ను బట్టి అని దేవుని స్తుతించారు. ఇలా నా జీవితంలో ఎన్నో అద్భుత కార్యాలు దేవుడు జరిగించారు. మా పిల్లల చదువులలో, భక్తిలో చక్కగా వర్ధిల్లుతున్నారు. మా నాన్నగారు దేవుని కృపను బట్టి రక్షింపబడి దేవుని మహిమలో ప్రవేశించారు. మా అమ్మగారు ప్రస్తుతం ఊర్లోని చర్చికి వెళ్తున్నారు. ఇంకా నా భర్తను దేవుడు అన్యుల కుటుంబంలో నుండి ఆయన కృపను బట్టి రక్షించుకున్నారు దేవునికి వందనాలు. ఆమెన్

# 42. క్రీస్తే సజీవమైన దేవుడు రక్షకుడని తెలికొని వెంబడిస్తున్నాను.

**హజినిస్, అమెరికా**

"నేనే మార్గమును, సత్యమును జీవమునైయున్నాను" యోహాను 14:6

ప్రభువు దివ్యనామములో వందనాలు.




నా పేరు హజినిస్ నా జీవితమంతా ముస్లిం విశ్వాసంలో గడిపాను. ఖురాన్‌ను నమ్మి చదివేవాడిని. నా తల్లిదండ్రులకు 13 మంది సంతానములో నేను 9వ వాడిని. 9 మంది పిల్లలను వదిలి ఇల్లు వదిలిపెట్టగా మా నాన్న రెండవ పెళ్ళి చేసుకున్నాడు. ట్రైబల్ కల్చర్‌గా అనిపించేది. ఎవరినైనా శపించవచ్చుగాని ప్రవక్తను శపించరాదని మా సిద్ధాంతం. నేను మంచి ముస్లిం వ్యక్తిగా జీవించాలని ఆశించేవాడిని. నా ప్రార్థనలు నాకు చాలా వెలితిగా ఉండేవి. స్పందన లేని నిర్జీవంగా భావించేవాడిని. దేవునిని కనుగొనాలన్న తపన ఉండేది. 10, 13 సం॥ వయసులో మేము కుటుంబంతో ఇశ్రాయేలు దేశంలో ఉండగా నాలో చాలా ప్రశ్నలు మనసులో ఉండేవి. సత్యం ఎలా తెలిసికోవాలని దిగులుపడేవాడిని. దేవుని నమ్మకం నుండి వ్యతిరేకించినచో అది చాలా పాపమని సంస్కారంలో జీవించాను. చాలా ఒంటరిగా ఉన్న భావన కలిగింది. నేను క్రీస్తును తెలిసికొనుటకు మూడు సంవత్సరాలు పట్టింది. ఒక్క రాత్రిలో జరిగిన సంఘటన కాదు. ఒక రోజు మేమున్న ప్రాంతంలో నివసించే పేదరాలి సాక్ష్యం వలన నేను కదిలించబడ్డాను. మా ఇంటికి వచ్చినపుడు మా నాన్న ధనవంతుడైనందున డబ్బులు సహాయం చేసి పంపి వేశారు. మనమందరితో సఖ్యతతో జీవించాలని నాకు ఇష్టం ఉండేది. నాకు కులం మతం మారాలని లేదు గాని తృప్తి లేదని మారాలని ఆలోచించేవారము. మా ఇంటికి వచ్చిన స్త్రీ అనుభవ సాక్ష్యం వివరించిది. బాబు మేము పేదవారము నా సహోదరుడు మరణావస్థలో ఉండగా ఓరల్ రాబర్టు దైవజనుడు క్రీస్తు నామంలో ప్రార్థన

చేశాడు. వెంటనే స్వస్థత లభించింది. ఆ క్రీస్తును నమ్మి నందున చాలా అద్భుతాలు చూచాను. మా ఆకలి తీరింది. అవసరాలకు డబ్బు వచ్చేది. ఈ క్రీస్తే నిజమైన దేవుడని నమ్ముకున్నాను అని ధృఢంగా తెల్పింది. ఎందుకో ఆమె మాటలు నమ్మాలనిపించింది. నేను మానసికంగా చాలా ఒత్తిడికి గురయ్యాను. గొప్ప పోరాటం చెలరేగింది. బైబిలులో యాకోబు దేవునితో పెనుగులాడి దేవుని ప్రసన్నత పొందాడు. నీపేరేమి అని ప్రశ్నించగా మోసగాడిని అని ఒప్పుకున్నాడు. తరువాత ఇశ్రాయేలుగా పేరు మారి దీవించబడి నేడు ఇశ్రాయేలు దేశం ఉనికి చూస్తాము. నెమ్మదిగా క్రైస్తవుల దేవునికి ఆకర్షితుడనయ్యాను. లోపల నిర్ణయం తరువాత బహిరంగంగా ఒప్పుకొనుట ఈ పోరాటంలో 3 సం॥లు గడిచాయి. నిద్ర సరిగ్గా ఉండేది కాదు. నాతో మాట్లాడిన స్త్రీతో అమ్మా, నీకున్న విశ్వాసం అనుభవాలు అన్ని నాకు కూడ కావాలి అని చెప్పాను. నా నమ్మకాన్ని నాన్నకు చెప్పాను. నన్ను చంపేటంత కోపం వచ్చింది. నా నమ్మకంలో తొందరపాటు లేదు. పరుగెత్తి నమ్మలేదు. లోపల చాలా బాధగా ఉండేది. విశ్వాసం విన్న వారికి నాపై కోపం వచ్చేది. నా నమ్మకము ఆరంభంలో ఎవరికి తెలియదు అనిపించింది. మేము ఇశ్రాయేలు నుండి అమెరికా వచ్చి స్థిరపడి నా విద్యను కొనసాగించాను. నాకు ఒక మిషనరీ క్రైస్తవుడు కనిపించి నెమ్మది కావాలంటే చర్చికి రమ్మని ఆహ్వానించాడు. నేను మొదటి సారిగా చర్చిని దర్శించాను. వేదికపై ఒక వృద్ధ స్త్రీ కన్నీటితో ప్రార్థించుట చూచాను. లోపలికి వస్తున్న వ్యక్తులందరిలో గొప్ప నెమ్మది శాంతి సమాధానం చూచాను. నేను బయట నిలబడితే నా స్వంత వారు చూస్తారని భయం కలిగింది. లోనికి ప్రవేశించి మోకరించాను నాకు ప్రార్థన రాదు. ముస్లిం పద్ధతిలో నా చివరి ప్రార్థన అల్లాకు చేయడం ప్రారంభించాను. నిన్ను చాలా ప్రార్థించాను ఖురాను చదివాను నీవు ఎక్కడ ఉన్నావో కనబర్చుకోలేదు అని అడిగాను.

నీవు కాకుండా దేవుని సింహాసనంపై యేసుంటే నేను చూడాలి. ఆ క్షణం నాకు అద్భుతం మధురమైనది. నేను నిన్ను ప్రేమిస్తున్నాను నీవు నాచే ప్రేమించబడుచున్నావు ఈ మాటను విన్నాను. అల్లా పాపిని ప్రేమించలేడేమో గానీ క్రీస్తు సూటిగా పాపిని ప్రేమించగలడని తెలిపాడు. పరమానందభరితుడనై వేడుకగా సంబరపడ్డాను. మా నాన్నతో చెప్పిన మాట నాకు నా ఇష్టమును

బట్టి ఆనందించుచున్నాను. ఆ సమయంలో అమెరికా చేరిన నేను కాలేజిలో చేరి ఇంటికి దూరమయ్యాను. స్వేచ్ఛ వచ్చింది. నాకిష్టమైన పాట
Jesus loves me, this I know for the Bible tells me so,
yes, Jesus loves me, yes Jesus loves me.
నాన్న నన్ను ఇంటికి రమ్మని పిలిచారు. నేను క్రైస్తవుడుగానే ఉంటానన్నాను. మతం కోసం మరణించ వలసి వచ్చినా నా విశ్వాసం సడలదని దృఢ నమ్మికతో ఉన్నాను. క్రైస్తవ జీవితం జీవించుట ఎంత సుందరమైన అనుభవమో ఆనందించుచున్నాను. నా భావంలో బ్రతుకుట క్రీస్తే చావైతే లాభము. నేను ఎక్కడ ఉన్నా టెంటులో ఉన్న భవనంలో ఉన్నా దేవుడు తోడుగా ఉంటే చాలు. అమెరికాలో మత స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తూ ఆనందిస్తున్నాను. విరోధులు నాకు కీడు తలపెట్టవచ్చు క్రీస్తు రక్తం ద్వారా సమస్తమును జయించగలము. నాకు గొప్ప బలం ఇచ్చిన వాక్యం ఏదనగా

"వారు గొఱ్ఱెపిల్ల రక్తమును బట్టియు తాము ఇచ్చిన సాక్ష్యమును బట్టియు వానిని జయించి యున్నారు గాని మరణము వరకు వారి ప్రాణమును ప్రేమించిన వారు కాదు" ప్రక 12:11

నా జీవిత గమ్యం ఆశయం ఈ వాక్యమై యున్నది. ఎన్నో శోధనలు బాధలు ఎదురైననూ సాక్ష్యమును బట్టి విజేతలను చేయ గల శక్తి యేసు సిలువలో కార్చిన విలువైన రక్తం వలననేనని నా దృఢ నమ్మిక ప్రతి విశ్వాసీ క్రీస్తులో జీవిస్తూ విజేతలం కావాలి. సత్యమును తెలిసికోవాలి. ఆ సత్యం సర్వ సత్యంలోనికి నడిపించి స్వతంత్రులనుగా చేయును. గొప్ప శాంతి సమాధానం లభిస్తుందని నా స్వకీయానుభవం అట్టి అనుభవం పొందాలని నా దీన ప్రార్థన. ఆమెన్.

# 43. అయోగ్యుడను క్రీస్తును అవమానించిన పాపిని క్షమించి సేవకునిగా మార్చారు

**జాడి అభిలాష్, చీరాల**

**"నీతిమంతుడు విశ్వాసమూలముగా జీవించును" యాకోబు 2:6**

ప్రభువు దివ్యనామములో వందనాలు.




నా పేరు అభిలాష్ నేను 1986 జూన్ 3వ తేదిన జన్మించాను. తాతగారు, మా నాన్న గారు 5 తరాలుగా పాస్టర్లుగా ఉన్నారు. ఏది జరిగిన దేవుని అనుమతితో జరిగేది. 4 సం॥లో రాకడ వస్తుందన్నారు. 1996లో ప్రార్థన చేసి బయటకు అడుగు పెట్టేవాడిని అన్ని వస్తువులు నాకు దూరమయ్యాయి. ఇష్టమైన వ్యక్తులు నాకు దూరమయ్యేవారు. ఏది జరిగినా దేవుని వలననే అని కోపంగా మారి అసహ్యం పెరిగి బూతులు తిట్టేవాడిని దేవుడిని బాధపెట్టాలనిపించేది. ఒకసారి అడుగుడి మీకివ్వడు అని వ్రాసుకు న్నాను. మత్తయి 7:7 ప్రతి సమస్యకు దేవునిని నిందించేవాడిని. నిజమైన దేవుడవైతే నన్ను చంపి చూడు అని అనేవాడిని. క్రైస్తవుడను హిందువుగా మారి తిరుపతికి వెళ్ళి పూజలు చేసేవాడిని. నా నిజ స్వరూపము దాచేవాడిని. హిందూ స్త్రీని వివాహం చేసుకోవాలని హిందూ స్నేహితులతో పరిచయం పెంచుకొనేవాడిని. నా స్నేహితులు పాపం చేయమని తలంచినా దూరంగానే ఉన్నాను. గొప్ప వాడినవ్వాలనే ఆశ ఉండేది. నేను మామగారింటికి వెళ్ళాను అక్కడ రోజు ఉ పవాస ప్రార్థనలు జరిగేవి. ప్రక్కనే ప్రార్థన గది ఉండేది. చర్చిలో చాలా మంది అవలీలగా సేవ చేసేవారు. ఆ రోజులలో మీటింగులో నా పేరు పెట్టి పిలిచాడు నవ్వుకున్నాను. నన్ను సేవకు పిలుస్తున్నాడని చాలా మంది చెప్పారు. అమెరికా వెళ్ళి ఉద్యోగం చేయాలని ఆశించాను. ఒకసారి రాళ్ళపై పడ్డాను. లేవడానికి కాళ్ళు రాలేదు. 4 నెలలు మంచం పాలయ్యాను. ఒక ఉద్యోగం కొరకు దరఖాస్తు పెడితే వచ్చింది. కాని నేను దేవుని సేవలో చేర రాదని

తలంచాను. మా ఇంటికి దగ్గరలో 7 మంది దైవ సేవకులు ఉండేవారు. వంతుల వారిగా వచ్చి వాక్యం చెప్పి ప్రార్థన చేసేవారు. చేయి పట్టి నడిపిస్తూ వాక్యం బోదించేవారు. ఉద్యోగం వద్దు సేవలో ఉండాలని చెప్పేవారు. నాకు దొరికిన ప్రశ్నలకు జవాబులు చెప్పలేక తడబడేవారు. నా ప్రశ్నలు నీచంగా ఉండేవి. గోవాలో ఉద్యోగం వచ్చింది. 6 నెలలు బెడ్ రెస్ట్ పూర్తి అయింది. గుంటూరు చేరాను అదే రోజు బంక మట్టిపై జారాను. రెండవ కాలు జారి గుంట ఏర్పడింది. తిరిగి ఇల్లు చేరాను. ఇంటికి రాగానే పెనం మీద పొట్టులో పడ్డాను. యెషయా 22:22 వాక్యం ప్రభువు చూపారని అమ్మ నాతో మాట్లాడి సేవ కొరకు పిలుపు ఉంది బాబు అన్నది నన్ను హింసించవద్దు నా జీవితంలోకి రావద్దు అని చెప్పాను. ఏ పనులు చేస్తే దేవుడు బాధపడుతాడని తలంచుటకు ఆరంభించాను.

జెకర్యా 2:8లో నిన్ను ముట్టినవాడు తన కనుగుడ్డును ముట్టినవాడని యెంచి తనకు ఘనత తెచ్చుకొనదలచి, మిమ్మును దోచుకొనిన అన్యజనుల యొద్దకు ఆయన నన్ను పంపియున్నాడు. ఏ సేవకునికి హాని చేసే బాధ ఎక్కువ కదా అని ప్రాణాలు లేకుండా చేయాలని ప్రయత్నించాను. బ్లేడుతో కోయాలని, అగ్గి పెట్టెతో కాల్చాలని కోరాను. ఇంటర్‌నెట్ ద్వారా 15 రకాల మర్డర్ ప్లాన్లు వేసుకున్నాను. ఒక సేవకుని ఎన్నుకొని పక్కా ప్రణాళిక వేసుకున్నాను. దేవుడు కాదని చెప్పించాలని కోరాను చివరకు అలాగే చేశాను. ఇలా ఊహలలోనే ఆలోచించాను. అద్భుతంగా దేవుని బాధ పెట్టదలిచాను. ఒక స్త్రీ ప్రేమించిన అమ్మాయి పరాయి వ్యక్తితో కలిస్తే నీవేలా భావిస్తావు. యేసు నీకే దగ్గర అవ్వాలని నీకే దూరం చేస్తాడని ఆమె చెప్పింది. ఒక్క క్షణంలో 7 సంవత్సరాల కసి తీరగా నా జీవితం పాడవుతుంది. నా విద్యకు ఉద్యోగం పొందే సత్తా దమ్ము ఉంది అని ధైర్య పడ్డాను. నేను పాస్టరును చంపే ప్రణాళికను మానుకున్నాను. నా ఉద్యోగం కొరకు ప్రయత్నించగా ఇంటర్వ్యూకు వెళ్ళాను. ఒక సం॥ బెడ్ మీద ఉన్నాను అని చెప్పగా అబద్ధమని నమ్మి ఎవరు ఉద్యోగం ఇవ్వలేదు. పంతం నెగ్గించుకొనుటకు చిన్న ఫోటో షాపులో ఉద్యోగంలో చేరాను. చిన్న ఉద్యోగం ఒకే గది ఉండేది. 1500 రూపాయలు జీతం ఇస్తానన్నాడు. ఆలోచించి గదికి చేరాను. నా స్వంత తెలివితో చేయ ప్రయత్నించానని గ్రహించాను. ఒక వాక్యం గుర్తుకు వచ్చింది. రాజుల హృదయం దేవుని

చేతిలో ఉంటుంది. నీ దేవుడు నిజమైన దేవుడు అయితే 2 నెలలో ఉద్యోగం రావాలని అమ్మకు చెప్పాను. ఆ సమయంలో 3 రోజులు ఉపవాస ప్రార్థనలు ఆరంభమయ్యాయి. నా బయోడేటా చర్చిలో పెట్టి ప్రార్థన చేయాలని అనుకొని ఇంటిలో మర్చిపోయాను.

మీరువేకువనే లేచి చాలరాత్రియైన తరువాత పండు కొనుచు కష్టార్జితమైన ఆహారము తినుచునుండుట వ్యర్థమే. తన ప్రియులు నిద్రించుచుండగా ఆయన వారి కిచ్చు చున్నాడు. కీర్తనలు 127:2

దేవుడు నిన్ను పిలుస్తున్నాడని అందరూ చెపుతున్నారు. బయోడేటా ఉన్న కాగితాలు అక్కడ పెట్టాలని వెళితే తాళం వేసి ఉంది.

కాకుల సంగతి విచారించి చూడుడి. అవి విత్తవు, కోయవు, వాటికి గరిసెలేదు, కొట్టులేదు అయినను దేవుడు వాటిని పోషించుచున్నాడు మీరు పక్షులకంటె ఎంతో శ్రేష్టులు.లూకా 12:24

పక్షులను పోషిస్తున్నాడని చెప్పాడు. నాకు ఉద్యోగ రాత లేదా శ్రమ వద్దు నేను నీ సేవ చేయనన్నాను. నా బ్రతుకు నా ఇష్టం వచ్చినట్లు బ్రతుకుతానని తలంచాను. బయోడేటా తెచ్చి ఎవరికి కనబడకుండా చర్చిలో పెట్టాను. అప్పటికే ప్రార్థించారు. నీ పేపర్లు కనిపించలేదని చెప్పారు.

మీరు విలువపెట్టి కొనబడినవారు గనుక మనుష్యులకు దాసులు కాకుడి. 1 కొరింథీ 7:23.

పదవ తరగతి తప్పినవారు చేసే పని అది అడుక్కుతినేవారు చేసే పని అని తలంచేవాన్ని. అందరు నా గురించి చర్చించారు. సత్తాలేని వాడిగా ఆధారపడే జీవితమా అని దు:ఖించాను. నా తల్లి నీ మాట ప్రకారం చేస్తాడు నా దేవుడు అని తెలిపింది. నాకేమి నష్టం కాదు అని చెప్పాను. బావగారు నన్ను ఇంటర్వ్యూకు పిలిచారని చెప్పాడు. అది దేవుని సేవ కొరకు పిలుపు నన్ను పాట పాడి ప్రార్థించమన్నారు. ఏదో ఒక పాట పాడి ప్రార్థన చేశాను. బావగారు పాస్టరుగా ఉన్నారు. ఇంటర్వ్యూ చేసిన పాస్టరు రేపటి నుండి రండి అని నన్ను పిలిచినారు. బావగారు సెలెక్టు కాలేదు. నా చదువుకు తగిన ఉ ద్యోగం రాలేదు నేను 5000 అడిగినా ఇస్తామన్నారు. ఇప్పటి వరకు కొనసాగాలంటే ప్రార్థన రావాలి. నా ఉద్యోగం ప్రేయర్ వారియర్ ఉద్యోగం 2 నిమిషాలు ప్రార్థించలేని నేను 8 గంటలు ఏమి ప్రార్థిస్తాను. దేవుడు పాపాలు

క్షమించి తన బిడ్డగా మార్చుకున్నాడు. మినిస్ట్రీలో, బైబిలు కాలేజిలో ప్రతి మాట వ్రాసుకొని నేర్చుకొనేవాడిని. నా పాపాలు భరించిన యేసయ్యను బట్టి అన్ని సహించేవాడిని. చర్చిలో స్వపరీక్ష, ప్రార్థన, ఆరాధన, వాక్యం, విజ్ఞాపన ఉన్నట్లు రెండు ఆరాధనలు జరిగాయి. నెలంతా మందిరానికి వెళ్ళినందుకు చాలా ఆనందంగా ఉండేది. దేవునితో ఏకాంతంగా గడుపుటకు ఉచితంగా గది ఇచ్చారు. ఒకసారి ప్రార్థనలో ఏడుస్తున్నాను. ఏంటి కారణం అనుకుంటే రోమా 8:26 వాక్యం చదవాలనిపించింది.

అటువలె ఆత్మయు మన బలహీనతను చూచి సహాయము చేయుచున్నాడు. ఏలయనగా మనము యుక్తముగా ఏలాగు ప్రార్థన చేయవలెనో మనకు తెలియదు గాని, ఉచ్చరింప శక్యముకాని మూలుగులతొ ఆ ఆత్మ తానే మన పక్షముగా విజ్ఞాపనము చేయు చున్నాడు. రోమా 8:26

నా చెల్లి పిన్ని అమ్మమ్మ పట్టాలు దాటుతుండగా రక్షింపబడ్డారు. నా ప్రార్థన వారిని రక్షించిందా? అయోగ్యుడను ప్రార్థన చేయగా ప్రాణం నిలిచింది. ఒక దెబ్బ కూడ తగుల కుండా కాపాడాడు.

నేను ప్రేమించువారినందరిని గద్దించి శిక్షించుచున్నాను గనుక నీవు ఆసక్తి కలిగి మారు మనస్సు పొందుము. ప్రకటన గ్రంథం 3:19

దేవుడు నన్ను 2007వ సం॥ నుండి సేవలో నడిపిస్తూ చాలా చర్చిలను దర్శించే కృపను ఇచ్చి 20 పాటలు వ్రాయించాడు. శ్రేష్టమైన దేవుడు మంచి తలంపులతో నడిపిస్తున్నాడు. 2009లో వివాహం జరిగింది. బాబు, పాపను దేవుడు అనుగ్రహించాడు. నా పరిచర్య నీతి న్యాయాలతో జరుగునట్లు ప్రార్థన చేయండి. నన్ను దీవించి అన్ని గ్రంథాల వివరాలలో దేవుడు ఒక్కడే అని చెప్పగలను. అభిలాష్ జెర్మియా అను నా సాక్ష్యం ఆశీర్వాదకరంగా ఉండాలని నా ప్రార్థన ఆమెన్.

# 44. అగ్ని పరిచర్యల ఫలితం ఉజ్జీవంగా సేవలో ఫలించుట క్రీస్తు నాకు నేర్పారు

**పాల్ శ్రీనివాస్, పాల్వంచ**

**"నమ్మినవారివలన ఈ సూచక క్రియలు కనబడునుబీ ఏవనగా, నా నామమున దయ్యె ములను వెళ్లగొట్టుదురుబీ క్రొత్త భాషలు మాటలాడు దురు, పాములను ఎత్తి పట్టుకొందురు, మరణకర మైనదేది త్రాగినను అది వారికి హాని చేయదు, రోగుల మీద చేతులుంచినప్పుడు వారు స్వస్థత నొందుదురని వారితో చెప్పెను." మార్కు 16:17-18**

ప్రభువు దివ్యనామములో వందనాలు.



దైవ మార్గము అనే పేరు పెట్టి పరిచర్య చేయు దైవజనుడైన అడుసుమల్లి ప్రసాద్ గారి ద్వారా నా సేవ సాక్ష్యము పరిచయం చేసిన రీతిని బట్టి వందనాలు ఫోను నెంబరు 95027 61702 ద్వారా అనేక మందికి తర్ఫిదునిచ్చి దేవుని సేవ చేయడానికి తయారు చేస్తున్నారు మీటింగు సమయంలో నా సాక్ష్యం వివరించు భాగ్యం ప్రభువు నాకు ఇచ్చారు.

నా పేరు పాల్ శ్రీనివాస్ తండ్రి పేరు తిమోతిగారు వ్యవసాయకులు మా నాన్న క్రీస్తు పట్ల భక్తితో ప్రార్థన చేస్తూ సి.యస్.ఐ. చర్చిలో సేవ చేసేవారు. నేను వ్యవసాయంలో నాన్నకు సహాయం చేస్తూ సేవలో సహాకరించేవాడిని.

ఉజ్జీవంతో సేవ చేయుటకు ఆరంభం : నాలో సేవ చేయాలన్న ఆశ ఉంది గనుక మౌనంగా ప్రార్థించేవాడిని 1993 అక్టోబరులో డి.జి.యస్ దినకరన్‌గారు ఉజ్జీవ సభలు జరుగుతుండగా నేను వెళ్ళి దీవెన పొందాలని ఆశించాను. ఆయన సందేశంలో ప్రార్థనలో పరిశుద్ధాత్మ దేవుడు సేవ చేయుటకు ఆశిస్తున్నవారిని తన కొరకు ఏర్పరచుకొని తన శక్తితో నింపి లోకములో ప్రకటించుటకు సిద్ధపడు వారిని దీవించుటకు సంసిద్ధమైయున్నారని స్పష్టంగా

తెలిపారు. అకస్మాత్తుగా వస్త్రములు చల్లబడి పోయాయి. ఆశ్చర్య పడ్డాను. ప్రార్థన పూర్తి అవగానే వస్త్రములు మామూలుగా అయిపోయాయి. గిద్యోను సూచన పొందినట్లు తెలియకనే ఈ మార్పులు దేవుని అనుగ్రహం పొందానని సూచనగా గ్రహించాను. ఆ చల్లని స్పర్శ ద్వారా దేవుడు తన సేవకై నన్ను సిద్ధ పరిచాడని నమ్మి స్తుతించాను.

పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధి కారము ఇయ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మ మిచ్చుచునేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించి తినో వాటినన్నిటిని గైకొన వలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను. మత్తయి 28:18-20 నేను ఒక టైపిస్టుగా ఆఫీసులో పని చేసే వాడిని. పూర్తి పని అయిన వెంటనే సేవార్థము చిన్న అడుగులు వేస్తూ పరిసర గ్రామాలలో సేవ చేయుటకు బయలుదేరేవాడిని. మీటింగుల సమయంలో నా అడ్రాసు తీసుకున్న విశ్వాసీ ద్వారా నాకు యేసు పిలుచుచున్నాడు అనే మాస పత్రిక అందింది. ప్రభువే నా కొరకు సిద్ధపర్చి పంపారని తలంచి స్తుతించి, సంతోషించి డబ్బు పంపి ప్రతినెల కూడ పుస్తకం అందు ధన్యత పొందాను. ఆ మ్యాగజైన్‌లో ప్రత్యేక ప్రకటన చూచాను. అగ్ని పరిచర్యలకై అభిషేకము కోరువారు కొన్ని రోజులు ట్రైనింగు క్లాసులు నిర్వహించబడుచున్నవి. విశాఖలో జరుగును. ఎప్రిల్ నెలలోగా దరకాస్తు పంపాలి. సేవకై ప్రత్యేక అభిషేకం జరుగుతుందని తెలిపారు. చాలా సంతోషం కలిగింది.

నా ఉద్యోగ ధర్మాలు సాయంత్రం సేవలో నిమగ్నమగుట వల్ల అప్లికేషన్ సకాలంలో పంపలేదు. ఆశ ఉంది కానీ నిర్లక్ష్యం చేశాను. ఆ రీతిగా కాలం గడిచింది. జూలై 1998 10వ తేదిన రెండు అప్లికేషన్లు కొరియర్ ద్వారా విశాఖ పంపాను. అద్భుతంగా అంగీకరించారు. నా బయోడేటా వివరాలు పంపాను. ఆ తరువాత కోరిన సమయంలో రిట్రీటులో చేరాను. మూడు పూటలు మంచి సందేశాలు ప్రత్యేకతలు ఉండేవి. మూడు రోజుల తరువాత తమిళం మాట్లాడే అరళ్ రాజు గారు ఇంగ్లీషులో ప్రవచనాత్మకంగా మాట్లాడారు. దేవుడు శ్రీనివాస్‌ను దేవుని సేవ కొరకు వాడుకొనబోవుచున్నారు. పాల్ శ్రీనివాస్

ఎక్కడ? నేను పట్టించుకోలేదు మరలా పలాన వరుసలో ఉన్న పాల్ శ్రీనివాస్ ఎక్కడ దేవుడు సేవలో ప్రత్యేకంగా వాడుకొనబోవుచున్నారు అని చాలా స్పష్టంగా చెప్పగా లేచి నిలబడ్డాను. అద్భుతంగా దేవుడు నన్ను గుర్తించారని పేరు పెట్టి పిలిచిన రీతిని బట్టి చాలా సంతోషించి స్తుతించాను. దేవుని శక్తి నాపై ఆవరించి నదనిభూదిగంతాలలో సాక్షిగా ఉంటానని తెలుపుట చాలా ఆశ్చర్యం కలిగించింది. ఆయన చెప్పిన తరువాత రోజు అగ్ని పరీక్షల కొరకు సిద్ధపరచిన వ్యక్తులకు దేవుడు కొన్ని సూచనలు చూపుటకు సిద్ధంగా ఉన్నారా? అని అడిగారు దానిని గుర్తించుటకు ప్రక్కన ఉన్న వ్యక్తిపై చేయి ఉంచి ప్రార్థించమని చెప్పారు. నా ప్రక్కనే ఒక యువకుడు బాబీ సుమన్ కూర్చోని యున్నాడు. అంకుల్ నా కోసం ప్రార్థన చేయండి అన్నాడు. నేను ప్రార్థించగానే ఆత్మ వశుడై అన్య భాషలలో మాట్లాడసాగాడు. గొప్ప ఆత్మ ఆవరించింది. ఇప్పటికీ నన్ను సంప్రదించి ఆత్మీయ తండ్రిగా భావిస్తాడు. అది నాకు చాలా ఆనందం కలిగించింది. నా సేవ భవిష్యత్తులో ఫలించనైయున్నదని స్తుతించి ఘనపర్చాను. నమ్మిన వారికి 5 రకాలుగా సూచక క్రియల ద్వారా సేవ ఫలిస్తుందని మార్కు 16:17లో వివరించబడినది నమ్మాను. పంచ శక్తులను ప్రభువు నాకిచ్చారు. భాషల వరము, స్వస్థత వరము, విషము పని చేయకుండుట మొదలైనవి. నా పరిర్యలో చూపించారు. అవి నాకు శాశ్వతంగా కావాలని పట్టుదలతో ప్రార్థించాను. దానియేలు ముమ్మారు ప్రార్థించిన రీతిగా నేను కూడ ప్రార్థన చేశాను. 3 సం॥ అవిరామంగా సేవలో నిమగ్నమయ్యాను. దినకరన్ గారి పరిచర్యలో ఆత్మాభిషేకంతో సేవ చేయు ఒక సోదరి నేను నివసించు ప్రాంతం చేరి నన్ను గురించి అడిగి తెలిసికొని మా ఇంటిలో నా కోసం ప్రార్థించి గొప్ప వాగ్ధానం ప్రభువు ద్వారా నాకందించి నన్ను ఆశ్చర్యపరచింది.

భూదిగంతములనుండి నేను పట్టుకొని దాని కొనల నుండి పిలుచుకొనినవాడా,నీవు నా దాసుడవనియు నేను నిన్ను ఉపేక్షింపక యేర్పరచుకొంటిననియు నేను నీతో చెప్పియున్నాను నీకు తోడైయున్నాను భయపడకుము నేను నీ దేవుడనై యున్నాను దిగులుపడకుము నేను నిన్ను బలపరతును నీకు సహాయము చేయువాడను నేనే నీతియను నా దక్షిణహస్తముతో నిన్ను ఆదుకొం దును. యెషయా 41:9-10

ఈ వాగ్ధానం నాకు గొప్ప ఆత్మీయ బలాన్ని ఇస్తూ బహుగా ధైర్యం

కలిగించింది. ప్రభువుకు నా పట్ల గల అపార ప్రేమను బట్టి నా హృదయం ఉప్పొంగి పోయింది. నా ప్రాణమున్నంత వరకు నమ్మకంగా సేవ చేయుటకు సంసిద్ధమయ్యాను. హైదరాబాద్ సహా అన్ని ప్రాంతాలు తిరిగి సేవ చేయుటకు ఆరంభించింది.

అపో 9:15లో పౌలుకు ఇచ్చిన వాగ్ధానం నాకు కూడ ఇచ్చి నెరవేర్చారు ప్రభువునీవు వెళ్లుము, అన్యజనుల యెదుటను రాజుల యెదుటను ఇశ్రాయేలీయుల యెదుటను నా నామము భరించుటకు ఇతడు నేను ఏర్పరచుకొనిన సాధనమై యున్నాడు ఇతడు నా నామముకొరకు ఎన్ని శ్రమలను అనుభవింపవలెనో నేను ఇతనికి చూపుదునని అతనితో చెప్పెను.

అప్పటికే నాకు చాలా బాధలు, శ్రమలు ఎదురయ్యాయి. ఇంకా నన్ను కొలిమిలో కాల్చి పరీక్షించదలిచావా? అని కన్నీరు కార్చాను. అయిననూ నీ జ్ఞానం, వివేకం కావాలి. అగ్ని పరిచర్య చేయాలి. నా చేయి పట్టి నీ నామంలో ప్రార్థన చేస్తే చేతబడి శక్తులు బంధించబడిపోవాలి. మాంత్రికులు నీ శక్తిని చూడాలని ప్రార్థించాను. అట్టి సేవ చేసి మంచి ఫలితాలు పొందగలనని ఆశయం కలిగియున్నాను. నాతో ఒక స్నేహితుడు సంప్రదించి కలిసి ఉ పవాసం ద్వారా మరింత గొప్ప శక్తిని పొందాలంటే ఏకాంత స్థలంలో సాధ్యమగును అన్నాడు.

చిత్తురు జిల్లాలో స్నేహితునితో ఉపవాస ప్రార్థనలో గడుపుట : ఒక రోజు నేను స్నేహితునితో చిత్తూరు వెళ్ళి 150 సం॥ గల మామిడి చెట్టు నీడను ఆశ్రయించి ఆకలికి ఓర్చుకొని పాటలు పాడుచూ ప్రార్థించేవారము. దహించు అగ్ని అభిషేకం కొరకు వేచియున్నాము. సమీపంలో ఉన్న కోయవారు మమ్మును దర్శించి ప్రశ్నించారు. రాత్రి సమయంలో నరసంచారం జరుగని ఈ ప్రాంతంలో ఎలా ఉన్నారు. కొండ దేవతలు మనుష్యులను బాధిస్తారు. కొందరు మరణించుట గమనించామన్నారు. ప్రభువు మాకు తోడుగా ఉన్నాడు ఏ శక్తి కూడ పని చేయదని ధైర్యంగా తెలిపాము. వారు మమ్ములను మరణానికి అప్పగించ దలచి కపటంగా మాట్లాడి కాఫి తెస్తామని చెప్పి దానిలో విషం కలుపుకొని తెచ్చారు. త్రాగాము తాత్కాలికంగా బ్రతికాము గాని విషయంలో లోపలికి చేరింది. నా శరీరం విషం వలన జ్వర తీవ్రత ఎక్కువై అతి ప్రమాద

స్థితికి చేరాను. మల మూత్ర విసర్జనలు నల్ల రంగుగా మారాయి. నన్ను మా ప్రాంతం వెళ్ళమని సలహా ఇచ్చారు. కడపలోనే ఉంటానన్నాను. తలకు ఐస్ పెట్టారు. నా భార్య అత్తగారు పరిచర్యలు చేయసాగారు. నా దేవుడు నన్ను బ్రతికిస్తాడు మీరు సేవ చేయు అవసరత లేదన్నాను. నేను ఆఖరిగా ప్రార్థిస్తున్నాను ప్రభువా, బ్రతుకుట నీ కొరకే చావైతే లాభము అన్నాను. ఆ క్షణంలో మరొక దర్శనాన్ని చూచాను. యేసు నాకు దగ్గరగా నా పడకలో చేరి నాతో ఉన్నారు. నీకు తోడై యున్నాను ఎందుకు దిగులు పడుతున్నావు అన్నారు. ప్రభువు దర్శించిన క్షణంలో నుండి నాలో స్వస్థత ఆరంభమయింది. మూత్రము రంగు మారింది. మరలా సేవ చేయుటకు ఆరంభించాను. ప్రభువా నీవు ఈ లోకంలో చేసిన కార్యాలు నేను చేయాలి నన్ను నీ అభిషేకంతో దీవించు అని ప్రార్థన చేశాను. నా జీవితాన్ని పూర్తిగా దేవునికే అంకితం ఇచ్చాను. మతము, కులముకతీతంగా నా సేవ కొనసాగింది. సేవలో తృప్తి ఆనందం నెమ్మది పొంది కొనసాగించిన సేవ ఫలించింది.

పూర్తి సేవకు పూర్వము జరిగిన సంఘటన :

నేను సేవ చేయు మార్గంలో ఒక పర్యాయం కొండ దేవర ప్రాంతంలో విగ్రహము ఎదురయింది. సేవ చేయాలనే తపన ఉండేది. కొండ దేవర ప్రభావము దుష్టశక్తి నాపై ఆవరించగా వాంతులు విరోచనాలు చాలా నీరసమయ్యాను. మా నాన్న చాలా భయపడ్డాడు. బాధతో బైబిలు చదివేవాడిని. నా చేయి వదిలిపెట్టకు ప్రభువా అని దీనంగా ప్రార్థన చేశాను. ఆ క్షణంలో గోడవైపుగా చూచాను యేసు పటం ఉన్న క్యాలెండరు కనిపించింది. ఆ పటంలోనికి జీవం వచ్చి యేసు నాతో మాట్లాడుటకు ఆరంభించారు. నేను నీరస స్థితిలో ఉండగా మరణించానని తలంచారు. నీవు నా దాసుడవు నిన్ను స్వస్థపరచువాడను నేనే. రాబోవు దినములలో నిన్ను మరింత గొప్పగా వాడుకుంటాను. ఈ మాటలు నమ్మి ధైర్యం తెచ్చుకున్నాను. నా బ్రతుకు దినములన్ని వాగ్దాన ఫలము నా గుండెల్లో నిలిచిపోయింది. దేవుడు నన్ను వదిలిపెట్టడం లేదు. చాలా తోడుగా ఉండి కాపాడారు. హల్లెలూయా.

ఒక రోజు ఆటో ప్రమాదంలో ప్రమాదాన్ని ఎదుర్కొన్నాను. ఆటో బోల్తాపడి కుడి బొటనవ్రేలు ముక్కలయింది. భయంకరమైన రక్తస్రావము వల్ల చాలా

రక్తం కొల్పోయాను. పగలు 1గం॥ నుండి 12 గం॥ వరకు ఆసుపత్రిలో చికిత్స పొందే వరకు కొనసాగింది. నా భార్యకు తెలుపలేదు. నా కుమారునికి తెలిపితే హైదరాబాదు రావాలన్నారు. డాక్టర్లు రక్తం పరిక్షించి సరిగానే ఉందని ఆశ్చర్యపడ్డారు. క్రీస్తురక్తం నన్నుక్రీస్తు రక్షించాడు. వ్రేలు తీయాలన్నారు. అంగ వైకల్యముతో సేవ చేయలేను దేవుడే నా వ్రేలు స్వస్థపరుస్తాడని చెప్పాను. నీవు నిజ దేవుని సేవకునివే అన్నారు. నా కొరకు దేవుడిచ్చిన వాగ్ధానముతో ఆయన కొరకు చాలా శ్రమలు వేదనలు భరించాలని తెలిపారు కద!

నా సంపూర్ణ జీవితాన్ని దేవునికే అంకితం చేశాను. ఆపరేషను అవసరమన్నారు. నా భార్య గత రాత్రి ప్రార్థనలో ఉండగా ఎవరో నీ రక్త సంబంధీకులకు ప్రమాదం జరిగింది ప్రార్థన చేయి అన్నారు. ఆమె వేదనలో ఏమయిందో అని నాకు ఫోను చేశారు. ఈ శ్రమ గురించి ముందుగా నా భార్యకు దేవుడు చెప్పాడు. నన్ను తప్పక స్వస్థపరచగలడని నమ్మాను. నా ప్రార్థన ఆలకించి నన్ను బాగు చేశాడు. ఆ తరువాత అభిషేక అనుభవం ద్వారా గణనీయమైన సేవను కొనసాగించాను. నా రక్షణ ఉనికికి కారణభూతుడు నా ప్రభువే. నాకు ఆధారమైన పరిశుద్ధ గ్రంథం దేవుని చేవ్రాలు. ఆయన వాగ్ధానాలను సర్వలోకానికి ప్రకటించు భారం నాపై ఉంచిన దేవుని మాటను పాటించాలి. ఆ దేవుని శక్తి దేవుడు శిష్యులకు ఇచ్చాడు. నేడు మనుకు ఇచ్చాడు. మన కుటుంబాలలో ఉజ్జీవం రావాలి. క్రీస్తే ఏకైక దేవుడని వీధులలో ప్రకటించాలి. నేడు నా బిడ్డలు నాతో పాటు సేవలోనే యున్నారు. ప్రియమైన శిష్యులముగా సదా ఏకమై ఆయన రాజ్య వార్త చాటుదాం. దేవుని కృప తోడై ఉండి నడిపించును గాక ఆమెన్.

# 45. అన్య జనాంగములో నుండి రక్షించి నన్ను క్రైస్తవ సంస్థకు అధినేతగా నిలిపి దైవ సేవ చేయించారు

రెవ. వైయస్. జాన్ బాబు

"పాపులను రక్షించుటకు క్రీస్తు యేసు లోకమునకు వచ్చెనను వాక్యము నమ్మదగినదియు, పూర్ణాంగీకారామునకు యోగ్యమునై యున్నది"
1తిమోతి 1:15

పరిచయం: ప్రభువు దివ్యనామములో వందనాలు.



హిందూ విగ్రహారాధనలు చేసే కుటుంబంలో జన్మించాను. సమర్థత ధైర్యము గల పోలీసు ఆఫీసరుగా పని చేసేవాడిని. ఎనిమిదవ సంతానముగా జన్మించాను. భార్య ఆనీతో ఆనందంగా జీవించేవాడిని. ఆఫీసరుగా ఉన్నప్పుడు భయంకరమైన త్రాగుడుకు బానిసనై యుండగా లివరు, గుండె పూర్తిగా పాడై పోయినవి. 1972లో కొన్ని నెలలు మాత్రమే బ్రతుకుతానని చికిత్సలో తెలిపారు ఈ భయంకర సత్యం తెలిసిన తరువాత ఇంకా ఆరోగ్యం క్షీణించింది. కుటుం బీకులు నిరాశలో జీవించసాగారు. దేవుడు అందరిని ప్రేమించువాడు తన కొరకు సాక్షిగా ఉండునను నమ్మకముతో నశించిన వారిని వెదకి రక్షించువాడగు ప్రభువు నన్ను దృష్టించాడు. వారి పేరు గతంలో హిందూ దేవుళ్ళ పేరు క్రీస్తును నమ్ముకున్న తరువాత జాన్‌గా మారారు. పూజలు చేస్తూ మరణ భయంతో ఉన్న వ్యక్తిని క్రీస్తు పేరు పెట్టి పిలిచాడు. 1972వ సం॥ డిసెంబరు 27వ తేది హిందూ దేవాలయంలో పూజలో ఉండగా చలిగా ఉన్న వేళలో స్పష్టమైన స్వరంతో సూటిగా మాట్లాడారు. "నేను సజీవుడనైన నిజమైన దేవుడను నీవు నమ్మితే నా సేవకు నిన్ను వాడుకోగలను నిన్ను స్వస్థపరచువాడను రక్షించువాను నేనే" అని మాట్లాడాడు. ఎన్ని పూజలు చేసినా మార్పులేక ఉన్న సమయంలో క్రీస్తు నేనే జీవించియున్న దేవుడను నీ

రోగాన్ని నయం చేయగలనని అభయమిచ్చి కొండంత నమ్మకము కలిగించినందుకు వెంటనే క్రీస్తును దేవునిగా అంగీకరించి ప్రార్థించుటకు ఆరంభించి పశ్చాత్తాపంతో క్షమాపణ కోరి మారుమనసు, బాప్తిస్మం ద్వారా కుటుంబమంతా రక్షింపబడ్డారు. దేవునికే మహిమ కలుగును గాక. పూర్తి స్వస్థత పొందగా కుటుంబమంతా ఆనందించారు.

దేవుని సేవ ఆర్మూరులో ఆరంభించుట : రక్షణ పొందిన వెంటన క్రీస్తు ఆత్మీయంగా బలపరచి సూటిగా మాట్లాడి ఆర్మూరులో సేవ ఆరంభించమని చెప్పారు. ఒంటరిగా ఈ సేవా భారం కష్టమనిపించి తిరిగి ప్రభువుతో మాట్లాడాను. ప్రభువా నీవు చూపిన స్థలం పాస్టర్ల సమాధుల తోటగా పిలుస్తారు. నేను ఆ ప్రాంతంలో సేవ చేయలేను. బాన్సువాడలో నాకు తెలిసిన వ్యక్తులున్నారు. వారి సహకారంతో సేవ చేస్తానని తెలిపాను. కానీ దేవుడు పదే పదే ఆ స్థలంలోనే సేవ చేయమని చెప్పాడు. రెండవ సాకుగా 8 మంది బిడ్డల పోషణ చదువుల బాధ్యత నేనెట్లు నిర్వహించగలను అని చెప్పగా నేను సర్వశక్తిమంతుడను నిన్ను నీ కుటుంబాన్ని పోషించగలను. నేను నిన్ను కాపాడువాడను అని అభయమిచ్చాడు. ఇక చేసేది లేక ఒక ఇల్లు అద్దెకు కావాలని పోలీసు స్టేషనులో స్నేహితులను అడుగగా ప్రక్కన ఉన్న పెద్ద మనిషి నా దగ్గర ఇల్లు ఉందని ఆఫర్ చేశాడు. నాకు లభించిన ఇల్లు దయ్యాల నిలయమని గ్రహించాను. ఎక్కువ కాలం ఉండలేమని తలంచాను గాని అదే ఆరాధన స్థలముగా మారిపోయింది. ప్రార్థన ద్వారా దురాత్మలను ఎదురించి సేవ కొనసాగించాను. ఈ రీతిగా కొన్ని సంవత్సరాలు గడిచాయి. దేవుడు వాగ్దానం చేసిన రీతిగానే అద్భుతాలు, సూచక క్రియలు రక్షణ కార్యాలు జరిగించాడు. కుటుంబాన్ని సంరక్షిస్తూనే ఉన్నాడు. స్థానికంగా కొందరు సేవను వ్యతిరేకిస్తూ కొన్ని శ్రమలకు గురి చేశారు. జీవితం కష్టంగా కొనసాగింది. ఎక్కువ కాలం ఆ స్థలంలో ఉండలేమని తలంచాను. ఆర్థికంగా డబ్బులు సరిపోయేవి కాదు. అందరు తినుటకు బియ్యము, కూరగాయలు లేక ఆకలితో బాధపడే పరిస్థితి కలిగింది. గతంలో గొప్ప ఆఫీసర్ హోదాలో ఉండి క్రీస్తును నమ్మిన తరువాత చాలా సమస్యలను ఎదుర్కొన్నాను.

ఒక రోజు ఆ కుటుంబానికి భోజనం లేనందున పిల్లలు ఆకలిగా

ఉందని చెప్పగా ఆనీ తల్లి మనము మన అవసరాలన్నీ దేవునికే చెప్పుకోవాలి. అనుదిన ఆహారము మాకు దయచేయుము. మీరు కూడ ప్రార్ధన చేయండని ఆమె కూడ కన్నీటితో దేవునికి ప్రార్ధన చేసింది. వారి రెండవ కుమారుడు కాకినోటిలో 5 రూపాయలు నోటు ఉండగా చూచాడు. చిన్న వాడు గనుక రాయితో కొడితే ఆ డబ్బు క్రింద పడుతుంది అని అడిగాడు. అది దేవుడు సిద్ధపరచినది అయితే కాకి క్రిందకు పడవేస్తుంది అని చెప్పాడు. ఆ క్షణంలో కాకి 5 రూపాయల నోటు నేలపై విసిరింది. ఏలియా కాలంలో ఉన్న దేవుడు ఈ రోజులలో కూడ ఉన్నాడు. యేసు నిన్న నేడు రేపు ఒకే రీతిగా ఉన్నాడు. అని దేవుని స్తుతించాడు. ఆపత్కాలములో నమ్మదగిన దేవుడు. తనను నమ్మిన బిడ్డల పట్ల అద్భుతాలు చేయు దేవుడని సూటీగా సాక్ష్యమిచ్చుటకు ఈ అద్భుతం చేశాడు. ఆ రోజులలో నాకు ఒక దర్శనం కలిగింది. తెల్లని వ్యక్తి అతని భార్య బ్లూడ్రెస్‌తో కనిపించింది. ఆమె విదేశీయురాలైననూ బ్లూ శారీతో కనిపించింది. సరిగ్గా మూడు నెలల తరువాత రెవ ఆలెన్ విన్సెంట్‌గారు ఒక కాన్ఫరెన్సులో బోంబాయిలో కనిపించారు. దర్శనంలో చూచినరీతిగా ఉన్నారు. నాతో పరిచయం చేసుకొని పెద్ద దిక్కుగా ఉండి దేవుని వ్యాప్తికై కలిసి సేవలో సహాకరించారు. గతంలో 100 మంది పట్టు ఆలయాన్ని నిర్మించారు గాని మిషనరీ సహకారంతో కరువు కాలంలో ఆత్మలను సంపాదించారు. అందరూ అవిరామంగా కృషి చేసేవారు. ఒకసారి వర్షం బాగా కురవాలని ప్రార్థించి చెప్పగా వర్షం పొందారు. స్థానికులు వీరిని శోధించాలని వర్షం ఆగునట్లు చేయమన్నారు. నిజంగానే వర్షం ఆగింది. దేవుడు అనేక సూచక క్రియలు, స్వస్థతలు జరిగించి అనేకులకు క్రీస్తు నామంలో బాప్తిస్మములు ఇచ్చి సంఘాలు స్థాపించి అందరూ కలిసి అనేక ప్రాంతాలలో గణనీయమైన సేవ చేశారు. చివరకు హైదరాబాదులో స్థిరపడ్డారు. 1991లో భార్య మరణించింది. 1996లో ప్రభువును చేరిన జాన్‌గారు చిరస్మరణీయుడు. గొప్ప సేవ చేసిన జాన్‌గారు ధన్యులు.

# 46. నన్ను ప్రేమించి వెదకి రక్షించిన క్రీస్తు నా ప్రియ రక్షకుడు

**కృపా రావు, పెద్దపల్లి**

**"నీ మార్గములలో నిన్ను కాపాడుటకు ఆయన తన దూతలకు ఆజ్ఞాపించును"**
**కీర్తనలు 91:11**



పరిచయం: ప్రభువు దివ్యనామములో వందనాలు. దైవమార్గము అధినేత ప్రసాదు గారి ద్వారా నా సాక్ష్యమును వివరించుటకు ఇచ్చిన అవకాశాన్ని బట్టి దేవునికి స్తుతులు. మాది బోనకల్లు గ్రామము ఖమ్మం జిల్లా క్రైస్తవ్యం తెలియని జీవితం జీవించాము. మాకు ఎవరు క్రీస్తును గురించి బోధించిన వారు లేరు. క్రిస్మస్ పండుగ సమయంలో వచ్చేవారు. ఒక ఆచారంగా చేసేవారము, నాన్నకు చిన్న ఉద్యోగము ఉండేది. క్రీస్తు చేసిన త్యాగం గురించి ఎవరు చెప్పలేదు. తిరువూరు ఖమ్మం జిల్లాలో అద్దెకు ఉండేవారము. దేవుని సేవకురాలు ఇంటి ప్రక్కన అద్దెకు ఉండేది. నా తల్లి మొహమాటం కొద్ది ఆమెతో ప్రార్థనలకు వెళ్ళి వారి ప్రార్థనల ఫలితంగా రక్షించబడింది. నా తల్లి రక్షణ తరువాత నాన్న రక్షణ కొరకు ప్రార్థన చేసింది. నాలుగవ తరగతి చదివే సమయంలో క్రీస్తును నమ్మాలనిపించింది కాని డిటెక్టివ్ పుస్తకాలు ఎక్కువగా చదివేవాడిని. నిర్లక్ష్యంగా ఉండేవాడిని. ఆ తరువాత క్రీస్తును నమ్మాలని ఆశించి బాగా చదువుకొని పాసయ్యాను. వివాహం జరిగింది. నేను ఆటో కొన్నాను. నాకు కుమారుడు, కుమార్తె కలిగారు. కొంత డబ్బు సంపాదించాను. నా భార్యను ప్రేమించుట తెలియదు నేను త్రాగుడుకు బానిసయ్యాను. ఆటో వాళ్ళు త్రాగుడు ఎక్కువగా నేర్పించారు. చెడు స్నేహితులు

ఎక్కువయ్యారు. చీకటి పడిన తరువాత ఇంటికి వెళ్ళేవాడిని. నా భార్య బానిసనా అని చెప్పి కుటుంబం విడిపోయింది. ఒంటరినయ్యాను. నా పిల్లలు బాధ్యతను బట్టి మళ్లీ వివాహం చేయాలని తల్లిదండ్రులు ప్రయత్నించారు. రెండవ వివాహం తప్పని మానుకున్నాను. దూరంగా పారిపోయి నక్సలైటులో చేరాలనుకున్నాను. ఆ రోజులలో భూషణం గారు నన్ను వెదకుచు నా దగ్గరకు వచ్చారు. నన్ను కలిసి నాతో మాట్లాడి క్రీస్తును గురించి తెలిపి కన్నీటితోప్రార్థన చేసి నా జీవితం ఈ రీతిగా మారిందా అని సానుభూతిగా మాట్లాడారు. నన్ను నా భార్యతో చేర్చాలని ఆయన ప్రయత్నించారు. నాన్న సమ్మతించలేదు. బెదిరించారు. నా బిడ్డలు చిన్న పిల్లలు. నా వైపు చూసిన చూపులు ప్రశ్నలు బాధపరచాయి ఏ పాపం చేసినందుకు నాకు ఈ శిక్ష విధించారని బాధ కలిగి చలనం కలిగింది. రమణమ్మ అనే సహోదరి నా కొరకు ప్రార్థన చేసింది. తిరిగి దేవుని మందిరం దగ్గర నా భార్యతో కలిసికోవాలని నా భార్యను పిలిపించారు. నా చెల్లెలు నా బిడ్డలను తీసుకొని సంరక్షిస్తున్నారని చెప్పాను. నీ బిడ్డలు ఎంతో దు:ఖంలో ఉన్నారు నీకు చింత లేదా అని అడిగారు. పశ్చాత్తాపంతో 12 రోజులు ఏడ్చి ప్రార్థన చేశాము. నేను ప్రార్థించిన రీతిని బట్టి నా భార్య నా పాదాలు పట్టుకొని క్షమాపణ అడిగింది. నేను క్షమాపణ ఎందుకు అడగాలని అహం అడ్డు వచ్చింది. ప్రభువు నాకు దర్శనమిచ్చారు. ఎవరినో మురికి నుండి లాగమని అడుగుట చూచాను. నాలో తగ్గింపు కావాలని తెలిసికొని ప్రార్థించగా చేయి పట్టిలాగినట్లు దర్శనంలో చూచినట్లు విముక్తి పొందాను. నా పాపాలను క్షమించమని తగ్గించుకొని అడిగి ఒప్పుకున్నాను. క్షమాపణ అడిగి అన్యాయంగా పొందిన వస్తువులను తిరిగి ఇచ్చివేశాను. గతంలో గుట్కాలు తినేవాడిని పూర్తిగా మానివేశాను. దేవుని యెదుట జీవితం సరిచేసుకున్నాను. దర్శనంలో సేవ చేస్తునట్లు చూచాను. ఏ యోగ్యత లేని నన్ను నా భార్యను ఎన్నుకొని ఒక సహవాసంలో ఆత్మీయ మెళకువలను ఇచ్చి సేవా విషయాలను అనేక తర్ఫిదుల ద్వారా నేర్పించారు. నాకు తెలియని ఊరు పెద్ద పల్లిలో సేవ చేయమని సూటిగా తెలిపారు 1999లో వెదకి ఆ

గ్రామం చేరాను. కీర్తన 23:10లో గాడాంధకారపు లోయలో ఏ అపాయమునకు భయపడను అనే మాటను నమ్మాను. సేవలో అనేక బాధలు కష్టాలు ఎదురయ్యాయి. నిరాకారంగా ఉన్న ప్రాంతంలో దేవుడు తోడుగా ఉండి ఆ ప్రాంతంలో స్థిరపరిచారు. స్థలము సంపాదించాను. దేవుని సేవలో నమ్మకంగా బ్రతికే కృప దేవుడిచ్చారు. నేను నా కుటుంబం నమ్మకంగా ఉఉంటూ దేవునిని సంతోషపరచే సేవ చేయు కృపకై ప్రార్థించండి. నా సాక్ష్యం అనేకులు వినుట ద్వారా కట్టబడాలని నా ఆశ. గర్వము పట్టుదల వల్ల అనేక కుటుంబాలు విడిపోతున్నాయి. చెడు స్నేహాలు, వ్యసనాలు వ్యక్తులను నాశనం చేస్తున్నాయి వీటిని బట్టి సేవలో వారిని ఆదరించి క్రీస్తుకు నమ్మకమైన సాక్షులుగా మార్చు పరిచర్యలో దేవుడు తోడుగా ఉన్నాడు. ప్రభువు సేవనిచ్చి వాడుకొనును గాక.

ప్రభువుకే స్తుతి కలుగును గాక. ఆమెన్.

# 47. క్రీస్తు బిడ్డల సలహాను బట్టి రక్షణ పొంది క్రీస్తు సేవ భాగ్యం పొందాను.

**ప్రభుదాసు గారు**

"మహోన్నతుని చాటున నివసించువాడు, సర్వశక్తుని నీడను ఆశ్రయించును"
కీర్తనలు 91:1



పరిచయం: దైవ మార్గము అధినేత ప్రసాదుగారు గత 20 సం॥లుగా పరిచయం ద్వారా దేవుని సేవకు సహాయపడుచూ నన్ను ప్రోత్సాహపరచిన రీతిని బట్టి వందనాలు. గుంటూరు జిల్లా హైదరు పేట అను గ్రామములో జన్మించి 10వ తరగతి వరకు మారుమనస్సు లేనివారిగా నామకార్థంగా జీవించేవారము, అన్ని పండుగలు చేసేవారము. తిరుపతి వెళ్ళి మొక్కుబడి తీర్చుకొనేవారము. జుట్టు జడ వేసి బడికి వెళ్ళేవాడిని. అన్ని పూజలు చేసేవాడిని, సినిమాలు చూసేవాడిని. ఇంట్లో వస్తువులు అమ్మి కోడి పందాలకు వెళ్ళేవాడిని. నేను నాన్న పొరుగూరు వెళ్ళి డబ్బులు పోగొట్టాము మేమిద్దము నడిచి వెళు _ండగా ఆయన డబ్బు పోగొట్టి నేను కారణమన్నాడు. మొదటి 5 అరిసెలు దేవతలకు పెట్టేవారము. వింత ఆచారాలు చేసేవారము. మూఢనమ్మకాలు ఉండేవి. బైబిలు తెలిసిన తరువాత పాత వస్త్రం తీసి క్రొత్త వస్త్రం ఉన్నదని 7 రకాల వస్త్రముల గురించిం చర్చించుకున్నాము. మా ఊరి దగ్గరలో కార్తీక పౌర్ణమి రోజు సముద్రములో మునిగేవారము. యేసు ప్రభువు బొమ్మ కూడ పెట్టేవారము. నాకు త్రాగుడు, చెడ్డ అలవాట్లు, నెమ్మది లేని స్థితి లో మనసు పాడయింది. శాంతి లేదు, చనిపోవాలనే ఆశ ఉండేది. ఒక రోజు పొలానికి కాపలా కొరకు వెళ్ళాను. నాతో పాటు ప్రక్కన ఉన్న క్రైస్తవునికి మోసపు సలహా ఇచ్చాను. పురుషోత్తంగారు నన్ను గద్దించి దేవుని తెలిసికో అని చెప్పారు.

నా కోసం ప్రార్థన చేశారు. మీటింగుకు ఆహ్వానించారు. బాపట్లలో గజ దొంగ సాక్ష్యం విన్నాను. రాజమండ్రి జైలు నుండి పారి పోయి వచ్చిన దొంగ రక్షణ సువార్తను విన్నాను. ఎంత పాపినైన దేవుడు క్షమిస్తాడని గ్రహించి నా పాపాలు ఏడ్చి ఒప్పుకున్నాను. ఒక దొంగ సాక్ష్యం నన్ను ప్రభావితం చేసింది. నిజ దేవుడు యేసు క్రీస్తు అని చెప్పిన రీతి ఆశ్చర్యం కలిగి నాతో మాట్లాడమని అడిగాను. దైవజనుడు నాతో కాగితంపై పాపాలు రాయించి క్షమాపణ అడుగమన్నారు. పిన్నితో అబద్ధమాడాను. క్షమాపణ అడిగాను. ఎవరెవరిని మోసం చేసానో క్షమాపణ అడిగి డబ్బులు తిరిగి ఇచ్చేశాను.

"పాపం నుండి విమోచింపబడి నీతికి సాక్షులైతిరి ఇందుకు దేవునికి స్తోత్రం"
రోమా 6:18

వాక్యం ద్వారా ప్రభువు మాట్లాడారు. క్రీస్తును ప్రేమించి సినిమాలు చూడని విశ్వాసితో వివాహం జరిగింది. రక్షణ తరువాత బాప్తిస్మం తీసుకున్న క్రీస్తు సేవ చేయాలని ప్రభువు తెలిపాడు. ఎందరో దేవునిని తెలిసికొనని వారితో క్రీస్తును పరిచయం చేయాలనే పనిలో ఉన్నాను. దైవ జనుని సలహాను బట్టి నేను రక్షణ పొందినట్లు అనేకులను రక్షించాలని ఆసక్తితో ఉన్నాను. గజ దొంగను మార్చిన దేవుడు నన్ను కూడ మార్చాడు. ఆయన నాకు ఇచ్చిన రక్షణ అనేకులు పొందాలనే ఆకాంక్ష. రక్షణ పొందిన తరువాత చేసే పొరపాట్లు క్షమాపణ అడిగి సరిచేసుకోవాలని బోధిస్తున్నాను. ఒంటరిగా పొలంలో తిరిగి ప్రార్థించి ఆత్మీయ బలం పొందసాగాను. ఆంధ్రా బ్యాంకులో 7 సం॥లు పని చేసి ఇల్లు మందిరం నిర్మించుకొని తెలంగాణలో ఒక గ్రామంలో స్థిరపడ్డాను. నా బిడ్డలను దేవుడు విద్యావంతులను చేశాడు. అనేక ప్రాంతాలలో 500 పైగా మీటింగులు పెట్టించి సేవ చేశాను. ప్రముఖ దైవజనులతో పరిచయం కలిగింది. కడప ప్రాంతాలలో మీటింగులు ఏర్పరచి అనేకుల ఆత్మీయ అభివృద్ధి కొరకు కృషి చేశాను. నాకు 2004 సం॥లో యాక్సిడెంటు జరిగింది. చాలా బాధ పడ్డాను. రాయవేలూరు ఆసుపత్రిలో ఆపరేషన్ చేశారు. ఎముకలు సరిచేశారు. ప్రార్థన ద్వారా ప్రభువు స్వస్థపరిచారు. 10 సం॥ నుండి సాక్షిగా

ఉన్నాను. లేవలేనని డాక్టరుగారు భయపెట్టారు. ప్రభువు నన్ను బ్రతికిస్తానని వాగ్ధానమిచ్చారు. అనేక ప్రమాదాల నుండి నన్ను నా భార్యను కాపాడారు. ఒక రైలు ప్రమాదంలో నన్ను కాపాడారు. 5 జిల్లాలలో సువార్త ప్రకటించాను. అస్సాం, మణిపూర్, నాగాలాండు ప్రాంతాలు దర్శించాను. బ్యాంకు జాబులో సర్వీసులో ఉండగనే సెలవుల మీద వెళ్ళి సేవ చేస్తున్నాను. సంఘాలలో మారుమూల గ్రామాలలో సేవ చేయు ధన్యత ఇచ్చారు. నన్ను రక్షించిన క్రీస్తు మిమ్ములను రక్షించి క్రీస్తు కొరకు జీవించే కృపకై కనిపెట్టండి. సువార్తకు దేవుని సేవ చేయుటకు పూనుకొనండి. ప్రభువు మనలను కాపాడి మంచి సాక్షులుగా నిలపాలని నా దీన ప్రార్థన. ఆమెన్.

# 48. క్రీస్తు స్పష్టపరచు గొప్ప దేవుడు శాంతినిచ్చు ఆదరణ కర్త అని తెలిసికొన్నాను.

**మస్తాన్ భీ, ఆంధ్ర ప్రదేశ్**

**“అతడు నన్ను ప్రేమిస్తున్నాడు గనుక నేనతనిని తప్పించెదను. అతడు నా నామమును ఎరిగినవాడు గనుక నేనతనిని ఘనపరిచెదను” కీర్తనలు 91:14**

ప్రభువు దివ్యనామంలో వందనములు.




పరిశుద్ధ దేవుని కృపను బట్టి నన్ను నడిపిస్తు ఆయన నామమును మహిమపర్చుకొను దేవాది దేవునికి స్తుతి కలుగును గాక. నేను 1960వ సం॥లో ఒక చిన్న గ్రామంలో జన్మించాను. గతంలో మాకు ఆస్తి లేదు పేద వారిగా ఉండేవారము. నేను పుట్టిన తరువాత గొప్ప దీవెన లభించింది. ఆస్తి గణనీయంగా పెరిగింది. నాన్నకు చాలా గొప్ప ఉద్యోగం లభించగా మా హెూదా పెరిగింది. నాలో నిబ్బరం గర్వం సహజంగా నిలిచాయి. నాతో ఖురాన్ చదివించేవారు. 5 సార్లు నమాజ్ చేసే దానిని. బురఖా ధరించడం ముస్లింల ఆచారం గనుక 8 లేదా 12 సం॥లలో వేడుక చేసి ధరింపచేశారు. నాపేరు బేగం అని పేరు పెట్టారు. మా ఆచారమును బట్టి స్వకీయులతో తప్ప వేరే వారితో మాట్లాడరాదు. అర్హత కూడ ఉండదు. బంధించబడినట్లుగా ఉండేది. చిన్నప్పటి నుండి ఇవే నేర్పుతారు. నేను గర్వంగా ఉండాలని గారాభంగా చూసి ప్రేమించేవారు. నేనొక ముస్లిం వ్యక్తిగా ఉన్నానన్న అతిశయంతో అది మంచి విషయమని ఆచారాలన్ని పాటించేవాడిని.

ఉదయం 5గం॥ అల్లా అక్బర్ అల్లా అని వినపడగానే మగవారు లేచి నమాజ్ చేసుకొంటారు. ఆడవారు ఇంట్లోనే ఉండి నమాజు చేస్తూ సురాలు 5 సార్లు చదువుకోవాలి. రంజాన్ మాసంలో ఉపవాసాలు, దాన ధర్మాలు, 2% చందాలు పేదలకిస్తూ ఉండేవారము. యుక్త వయసు రాగానే ఒక మంచి ఉద్యోగితో వివాహం చేశారు. నేను బాగా చదువుకొనేదాన్ని విద్యావంతురాలుగా జ్ఞానంతో ఉండేదాన్ని దేవుడు నన్ను ఏర్పరచుకున్నారని తలంచి చాలా ఆనందిస్తూ మంచి

బాల్యం అనుభవించాను.

వివాహం తరువాత శ్రమలు ఆరంభమగుట : నా శరీరంలో గణనీయమైన మార్పులు అనారోగ్యం కలిగి బాధలు ఆరంభమయ్యాయి. నాకు కలలో కుక్కలు పందులు కనిపంచేవి. చేత బడి ప్రభావం వల్ల ఇలా జరిగిందని తెలిసింది. ఎవరో కత్తి దించి బయటకు లాగినట్టు బాధ కలిగేది. పిచ్చిపట్టినట్లు ప్రవర్తించ సాగాను. చేత బడి ప్రభావం ఉన్న వ్యక్తులను దర్గాల దగ్గర వదిలించుటకు తీవ్ర ప్రయత్నాలు చేసేవారు. తాయత్తులు ఇచ్చేవారు. 15 రోజులలో విడుదల వస్తుందని చెప్పేవారు. విడుదల రాలేదు. చీకటి ప్రభావం వల్ల ఈ పరిస్థితి కలిగింది. నా స్వకీయులే స్వార్థంతో నాపై ప్రయోగించారని తెలిసింది. ఖురాను మరింత శ్రద్ధగా చదివాను. హైదరాబాదులో గొప్ప మాంత్రికులు ఉంటారని అక్కడ చేర్చారు. ఆ స్థలంలో చీకటి శక్తులు బహిరంగం గా వచ్చి మాట్లాడసాగాయి. ఎవరో ఒక బొమ్మకు నాపేరట మేకులు కొట్టి నీళ్ళలో వేశారని తెలిసింది. దాదాపు కోమాలోకి వెళ్ళాను దీనికి విరుగుడుగా మంత్రాలు పని చేయవని చెప్పారు. మా అత్తగారు ఆడపడచులు నన్ను వదిలించుకొని ఇంకొక పెళ్ళి చేస్తే కట్న కానుకలు వస్తాయనే ఆశతో చేశారని తెలిసింది. నా వారు తరువాత చెల్లెలుకు పెళ్ళి చేయాలంటే నాకిచ్చిన కట్నం డబ్బు బంగారము స్థలం తిరిగి పొందవచ్చు అనుకొని స్వార్థంతో చేసినట్లు తెలిసి గుండెలు బాదుకొని ఏడ్చాను. నా శరీరం అతి బలహీన స్థితికి చేరింది. ఎవరెవరో వచ్చినన్ను చూచి దర్శించేవారు. నా సమాధికై అందరు మాట్లాడుకొనుట విని ఏడ్చేదాన్ని. నన్ను ఈ స్థితి నుండి ఎవరు రక్షించ గలరు. నేనేమి తప్పు చేశాను? నాకు ఏ దేవుడైన కనబడి రక్షిస్తే వెంటనే ఆయనను నమ్ముకొని వెంబడిస్తాను.

క్రీస్తును స్మరించు అనుభవం : నా బాల్య దినాలు జ్ఞాపకానికి వచ్చాయి. నేను క్రైస్తవ సంస్థ స్కూలులో చదివాను. ఆ గోడలపై సిలువలో వ్రేలాడు క్రీస్తు పటాలుండేవి. గతంలో ప్రశ్నించినపుడు క్రీస్తు జననం, సందేశాలు మరణం తిరిగి లేచుట ఖాళీ సమాధి వివరాలన్ని జ్ఞాపకంరాగా ఆయనే ఆధారమయ్యాడు. నాకు తెలినంత వరకు యేసు ఖురాన్‌లో ఉన్నాడు. ఆయన ఒక ప్రవక్తగానే తెలుసు క్రైస్తవులంతా మూర్ఖులు యేసును దేవుడంటారని తెలుసు. యేసు

దేవుని కుమారుడనియు కన్యకకు పుట్టి 4వ ఆకాశంలో ఉన్నాడు అని చెప్పుకొనేవారం. నేను చదివిన ఖరాన్ సురాలో వ్రాసి ఉంది. ఆ క్షణంలో యేసును నమ్మితే స్వస్థత లభించగలదన్న ఆశ జనించింది. ఆయనను ఆశ్రయించాలనిపించింది. యేసు ప్రభువా నీవు నాకు స్వస్థత కలుగజేస్తావని వేడుకుంటున్నాను. ఎవరు నాకు ప్రేమ చూపేవారు లేరు, ఆదుకొనేవారు లేరు, నీవు నన్ను రక్షించగలవా? అని నీరసంగా మూలుగుచూ ప్రార్థన చేశాను. ఆ క్షణంలో యేసు దర్శనమిచ్చాడు. గొప్ప వెలుగు ప్రకాశించింది. ఆ సమయంలో అందరూ గాఢ నిద్రలో ఉన్నారు. ఆ గొప్ప వెలుగు నన్ను తాకింది. ఆ క్షణంలో నా శరీరంలో స్పందన ఆరంభమయింది. యేసును తలంచగానే ఆ క్షణంలో నాలో ఆరోగ్యం మంచిగా అయింది. మృధు మధుర స్వరంతో చెప్పిన మాటలు విన్నాను. ఇదిగో నిన్ను స్వస్థపరచుటకు వచ్చాను. నీవు తల్లి గర్భంలో పిండంగా ఉండగానే నిన్ను ఏర్పరచుకున్నాను. అమ్మా, నీవు నా కొరకు మంచి సాక్షిగా జీవిస్తావు. ఎక్కడ నుండి వస్తున్నాయి చర్చిలో పాస్టరు చెప్పిన మాటలా లేదా యేసయ్యా మాటలా? నా హృదయంలో దృఢ నమ్మకం కలిగింది. నేను కోరిన స్వస్థత దయచేశాడు. నేను నిబంధన చేసుకొనినట్లు ఆయనను వెంబడింపదలిచాను. నేను లేచి నా పనులు చేసుకునే శక్తిని పొందాను. నేను స్వస్థపడుట మా వాళ్ళకు ఇష్టం లేదు. నేను చనిపోతే లేదా విడాకులు పొందితే లాభం పొంద దలిచారు గనుక దిగులు పడ్డారు. నా వల్ల ధనవంతులయ్యారని మా అమ్మ, నాన్న మరిచిపోయారు. నాలో ఉన్న గర్వపు ఆశలు సమసిపోయాయి దీనురాలినయ్యాను. మహమ్మద్ సమాధి మూయబడింది, క్రీస్తు సమాధి తెరువ బడింది. యేసు ప్రభువు సజీవుడు. మరొకసారి క్రీస్తు సిలువ దర్శనం కలిగింది. క్రీస్తు సందేశాలు గుర్తుకు వచ్చాయి. నాకు క్రీస్తును గూర్చి చెప్పేవారు ఎవరు లేరు. బయటకు వెళ్ళే సాంప్రదాయం కాదు. కాని క్రీస్తును వెంబడించాలంటే క్రైస్తవులు ఆరాధించే మందిరానికి వెళ్ళాలి. చాలా ఏడుపు వచ్చేది చాలా తపన ఆతృతతో కనిపెట్టాను. మరొకసారి అస్వస్థతకు గురైనాను. నాలో నిర్లక్ష్యం వల్ల ఈ స్థితి ఎదుర్కొన్నానని గ్రహించాను. ధైర్యం చేసి చాటుగా చర్చికి వెళ్ళాను.

క్రీస్తును ఆరాధించే మందిరంలో క్రీస్తు విశ్వాసి సహోదరీతో పరిచయం : ప్రభువు కృపను బట్టి ఆమెతో పాటు కొందరు స్త్రీలు నా కొరకు భారంగా

ప్రార్థన చేశారు. వారి ప్రార్థనలు నన్ను ఆదరించాయి. నేను ఇబ్బందిలో ఉన్ననూ గొప్ప శాంతిని ఇచ్చారు. నా భర్త మరియు స్వకీయుల రక్షణ కొరకు ప్రార్థిస్తున్నాను. క్రీస్తు వెలుగుగా ఉన్న దేవుడు గనుక మనలను కూడా వెలుగుగా ఉప్పుగా ఉండాలని కోరుతున్నాడు. బైబిలు వాగ్దానాలు అన్ని నమ్మదగినవి, క్రీస్తు సజీవుడు, ప్రతి మోకాలు వంగాలి, ప్రతి ఒక్కరు ఆయనను దేవుడని ఒప్పుకోవాలి. దేవుడు నిత్యజీవం దయచేస్తాడు. ఎన్నికలేని నన్ను క్రీస్తు స్వస్థపరచి రక్షించి ఆయన బిడ్డగా చేసుకున్నాడు. మరణము తప్పించి జీవమునిచ్చిన జీవాధిపతిని సేవిస్తూ ఆయనను వెంబడించు భాగ్యమిచ్చారు. అందరు దేవుని కృప ద్వారా రక్షణ పొందాలని నా దీన ప్రార్థన. ఆమెన్.

# 49. జయించిన వారి అద్భుత సాక్షాలలో ఒక సాక్షిగా నన్ను నిలిపిన క్రీస్తును వెంబడిస్తున్నాను.

**కోటేశ్వర రావు**

**"మనుష్యులను నమ్ముకొనుట కంటె యెహోవాను ఆశ్రయించుట మేలు"**
**కీర్తనలు 118:8**




పరిచయం: క్రైస్తవులు ఆత్మీయ ఎదుగుదలకు దోహదపడే సాహిత్యాన్ని ప్రచురించే క్రైస్తవ సాహిత్య ప్రచార సభవారు నా సాక్ష్యాన్ని ప్రచురించుటకు క్రీస్తు ప్రేమ వారిని ప్రోత్సాహపరిచింది. వీరి ప్రేమకు నా కృతజ్ఞతలు.

నేను సనాతన హిందూ కుటంబంలో అగ్ర కులంలో జన్మించాను. 1936లో మార్చి 3వ తేదిన కాకినాడలో జన్మించాను. మతాచారాలతో నా బాల్యం గడిచింది. మోక్ష సాధన అంశంపై ఆసక్తి ఉండేది. నా విద్యాభ్యాస మంతా క్రైస్తవ విద్యాలయంలో జరిగింది. సి.బి.యస్ వారు నిర్వహించిన బైబిలు క్లాసులు జరిగాయి. క్రీస్తును గూర్చిన సువార్త వివరాలు నాకు వీరి ద్వారా లభించాయి. మా స్కూలు ఉపాధ్యాయులంతా మిషనరీ బోధలకుక్రీస్తు అనుచరులయ్యారు. నేను తెలివైన వాడనయినందున నాకొక బైబిలు ప్రతి లభించింది. దాని అట్ట ఆకర్షణీయంగా ఉన్నందున దానిని జాగ్రత్తగా దాచాను గాని విప్పి చదువలేదు. ఈ యుగ సంబంధమైన దేవత అవిశ్వాసుల మనో నేత్రాలకు గ్రుడ్డితనం కలుగజేసింది. 2కొరింథీ 4:3-4 ఆర్థికంగా పరిస్థితి బాగు లేనందున ఉద్యోగం చేయవలసి వచ్చింది. చదువు ఆపివేశాను. 1956 నవంబరులో హైదరాబాదు చేరాను.

క్రీస్తును కనుగొనుట :

"ఆహా, దేవుని బుద్ధి జ్ఞానముల బాహుళ్యము ఎంతో గంభీరము ఆయన తీర్పులు శోధింపనెంతో అశక్యములు ఆయన మార్గములెంతో అగమ్యములు". రోమా 11:33

"నా తలంపులు మీ తలంపులవంటివి కావు మీ త్రోవలు నా త్రోవలవంటివి కావు ఇదే యెహోవా వాక్కు ఆకాశములు భూమికిపైన ఎంత యెత్తుగా ఉన్నవో మీ మార్గములకంటె నా మార్గములు మీ తలంపులకంటె నా తలంపులు అంత యెత్తుగా ఉన్నవి". యెషయా 55:8-9

"నన్ను ప్రేమించువారిని నేను ప్రేమించుచున్నాను నన్ను జాగ్రత్తగా వెదకువారు నన్ను కనుగొందురు" సామెతలు 8:17

నేను నూతన ఉద్యోగంలో శ్రద్ధగా కష్టపడి నిర్వహించేవాడిని. ప్రభువు నాకు మంచి భార్యను వివాహము ద్వారా ఇచ్చారు. 1962లో ఇద్దరు కుమార్తెలను ఒక కుమారుని పొందాను. 1969లో జన్మించిన చిన్న పాప ద్వారా ప్రభువును తెలిసికోగల అవకాశం కలిగింది. ఆమె పుట్టినపుడు వెన్నుపూస మీద కణితి ఏర్పడింది. అది ఎర్రగా ఉండేది. రక్తం ప్రసరించుట కూడా కనిపించేది. క్షేమముగా భావించి నిర్లక్ష్యం చేశాము. మేము నమ్మిన తిరుపతి దేవునికి మ్రొక్కుబడి చేసికున్నాము. ఆపరేషను అవసరమని డాక్టర్లు చెప్పారు. న్యూరో సర్జను ద్వారా ఆపరేషను చేయించాము. వారు చాలా చేదు అనుభవాలను ఎదురించి భయం కలిగించారు. బిడ్డ బ్రతుకుట అసాధ్యం. బ్రతికినా బెడ్‌కు పరిమితం కాగలదు. అవి మాకు చాలా దు:ఖం కలిగించింది. ఇది మనుష్యుల కు అసాధ్యం దేవునికి సమస్తం సాధ్యం. మార్కు 10:27

పాప ఆరోగ్యం క్రమంగా క్షీణించింది. లేవలేని స్థితి నడవలేని పరిస్థితిలో మూత్ర విసర్జన చేయలేని స్థితికి దిగజారింది. నేను నా భార్య ఉద్యోగంలో బిజిగా ఉంటూ కష్టతరమై డాక్టరును సంప్రదించాము. ఆపరేషను బాగా అయింది. ఇక మిగిలిన పరిస్థితి మా చేతిలో లేదు అన్నారు. ఇక మీరు దేవునిని నమ్మి నమ్మకముంచండి అన్నారు. ఈ పరిస్థితి చూచి చాలా నా స్నేహితుడు చాలా బాధపడ్డాడు. మీ బాధ వేదన గమనిస్తూనే ఉన్నాను. దానికి

పరిష్కారముంది. యేసు క్రీస్తు గొప్ప దేవుడు రక్షకుడు స్వస్థపర్చు ప్రభువు.

నమ్మువానికి సమస్తము సాధ్యము అని ఆలోచించుకొనుచుండగా వెంటనే బాల్యంలో నేను తెలిసికొన్న యేసు జీవితం ఆయన పనులన్నీ గుర్తుకు వచ్చాయి. బైబిలు పరీక్షలలో నేను ఉత్తీర్ణుడగుట కూడా నాకు గుర్తు ఉంది. నమ్మగలను గానీ ప్రార్థించుట ఎట్లో తెలియదు. నా స్నేహితుల విజ్ఞాపన ప్రార్థన కాగితంపై వ్రాసి రోజు చదువుకున్నాను. మోకరించి వినయంతో రోజు చాలా సార్లు చేయుట ఇష్టపడ్డాను.

విసుగక ప్రార్థించుము లూకా 18:1 ఈ మాట నిజమని నమ్మి ప్రార్థన కంఠస్థం వచ్చింది. ప్రార్థన కాగితం చినిగింది కాని నా బిడ్డ ఆరోగ్యంతో మార్పురాలేదు. నా స్నేహితుడు పట్టు వదలక నన్ను క్రీస్తు ప్రేమలోకి దించుట ప్రయత్నంలో చర్చికి ఆహ్వానించారు. సరేనని అన్నాను గానీ వచ్చి ఏమి చేయాలో నాకేమి తెలియదు. గొప్ప దైవజనుడు భక్తసింగుగారి సంఘంలో హెబ్రోనుకు నన్ను తీసుకొని వెళ్ళాడు. ఆరాధన క్రొత్తగా ఉన్ననూ ఆయన చెప్పిన మంచి మాటలు ఆనందం కలిగించాయి. మోకరించి ప్రార్థించాలన్నారు. 1 గంట 30 నిమిషాలు గంటలు మోకరించాను అలవాటు లేని పని కాస్త కష్టంగా తోచింది. మోకాళ్ళు బాధ కలిగించాయని చెప్పగా కళ్లు మాత్రం మూసుకొని ఉండు అన్నాడు. చాలా మంది విశ్వాసులు నన్ను సమీపించి పలుకరించారు. నా పాప గూర్చి విని వారం ప్రార్థించారు. వారిచ్చిన బైబిలు నాకు చాలా నెమ్మది కలిగించింది.

ఆయన మిమ్మును గురించి చింతించుచున్నాడు గనుక మీ చింత యావత్తు ఆయన మీద వేయుడి. 1పేతురు 5:7 ఇంత జరిగిన నా బిడ్డ ఆరోగ్యం అదే స్థితిలో ఉండేది. ఆదివారం ఆరాధనకు వెళ్ళాను. రెండు ప్రసంగాల మధ్యలో వ్యవధి ఉండగా బుక్ రూంను దర్శించాను. పుస్తక పఠనము ఇష్టంగా అనిపించింది. భక్తసింగు గారు ప్రసంగించిన ప్రసంగ ధ్యాన వాక్యము శాంతి మీ కనుగ్రహించి వెళ్లుచున్నాను నా శాంతినే మీ కనుగ్రహించుచున్నాను లోకమిచ్చు నట్టుగా నేను మీ కనుగ్రహించుటలేదు మీ హృదయమును కలవరపడనియ్యకుడి, వెరవనియ్యకుడి. యోహాను 14:27 యేసు తరగని

శాంతిని ఇస్తాడు శాంతి సమాధానం కలవరం లేని స్థితినిస్తాడు. ఉదాహరణకు సముద్రం అడుగు భాగంలో అలల అలజడి గాని భయముండదు. అత్యంత ప్రశాంతత మరొక వాక్య భాగ్యమిచ్చారు.

ఎవనిమనస్సు నీమీద ఆనుకొనునో వానిని నీవు పూర్ణశాంతిగలవానిగా కాపాడుదువు. ఏలయనగా అతడు నీయందు విశ్వాసముంచి యున్నాడు. యెషయా 26:3 మీకు శాంతి కావాలంటే మీ కుడి హస్తము చాపండి నేను చాపిన తరువాత ప్రార్థించారు. ఇల్లు చేరాను. పశ్చాత్తాపం ఆరంభమయింది.

మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును. 1యోహాను 1:9

వాక్య సారాంశంలో రాజ్యాన్ని నీతిని వెదకాలని విశ్వాస సహితమైన ప్రార్థన రోగిని స్వస్థపరుస్తుందని నమ్మకంతో భక్తసింగు గారిని ఆహ్వానించి పాపకు నూనె రాసి ప్రార్థన చేయమని కోరాము. ఆయన ప్రార్థించి ఈ బిడ్డ తప్పక నడుస్తుందని చెప్పారు. రాంనగరులో పిల్లలకు బోధనలో గడపాలని సండే స్కూలు టీచరుగా నియమించారు. మధ్యాహ్నం వేళ హెబ్రోను వెళ్తూ నా భార్య వంట పనిలో ఉండగా నా బిడ్డ తనకు తానుగా లేచి తల్లి చీర చెంగు ముట్టిందట ఆమె ఉలిక్కిపడి ఆశ్చర్యంతో నమ్మలేకపోయింది. అమ్మా యేసు ప్రభువు కనిపించి నన్ను లేవమన్నారు. తన చేతితో నన్ను పట్టుకొని దింపారు. నీ దగ్గరకు నన్ను నడిపించారు అని చెప్పిందట. ఈ సంఘటన తెలిసికొని అవాక్కయ్యాను. ఇది మాకన్నులకు ఆశ్చర్యం కలిగించింది. దీని యందు ఉత్సహించి సంతోషించెదము. కీర్తన 118:23

పాప ఏ ఆధారం లేకుండా నడిచింది. మళ్ళీ నడువు అని అడిగితే మూడు సార్లు నడిచి చూపించింది. నేను ఇల్లు చేరి పాప నడవడం చూచాక భోజనం మర్చిపోయాను. నా స్నేహితులను చేరి బిడ్డ స్వస్థత పొందినది అని చెప్పగానే వారు వచ్చి చూచి ఆశ్చర్యంతో దేవుని స్తుతించారు.

ప్రభువైన యేసు క్రీస్తు నిన్న నేడు రేపు ఏకరీతిగా ఉన్నాడు. హెబ్రీ 13:8 ఆశ్చర్య కార్యములు చేయుచూ దైవత్వాన్ని మానవులకు కనబర్చుచున్నాడు.

ఈ అనుభవం నా జీవితమంతటిలో చెరగని ముద్రగా నిలిచి నా జీవితంలో నన్ను గొప్ప సాక్షిగా నిలిపింది.

నానావిధములైన రోగముల చేతను వేదనలచేతను పీడింపబడిన వ్యాధి గ్రస్తులనందరిని, దయ్యముపట్టినవారిని, చాంద్రరోగులను, పక్షవాయువు గలవారిని వారు ఆయనయొద్దకు తీసికొని రాగా ఆయన వారిని స్వస్థపరచెను. మత్తయి 4:24

యెహోవాకు అసాధ్యమైనది ఏదైనా ఉన్నదా? ఆది 18:14

దేవుడు ఒక మతానికి, ప్రాంతానికి, సంస్కృతికి, భాషకు, కులానికి జ్ఞానానికి పరిమితుడు కాడు. యేసు క్రీస్తు అందరికి ప్రభువు అపో 10:36

ఆయన ప్రేమామయుడు అందరిని ప్రేమించువాడు శాశ్వతమైన ప్రేమతో ప్రేమించునని నమ్మాను. నా దేవుడు అడిగిన వెంటనే స్వస్థత ఎందుకు ఇవ్వ లేదని సంశయం ఉండేది. నా విశ్వాసం బలపడుటకే ఆలస్యం చేశారని నమ్మాను.

ఆహా, దేవుని బుద్ధి జ్ఞానముల బాహుళ్యము ఎంతో గంభీరము ఆయన తీర్పులు శోధింప నెంతో అశక్యములు ఆయన మార్గములెంతో అగమ్యములు. రోమీయులకు 11:33 అప్పటి నుండి ఆయా ప్రాంతాలకు వెళ్ళి దేవుని సేవలో నిమగ్నమయ్యాను. చదువరీ నీవు విశ్వాసివి అయితే నీ స్వకీయుల కొరకు ప్రార్థించు. అవిశ్వాసివైతే ఈ సాక్ష్యం ద్వారా దేవుడు అద్భుతాలు చేయగలడు. శారీరక ఆత్మీయ స్వస్థత ఇచ్చి నడిపిస్తాడు. దేవుని కృప నిండుగా మనందరికి తోడైయుండును గాక. ఆమెన్

# 50. యేసయ్య ప్రేమ అద్భుతమైనది మరణం అంచున చేరిన నన్ను బ్రతికించింది.

**స్వర్ణకుమారీ హైదరాబాదు**

"శాశ్వతమైన ప్రేమతో ప్రేమించుచున్నాను" యిర్మియా 31:3



పరిచయం: ప్రభువు గొప్పవాడు బహు కీర్తనీయుడునునై యున్నాడు. నా జీవితం బాల్యంలో నామకార్థంగా గడిచింది. అమ్మ ఇద్దరు తోబుట్టువులతో ఆహ్లాదంగా గడిచింది. మా అక్క సౌభాగ్య బాగా చదువుకొని ఆస్ట్రేలియాలో స్థిరపడింది. నేను చెల్లి ఆంధ్రాలోనే ఉన్నాము. నాకు 16వ యేట బ్యాంకు ఆఫీసరు గారితో వివాహం జరిగింది. అమ్మాయిలు ఇద్దరు 22వ సం॥లో సంపాదనపరులైనారు. నాకు బ్యూటీ పార్లరు ఉన్నందున నేను సంపాదిస్తునే ఉన్నాను. ఆర్థికంగా బాగా స్థిరపడ్డాము. తగినంత స్తుతి, కృతజ్ఞత, ప్రార్థన అనుభవం లేనట్లు తెలియని స్థితిలో గడిపాము.

2. మూత్ర పిండాలు పాడయిన అనుభవం : ఒక రోజు జ్వరం తీవ్రత వల్ల చాలా నీరసమయ్యాను. అత్యధిక ఉష్ణోగ్రత వల్ల ఆసుపత్రి చేరాను. రక్త పరీక్షలు డాక్టర్లు నాపై శ్రద్ధ వహించి చికిత్స చేయగా చివరకు నాకు కొలెస్ట్రాల్ అధికమయింది అన్నారు. చివరకు కిడ్నీలు పాడయి కోమాకు చేరాను. అపుడు అకస్మాత్తుగా అందరము ఆపత్కాలములో నమ్మదగిన సహాయకుడైన యేసును ఆశ్రయించాము. మొఱ్ఱపెట్టుట అనగా ప్రభువు మాకు నేర్పించాడు. అనేక శారీరక బాధలు అనుభవించాను. డయాలసిస్ సమయంలో ప్రభువు హస్తము నాకు తోడుగా ఉన్నందున నా ఆత్మీయ నేత్రాలు తెరచి విలువైన ఆత్మీయ

పాఠాలు నేర్పించారు. నేను తీవ్ర వ్యాధితో 6 నెలలుగా పరీక్ష సమయంలో ఆసుపత్రిలో నా భర్త నాతో గడపవలసి వచ్చింది. నా భర్త విజయ భాస్కరు బాబు ఉత్తమ మనస్సుతో ప్రేమ అనురాగంతో అనుక్షణం నన్ను కనిపెట్టి కాపాడుకున్నారు. కష్టాలలో, వ్యాధులలో, బాధలలో తోడుగా ఉంటానన్నా వాగ్ధానాలను నమ్మకంగా నెరవేర్చిన నా భర్త లాంటి వారు ఈ ప్రపంచంలో మరొకరు ఉండరని నా నమ్మకము. నా వ్యాధికగు ఖర్చు గురించి లెక్క చేయలేదు. ఎంతో డబ్బు సమకూర్చి డాక్టరు బిల్లులకు ఇష్టంగా ఖర్చు పెట్టేవారు. నా తల్లి తోబుట్టువులు కన్నీటితో ప్రార్థించి ప్రతి రోజు నా వివరాలు తెలిసికొనేవారు. నా భర్త బిడ్డలు నన్ను వదిలిపెట్టేవారు కాదు. నా కుటుంబీకులు ఆవరించగా నన్ను ప్రత్యేకంగా ఒంటరిగా ఉంచేవారు. ప్రభువు ధ్యానంలో సమయం గడిపే దానిని. ఒకసారి ప్రార్థనలో కళ్ళు మూసుకొని మగతలో ఉ ండగా దర్శనం చూచాను. నాకు అనుబంధం సరిక్రొత్తగా ఉండేది. నా ముందు టి.విలో క్రింద భాగంలో వివరాలు స్క్రోల్ అవుతూ కనిపించాయి. ఆది 21:1 యెహోవా తాను చెప్పిన ప్రకారం శారాను దర్శించెను. యెహోవా తాను ఇచ్చిన మాట చొప్పున శారాను గూర్చి చేసెను. ఈ శారాను గురించి చెప్పుటలో నా పాత్ర ఏమై ఉంటుందో కాస్త ఆలోచించాను. నాతో మాట చెప్పి చేస్తానని ప్రభువు సూటిగా చెప్పుచున్నారని పరిశుద్ధాత్మ సహాయం ద్వారా నెమ్మదిగా గ్రహించి ధైర్యం తెచ్చుకున్నాను. నేను ఉజ్జీవంతో గొప్ప విశ్వాసుల సహవాసంలో ప్రార్థనలు ఉపవాసాలు చేసే గుంపులతో పరిచయాలేమి లేవు. నా పరిస్థితి గురించి ప్రార్థన చేయుట నేర్పారు. ఉపవాస ప్రార్థనల విలువ గొప్పదని తెలిసికో గలిగాను. ప్రభువు దర్శనంలో నేర్పే విషయాలను శ్రద్ధగా స్వీకరించగలిగాను. ప్రభువు సూటీగా నాతో చెప్పిన మాటను బట్టి బహు ధైర్యముగా శ్రమను ఎదుర్కొన్నాను. నీకు సంపూర్ణ స్వస్థత ఇస్తాను. ఈ మాట 2006లో వాగ్ధానము చేశారు. నా పడక దగ్గరకు వచ్చిన స్వకీయులు, స్నేహితుల జాలి, సానుభూతి నాకు చాలా బాధ, అభద్రత భావం కలిగించేది. ఇష్టముండేది కాదు. నేను అంచలంచల విశ్వాసంలో నేను బ్రతుకుతాను లేచి తిరుగుతాను నేను నమ్మిన దేవుడు నన్ను బాగుచేస్తాడు. అని చెప్పేదాన్ని. లోలోపల

కృంగుబాటు కనబడ నీయకుండా జాగ్రత్తపడేదానిని. రక్తపోటు చాలా ఎక్కువ ఉండేది. రక్తమంతా డయాలసిస్ వల్ల దర్శనంలో ఉంటూ వింత అనుభవాలను అనుభవించాను. చాలా సార్లు హస్పిటల్ జరిగే సమయంలో చాలా బాధతో అరచి ఎలుగెత్తి యేసయ్యా కనికరించు అని ఏడ్చి ప్రార్థించుకొనేదాన్ని. ఆ క్షణాన నా కళ్ళు బయర్లు కమ్మి మూసుకొనిపోయి తరువాత తెరచుకొనేవి. కోమా స్టేజి నుండి అద్భుతంగా క్రీస్తు దర్శించాక బయటపడ్డాక దేవుని మనస్ఫూర్తిగా స్తుతించాను. నా గదికి ఎవరిని రానిచ్చేవారు కాదు. ఇన్‌ఫేక్షన్ ఎక్కువ అవుతుందని జాగ్రత్త పడేవారు. నాకు ప్రభువు చూపిన వాక్యం నెహెమ్యా గ్రంథంలో దేవాలయం నిర్మించుటను గూర్చి వివరంగా ఉంది. నాకు అర్థం కాలేదు. అదే సమయంలో అదే వాక్యము నా చెల్లెలుకు అదే పద్ధతిలో ప్రభువు చూపారు. నా శరీరం పాడయినది తిరిగి బాగుగా సరిచేయబడునని ఆత్మీయంగా నాకు అర్థమయింది. నా చెల్లెలుకు కూడ అదే ప్రభువు చూపినందున ఆ మాట స్థిరపడింది. నా మెడపై అమర్చిన ట్యూబు వల్ల విపరీతమైన నొప్పి ఉండేది. ఈ బాధ ఉండేది ఈ బాధ పోవాలంటే కిడ్నీ మార్పిడి అవసరమని డాక్టర్లు తెలిపారు. నా జీవితం ఆస్పత్రిలో గడుపుట తప్పలేదు. అపోలో ఆసుపత్రిలో నాకొక స్త్రీ తోడుగా ఉండేది. ఒకరోజు నా బెడ్‌పై ఒంటరిగా పడుకున్న సమయంలో నా చెవికి గాలి తగిలినట్లు అనిపించింది. ఆ గాలిలో నుండి స్వరం విన్నాను. అది నా భర్త స్వరముగా గుర్తించాను కానీ నా భర్త నా దగ్గర లేడు. ఆ మాట ఏమనగా ఈ బాధ కొద్ది రోజులే కదా ఓర్చుకో. వెంటనే చుట్టు పరికించి చూచాను. ఆ పరిసరాలలో ఎవరు కనిపించలేదు. ప్రభువు స్వరంతో నాతో చెప్పి ఉంటారని ధైర్యం ఇచ్చినందుకు నమ్మి స్తుతించాను. ఆ రోజులలో కిడ్నీ కోసం తీవ్ర ప్రయత్నం చేశాము. నా రెండు కిడ్నీలు పాడయి డయాలసిస్ చేయించుకుంటూ ఆసుపత్రిలో పడి ఉన్న నాకు ప్రార్థన ద్వారా దేవుడు నాకు ఏదో రీతిగా కిడ్నీ దొరికింది. దానిని అమర్చి ఆరోగ్యంగా బ్రతికి ఆసుపత్రి నుండి బయట పడగలనన్న నిరీక్షణ ఉండేది. నేను నా భర్త బిడ్డలిద్దరు ఉద్యోగం ద్వారా ఆర్థిక స్థిరములో ఉండుట దేవుని దీవెన గనుక అది నా అవసరాలకు పని

చేయగలుగుటకు దేవుడే సిద్ధపర్చాడు. ఒక రోజు నాకు కనిపించిన వాగ్ధానం. నీ కొట్లలో ధాన్యం సమృద్ధిగా ఉండును. నా భర్త నా కోసం లక్షలు ఖర్చు పెట్టు ప్రేమ గలవారిని ప్రభువిచ్చినందుకు స్తుతించాను. నాలో టి.బి. ఉందని తరువాత నా బంధువులు దూరమయ్యారు. ఒంటరి తనంలో దేవుడు తోడుగా ఉండేవాడు. నాకు గల శ్రమానుభవమును బట్టి దేవుడు మట్టి ముద్దగా ఉన్న నన్ను కొట్టి మర్ధన చేసి దానిలో ఉన్న రాళ్ళు పెంకులు ప్రత్యేకించి దానిని సారెపై తన చేతితో తనకిష్టమైన పాత్రగా మలిచాడు కుమ్మరి గనుక నాకు ప్రభువు ఇస్తున్న నిరీక్షణ గల వాగ్ధానాల ఆధారంతో ఓర్పుతో కనిపెట్టసాగాను. నామాకార్థక్రైస్తవురాలనైన నన్ను క్రీస్తుకు కాగలిగి అనుక్షణం ప్రార్థిస్తూ ఆయన స్వరాన్ని వింటూ ఆయన చూపించు బైబిలు వాగ్ధానాలన్నీ వీక్షించుచు జీవించుటకే ఈ భయంకర బాధలు నాకెదురయ్యాయ ని తలంచి ఆయన కట్టడలను నేర్చుకొనుటకు శ్రమ నొందుట మేలాయెనని భావించాను. నా శరీరంలో వ్యాధి నొరోధక శక్తి పూర్తిగా తగ్గిపోయింది. ప్రతి రోజు పెద్దక్క సౌందర్య ఆస్ట్రేలియా నుండి ఫోను ద్వారా నా పరిస్థితి కనుగొనుట ద్వారా చాలా ప్రేమించేది. రక్త సంబంధం ఎంత గొప్ప ఆదరణ ఇస్తుందో అక్క ప్రేమతో గ్రహించగలిగాను. ఆమె నా శ్రమను చూచి మౌనంగా ఉండలేదు. మరొక సోదరి భర్త నా పరిస్థితిని బట్టి సహాయం చేయుటకు నిరాకరించుటతో పాటు ఏ పాపం చేస్తే ఈ గతి కలిగిందో డబ్బు అడినట్లు కిడ్నీ దానము ఎలా చేయగలము మరణిస్తే మరణించండి అంటూ నిర్లక్ష్యంగా మాట్లాడి మనసు గాయం చేశారు. నేనేమి ఎక్కువ బాధపడలేదు. సందేశాల ద్వారా నాపై చూపుతున్న సోదరీ ప్రేమ దేవుని మాటలు నాకు ఊరటనిచ్చాయి. ఆస్ట్రేలియాలో ఉన్న అక్క నా వ్యాధి గురించి వివరాలు సేకరించింది. ఆమెకు ప్రభువిచ్చిన స్వరం వెళ్ళుము శాంతిని పొందగలవు అన్న స్వరం స్పష్టంగా వినిపించింది. అక్క భర్త మామగారి అనుమతితో ప్రభువు స్వరంతో నడిపించిన స్ఫూర్తితో నా కొరకు ప్రాణమునకు అపాయము కలుగునని భయం లేక త్యాగముగా నన్ను చేరింది. అక్క నా కొరకు వచ్చిన కృప కేవలం నన్ను ప్రేమించి అక్కతో మాట్లాడి నడిపించగా గొప్ప ప్రేమగలవాడు యేసయ్యను

గ్రహించి నిండు మనస్సుతో కృతజ్ఞత తెలిపాను. ఈ లోకంలో నాఅక్క లాగ త్యాగం ఎవరు చేయలేరనిపించింది. మనం నమ్మిన దేవుడు నమ్మదగినవాడు. మనుష్యులలో గొప్ప ప్రేమను నింపగలడని ఋజువు చేసుకున్నాడు. నా శరీరం బరువు క్షీణించి 80 కిలోల బరువు 50 కిలోలకు చేరింది. ఆ రోజులలో నాకున్న ఇద్దరు ఆడపిల్లలు పెద్ద పాప పెండ్లి నిశ్చయమైంది. నేను ప్రయత్నాలు చేయుట ఓపికలేని దాననై ఇంటి వరకు వెళ్ళి కారులోనే పెండ్లి బంధువులను పలుకరించి ఆయాసం ఎక్కువైనందున తిరిగి ఆసుపత్రి చేరాను. అతి నీరసంతో మరణానికి అతి సమీపంలో ఉన్నాననిపించింది. కానీ దేవుడు అద్భుతంగా బలపరచి ధైర్యమిచ్చి నిరీక్షణ గుండెల్లో నింపాడు. దేవునితో అతి సన్నిహితంగా జీవిస్తుంటే ప్రార్థన సమయంలో ఒక్కసారిగా గొప్ప వెలుగు ఆవరించింది. నా జీవితంలో నిజాయితిగా జీవిస్తూ మోసమనేది దరికి రాకుండా వ్యాపారం చేసేదాన్ని ననాకు ఈ బలహీనత పాపం చేసినందుకు కాదు గానీ దేవుని మహిమపరచుటకు నా వ్యాధి స్వస్థతానుభవం లోకమంతా ప్రకటించాలని ఆయన సేవను పేద ప్రజలకు చేసి క్రీస్తు ప్రేమ ఎంత గొప్పదో తెలియ జేయుటకు నాకు స్పష్టంగా అర్థమయింది. ఆపరేషను రోజు అక్క బెడ్ మీద నేను ఒక బెడ్ మీద చేరాము. అక్కతో ప్రభువు సూటీగా మాట్లాడారంటా ఆదివారము తప్పక వెళ్ళాలని ఆయన అక్కను చేయిపట్టి నడిపించారని తెలిపింది. స్వస్థత తప్పక ఇస్తారని అభయమిచ్చింది. ఆపరేషన్ ముందు రోజు పాప పెళ్ళి దిగ్విజయంగా జరిగించాము. దేవుడే కానాను విందు వలె జరిగించి ఘనత నిచ్చారు. ఆపరేషనులో విజయమిచ్చారు. ఆ రాత్రి మరలా దేవుని వాక్యం స్తోత్రాలు చేయుట నాకు దేవుని మాటలు కనిపించి మరింత ధైర్యం ఇచ్చాయి. యెహోవా అతనిని కాపాడి బ్రతికించును. దేవుని నుండి అభయము పొందిన తరువాత కిడ్నీ అమర్చు ఆపరేషను ఎదుర్కొనుటలో నిబ్బరముగా ప్రార్థనలో గడుపగలిగాను. ఆపరేషను జయకరంగా జరిగిన 2 రోజులలో పని చేయుట ఆగిపోయిందన్నారు. వెంటనే కిడ్నీని బయస్పి తీశారు. డాక్టరు రిజెక్టెడ్ అని ముద్రవేసి రిపోర్టు ఇచ్చారు. అందరం నిరాశలో కృంగిపోయాము, మా అక్క ఎంతో దూరం నుండి వచ్చి తన కిడ్నీ ఇచ్చినను నిష్ప్రయోజనం

ఇద్దరము నష్టపోయామని భావించినను దేవుడు స్వస్థపరుచునన్న వాగ్ధానాలు అభయమేమయింది. అని మరలా దేవుని పట్టుకొని తరువాత తయాలసిస్ ఆరంభిచాము. ప్రార్థన మరువలేదు. 19వ తేదిన 2009 సం॥ అక్టోబరులో నిరాశగా ఉన్న మాకు 23వ తేదిన తిరిగి పని చేయుటకు ఆరంభించి గొప్ప అద్భుతం అందరిని ఆశర్యచకితులను చేసింది. డాక్టర్లకు అర్థం కాలేదు. వారంతా రిపోర్టులకు వ్యతిరేకంగా మంచి ఫలితాలు చూడలేదని ఒప్పుకున్నారు. నాకు కిడ్నీ ఫెయిల్ అయిన సమయంలో నిరాశతో డిప్రెషనులో దిగజారి పోగలనని డాక్టర్లతో సంప్రదించుటకు ప్రయత్నించారు. నేను సమ్మతించలేదు. నేను నా దగ్గరకు వచ్చిన నర్సులు డాక్టర్లకు నా ప్రభువు గొప్ప దేవుడని సాక్ష్యమిచ్చేదానిని. నా ప్రార్థన బలం వల్ల నాకు నొప్పి కూడ తెలియలేదు. నా దగ్గరకు ట్రీటుమెంటు కోసం వచ్చిన జూనియరు డాక్టర్లు నాలో ఉన్న నిరీక్షణ దైవ భయం అంచంచల విశ్వాసం గమనించి ఎందరో క్రైస్తవులు రోగులుగా వచ్చారు గానీ మీ అంత గొప్ప విశ్వాసం, శ్రమను ఎన్నడూ చూడలేదమ్మా అని సాక్ష్యమిచ్చారు. నా దగ్గర ఉన్న బైబిలు ఇచ్చేదానిని. నా ఉద్యోగ సమయంలో ఎందరికో బ్యూటీపార్లర్ నడిపే తర్ఫీదునిచ్చి ఆర్థికంగా ఆదుకొన్నాను. మంచి ఉద్యోగస్తులుగా నన్ను అభిమానించి ప్రశంశించేవారు. వారంతా నా సాక్ష్యం విని ఆశ్చర్యపడ్డారు. దేవుని గొప్ప ప్రేమకు నేను సజీవ సాక్షిని. నాకు పూర్తి స్వస్థత లభించే సమయంలో దేవుడు నాతో మాట్లాడారు.ప్రతి దినం నా ప్రభువుతో నేను సంపూర్ణ స్వస్థత ప్రసాదించండి అని మొఱ్ఱ పెట్టుట అలవాటు అయిన రోజులలో నాలో దాగిన పాపాలన్నీ జ్ఞాపకం చేసి నన్ను పరిశుభ్రతతో నా హృదయంలో కల్మశాన్ని కడిగివేసికోవాలని ప్రభువు సూటీగా మాట్లాడారు. లేచి నీ పాపాలు ఒప్పుకో అన్న స్వరం వినిపించింది. పాపంలో పుట్టామని ప్రతి విషయం తెలియచేయగా వెంటనే క్షమించు ప్రభువా అని అడిగేదానిని. ఉదాహరణగానీవు నీ పెండ్లి సమయంలో అన్యాచారమైన పసుపు ముగ్గులు అనవసరమైనవని తెలియచేశారు. ప్రతి చిన్న పాపమును చూపించిన తక్షణము ఏడుస్తూ క్షమాపణ అడిగేదానిని. నీవు స్వస్థత పొందిన తరువాత నీ ఇంటికి వెళ్ళి కృతజ్ఞత కూడిక పెట్టాలి అని ప్రభువు సూటిగా చెప్పారు.

సంతోషంగా వేడుకగా కృతజ్ఞత ఆరాధనలో నేను నా భర్త సాక్ష్యాన్ని వివరించగా స్వకీయులు, స్నేహితులు, సంఘస్తులు ఆశ్చర్యపడి ఆనందించి గొప్పగా స్తుతించి ఆరాధించారు. నేను నా భర్త సంపూర్ణ సేవకు అంకితం చేసుకున్నాము. కొన్ని సార్లు ఒక్కరోజులో 10వేలు సంపాదన వచ్చు వ్యాపారాన్ని మానుకున్నాను. గతంలో నేను ప్రభువుతో మాట్లాడే రీతిని బట్టి నర్సులు గమనించి ఎవరితో మాట్లాడుచున్నావని ప్రశ్నించేవారు. ఒకసారి జట్కాబండి ఈడ్చుకొని వెళు ౹్ళచున్నటు‌& చూపారు. పల్లెటూరి సేవ చూపారు. నా వ్యాధి సమయంలో ఒక్కొక్క ఇంజక్షను లక్ష రూపాయలు ఖరీదదు గలవి వాడవలసి వచ్చేది. మేము 33 సంవత్సరాలు సీటి జీవితం ఆడంభరంగా డబ్బుతో హైదరాబాదులో నివసించేవారము. ఈ వ్యాధి మమ్ములను దీన స్థితికి కృంగిన వారముగా ప్రభువునకు అతి సమీపస్తులను చేసింది. ముఖాముఖిగా నాతో మాట్లాడిన ప్రభువు హైదరాబాదును వదిలి పెట్టాలి. స్వగ్రామం ఆళ్ళగడ్డలో స్థలాలు అమ్మడానికి పెట్టాము. దానిని ఆపాలని తెలిపారు. సంఘం నిర్మించ మన్నారు. ప్రభువు ద్వారాలు తెలిస్తే ఎవరు వాటిని మూయలేరు అది వాస్తవం. నేను నా భర్త సంఘ కాపరులుగా మా సంఘాలను ఆత్మీయంగా నడిపించి ఆరాధన క్రమాన్ని పాటించి దేవునిని ఘనపర్చుచున్నాము. జీవము, మరణము దేవుని చేతిలో ఉన్నాయి. మరణము చేరుటకు ముందుగా ప్రభువు పని అతి శ్రద్ధగా చేయాలని ప్రభువు మాకు నేర్పించి అన్ని విషయాలు బోధిస్తూ నడిపిస్తూ అద్భుతాలు చేయు ప్రభువు మనకున్నాడు. తల్లిదండ్రులు చేయి విడచిననూ దేవుడు మనకున్నాడు. ఇది సజీవుడైన దేవుని గూర్చిన సజీవ సాక్ష్యము అందరూ దేవుని సన్నిధి అనుభవించాలని అతి సమీపంగా జీవించి ఆనందించాలి. అప్పుడే అద్భుత ప్రేమను రుచి చూచే అనుభవం నామాకార్థ క్రైస్తవ జీవితం మానుకోవాలి. ఉజ్జీవ జ్వాల, ప్రేమ జ్వాల మనలో ఉండాలి. దేవుని పిలుపుకు లోబడాలి. దేవుని మహిమపరచాలి. ఈ లోక రాజ్యం మనది కాదు, శాశ్వతం కాదు. నిత్య రాజ్యవారసులం గనుక దేవునిచే పిలువబడుటకు దేవుడు కృప దయచేయును గాక. ఆమెన్.

# 51. క్రీస్తు ప్రేమ, కృప గల దేవుడు పాపినైన నన్ను కనికరించి రక్షించారు

**శ్యామల రత్న**

**"అడుగుడి మీకియ్యబడును. వెదకుడి మీకు దొరకును, తట్టుడి మీకు తీయబడును." మత్తయి 7:7**

ప్రభువు నామమునకే వందనములు.




నా పేరు శ్యామల ప్రభువు తన రక్తపు నీడలో దాచి ఆదరించి కృప ఇచ్చినందుకు స్తుతిస్తూ ఆయన సాక్షిగా జీవించు ధన్యత ఇచ్చారు. క్రీస్తును తెలిసికొన్న అన్యురాలను కృపామయుడగు క్రీస్తు నన్ను రక్షించారు. లోకమంతా ఏకమై నన్ను నిందించినా కాచి కాపాడిన కాపరిగా ఆయన రక్తపు నీడలో దాచిన ప్రభువు నా జీవితంలో నిలిచారు. క్రీస్తు సాక్షిగా అను సంస్థవారు అవకాశమిచ్చారు. ఎం.ఇ.డి చదివాను. క్రైస్తవులతో పరిచయాలు లేవు. పూజలు వ్రతాలు వాతావరణంలో పెరిగిన దానిని. క్రీస్తు విదేశీయుల దేవుడు ఎదో తప్పు చేస్తే శిక్షించారని హేళన చేసేదాన్ని వ్యతిరేక భావాలతో జీవితం గడిపాను. నా భర్త నేను ఇష్టపడి పెండ్లి చేసుకున్నాము. దూరపు బంధువు కాదు. మతంలో మార్పు కలిగినందుకు అత్తవారితో వాదన జరిగింది. ఆమె ప్రార్థనలో వాగ్దానం గురించి తెలిపారు. నా కొరకు ఒక వాగ్దానం తీసి ఇచ్చారు. నీ ప్రార్థన ఆలకించాను అనే వాగ్దానం వచ్చింది. ప్రార్థన చేసుకో అన్నారు. ఆమె కొరకు వారి ఇంటిలో ఉన్న ప్రార్థనకు వెళ్ళాను. ఆ ప్రార్థన తరువాత లేవలేక పోయాను. యేసు రక్తమే జయం ప్రార్థన చేసి కొబ్బరినూనె రాసింది. వెంటనే తగ్గింది. పరీక్షించుటకు పరుగెత్తి చూచాను ఎన్నో నెలలుగా ఉన్న బాధ తగ్గుట ఆశ్చర్యపడ్డాను. వెంటనే రచన నాకెలా వచ్చిందో కాని ప్రభువుని స్నేహితునిగా భావించి రచనలు ఆరంభించాను.

రోజుకు ఒక పాట రాయసాగాను. కోరి కోరగానే నీ ప్రేమ ఇచ్చావని మంచి పాటలు వ్రాయసాగాను. ఒక ప్రక్క పరీక్షించసాగాను. నా ఉద్యోగంలో

బదిలీ కావాలని ఆశించాను. తాత్కాలిక పోస్టు గనుక కాస్త ఇబ్బందిగా ఉండగా యేసు నాకు అవసరం తీర్చగలరా అని ప్రార్థన చేశాను. అదే నా మొదటి నెల ప్రార్థన అత్తగారు చెప్పినట్లు ప్రార్థనకు జవాబుగా బదీలి లభించింది. అది అద్భుతంగా భావించాను. నా మనసుతో పూర్తిగా క్రీస్తును అంగీకరించలేదు. అమ్మ, నాన్న నాతో మాట్లాడేవారు కాదు 8సం॥లుగా దూరంగా ఉన్నారు. నీ ప్రేమ గురించి చాటాలంటే నా మనసులో వేదన తీర్చు అన్నాను. ఇంటి నుండి ఆహ్వానం లభించగా బిడ్డలతో వెళ్ళాను. వాళ్ళ కొరకు ఆరాటపడిన స్థితి ఆనందం కలిగించగా బైబిలు చదువుటకు ఆరంభించాను. ఇద్దరు పాపలు కలిగారు. పెద్ద పాప రింగు పోగొట్టింది. రింగు పోయింది సహాయం చేయమని ప్రార్థించాను. 3 నెలల తరువాత బయట భూమిలో నుండి వంకరగా నిలిచి చూడగా రింగు లభించింది. 500 పైగా పాటలు వ్రాసాను. నన్ను క్రొత్త స్కూలులో బదిలీ చేశారు. కాని పరిస్థితులు బృందావనంగా మారాయి. నీటి వసతి ఉండేది కాదు. ఎటు చూచిన పచ్చదనం అందంలో స్నేహభావం  కలిగి ఆనందంగా జీవించాను. నీవు పెట్టిన తోట బాగుందని ప్రశంసించేవారు. ఒక సైన్సు టీచరు మొక్కలిస్తున్నారు. ఎండగా ఉంది వర్షం కావాలని ప్రార్థన చేయగా వంటనే వర్షం కురిసింది. మంచి పాట వ్రాసాను. నాకు ప్రతి విషయంలో అన్ని పొందగలిగాను. మంచి భర్తను ఇచ్చారు. తల్లిదండ్రులతో కలవక, రక్షణ అనుభవం నేను పొందిన స్థితిని బట్టి నా బంధువులు నా ద్వారా రక్షణ పొంది బాప్తిస్మం తీసుకొని క్రైస్తవులయ్యారు నన్ను రక్షించిన క్రీస్తునకే సదా మహిమ కలుగును గాక. ఆమెన్

# 52. క్రీస్తే సర్వాధికారి, గొప్ప రక్షకుడు మంచి మార్గంలో నన్ను నడిపించిన నా ప్రభువు

**వసంత నారాయణ స్వామి**

"నశించిన దానిని వెదకి రక్షించుటకు క్రీస్తు యేసు లోకమునకు వచ్చెను".

**లూకా 19:10**

ప్రభువు నామంలో మీకు శుభములు




పరిచయం : నేను సాంప్రదాయ పూజారుల కుటుంబంలో నలుగురు సభ్యులున్న కుటుంబంలో చివరి బిడ్డగా జన్మించాను. యు.కెలో నివసించేవారము. ఆ తరువాత 1955లో ఇండియాలో కేరళకు వచ్చాము. మా నాన్నగారు జర్నలిస్టుగా ఉంటూ పొలిటికల్ జీవితంలో మనం జీవించే జీవితం మతం కంటె మిన్నగా భావించేవారు. ఈ రాజకీయ జీవితంలో జైలు పాలయ్యారు. 1947వ సం॥లో స్వాతంత్ర్యము తరువాత నా తల్లితో వివాహం జరిగింది. నా తల్లి చిన్న వయసులో 15వ యేట ఉన్నప్పుడు 29 సం॥ గల తండ్రితో వివాహం జరిగింది. విదేశాలలో హిందూ ఆచారాలన్నీ అమలు పరచిన స్త్రీగా మా అమ్మ పేరు పొందింది. మా నాన్నగారు వ్యాపార రీత్యా అనేక ప్రాంతాలు తిరిగే రోజుల్లో పిల్లలను పెంచే బాధ్యత అమ్మ తీసుకొన్నది. మేము పెద్దయ్యాక అమ్మ కూడ ఉద్యోగం చేయడం ఆరంభించింది. బ్రిటిష్ ఎయిర్‌వేస్‌లో పని చేసింది. నా తోబుట్టువులంతా జాతిమత కులాలకు అతీతంగా జన్మించారు. ఆనందంగా తోటివారితో, ఇరుగుపొరుగు వారితో గడిపిన బాల్యం మరుపు రానిది. 1963లో నేను ఇండియా చేరాను అందమైన ప్రకృతి దృశ్యాలు భూమిపై వర్షముతో తడిసిన మట్టి వాసనలు వేడిమి వీటన్నిటితో పాటుగా వింత ఆచారాలతో గడిపినా 19వ యేట యేసు క్రీస్తును గూర్చి విన్నాను.

2. క్రీస్తుతో నా జీవితం ఆరంభము :

గతంలో నా బాల్య దిశలో 3వ సం॥లో ఒక అపరిచితుడు మా ఇంటికి వచ్చి మా తల్లిదండ్రులను చూస్తూ నన్ను చేయి పట్టుకొని షాపింగుకు తీసుకొవెళ్ళి తెస్తానని చెప్పి జవాబు కనిపెట్టకుండానే తీసుకొని వెళ్ళాడు. దారిలో నాకు తిను బండారాలు కొని ఇచ్చాడు. ఇంటికి వచ్చిన వెంటనే నా తల్లి తీవ్రంగా తన భాషలో కోపపడింది.

నేను తెచ్చిన స్వీటులన్నీ విసిరి పారేసింది. అప్పటినుండి మగవారంటే భయంగా ఉండేది. ఆ సంఘటన గురించి ఎవరికి చెప్పలేదు. అప్పటి నుండి నాలో ప్రశ్నలు ఉండేవి. అమ్మకు కోపం వచ్చేరీతిగా అనామకుడు నన్నెందుకు తీసుకొని వెళ్ళాడు. ఎందుకు తిరిగి తెచ్చాడు? నాకు 9 సం॥ల వయసులో స్నేహితులతో ఆనందంగా వేసవిలో ఆరు బయట ఆడుకునే వారము. ఒకసారి ఊయల ఊగే సమయంలో చాలా విసురుగా ఊపినందుకు నేను జారిపడ్డాను. నుదిటిపై గాయమయింది. దాని ఫలితంగా దాని ఫలితంగా నేను చాలా తలనొప్పితో బాధపడ్డాను. చాలా నిరాశ కలిగేది. చాలా కాలము ఆ బాధ అనుభవించాను. మేము ఎక్కువ సమయం గడుపుటకు నా తల్లి ఇష్టపడేది కాదు. యవన కాలంలో భద్రత కావాలని తల్లి చెప్పిననూ కొన్ని ఆకర్షణల వల్ల చిరాకులు ఎదుర్కొన్నాను. నేను ప్రైమరీ తరగతులలో ఉండగా పియానో నేర్చుకొని వాయించే అవకాశం కలిగింది. ఒంటరిగా ఎవరూ విసిగిపోకుండా తలుపులు మూసి వాయించుటలో ఆనందం ఉండేది. ఒక్క పియానో టీచరు నా పాటలను ఇష్టపడేది. ఆమె ఆంటి అంటే ఇష్టముండేది. నన్ను ప్రేమించి అభిమానించేది. ఆదియందు వాక్యముండెను దేవుని ఆత్మ అల్లాడేది మొదటిసారిగా పియానో టీచరు బోధించింది. నాపై ఆత్మ అల్లాడిన భావన కలిగింది. ఆమె చాలాసార్లు ఉత్తరాలు వ్రాసి నన్ను ఆనందింపచేసేది. క్రీస్తును కనుగొనుటకు నీకు మంచి అవకాశాలున్నవి గనుక నీవు క్రీస్తును గురించి తెలిసికోలేవా? అని వ్రాసిన ఉత్తరాల ద్వారా క్రొత్త నమ్మకము గురించి ఆలోచనలో పడ్డాను. క్రీస్తే మన పాపాలన్నీ క్షమించి మనలకు రక్షించి ఆదరించగల గొప్ప రక్షకుడని ఆ టీచరు పదే పదే బోధించేది. నా పియానో టీచరు వ్రాస్తున్న సందేశాలన్నీ నాకెంతో ఆదరణ, వివేకాన్ని కలిగించేవి. ఒంటరిగా అశాంతితో ఉన్న మనస్సుకు ఊరటనిచ్చేది ఆమెను రహస్యంగా దర్శించి మంచి పుస్తకాలు చదవాలని ఉంది మీరు ఇస్తారా అని అడిగాను. ఆమె వెంటనే భర్త బైబిలు తెచ్చి ఇచ్చింది. సరదాగా తిరిగేసి చూస్తూ ఉండగా ఒక మంచి మాట కనిపించింది. 1కొరింథీ 13వ అధ్యాయంలో దేవుని ప్రేమ అన్నిటికన్నా మిన్న అనే మాట నన్ను ఆకర్షించింది. ఆమె నాకు బైబిలు ఎలా చదవాలో నేర్పించింది. నా తరగతి పుస్తకాలపై అంతగా ఆసక్తి ఉండేది కాదు. బయాలజీ, కెమిస్ట్రీలో మంచి మార్కులు పొందలేకపోయాను. నా ఆసక్తి సంగీతం నేర్చుకోవాలని ఉండేది. నాకు నిరాశలో ఉండగా క్రీస్తును తలంచాను. మా టీచరు దేవుని గురించి చెప్పగా వెంబడించి నెమ్మది పొందాను.

అమ్మా, నీవు కోరిన యేసును నేనే అన్న స్వరము వినబడింది. వెంటనే కొండంత

భారము తొలిగిపోయింది. ఆహ్లాదకరమైన ఆనందంలో నిలిచింది. నాకు ఒంటరి తనం దూరమయింది. నేను యేసుతో ఎక్కువ మాట్లాడాలనే ఆశ కలిగింది. నా మనస్సులో ఉన్న భావాలన్ని చెప్పుకోగలిగాను. నా పాప జీవితాన్ని పశ్చాత్తాపంతో ఒప్పుకొని రక్షించి ఆయన బిడ్డగా మార్చమని అడిగాను. ఆ క్షణంలో నా పాప భారమంతా తొలగి నూతన శక్తి పొందాను. క్రీస్తు బిడ్డను అన్న భావన కలిగింది. దేవుని చిత్తము కొరకు ప్రార్థన చేయగా ఒక క్రైస్తవ సంస్థలో  స్వస్థతలు జరిగే స్థలంలో కౌన్సిలర్గా పని దొరికింది. నా గత గాయాలన్ని మాన్పి నేను నెమ్మదితో జీవించే కృప నా ప్రభువు నాకిచ్చారు. నా తల్లి కూడ నన్ను బాదించేది. ఆమె తండ్రి విగ్రహాలు పూజించి ఆరాధించే పూజారిగానుండేవాడు. అమ్మమ్మ తన భర్తను వదిలి సినిమా రంగంలో చేరింది. నాకు వారి ప్రేమ దూరమయింది. గత సంవత్సరంలో నేనునేర్చుకొనే కోర్సు 3సం॥ పట్టునని అంచనా వేయగా కేవలం 8 నెలలోనే నేర్చుకున్నాను. నాపై అభియోగాలు సమసిపోయాయి. గణనీయమైన ప్రగతి సాధించి అందరి ప్రశంశలను అందుకున్నాను. యు.కెలో ఎక్స్ ప్రెసిడెంటుగా వ్యవహరిస్తూ మంచి గుర్తింపు గౌరవము పొందాను. యోవేలు గ్రంథంలో పురుగులు తినివేసిన పంటను ఇస్తానన్న వాగ్ధానము నెరవేరిన రీతిగా నేను కోల్పోయిన ఆనందం తిరిగి ఇచ్చాడు. అందరూ నను విడిచిననూ నన్ను ప్రేమించిన దేవుడు ఆదరించి బలపరచి మంచి రక్షకుడుగా కనికరం చూపుచున్నందున ఎంతో ఆనందిస్తూ దేవుని స్తుతిస్తున్నాను. మా నాన్న మంచి బంధాలతో లేనప్పటికీ మరణ పడకపై ఉండగా దర్శించాను. పరలోక తండ్రి ప్రేమను నేను రుచి చూచాను గాని నా తల్లిదండ్రులు ఏ మాత్రము ఇష్టపడని నమ్మకం అయిననూ నా విశ్వాసం గురించి తెలిపాను. నాన్న నెమ్మదితో నా మాటలు విని నన్ను ప్రేమించారు. పోయిన బంధం తిరిగిపొందాను. చిన్న చినుకులన్ని నది జలాలుగా మారి సముద్ర జలాలుగా పొందగలవు. నేను క్రీస్తును నమ్మిన చిన్న చినుకుగా ఉన్నాను. మంచి సహ విశ్వాసులతో కలిసిన నది జలంగా మారాను. మరణమునకు అర్హత గల పాపినై నన్ను రక్షించి గొప్ప జీవ నదిగా మార్చారు. దేవునికే మహిమ కలుగును గాక. గొప్ప దేవునికి సేవ చేయు భాగ్యము ఉన్నతమైన పనిగా భావిస్తాను. ఎన్నికలేని ఆదరణ లేని నన్ను నిరాశలో కృంగిన నన్ను పియానో టీచరు సందేశాల ద్వారా ప్రభువును తెలిసికొను భాగ్యం పొంది క్రీస్తును ప్రకటించు సాక్షిగా మార్చారు.

ప్రియ నేస్తమా, దేవుని ప్రేమను రుచి చూచి నా వలె దేవుని తెలిసికోవాలనేది నా దీన ప్రార్థన. ఆమెన్.

# 53. క్రీస్తే నిజ రక్షకుడు, సర్వ శక్తిమంతుడు నన్ను మంచి సాక్షిగా మార్చాడు

**రాజ్ పాల్ కోసరాజు**

**"ప్రభువు ఆత్మ నా మీద ఉన్నది బీదలకు సువార్త ప్రకటించుటకు నన్ను అభిషేకించెను" లూకా 4:18**

ప్రభువు నామమునకు సదా మహిమ కలుగును గాక




పరిచయం : నేను సాంప్రదాయ హిందూ కుటుంబంలో జన్మించాను. నాకు నలుగురు తోబుట్టువులు. నాన్నగారు సైంటిస్టుగా ఇంగ్లాండులో నివసించేవారు. మేము బాల్యంలో ఆయన దగ్గర ఉన్నాము. గొప్ప విద్యావంతుడు. మా తాత గారు ఇండియాలో ఉన్నారు ఆయనను చూచుకోవాలని 1959లో ఇండియా చేరాము. మా తాత గారిది పెద్ద కుటుంబం 8 మందిలో 5 మంది సోదరీలు ముగ్గురు సోదరులు. మా నాన్న చివరివాడు గనుక అందరికి అపారమైన ప్రేమ ఉండేది. చెస్ ఆట బాగా ఆడేవారు. మా నాన్న తెలివిగా ఉండి చాలా ప్రశ్నలు వేస్తూ వేధించేవాడు. నాన్నగారు బ్రిటీష్ వారి ఇంట్లో అతిథిగా ఉండేవారంట. క్రైస్తవుల ఇంటిలో ఉండేవారు. అంత ఇష్టంగా క్రీస్తును గురించి తెలిసికోలేదని నా నమ్మకం లేదా మౌనంగా క్రీస్తు ఆదర్శాలను ప్రేమించి యుండవచ్చు. ఆయన మాకు, బంధువులకు, స్నేహితులకు క్రిస్టియన్ గ్రీటింగ్స్ పంపేవారు. బైబిలు వాక్యాలను ఉపయోగించేవారు. మంచి వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు. సునామి వచ్చిన ప్రాంతాలు దర్శించి తగిన సహాయం అందించేవారు. చాలాదాతృత్వంగలవారు. అనుకోనిరీతిగా 1988సంIIలో అనుకోని రీతిగా నిద్రలోనే గుండె పోటుతో మరణించారు. మాలో ఎవరికి క్రీస్తును గురించి అవగాహన లేదు. నా ఇద్దరు అన్నయ్యలు పెదనాన్నలు కమ్యూనిష్టు సిద్ధాంతాలు నమ్మేవారు. తాత కూడ అదే నమ్మకంలో ఉండేవారు. బంధువులలో చాలా మంది దేవుడు లేడని

వాదించేవారు. మా తల్లిదండ్రులు, తాతగారు గాంధీ గారితో కలిసి దేశ సేవ చేశారని చెప్పారు. ప్రముఖులైన సర్వేపల్లి రాధ కృష్ణగారు, గోపాలచారి గారు వంటి ప్రముఖులతో కలిసి స్వతంత్ర పోరాటంలో పని చేశారు. వీరంతా దేశ భక్తులు జైలు పాలయ్యారు. చాలా మంది రైతులకు సహాయపడేవారు. దేశ సేవ చేసిన వారికి ఆ రోజులలో గవర్నమెంట్ ద్వారా తామ్ర పత్రాలు, 2 ఎకరాల భూమి, ప్రశంస పత్రాలు పొందారు.

సాక్ష్యానుభవం : నేను నా కుటుంబం సరదాగా నది తీరంలో విరామ సమయం గడిపే రోజులలో కొందరు అనాథల సమక్షంలో దైవజనుడైన క్రీస్తు అనుచరుడైన బిషప్ వెని జోసప్‌గారు మంచి పాటలు బైబిలు బైబిలు సందేశాలతో పిల్లలకు బోధించుట గమనించాము. ఆయన మాటలు చాలా ఆసక్తికరంగా ఉన్నాయి. ఆయన నా క్రైస్తవ విశ్వాస జీవితానికి పునాదిగా నిలిచారు. ఆయన విశాఖ ప్రాంతంలో వందకు పైగా చాలా చర్చీలు నిర్మించారు. నేను క్రీస్తు ప్రేమకు ఆకర్షితుడనై మరి ఎక్కువగా క్రీస్తును గురించి తెలిసికున్నాను. నా పాప స్థితిని గుర్తించి పశ్చాత్తాపంతో క్రీస్తును చేరగా క్రీస్తులో నూతన జీవితం లభిస్తుందని చెప్పగా ఆ మాటలు నమ్మి ప్రార్థించి గొప్ప రక్షణను పొంది పరమానందభరితుడనయ్యాను. 1996వ సవత్సరం ఏప్రిల్ 18వ తేదిన నీటి బాప్తిస్మం ద్వారా క్రీస్తు సంఘంలో చేర్చబడ్డాను.

లూకా 15:4-10 ఒక్క పాపి రక్షణ పొందితే పరలోకంలో దూతలు కూడ ఆనందిస్తారు ఎంత గొప్ప భాగ్యము.

నా తరంలో నా స్వకీయులలో నేను మాత్రమే మొదట ప్రభువును స్వీకరించి క్రైస్తవుడనయ్యాను. వాక్యం ద్వారా దేవుడు నన్ను బలపరిచారు.

“మునుపటివాటిని జ్ఞాపకము చేసికొనకుడి పూర్వకాలపు సంగతులను తలంచుకొనకుడి. ఇదిగో నేనొక నూతనక్రియ చేయుచున్నాను ఇప్పుడే అది మొలుచును మీరు దాని నాలోచింపరా? నేను అరణ్యములో త్రోవ కలుగజేయుచున్నాను ఎడారిలో నదులు పారజేయుచున్నాను. నేను ఏర్పరచుకొనిన ప్రజలు త్రాగుటకు అరణ్య ములో నీళ్ళు పుట్టించుచున్నాను ఎడారిలో నదులు కలుగజేయుచున్నాను అడవి జంతువులును అడవి కుక్కలును

నిప్పుకోళ్లును నన్ను ఘనపరచును. నా నిమిత్తము నేను నిర్మించిన జనులు నా స్తోత్రమును ప్రచురము చేయుదురు" యెషయా 43:18-21

హైదరాబాదులో బ్రాంచికి మెనేజరుగా ఉండేవాడిని. నా జీవితం పట్ల దేవుని చిత్తం కొరకు ప్రార్ధన చేశాను. బీధలకు సువార్త ప్రకటించుటకు నన్ను అభిషేకించారు. యెష 61:1 చెరలో ఉన్న వారికి విడుదల కలిగించుటకు పిలిచారు. 1996లో మథర్ థెరెసా సేవల పట్ల చాలా ఆకర్షణ అభిమానం ఉండేది. బాల్యంలో 6వ తరగతిలో మా నాన్న జేబులో డబ్బులు దొంగతనం చేసి గిఫ్టుకార్డు పంపినందుకు చాలా కోపపడ్డారు. పేదల పట్ల ప్రేమ దయ నాకుండేది. కొన్ని బహుమతులు తీసుకొని థెరిస్సా గారిని దర్శించినందుకు స్వయంగా ఫోను చేసి కృతజ్ఞత తెలిపిన సంస్కారం గల గొప్ప మహిళ.

ప్రవచనం ద్వారా సేవలో అడుగు పెట్టుట : 1997 డిసెంబరు నెలలో స్నేహితులతో కలిసి ప్రార్ధనా గుంపులో ఆరాధనలో పాల్గొనే సమయంలో ఒక మధ్య వయసు గల స్త్రీ బిగ్గరగా ప్రార్థించుటకు ఆరంభించింది. ఆమె స్పానిష్ భాషలో మాట్లాడసాగింది. ఆ బాష తెలిసిన నా సహెూదరుడు తర్జిమా చేశాడు. దేవుని సేవకే నా పిలుపు ఉన్నదని దృఢంగా నమ్మాను. 1998లో దక్షిణ టెక్సాస్‌లో బాప్టిస్ట్ చర్చికి వెళ్ళినపుడు నా స్నేహితులను రక్షణలోకి నడిపించుటకు దేవుడు సహాయం చేశాడు. ఇండియా వచ్చి 2000సం॥ అమెరికా వెళ్ళాను. ఆత్మీయంగా ఒక మెట్టు ఎక్కాను.

ఆత్మీయ ఉజ్జీవం గల సంఘ పరిచర్య : స్ప్రింగ్ ఫీల్డ్‌లో పెంతెకోస్తు సంఘం ప్రవేశం నాలో ఆత్మీయంగా అభివృద్ధి పొందు భాగ్యం కలిగింది. ఆ క్రొత్త సంఘంలో పాస్టర్ ఎరిక్‌సన్‌తో పరిచయం ఏర్పడింది. ఆయన గొప్ప సేవ నాకు స్ఫూర్తిని ఇచ్చింది. పేదవారి పట్ల దయ, వస్త్రములు పంచుట, ఆర్థికంగా సహాయపడుట చేసేవాడు. గొప్ప ప్రసంగీకుడు, గాయకుడు ఆత్మల జాలరి ప్రతి ఆదివారం విభిన్న ప్రాంతాలలో సాక్ష్యం చెప్పే అవకాశం ఉండేది. వాక్యములో మెళకువలను పొందాను. ఎందరో గొప్ప దైవజనులు పరిచయం

అయ్యారు. వారు ఆత్మీయ అభివృద్ధి కొరకు అభిషేక ప్రార్ధన చేసేవారు. నాకు ప్రవచనాత్మక వరమున్నదని తెలిపారు. నేను ఉద్యోగం చేయు ప్రాంతంలో సేవ ఆరంభించాను.

మనమంతా దేవుని రాయబారులమని గుర్తించాను. 2001 జూలై నెలలో అమెరికాలో కాన్సస్ సిటిలో ఉండగా మంచి పుస్తకము చదివే సమయంలో పరిశుద్ధత గల దేవుని అగ్ని అని పుస్తక సారాంశం నన్ను ఉజ్జీవింపచేసింది. క్రీస్తు నన్ను దర్శించిన సమయంలో కాస్త కోపంగా కనిపించారు వెంటనే ఆహ్లాదకరంగా ప్రత్యక్షమై చాలా విషయాలు బోధించారు. బాల్యంలో 7వ తరగతిలో సిలువపై వ్రేలాడుతున్న క్రీస్తు దిగాలుగా ఉండడం మర్చిపోయాను గాని నేడు ఆయన ప్రత్యక్షత నన్ను చాలా ఆహ్లాదపరిచింది. పరిశుద్ధంగా మార్చగల శక్తి కేవలం పరిశుద్ధాత్మ గలదని నామ్మాను. ఒక స్నేహితుడు 2002 సం॥లో రెస్టారెంటులో కలిశాడు ఆయన సాయిబాబ భక్తుడు. ఆయనను దర్శించుటకు ఇండియాకు మూడు సార్లు వెళ్ళివస్తాడంటా నేను క్రీస్తునునమ్మి తృప్తిగా ఆనందంగా జీవిస్తున్న విషయాలు చెప్పగా ఆయనలో స్పందన ఆరంభమైంది. పశ్చాత్తాప ప్రార్థన చేసుకొని వెంటనే రక్షణ మారుమనసు పొంది ఎంతో ఆనందంతో కృతజ్ఞత తెలిపాడు. మా ఇద్దరి సంభాషణలను విన్నవారు ఆనందించారు. 2002లో ఇండియాకు వెళ్లినపుడు సాయిబాబను కలిశాను. నా బంధువులలో ఒక స్త్రీ 40 సం॥ నుండి ఆయన భక్తిలో ఉండేది కాని క్రీస్తు సువార్త ప్రకటించగా పూజలు మానింది. నాన్నగారి స్నేహితుని భార్యకు సువార్త చెప్పగలిగాను. రక్షణ పొంది గొప్ప నెమ్మదితో కృతజ్ఞత తెలిపింది. సాయిబాబకు ఉత్తరం వ్రాసి క్రీస్తే గొప్ప దేవుడని తెలిపాను.

నేను నమ్మిన దేవుడు అరణ్యంలో త్రోవ కలిగించగలడు. నాకు మరొక దర్శనాన్ని ప్రభువు చూపాడు. పర్వత ప్రాంతంలో పండ్లు తినే వ్యక్తులను చూచాను. దేవునిపై ఆధారపడి జీవిస్తున్నారు. సంతోషించుటకు ప్రభువు నన్ను దర్శించారని నమ్మాను. ఆ తరువాత హగ్గయి వెళ్ళి పరిచర్యలో పాల్గొన్నాను. గొప్ప భక్తులతో పరిచయం కలిగింది. నాకు మంచి విశ్వాసి భార్యగా దొరికింది. ఒక బాబు, ఒక పాపను దేవుడిచ్చారు. ఇండియాలో గొప్ప సాక్ష్యమున్న మైఖెల్

విజయ్ కుమార్ గారిని కలిశాను. గన్ టూ గాస్పెల్ అనే పుస్తకం నన్ను చాలా ఆశ్చర్య పరిచింది. నా సేవ పరిచర్యలో ముంబాయి, చెన్నై, కలకత్తా, వారణాసి, అలహబాద్, ఢిల్లీ మరియు విజయవాడ దర్శించి సువార్త కూటములు జరిగించాము. 2007వ సం॥ కుడి భాగం చచ్చుపడగా ప్రార్థన ద్వారా అద్భుత స్వస్థతను ఇచ్చారు. కఠిన పరీక్షలు ఎదురైనపుడు విశ్వాసం సన్నగిల్లవచ్చు గాని స్థిరంగా ఉండాలని ప్రభువు కోరుచున్నాడు. ఆత్మీయంగా ఎన్నో మెళకువలు నేర్పించి సంతోషపెట్టు ప్రభువుతో దిన దినము దగ్గర కావాలి. దేవుడు మన నుండి ఎట్టి ఫలితాలు కొరుతున్నాడో కనిపెట్టి ప్రార్థించాలి.

అనేక శ్రమలలో సువర్ణము వలె కాంతితో ప్రకాశింపచేసే గొప్ప విశ్వాసులుగా రూపొందించగలరు. అంతం వరకు నిలకడగా విశ్వాసం కాపాడుకోవాలి. అట్టి ధన్యత మనకు ప్రభువిచ్చి నిత్య జీవంలో జీవింపచేయును గాక. ఆమెన్

# 54. ఉన్నత స్థలాలలో నివసించుచున్న సృష్టికర్త నన్ను రక్షించి ఉన్నత స్థానంలో నిలబెట్టారు.

**అడుసుమల్లి మురళి కృష్ణ ప్రసాద్**

**"భూదిగంతముల వరకు మీరు నాకు సాక్షులై యుందురు". అపొ 10:36**

ప్రభువు దివ్య నామములో మీకు శుభములు



పరిచయం : ప్రభువు దివ్య నామములో మీకు శుభములు. దేవునికే సదా స్తుతి మహిమ కలుగును గాక.

భూది గంతాలలో మారుమూల ప్రాంతాలలో ఉన్న మా కుటుంబాన్ని గుర్తించి నన్ను రక్షించి గొప్ప సాక్షిగా నిలిపి అనేక ఆత్మల భారమిచ్చి ఉన్నత విద్యతో దీవించారు. నా తల్లి ప్రార్థన ఎంతో బలమైనది. ఆమె ఎన్నో చేదు అనుభవాలను చవి చూచి కన్నీతో ప్రార్థించి నన్ను నా తోబుట్టువులను గొప్ప స్థితిలో చూచింది. ఆంధ్ర ప్రదేశ్‌లో కృష్ణా జిల్లాలో ఒక మారుమూల గ్రామంలో జన్మించాను. మా తల్లిదండ్రులకు 10 మంది సంతానం కలిగారు. హైందవ కుటుంబంలో జన్మించాను. వ్యవసాయం చేయు నాన్న దురభ్యాసం దరికి రాకుండా జీవించిననూ మా పెద్ద అన్నయ్య 1960లో తన స్నేహితుల ద్వారా పేకాట సిగరెట్లు నేర్చుకున్నాడు. మా కుటుంబంలో మూడు తరాలుగా ఆడ పిల్లలు లేరు. అందువల్ల 10 కాన్పులు కనిపెట్టిననూ అందరూ దక్కలేదు. పెద్దన్న మాత్రము మా నాన్న దెబ్బలు తిట్లు భరించలేక ఇల్లు వదలి పారిపోయేవాడు. చనిపోయిన వారిని జ్ఞాపకం చేసి బండి వద్ద ఉన్నాడని చెప్పేది. అమ్మ నాన్నను బ్రతిమిలాడి తెమ్మని చెప్పేది. మేము వెళ్ళి చూస్తే ఎటో వెళ్ళిపోయాడని చెప్పారు. 10, 15 రోజుల తరువాత వచ్చాడు. ఇంట్లో 70 రూ॥ తీసుకొని పేకాట కొరకు అన్నయ్య వెళ్ళిపోయాడు. సంక్రాంత్రి పండుగ రోజు గనుక భయపడి వచ్చాడు.గడ్డివాము తెచ్చి ఇంటి ముందు పెట్టాడు. అమ్మా అన్నాడు అమ్మ నాన్న బాధపడుతున్నారని 22 సంవత్సరాల వయసులో పురుగుల మందు త్రాగి చనిపోయాడు. మా ఇంటిలో ఒక టీచరు అద్దెకు వచ్చింది ఆమెకు

తోడుగా అన్నయ్య కుమార్తె యవ్వనస్తురాలిని తోడుగా ఉంచింది. ఒక ఇంటిలో మేముండేవారము చిన్న అన్నయ్య ఆ అమ్మాయి ప్రేమలో పడ్డాడు. మా అమ్మ గమనించి ప్రశ్నించింది. బాబూ, అన్నను పోగొట్టుకున్నాము నీవు పట్నం అమ్మాయితో వ్యవహారం సరి కాదు. పల్లెటూరు అమ్మాయి ఇంటి పనులు చేసే అమ్మాయి కోడలుగా రావాలని నా ఆశ. వాళ్ళను నిరాశ పర్చలేక ప్రేమ కోసం ఇల్లు వదలి వెళ్ళిపోయి కొన్ని రోజులు కనబడలేదు. అన్ని ప్రాంతాలు వెదికించాము. పల్లెటూరులో చేపలు పట్టే మావులు ఉండేవి. మందు త్రాగి చనిపోయాడని శవం చూచాక తెలిసింది. దేవుడు నాకింతే జీవితం ఇచ్చాడు అని వ్రాయబడి ఉంది. ఆ సమయంలో చెట్టు కొమ్మలు ఎండిపోవుట గమనించి భూత వైద్యులను, మాంత్రికులను పిలిపించి విరుగుడు కోరాము. 1016 రూపాయలు ఒకరు, 501 మరొకరు తీసుకొని మంత్రాలు వల్లించారు గానీ ఏమి ఫలితం లేదు. ఆ తరువాత 3, 4, 5, 6, 7 ఐదు మంది జ్వరము అనారోగ్యాలతో మరణించి మా అమ్మకు తీవ్ర పరితాపం కలిగించారు. నేను 8 మంది తరువాత జన్మించాను. నా తరువాత ఇద్దరు తమ్ముళ్ళు మిగిలాము. మా ముగ్గురి ఆరోగ్యం, ఆయుష్షు కొరకు తపించేది. ఎప్పుడు పెద్దవారము అవుతామోనని దిగులు పడేది. పెద్దన్న మరణ సమయంలో నా వయసు 6 సంవత్సరాలు. ఈ సంఘటన 1962 సం॥లో జరిగింది. మా అమ్మ 2009 సం॥ వరకు బ్రతికింది. దేవునికే సదా మహిమ కలుగును గాక.

ఆ రోజు మొదలు ప్రతి ఉదయమున లేచి 4 గం॥ నుండి 5 గం॥ వరకు మేము ముగ్గురం దీవించబడాలని కన్నీటితో ప్రార్థన చేసింది. నేను 10వ తరగతిలో ఉన్నప్పుడు అమ్మ చర్చికి రమ్మని పిలిచింది. ఆమె మాట వినేవాడిని కాదు గాని ఆమె ప్రేమ వలన ఆమె వెంట వెళ్ళాను. అమ్మ ప్రార్థన వలన చాలా గొప్ప విద్యను దేవుడు దయచేశాడు. ఇంటరు చదివి ఇంజనీరింగు కాలేజిలో చేరాను. మా అమ్మ ఉదయం ప్రార్థించుటకు గల కారణం మా నాన్న లేవకముందే రహస్యంగా ప్రార్థన చేసుకునేది. దేవుడు మమ్ములను దీవించాలనే పట్టుదలతో చేసిన ప్రార్థన వలన నా తరువాత తమ్ముడు కూడ బాగా చదివి ఉన్నత స్థానంలో పదవులు పదవులు స్వీకరించి మంచి జీవితాలు పొందు ధన్యతకు అమ్మ ప్రార్థన పునాది వంటిది. అమ్మకు రక్త స్రావము అనే రోగము వలన చాలా బాధపడిన విషయం అందరికి తెలిసింది. మా పిన్ని

మా అమ్మను చూడటానికి వచ్చి ఆమె స్థితి గమనించింది. ఆమె క్రీస్తును రక్షకునిగా నమ్మిన వ్యక్తి క్రీస్తు ఆత్మలను రక్షిస్తారు దేవుడు స్వస్థత ఇస్తాడని మా అమ్మతో చెపుతూ అక్క నీవు చాలా దేవతలను పూజించావు కద క్రీస్తును నమ్మి ప్రార్థించ వచ్చుకద ఆయన కనికరం చూపి స్వస్థత ఇస్తాడు అని సలహా ఇచ్చింది. ఆమె ఉపాధ్యాయినిగా పని చేసేది. అమ్మ పిన్ని మాటలు నమ్మింది విగ్రహాలు తీసివేస్తాను అన్నది. సరే నేను సెలవు పెట్టి 5 రోజులు మీ కొరకు ప్రార్థన చేస్తాను అని అభయమిచ్చింది. దేవుని కరుణ ఉంటే బ్రతుకుతావు. లేదా పరలోకం చేరగలవు ధైర్యంగా ఉండు అని చెప్పిన మా పిన్ని మాటలు శ్రద్ధగా విని కనిపెట్టింది. దేవుని దయ ప్రసన్నత మా కుటుంబాన్ని ఆవరించింది. అమ్మ నమ్మకము గురించి నాన్నకు తెలియచేయగా ముందుగా కలవరపడ్డాడు. తరువాత 2–3 నెలలు బ్రతుకుతుందని తెలిసి ఆటంకపర్చుట వ్యర్థమని తలంచి సమ్మతి తెలిపారు. పిన్ని ఒక పాస్టరు గారిని తీసుకొని వచ్చింది. వారు రక్షణ స్వస్థత కొరకు ఉదయం 8 గం॥ నుండి రాత్రి 8గం॥ వరకు ప్రార్థన చేసేవారు. ఒక రోజు ఉదయం 5 గం॥లకు రక్త స్రావం గల స్థలాన్ని హస్తము తాకుట అమ్మ గమనించింది. ఆ క్షణమే ఆమె రోగము ఆమెను వదలింది. బైబిలులో రక్త స్రావం గల రోగి క్రీస్తు చెంగును ముట్టిన వెంటనే స్వస్థత పొందినదని పాస్టరు గారు చెప్పినది విని మరింత విశ్వాసంతో ప్రభువును సేవించుటకు నిర్ణయించుకొన్నది. కన్నీటితో తన పాపాలకు క్షమాపణ కోరింది. ఆమె రక్షణాను భవంతో పాటు గొప్ప అద్భుత స్వస్థతను పొంది పరమానంద భరితురాలైనది. ఒక తమ్ముడు వ్యాపారంలో బాగా రాణిస్తున్నాడు. మరొక తమ్ముడు చార్టెడ్ అకౌంటెంటుగా దక్షిణ దక్షిణ భారత అసోషియేషన్‌లో ప్రముఖ పాత్ర వహిస్తున్నాడు.

నా విద్యాభ్యాస సమయంలో రక్షణ, స్వస్థత లభించింది. నేను ఇంజనీరింగు చదివే రోజులలో కడుపునొప్పి తీవ్రంగా వచ్చింది. మందుల వల్ల బాగు అవలేదు నొప్పి భరించలేక ఆత్మహత్యయత్నం చేయదలిచాను గానీ ఇప్పటికే 7 మంది మరణించారు తీవ్ర గాయాలతో పడి ఉన్న మరింత బాధ కలిగించగలదని భయపడి మానుకున్నాను. అమ్మ ప్రార్థించినందుకే ఇంజనీరింగు సీటు వచ్చిందని గాఢ నమ్మకం కలిగినందున అమ్మ నమ్మిన దేవుడు నా నొప్పిని తీసివేయగలడని ఆశ కలిగింది.

ఒక రోజు పాస్టరుగారు ఆరాధించే సమయంలో అమ్మతో దైవ మందిరానికి వెళ్ళగా మంచి పాటలు ఆరాధనలో అందరూ శ్రద్ధగా ఏకీభవించుట గమనించాను. క్రీస్తు అందరి పాపాల కొరకు రక్తం చిందించి మరణించాడని నమ్మిన వారికి రక్షణ ఇచ్చి పరలోకంలో చేరుస్తాడని తెలిపారు. మన పాపములు చేతితో చేసినందుకు చేతులలో మేకులు, కాళ్ళతో చేసిన వాటి కొరకు కాళ్ళలో మేకులు, తలంపులతో చేసిన వాటికొరకు తలలో ముండ్ల కిరీటం శ్రమను భరించాడని చెబుతుండగా నా హృదయం స్పందించసాగింది. ఆ సహవాసంలో కొందరు హిందువుల కుటుంబాలు అగ్ర కులస్థుల సాక్ష్యాలు విన్నాను. కొందరు హిందువులుగా ప్రభువును నమ్మినవారి అనుభవాలను బట్టి నాకు సలహాఇచ్చారు బాబూ, నీవు బైబిలు బాగా చదువుకో, ప్రార్థన చేసుకో బైబిలులో 66 పుస్తకాలలో నిర్గమ కాండం 2వ అధ్యాయంలో మోషేగారి అనుభవాలు శ్రద్ధగా చదివాను. నరహంతకుడైన మోషేను గొప్ప నాయకుడుగా అభిషేకించిన తీరు బాగా ఆకర్షించింది. క్రీస్తు నన్ను కూడ ప్రేమిస్తున్నాడు అమ్మను ప్రేమించి స్వస్థ పరిచారు. సంఘంలో చాలా మంది విగ్రహారాధికులు నిర్మల మనస్సుతో ఏకాగ్రతతో భక్తితో ప్రార్థన చేస్తూనే ఉన్నారు. నాకు స్వస్థత కావాలి. రక్షణ కూడా కావాలనే ఆశ కలిగింది. పాస్టరు గారి సువార్త ఫలితంగా వారి నడిపింపుతో పశ్చాత్తాపంతో రక్షణ పొందుటకు చేయు సమర్పణ కన్నీటి ప్రార్థన చేశాను. పరమానందభరితుడనై మోకాళ్ళపై నుండి లేచి దేవుని స్తుతించాను. బి.ఇ. మూడవ సంవత్సరంలో మంచి మార్కుల కొరకు ప్రార్థన చేశాను డిస్టింక్షన్ వచ్చింది. బి.ఇ., యం.ఇ, పి.హెచ్.డి చదివాను. మెకానికల్ ఇంజనీరుగా ఉండి ఆ తరువాత ప్రొఫెసరుగా చాలా కాలము పని చేసి రిటైర్డ్ అయ్యాను. నాకు మంచి సహకారి అయిన భార్యను, బిడ్డలను ఇచ్చాడు. ప్రభువు కొరకు గొప్ప సాక్షిగా మారాను. ఆత్మల భారంతో అనేక ప్రాంతాలలో మీటింగులు నిర్వహిస్తున్నాను. గొప్ప విశ్వాసుల సాక్ష్యాలు మీటింగులలో వినిపించుట వలన ఎంతో మంది ఆత్మీయ మేలులు పొందుచున్నారు. హైదరాబాదులో సంఘాలు స్థాపించి ఆయన సేవలో తృప్తి ఆనందం పొందుచున్నాను. అందరూ ప్రభువును సేవించాలని కోరుచున్నాను. ఆమెన్.

# 55. యేసే స్వస్థతనిచ్చి రక్షణనిచ్చి కాపాడే దేవుడని నమ్మాను.

**శ్రావణి**

**"మీ దేవుడైన యెహోవా వాక్కును శ్రద్ధగా విని ఆయన దృష్టికి న్యాయమైనది చేసి, ఆయన ఆజ్ఞలకు విధే యులై ఆయన కట్టడ లన్నిటిని అనుసరించి నడచినయెడల, నేను ఐగుప్తీయులకు కలుగజేసిన రోగాములలో ఏదియు మీకు రాయ్యనిను. ". నిర్గమ 15:26**



ప్రభువు దివ్య నామములో మీకు శుభములు

పరిచయం : నా పేరు శ్రావణి నేను హిందూ సాంప్రదాయం లో జన్మించాను. ఒక విశ్వాసి క్రీస్తును పరిచయం చేయగా ఆయన గొప్ప సుబోధలు, మంచి కార్యాలు, త్యాగము నన్ను ఆకర్శించాయి. నేను క్రీస్తును రక్షకునిగా స్వీకరించాను. నేను 2014లో క్రీస్తును విశ్వసించాను. మా కుటుంబాలలో ఒక్క దానినే క్రీస్తును నమ్ముకున్నాను. 2015వ సం॥లో అమెరికా వచ్చాము. అధిక రక్త స్రావము వలన నా శరీరము నీరస స్థితికి చేరింది. దేవునిపై అధికంగా విశ్వాసముంచాను. ఆర్థిక స్థితి సరిగా లేనందున తిరిగి ఇండియాకు చేరాము.

నేను అమెరికాలో ఉన్న రోజులలో ఆర్థికంగా దేవుడే సమయోచిత సహాయం చేశారు. అమెరికాలో 3వ నెలలుగా నా భర్తకు ఉద్యోగం లేనందున ఆ రోజులలో చాలా బాదకు గురయ్యాము. వైద్య పరీక్షల ఫలితంగా నా గర్భ సంచిలో క్యాన్సరు ఉన్నదని పరీక్షల ద్వారా తెలిపారు. మాకు వివాహం అయి రెండు సంవత్సరాలే అయినందున అవాక్కయి తేరుకోలేకపోయాను. మానసికంగా చాలా ఒత్తిడికి గురయ్యాము. గర్భసంచి తీసివేయాలన్నారు. చాలా బాధపడ్డాను, కన్నీరు కార్చాను, అప్పుడు సీయోను ప్రార్థన సెల్ గురించి విన్నాను. నమ్మకంతో వారికి నా విషయం చెప్పి ప్రార్థన చేయమని చెప్పాను. విశ్వాసంతో వారి ప్రార్థనపై ఆధార పడ్డాను. ప్రిస్కిల్ల సిస్టర్ ప్రేమతో నన్ను

ధైర్య పరచి నా కొరకు ఆసక్తితో ప్రార్థన చేసారు. చాలా ఊరట చెందాను. ఏ దిక్కు లేని సమయంలో దేవుడే ఆధారం గనుక విశ్వాసంతో కనిపెట్టాను. గర్భ సంచి తీసివేస్తే పిల్లలు కలుగరనే బాధ చాలా బాధించింది. చాలా దు:ఖ పడ్డాను. ప్రార్థన సహవాసంలో వారు ప్రార్థించి నీకు పుట్టబోవు బిడ్డల గురించి కాదు గాని నీ ఆరోగ్య పరిస్థితి గమనించి సరిగా జీవించు ఆలోచించుకో అని సలహా ఇచ్చారు. డాక్టర్లు నా పరిస్థితి గమనించి అమ్మా, 3 నెలలు మందులు వాడి చూచి తరువాత పరిస్థితిని బట్టి గర్భ సంచిని తీసివేయుటను గురించి నిర్ణయించగలమన్నారు. శ్రద్ధగా మూడు నెలలుగా మందులు వాడి వాటితో పాటు విశ్వాసంతో చేసిన ప్రార్థన ఫలితంగా డాక్టరు పరీక్షించి క్యాన్సరు మొత్తం తగ్గిందని చెప్పారు. ఆశ్చర్యంతో ఇది మా కన్నులకు అద్భుతంగా తోచింది. ప్రార్థనా శక్తిపై విశ్వాసమధికమయింది. దేవునికే స్తుతి మహిమ కలుగును గాక. నా విశ్వాసాన్ని బట్టి నా కుటుంబం క్రీస్తును నమ్మాలని నా ఆకాంక్ష. నాకు బిడ్డలను దయచేయునట్లు అందరూ ప్రార్థన చేయండి. దేవుని కృప అందరితో ఉండును గాక.

# 56. ఎటువంటి వ్యాధులనైనా స్వస్థపర్చు రక్షకుడు యేసేనని నమ్మాను

**శ్యామల**

"విశ్వాస సహితమైన ప్రార్థన రోగిని స్వస్థపరచును, ప్రభువు వానిని లేపును".
**యాకోబు 5:15**

ప్రభువు దివ్య నామములో మీకు శుభములు



పరిచయం : నా పేరు శ్యామల నేను క్రైస్తవుల గృహంలో జన్మించి భక్తిలో పెరిగాను. ఖమ్మం జిల్లాలో గడిపిన నేను వివాహము బిడ్డలు నన్ను దైవ సేవ చేయాలనే ఆశతో గ్రామాలను దర్శించి సేవ చేస్తూ ఉండే దాన్ని. నా భర్త వ్యాపారం చేస్తారు. బిడ్డలు హైదరాబాద్‌లో ఉన్నారు. దైవజనుడైన ఆమోసు గారితో చాలా కాలంగా పరిచయముంది. ఆయనను అవరాల కొరకు ప్రార్థించమని అడిగే దానిని. నాకు భయంకరమైన నీరసం ఆవరించి మంచానికి పరిమితమయ్యాను. ఏకాకిగా చాలా బాధ అనుభవించే రోజులలో అమోసు గారు నాతో అమ్మా, బలంగా ప్రార్థించే స్త్రీలు నాకు తెలిసినవారున్నారు. వారిని పరిచయం చేస్తాను అని చెప్పి సీయోను ప్రార్ధనా గుంపు సభ్యులైన ప్రిస్కిల్ల గారికి పరిచయం చేశారు. నేను ఫోను చేయగానే ధైర్యం చెప్పి ఆదరించారు. ఆ రోజులలో సాతాను నన్ను బెదరించి బయటకు రమ్మని పిలిచేది. నేను ప్రార్థించుకొని నిరాకరించేదానిని, నేను ఈ దుస్థితికి రావడం ముఖ్య కారణం దైవ సేవ చేయుటకు నిర్ణయించుకున్నాను. డయాబేటిస్ వ్యాధి వల్ల నీరసమైనందున నిరాశతో సేవను నిర్లక్ష్యం చేస్తూ నా జీవితం ఇంతే పల్లెటూరు వెళ్ళి వాక్యం చెప్పలేను గనుక మౌనంగా ఇంటిలో ప్రార్థించి జీవితం గడుపుదామనుకున్నాను. నా స్వంత తలంపుల పట్ల దేవునికి ఇష్టం లేదు. శ్రమల ద్వారా నేను ఆయన కట్టడలను నేర్చుకొనుటకు శ్రమానుభవాల గుండా ఆయన నన్ను నడిపించారు. ఎవరితో కూడ మాట్లాడాలనిపించేది కాదు. సమీపంలో ఉన్న ఆసుపత్రిలో ఎన్నో పరీక్షలు చేయించుకున్ననూ స్వస్థత

లభించలేదు. శరీరమంతా నల్లని రంగు వచ్చి వికారంగా మారాను. తెలిసిన వారు నన్ను చూడాలంటే భయపడేవారు. సీయోను ప్రార్థనా గుంపులో సభ్యులైన వారు ప్రిస్కిల్ల, జ్యోతి, వినిలా, సుభాషిణి నా పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి పలుకరిస్తూ ప్రార్థించేవారు. ఒకసారి బాధలో ఉండగా ప్రిస్కిల్ల సోదరి ఆత్మాభిషేకంతో బలమైన ప్రార్థన చేశారు. ఆ రోజులలో నిద్రలేని రాత్రులు గడిపేదానిని. హైదరాబాదు నుండి నా పిల్లలు వచ్చి పసిపిల్లలాగ నన్ను చూసుకున్నారు. నన్ను హైదరాబాద్‌కు తీసుకొని వెళ్ళి అన్ని పరీక్షలు చేయించారు. నా కిడ్నీలు బాగా లేవని తెలిపారు. చాలా దు:ఖపడి యేడ్చాను. ఒక అమ్మాయి పెళ్ళి చేశాము. ఇంకా ఇద్దరు అమ్మాయిలు నేను లేనిచో ఎవరు చూసుకుంటారు అని చింతించసాగాను. నా కడుపు ఉబ్బి బాగా వాంతులు అయ్యేవి. ఆ రోజులలో మందులకు మించిన ప్రార్థనా శక్తి వల్ల ప్రార్థనా గుంపు వారి ప్రార్థనలు సందేశాలు క్రమంగా నాపై పని చేయసాగాయి. మోషే ముఖం ప్రకాశించినట్లుగా నా ముఖంలో కాంతి పెరగసాగింది. క్రమ క్రమంగా మామూలు స్థితికి చేరాను. చూచినవారంతా ఆశ్చర్యపడే రీతిగా మారిపోయాను. నూతన జన్మనిచ్చి స్వస్థతనిచ్చిన దేవుడు సర్వశక్తిమంతుడు నా జీవితమంతా నా రక్షకుని స్తుతించి గానం చేయగలను. నన్ను ఆదరించి ప్రార్థించి ధైర్యపరచి స్వస్థపడుటకు కారకులైన ప్రార్థనా గుంపు వారికి సదా కృతజ్ఞత కలిగిఉన్నాను. నన్నువారికి పరిచయం చేసినందుకు ఆమోసు అయ్యగారికి వందనాలు. నా కొరకు, నా కుటుంబం కొరకు దయతో ప్రార్థించండి. దేవుని దీవెన సదా ఉండును గాక.

యెహోవా నా బలమా యధార్థమైనది నీ నామం పరిపూర్ణమైనది నీ నామం హల్లెలూయా ఆమెన్.

# 57. క్రీస్తే మన జీవితాలలో ప్రథమ స్థానము స్వీకరించినపుడు జీవితం సార్థకత కలిగియుండునని తెలిసికున్నాను.

**ప్రభు వంశీ, అమెరికా**

**"మన ప్రభువైన యేసు క్రీస్తు అను తన కుమారుని సహవాసమునకు మిమ్మును పిలిచిన దేవుడు నమ్మదగినవాడు". 1కొరింథీ 1:9**

ప్రభువు దివ్య నామమునకు మహిమ కలుగును గాక!



పరిచయం : నా పేరు ప్రభువంశీ నా విద్యాభ్యాసము నివాసము హైదరాబాదులో గడిచింది. అమెరికాలో కంప్యూటర్ ఉద్యోగం చేయాలని ప్రయత్నించాను. మొదటి ప్రయత్నం విఫలమైననూ రెండవ సారి డెల్లాస్‌లో అమెరికా చేరు గొప్ప అవకాశం లభించింది. నేను నామకార్థ క్రైస్తవునిగా అవసరాల్లో ప్రార్థిస్తూ చర్చి కార్యక్రమాలలో పాటలు పాడుచూ ఆశామాషీగా జీవించేవాడిని. ప్రతి ప్రయత్నంలో పూర్తిగా దేవుని చిత్తాన్ని ఆయన సహాయాన్ని కోరాలని తలంచలేదు ఏ సహవాసము నాకు తెలియదు. స్నేహితులతో సంప్రదించుట పరిపాటి.

నాకు తెలిసిన స్నేహితుల ఆహ్వానము మేరకు కాలిఫోర్నియాలో ఉద్యోగం ఉందని చెప్పగా త్వరపడి చేరాను. ఉన్న ఉద్యోగమునకు దూరమై క్రొత్త ఉద్యోగంలో చేరాను. అప్పటి నుండి విభినన వలయంలో చిక్కుకున్నాను. సవాళ్ళు ఎదుర్కొనవలసివచ్చింది. ఒంటరి పోరాటము ఆరంభమయింది.

ఉద్యోగం మార్పు వల్ల వీసా స్టేటస్ మారాలని చెప్పారు. నేను చేస్తున్న కంపనీలో పేపర్లు సరిగా లేవు. ఇమిగ్రేషను డాక్యుమెంట్స్ కొన్ని కావాలన్నారు. నా కేసు నిరాకరించారు. నా వీసా విలువ పోయింది. క్రొత్త ఉద్యోగం చూచుకోవాల న్నారు. లేనిచో ఇండియా తిరిగి వెళ్ళాలి అన్నారు. మరలా ప్రయత్నం చేసుకోవాలి అన్నారు. నేను అమెరికా చేరి ఒక్క సం॥ కూడ పూర్తి కాలేదు గొప్ప నిరాశ ఆవరించింది. ఆయోమయ స్థితికి చేరాను.

ఉద్యోగం ఇపించే వారి కొరకు వెదకాలి. చాలా మందిని సంప్రదించగా

విభిన్న జవాబులను పొందాను. డబ్బు ఇస్తే చేస్తామని తెలిపారు. సీయోను ప్రార్థన సెల్ సిస్టరు ప్రిస్కిల్లగారితో పరిచయం అగుట దేవుని చిత్తం మరియు నా భాగ్యమని తలస్తున్నాను. ఆమెను సంప్రదించగా గొప్ప ఆదరణ కలిగింది. అభయమిచ్చి విలువైన సలహాలను ఇచ్చింది. ట్రంపు క్రొత్తవారికి ఉద్యోగాలు తక్కువ ఇవ్వడం బట్టి నా పరిస్థితి క్లిష్టతరమైంది. ఆ సమయంలో ప్రిస్కిల్ల అక్క మాటలు నాకు ఊరటనిచ్చాయి. దేవుని చిత్తంలో చేయాలని తెలుసుకో అన్నది. నా అవసరత గురించి ప్రేయర్ సెల్‌లో ప్రార్థించమని కోరాను నేను కూడ ప్రార్థన చేస్తున్నాను. దేవుని ద్యానిస్తూ దేవుని పని చేస్తే దేవుని అనుగ్రహం పొందగలమని కొందరు సలహా ఇచ్చారు. ప్రార్థన ఫలితంగా ఒకరు సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. డబ్బు ఆశించకుండా నా వివరాలు సరిగానే ఉన్నాయని తెలిపారు. నా ఉద్యోగం దగ్గర అబద్ధము చెప్పారని తెలిపారు. దైవజనులు అబ్రహాము గారు ప్రార్థన చేశాడు.

నీవు మనుష్యులను ఆశ్రయించి వారిని నమ్ముతున్నావు. పూర్తిగా దేవునినే నమ్ముకో అన్నారు. దేవునికి మొట్టపెట్టుట అవసరం అన్నారు. దేవునికి యధార్థంగా మొట్టపెట్టి కృతజ్ఞత చెల్లించాలన్నారు. మనుష్యులను ఆశ్రయించరాదని తెలిపారు. దేవుడు అవసరాలను కోరుకునే ప్రభువు కాదు గానీ ఆయనే ఆశ్రయము ఆధారము మొదటి స్థానం ఇవ్వగల ప్రధాన దైవమని పూర్తిగా దేవునిపై నమ్మకముంచాలని అర్థమయింది. దేవుడు నీకు ఈ సహాయం చేస్తే గొప్ప సాక్షిగా ఉంటానని తలంచాను. ఆ క్లిష్ట పరిస్థులలో ప్రిస్కిల్ల అక్క మరొక సారి ఫోను కాల్ చేసింది. నా పరిస్థితి అడిగి తెలుసుకొని ఆదరించి ధైర్యం చెప్పింది. దేవునికిష్టమైన వారితో దేవుడు మాట్లాడిస్తాడని నమ్మాను. ఆ రోజు శనివారము గనుక శని ఆది వారాలు ఏకాంతంగా దేవునితో ప్రశాంతంగా ఎక్కువగా ప్రార్థనలో గడపాలని నిర్ణయించుకున్నాను. ఆ రాత్రి నిద్ర పట్టలేదు. బైబిలులో ఒక వచనం పదే పదే జ్ఞాపకం రాగా లేచి బైబిలులో చదివి ద్యానించాను. మోకరించి ప్రార్థన చేశాను. హృదయం కుమ్మరించి మొట్ట పెట్టాను, స్నేహితులు పిలిచినా బయటికి వెళ్ళలేదు.

నేను మిమ్మును గూర్చిన ఉద్దేశించిన సంగతులు నేనెరుగుదును, రాబోవు కాలము మీకు నిరీక్షణ కలుగునట్లుగా అవి సమాదానకరములే గాని హాని కరమైనవి కావు. ఇదే యెహోవా వాక్కు. యిర్మియా 29:11

ఆ వాక్యాలు నా కొరకే అని నమ్మాను, ప్రశాంతంగా నిద్రపోయాను. సోమవారం నిద్ర లేచాను. ఆ రోజు మంచి వాక్యము లభించగా ఆనందించి ఆశతో కనిపెట్టాను. అదే రోజు నా స్టేటస్ సరిచేశామన్నారు. కాగితాలు కూడా చేతికందాయి. ఇది కలా? నిజమా? ఇంత గొప్ప అద్భుతము బట్టి చాలా కృతజ్ఞతతో స్తుతించాను.

నేను ఈ లోకంలో స్నేహితుల ప్రభావానికి లోనవకుండా దేవుడే నన్ను సంరక్షించాడు. నామాకార్థ క్రైస్తవునిగా జీవించకుండా కూడ నన్ను కాపాడారు. నన్ను ఒక మంచి క్రైస్తవునిగా నిలిపారు. మంచి సహవాసం ఉండు ప్రార్థన సెల్‌తో పరిచయమే కాక సన్నిహిత సంబంధమిచ్చారు. దేవుడు ఆపత్కాలములో నమ్మదగిన దేవుడు అని నిరూపించుకున్నాడు. ఏ దిక్కు తోచని స్థితిలో నీవే నా దిక్కు అని మొఱ్ఱ పెట్టగా జవాబిచ్చారు. ఆయన మహిమ కొరకు గొప్ప కార్యాలు చేస్తారు. కేవలం దేవుని చిత్తంపై ఆధారపడి క్రీస్తుపై లక్ష్యముంచగాలాయన రాజ్యము, నీతిని వెదకిన దేవుడిస్తాడని నిరీక్షణ నన్ను ధైర్యవంతుని చేసి క్రీస్తులో ఆనందించే ధన్యత నిచ్చింది. నా స్తుతికి కారణమైన క్రీస్తును కీర్తించి సాక్ష్యమిచ్చు భాగ్యమిచ్చిన ఆయన కృపకై సదా దేవునికి వందనాలర్పిస్తున్నాను. నాకీ ప్రార్థనా సహవాసం ద్వారా నా గమ్యం తెలిసింది. నా మార్గం నాకు చూపారు. నా జీవిత విధానం నా తలంపులన్నీ మారాయి. ఒక వ్యక్తి ఆలోచన సరళి పూర్తిగా మారాలంటే మనవునికి సాధ్యం కాదని దేవుడే ఆలోచన దృక్పథాన్ని మార్చాలని బాగా అర్థమయింది. బంగారమును శుద్ధి చేసి దానిలో తన ముఖమును చూచు రీతిగా కనిపెట్టి మనలను శుద్ధీకరిస్తారు. ఈ క్రమంలో ఏ మాత్రం విసుగు గాని సణుగుడు గాని తగదు. నాకు చాలా సార్లు సణుగుడు తగదు. నాకు కూడ చాలా సార్లు విపరీతంగా నిరాశ వచ్చేది. అదే సమయంలో ప్రిస్కిల్లక్క ఫోను ఆశ్చర్యంగా వినిపించి ధైర్యం చెప్పి బైబిలు వాక్యాల ద్వారా ఆశ్చర్యం కలిగించింది. ఆమె నాతో ఓర్పుతో కనిపెట్టాలని చెప్పారు. నేను నమ్మిన దేవుడు అధిక శక్తి సంపన్నుడు దయగలవాడు జీవం గలవాడు. ఆయనే నిజ రక్షకుడు, అద్వితీయుడు ఆయన యందే అతిశయించాలని నమ్మాను. దేవుని చెంత చేరి నిరీక్షణతో కనిపెట్టుట ప్రతి వ్యక్తికి అవసరమని నమ్మాలి. ఆయన మహిమకు అర్హుడు, ఆయనపై

దృష్టి ఉంచినపుడు ఓర్పుతో కనిపెట్టినపుడు ఆయన నెరవేర్చును. ఆయన కట్టడలను నేర్చుకొనుట శ్రమనొందుట నాకు మేలాయెను దావీదు వలె ధైర్యంగా మార్చగలను. దైవ వాక్యము దిక్సూచి వలె మార్గము జీవితాశయం కావాలి. ప్రార్థనలో మొఱ్ఱపెట్టుటకు వినయం చూపాలి. సహవాసమును ఎంత మాత్రమును నిర్లక్ష్యం చేయరాదు. ఒకరినొకరు ప్రోత్సహించుకొనుట అత్యవసర మని తెలుసుకున్నాను. నాకు చాలా గొప్ప అవకాశాలనిచ్చి తగిన తర్ఫీదునిచ్చి గొప్ప ఆశీర్వాదాలనిస్తారని నా విశ్వాసం. ప్రియ చదువరీ, ఈ సాక్ష్యం యువకులకు మేలుకొలుపు కావాలని నా దీన ప్రార్థన ఆమెన్.

# 58. సహవాసమునకు పిలిచిన నా ప్రభువు నమ్మదగిన దేవుడు

**సుభాషిని**

**"మన ప్రభువైన యేసు క్రీస్తు అను తన కుమారుని సహవాసమునకు మిమ్మును పిలిచిన దేవుడు నమ్మదగినవాడు". 1కొరింథీ 1:9**

ప్రభువు దివ్య నామమునకు మహిమ కలుగును గాక!




పరిచయం : నా పేరు సుభాషిని నాబాల్యము విద్యాభ్యాసం ఇండియాలో జరిగిననూ వివాహము తరువాత కుటుంబంతో 2016న నవంబరులో కొరియా చేరాము. నేను రక్షణపొంది సేవా దృక్పథముతో ఉండినను కుటుంబ భారము అన్య ప్రాంతములో కుటుంబ భారము, భాష తెలియని స్థితిలో ఆర్థిక స్థిరత లేని పరిస్థితులలో సహవాసం కరువై ఒంటరినయ్యాను. ప్రభువు నన్ను దృష్టి ఉంచి వాక్యం ద్వారా మాట్లాడి సీయోను సహవాసంలో నన్ను చేర్చారు. ఇండియాలో గోరింట్లలో ఉండగా దైవజనుని ద్వారా ఆత్మీయంగా బలపడుతూ తగిన హెచ్చరికలు స్వీకరించే దానిని. ఆ రోజులలో రెండు వాక్య భాగాలతో ప్రభువు సూటిగా నాతో మాట్లాడారు. దర్శనం ద్వారా అద్భుతంగా నడిపించారు. 2017లో నేను సాక్ష్యము చెప్పాలనే ప్రేరణ తీవ్రమయింది.

ఒక తల్లి చంటి బిడ్డను చంకనెత్తుకొని లాలించినట్లుగా చూచాను. నన్ను పిలిచిన దేవుడు నమ్మదగినవాడని దానియేలులో వాక్య భాగం నాకు వచ్చింది. షద్రక్, మెషెక్, అబెద్నగోలకు సంభవించిన శ్రమలో వారు చూపిన నిబ్బరము ధైర్యము సాహసము, తెగింపు నాకు ఉన్నాయా? శ్రమలకు నేను తట్టుకోగలనా? రక్షించిన, రక్షించకపోయినా విగ్రహానికి మ్రొక్కేది లేదని వారి తీర్మాణము, నాకు పదే పదే మననం చేసుకోవాలనిపించి తలంచేదాన్ని వెంటనే దేవుని ప్రార్థించి దేవా నన్ను రక్షించు అని అడిగేదాన్ని. మేము కొరియా వెళ్ళినచో అక్కడ సహవాసముండదని దిగులు పడేదాన్ని. సీయోను ప్రార్థన సహవాసంలో చేరాను. ప్రిస్కిల్లక్కను కలిసిన తరువాత నా ఆత్మీయ జీవితం బలపడింది.

నేను నా కుటుంబం విశ్వాస యాత్రలో ఆనందంగా కొనసాగుతున్నాము. దానియేలు స్నేహితుల అనుభవం చూపిన రీతిగా నాకు శ్రమలు వస్తాయా? అనే భయం కలిగేది. మా దేవుడు అగ్ని గుండం నుండి రక్షించుటకు సమర్థుడు రక్షించకపోయినా మేము మ్రొక్కము దాని 3:17 వాక్యం ద్వారా శోధన జయించగలను అని ఆశించేదాన్ని. మొదటిగా నాకు వచ్చిన వాగ్ధానము సహవాసమునకు పిలిచిన దేవుడు నమ్మదగినవాడు అనే వాగ్ధానం వలన ధైర్య పడే దానిని. బాల్యం నుండి ఇరుకులు ఇబ్బందులు ఎదుర్కొంటునే వచ్చాను. 2016 సంIIలో మా పాపకు అనారోగ్యం వలన ఆదరణ లేకుండా ఉండేది. ప్రిస్కిల్ల సిస్టరు ద్వారా సీయోను ప్రార్థన సహవాసం పరిచయమయి నందుకు గొప్ప భాగ్యమని తలంచాను. ప్రతి దినం సందేశం స్వీకరించేదానిని. క్రమంగా మూడు నెలలు ఆహ్లాదంగా కొనసాగింది. కొరియాలో ఉండేవారము గనుక ఉదయం 3 గంటలకు లేచి వాక్యం కొరకు కనిపెట్టేదానిని. నా వెనుక భుజం తట్టి ధైర్యం చెపేవారు కావాలని ఆశించేదాన్ని. దైవ సందేశాలు బహు ధైర్యం కలిగించేవి. యెషయా 58లో సరైన సందేశం ఉపవాసం గురించిన వివరణ అవలంభించాను. మరొకసారి ద్వితి12:3లో వారి బలిపీఠములను పడద్రోసి వారి విగ్రహములను పడగొట్టి వారి విగ్రహములను అగ్నితో కాల్చి వారి ప్రతిమలను కూల ద్రోసి పేర్లు అచట లేకుండా నశింపచేయవలెను. ఈ వాక్యాల హెచ్చరికలు ఉండేవి. అందరికి దూరంగా ఉండుటను బట్టి దు:ఖం కలిగేది. ప్రభువు సూటిగా వాక్యం ద్వారా మాట్లాడి ఆదరించేవాడు. ఆ సమయంలో భాష తెలిసినవారు లేనందున దేవుడు ఆశ్రయంగా ఉంటూ కలల ద్వారా మాట్లాడేవారు. నా జీవితంలో గొప్పగా ప్రభావితం చేసిన దైవ వాక్యం యోబు 34లో 13, 14 వచనాలు మర్చిపోలేను.

దేవుడు ఒక్కమారే పలుకును రెండు మారులు పలుకును అయితే మనుష్యులు అది కనిపెట్టరు మంచముమీద కునుకు సమయమున గాఢనిద్ర పట్టు నప్పుడు కలలో రాత్రి కలుగు స్వప్నములలో నరులు గర్విష్ఠులు కాకుండచేయునట్లు తాము తలచిన కార్యము వారు మానుకొనచేయునట్లు గోతికి పోకుండ వారిని కాపాడునట్లు కత్తివలన నశింపకుండ వారి ప్రాణమును తప్పించునట్లుఆయన వారి చెవులను తెరవచేయును వారికొరకు ఉపదేశము సిద్ధపరచును. యోబు 33:14-18

ఈ గొప్ప వాక్యం నాకు మేల్కోల్పును కలుగజేసింది. దేవుడు కలలు దర్శనాలు ఎందుకు ఇస్తాడో నాకు అర్థమయింది. నేను తప్పిపోకుండా కాపాడారు. తప్పు చేసినపుడు సరి చేస్తూనే ఉన్నారు. ఏమి జరుగనైయున్నది ఏమి చేయాలో ఆయన నాకు బోధించేవారు. 2017లో అనేక సమస్యలనుండి దేవుడు విడిపించాడు. గతంలో ఆమోసుగారు, ప్రిస్కిల్ల, జ్యోతి అక్కల ద్వారా వాక్యం బోధించి చక్కగా నడిపించేవారు. ప్రార్థన సెల్‌లో 365 రోజులలో 200 సార్లకు పైగా వాక్యం వినగా ఎంత వరకు నేర్చుకున్నానో ఆలోచించాను. జనవరి 5వ తేది జలములు నీ మీద పొర్లి పారవు అనే వాక్యం ద్వారా మాట్లాడారు. మా ప్రాంతంలో భూకంపం కలిగింది కానీ మాకు అపాయము సంభవించలేదు. నేను వాక్య అనుభవంలోకి రావాలని కోరాను. ఆత్మలో ఆనదించాను. ఆ రోజు దర్శనంలో క్రొవ్వొత్తిలో వెలుగు కనిపించింది. వాక్యం నాకు అర్థమయింది.

మీ ప్రవర్తనను గురించి ఆలోచించుడి మీరు విస్తారముగా విత్తినను మీకు కొంచమే పండెను, మీరు భోజనం చేసిననూ ఆకలి తీరక యున్నది, పానము చేసిననూ దాహము తీరకయున్నది, బట్టలు కప్పుకొనినను చలి ఆగకయున్నది పనివారు కష్టం చేసి జీతం సంపాదించుకొనినను జీతం చినిగిపోయిన సంచిలో వేసినట్లున్నది. హబ 1:6

మీ ప్రవర్తన గురించి ఆలోచించుకొనుడి. వాక్యం ఆధారంగా మా జీతము మాకు సరిపోనందున పొరపాటు ఎక్కడనున్నదో గ్రహించి దశమ భాగం ఎక్కడ ఉన్నదో గ్రహించి దశమ భాగము దేవునికివ్వడం నేను నా భర్త నేర్చుకున్నాము. నా బిడ్డలకు మెడికల్ బిల్లులు రాకుండా ఆరోగ్యమిచ్చారు. జీతం సరిపోయి తృప్తిగా జీవించు ధన్యత ఇచ్చారు. మాకు తినుటకు బియ్యం లేవు. మధ్యాహ్నం టిఫీను భోజనం చేశాను. రాత్రికి పస్తులుండాలా అని ఆలోచించుకొనుచుండగా మా ఇంటి ఆమె 25 కిలోల బియ్యం బ్యాగు తెచ్చి ఇచ్చింది. వారి ద్వారా మాకు దేవుడు దీవెన అందించారు. మా పిల్లలకు ఒకసారి పండ్లు ఇచ్చింది. అవసరాలు దేవుడు తీర్చుట ద్వారా దేవునికి స్తుతులు చెల్లించాము. చాలాసార్లు సీయోను ప్రార్థన సెల్ ద్వారా వాక్యం వింటూ ఆదారపడేదాన్ని. కొన్ని సార్లు ప్రవచనాత్మకంగా కొందరి పేర్లు తెలిపేవారు.

నా పేరు పిలిస్తే బాగుండునని ఆలోచించేదాన్ని. జ్యోతి సిస్టరు ఆమోసు గారు నా పేరు పిలిచి ప్రవచనం తెలుపుట ద్వారా ఆశ్చర్య పడ్డాను తలంపులు పుట్టక మునుపే మనకు జవాబు ఇచ్చే దేవుడు మనకున్నాడు. దానియేలు గ్రంథం చదువమని తెలిపారు. ఉపవాసం చేయుట మంచిదని తెలిపారు. ఆ మాటకు లోబడి ప్రార్థించాను. మా పాప ఆరోగ్యం సరిగ్గా ఉండేది కాదు. మాటలో, నడకలో లోపముండేది. చాలా ఒత్తిడికి గురయ్యి తలుపు వేసుకొని ప్రార్ధన చేసేదానిని. ప్రిస్కిల్ల సిస్టరు వాక్యం బోధించగా పాపకు స్వస్థత రావడం జరిగింది. ఆమోసు గారి ప్రవచనంలో ఎవరో గిద్యోనువలె గుర్తులు కోరుచున్నారు. వారికి స్వస్థత గుర్తుగా ఉంటుంది అన్నారు. ఆ క్షణంలో నా పాప నడవాలి. మాట్లాడాలని కోరి ప్రార్థన చేశాను. ఆ పాపకు స్వస్థత లభిస్తున్నట్లు కలలో చూపారు. పసి పిల్లలను ఎత్తుకున్నట్లుగా చూసి ఆదరించి లాలించినట్లు చూచాను. పసి బిడ్డను ఎత్తుకున్న తరుణంలో మమ్ములను నవంబరులో భూకంపం నుండి కాపాడారు. ఒకసారి నా భర్తకు పన్ను నొప్పి వచ్చింది. ఆపరేషన్ అవసరమన్నారు. నా భర్త నాకు కలలో కనిపించి ఏడుస్తూ సాక్ష్యం చెప్తున్నట్లుగా చూచాను. డాక్టర్లు ఆ పన్ను నొప్పి క్యాన్సరుకు దారి తీయవచ్చు అని తెలిపారు. నాకు చెప్పలేదు కానీ లోపల బాధపడేవారు. మేము కొరియాలో ఒంటరిగా జీవిస్తునానము. మమ్ములను కనికరించు అని ప్రార్థన చేశాను. నేను నా భర్త విడిగా ఉన్నామని కలలో చూచాను. గురువారం అనే పదం చూచాను. ఏమి జరుగునోనని ఆలోచించాను. బుధవారం నా భర్త పన్ను ఆపరేషను అని చెప్పగా ఆశ్చర్యపడ్డాను. కొస్త వేదన భయం కలిగింది. ప్రార్థనసెల్‌లో ప్రార్థన చేయగా స్వస్థత కలిగింది. సుబ్బారావుకు సహాయం చేయాలని కలలో తెలిపారు. ఆయనకు సహాయం చేశాను. మా పాపకు, భర్తకు స్వస్థత కలిగింది. ఆర్థిక అవసరాలు తీరుట గురించి దేవుని నడిపింపును బట్టి స్తుతించాము. ఈ రీతిగా 2017లో అద్భుతంగా మేలులతో నింపాడు. లోకాశలతో లోకంలో కొట్టుకొని పోకుండా దేవుని సేవకుల మాటలకు విధేయతతో లోబడ్డాము. రెండవ రాకడ గురించి బోధించారు ప్రభువుకు కృతజ్ఞతలు తెలిపాము. ప్రతి చిన్న విషయంలో మెళకువలను బోధించేవారు. ఒకసారి కొరియాలో తెలుగు పిల్లలతో జనరల్ విషయాలు

ముచ్చటించేవారము. వారికి వాక్యం ఏవిధంగా చెప్పాలో అర్థమయ్యేది కాదు. చెప్పాలని ఉండేది నీ బలము పాడు చేయు స్త్రీలతో సహవాసం చేయకుము. నేను అన్య స్త్రీలతో సాంగత్యము చేయుట సరికాదని అర్థమయింది. మా పాప బలవంతం చేయగా వెళ్ళాను. నేను తిరిగి రాలేని రీతిగా నడక రాలేదు. కాళ్ళు పట్టేసి చాలా బాధపడ్డాను. ప్రార్థన సెల్‌లో ఉంటున్న సోదరి ప్రార్థించి నీకు శోధన వచ్చింది దేవుని గద్దింపుకు లోబడలేదు కదా అని అడిగింది. వెంటనే గ్రమించాను క్షమాపణ కోరి సరిచేసుకోగలిగాను. ప్రతి రోజు ఎలా గడపాలో చూపించేవారు. ఆత్మీయ మేలులు పొందుచూ ప్రభువు ప్రేమలో విశ్వాసంలో కొనసాగుతున్నాము. మా జీవితాలు ఆయనకు మహిమకరంగా ఉండాలని ఆయన చిత్తం జరిగించాలని ప్రార్థన చేయండి.
అందరిని దేవుడు దీవించును గాక ఆమెన్.

# 59. క్రీస్తు సజీవుడు మాట్లాడే దేవుడు నన్ను దర్శించి నా జీవితం మార్చాడు.

**ఊబా బాలరాజు, కాపవరం**

**"మన ప్రభువైన యేసు క్రీస్తు అను తన కుమారుని సహవాసమునకు మిమ్మును పిలిచిన దేవుడు నమ్మదగినవాడు". 1కొరింథీ 1:9**

ప్రభువు దివ్య నామములో వందనాలు!



పరిచయం : నా పేరు బాలరాజు నా సాక్ష్యం దైవజనుడైన మురళీ కృష్ణ ప్రసాదు గారి ద్వారా మీతో పంచుకోవడానికి అవకాశమిచ్చినందున దేవునిని మహిమ పరిచే అవకాశమిచ్చినందున దేవునికే మహిమ చెల్లును గాక.

నేను బాల్యం నుండి పశ్చిమ గోదావరి జిల్లాలో కాడవరము అనే గ్రామంలో పెరిగాను. నా తల్లి క్రైస్తవ పద్ధతిలో పెంచాలని చాలా తాపత్రయ పడిననూ నేను చాలా నిర్లక్ష్యంగా జీవించుటకు ఆరంభించాను. మోసాలు, అబద్ధాలు, వ్యభిచారాలు, దురలవాట్లతో యవ్వనంలో లోకాశలతో గడిపి విసికించాను. వేరే ప్రాంతము వెళ్ళగా కష్టపడి చదివి ఉద్యోగము సంపాదించాను. గతంలో బాగా చదువుకోవలని, యేసు క్రీస్తు గురించి ఆలోచించలేదు. చదువు అయిపోయిన తరువాత గవర్నమెంటులో ఉద్యోగము పొందాను. విశాఖ బ్యాంకులో కాకినాడకు బదిలీ అయింది. చిన్న గ్రామంలో అద్దెకు ఉండేవాడిని వివాహం చేసుకున్నాను. నా భార్య క్రీస్తును నమ్మిన విశ్వాసీ గనుక ప్రార్థించేది. నేను అసలు లక్ష్యపెట్టెవాడిని కాదు. నా తలలో పుండ్లు గల వ్యాధి వచ్చి చాలా నీరస స్థితికి చేరాను. మరణానికి దగ్గర అయిన స్థితిలో ఉండగా ఒక స్నేహితుడు చర్చికి వచ్చి ప్రార్ధన చేయిస్తే స్వస్థపడుతావని సలహా ఇచ్చాడు. నన్ను చర్చికి తీసుకొని వెళ్ళాడు. ఆ బోధకుడు చెప్పిన వాక్యం నన్ను నాకు బాగా నచ్చింది. ఆ రాత్రి వచ్చి నిద్రించగా తెల్లవారు ఝాముున 3.30 ని॥లకు ప్రభువు తెల్లని నిలువుటంగీ ధరించి ప్రకాశమానంగా ప్రత్యక్షమయ్యారు. నేను

నిన్ను ఎన్నుకున్నాను అనేక జనాలకు ప్రవక్తగా నియమించాను అని వాగ్ధానమిచ్చాడు. ఆశ్చర్యంగా బైబిలు చదువుటకు ఆరంభించాను. ఆది 4:10లో కయీను హెబేలును చంపినపుడు దేవుడు కయీనుతో చెప్పాడు నీ తమ్ముడు ఎక్కడ అనడిగాడు. నేను నా తమ్మునికి కావలివాడినా అని అడిగాడు అప్పుడు దేవుడు హెబేలు రక్తము మొఱ్ఱపెట్టింది అన్నమాట కదిలించింది. నేను ప్రార్ధన చేస్తే దేవుడు ఆలకిస్తాడు అనుకొని నమ్మి ప్రార్ధన చేశాను. నా తలలో గొప్ప స్వస్థత లభించింది. క్రీస్తు సజీవుడు మాట్లాడే దేవుడు స్వస్థపరచువాడని పూర్తిగా నమ్మి, క్రీస్తును వెంబడించాలని ఆశపడి ఉద్యోగం విరమించి క్రీస్తుకు సాక్షిగా జీవించాలని నిర్ణయించుకున్నాను. 2011లో పూర్తి సేవలో నిమగ్నమయ్యాను. నా వ్యాధి బాగు చేశాడు, నా పాప జీవితాన్ని క్షమించాడు. సేవలో బాధలు, శ్రమలు క్రీస్తు ఆదరించి ధైర్యమిస్తాడు. ప్రతి పాపాన్ని వదిలి ఆయనను వెంబడిస్తే మేలు చేసి దీవించి నిత్యజీవమిస్తాడు. నా జీవితాన్ని మార్చి స్వస్థత వరమిచ్చి వాక్య బోధలో వాడుకుని ఆత్మల జాలరిగా మార్చాడు. ఆమెన్.

# 60. ఇంటింటికి సువార్త బోధించే సేవలో నా రక్షకుడు నన్ను దీవించాడు.

**పీటరు / శేషగిరి రావు**

**"ఆత్మ విషయమై దీనులైనవారు ధన్యులు" 1కొరింథీ 5:9**

ప్రభువు దివ్య నామములో వందనాలు!



పరిచయం : నా పేరు శేషగిరి రావు క్రీస్తును రక్షకునిగా నమ్మిన తరువాత పీటరుగా మార్చుకున్నాను. యవ్వనంలో ఉండగా సినిమాలో చేరాలనే ఆశ ఉండేది. హిందూ ఆచారాలలో జీవించేవాడిని. ఒకసారి క్రైస్తవులు ఆరాధించే ప్రార్థన కూటములలో సందేశం విని ఆకర్శించబడ్డాను. క్రీస్తు కొండ మీద ప్రసంగం తరువాత ఆకలిగా ఉన్న ప్రజలపై జాలిపడి 5 వేల మందికి 5రొట్టెలు, 2 చేపలు విరిచి ఆశీర్వదించుటను బట్టి ఆశ్చర్యపడి ఆ క్రీస్తును నమ్మాలని ఆశ్రయించాను. అయితే నేను సినిమాలో చేరుటకు అవకాశం కలిగిస్తే క్రీస్తును నమ్మాలని కోరాను. కాని సినిమా ప్రవేశ లభించలేదు. కొందరిని చేరి అవకాశమివ్వాలని కోరగా లేదని చెప్పారు. ఆనంద్ మోహన్ అనే వ్యక్తిని కలిస్తే అతను కూడా అదే చెప్పాడు. ఒక రోజు నాకు కల వచ్చింది. యమకింకరులు వచ్చి నన్ను ఎత్తుకొని పోవుచున్నారు. తెల్లని వస్త్రములో ఆజానుబాహుడుగా ఉన్న క్రీస్తు కనిపించి పాపాత్ముడా అని పిలిచారు. వెంటనే ప్రభువా అని జవాబిచ్చాను. నా దగ్గరకు రా అని ప్రేమగా పిలిచారు. రెండు చేతులు చాచి ఉంచాను. నాలో అన్ని భయాలు తగ్గాయి. ఆనందం కలిగింది. క్రీస్తు దర్శనం నాకు చాలా ధైర్యం కలిగించింది. ఆ ఉదయం నాకు తెలిసిన కృపానందం దగ్గరకు చేరి వెంటనే క్రీస్తును గురించి బోధించమని అడిగాను. పాపము నుండి విముక్తిని ఇచ్చేది క్రీస్తేనని తెలిపారు. పాపానికి వచ్చే జీతం మరణం అయితే క్రీస్తు నిత్య జీవమిస్తాడని తెలిపాడు. నా పాప స్థితి సినిమా రీలు వలె కనింపించగా పశ్చాత్తాపంతో ప్రార్థన చేసిన తరువాత తలపై

భారముతో తొలిగి పోయిన భావం కలిగింది. క్రీస్తును వెంబడించుటకు ఆరంభించాను. నా అలవాట్లు మారిపోయాయి. ఆహారము కాని దాని కొరకు ఎందుకు నీ సొమ్ము ఖర్చు పెడతావు. కల్పన కథలపై మనసు పెట్టరాదని సినిమాలు చిత్రాలుగా తీస్తారు. సమయం వెచ్చించుట మంచిది కాదని తెలిసింది నమ్మి బాప్తిస్మము పొందుట అవసరమని గ్రహించి బాప్తిస్మం పొంది పేతురుగా పేరు మార్చుకున్నాను. మామయ్య కూతురును వివాహం చేసుమని అడిగినను హిందూ వివాహానికి అంగీకరించలేదు. క్రైస్తవ వివాహము కావాలని పట్టు పట్టాను. నా మేనత్తకు తలనొప్పి తీవ్రమైనపుడు ప్రార్థించగా స్వస్థత పొందినందున ఆమె క్రీస్తును నమ్మి నా వివాహానికి సమ్మతించగా భీమడోలులో ఘనంగా 200 మంది విశ్వాసుల సమక్షంలో వివాహం జరిగింది. నా భార్య కూడ ప్రభువును నమ్మింది గనుక ఇద్దరము ఆత్మీయంగా ప్రభువులో స్థిరపడి ఆనందంగా జీవించసాగాము. నా భార్య ప్రోత్సాహంతో అంగీకరించి ఢిల్లీలో ఆయన ఇంటింటి సువార్త ప్రకటన సేవ ఆరంభించుటకు జాన్‌లీ గారు ఆర్థికంగా చేయుతనిచ్చి ప్రోత్సాహాన్నిచ్చారు. నాకు సేవ చాలా ఆసక్తి ఇష్టత కలిగించింది. జానీ గారి సాక్ష్యము. క్రీస్తును నమ్మినందున కొరియాలో జైలు పాలు చేసిన జాన్‌లీ గారు తన స్నేహితులు ఎన్నో బాధల పాలయ్యారు. క్రీస్తును వదిలినట్లయితే ఉద్యోగాలుంటాయి. బ్రతుకుతారని బెదరించారు. జాన్‌లీను బెదరించగా నేను క్రీస్తును వదలనని ధైర్యంగా చెప్పారు. జాన్‌లీని బెదరించగా నేను క్రీస్తును వదిలిపెట్టనని ధైర్యంగా చెప్పాడు. వెంటనే తుపాకీ మడిమతో కొట్టగా చచ్చిపడి ఉండగా మరణించాడని అందరితో పాటు శవాల గదికి చేర్చారు. ఉదయాన్నే కదలిన చేతులు చూచి బ్రతికితే అధికారులకు నింద వస్తుందనే భయంతో పారిపోతామన్నారు. జాన్‌లీ దాహంగా ఉండగా గుర్రము మూత్రము త్రాగాడు పేగులు మండాయి. చాలా కాలము బాధ పడ్డాడు. చివరకు హైదరాబాదు చేరాడు. జాన్‌లీ కరపత్రాల ద్వారా మేలు పొందిన ఇద్దరు వ్యక్తుల దుబాయిలో ధనికులయ్యారు.

క్రీస్తును నమ్మారు. ఆ సంపాదించిన ధనాన్ని ఇంటింటి సువార్తకు వాడాలని జాన్‌లీని వెదకి పట్టుకొని అందజేశారు. దేవుని క్రియలు అద్భుతమైనవి. మానవ హృదయానికి గోచరము కావు. కేవలం దేవుని పరిచర్యకు ఎవరు సమర్థులో వారితో ఆయన పని చేయించుకోగలరు. జాన్‌లీ ఆ సొమ్ము ద్వారా ఢిల్లీలో

హెడ్ ఆఫీసు నిర్ణయించి అన్ని ప్రాంతాలకు ఇంటింటికి కరపత్రాలు బైబిళ్ళు బోధకులు అందు రీతిగా ప్రయత్నాలు సిద్ధం చేశారు. ఈ రీతిగా 1964లో సేవ ఆరంభమయింది. నేను కూడ 35 సంవత్సరాలు ఈ పరిచర్యలో పాల్గొన్నాను. చాలా ఆత్మలు రక్షణ పొంది బాప్తిస్మము పొందారు. ఒకామెకు చేతబడి చేయగా ప్రార్థించాను భర్త త్రాగుబోతు కుటుంబం మార్చుకోవాలని చెప్పాను. నా అలవాట్లు మార్చుకోలేను అన్నాడు. నీవు మారితే నీ భార్యకు స్వస్థత లభిస్తుందని చెప్పాను. యేసయ్య సమస్త రోగాలు బాగు చేయగలడు. జీవితాలు మార్చగలడు. మంచి దేవుడని చెప్పాను. వారు నమ్ముకున్న తరువాత భార్యకు విడుదల లభించింది. ఒక చిన్న మందిరం నిర్మించుకొని దేవుని సేవ చేస్తున్నాము.

నాకు ముగ్గురు ఆడ పిల్లలు జన్మించారు అందరు మంచి కుటుంబాలలో స్థిరపడి ఆనందంగా ఉన్నారు. చిన్న కుమార్తె లండనులో ఉండగా మమ్ములను ఆహ్వానించారు, ఆ ప్రాంతం దర్శించి సంతోషించాము. ప్రియ చదువరీ నేను నమ్మిన క్రీస్తు గొప్ప దేవుడు మీరు నమ్మితే నేను పొందిన ఆనందాన్ని రక్షణను స్వీకరించి నిత్యజీవానికి వారసులు కావాలనేదే నా ప్రార్థన. దేవుని మాటలు కోటి ధన రాశుల మూటలు. నాకీ అవకాశమిచ్చిన దేవునికి, మురళీ ప్రసాద్ గారికి నా నిండు కృతజ్ఞతలు. దేవుని దీవెనలు అందరికి అందరికి లభించును గాక. ఆమెన్.

# ప్రభువు నామమునకు సదా మహిమ కలుగును గాక!

ప్రభువు దివ్యచరణములకు నమస్కరించి నిండు హృదయంతో కృతజ్ఞతా స్తుతులు చెల్లిస్తున్నాను. అనేక రంగాలలో ప్రభువుకు సాక్షులుగా జీవిస్తున్న సాక్షి సమూహమును 42 పుస్తకములలో పొందుపరచు ధన్యత ఇచ్చిన దేవునికి వందనాలు సమర్పిస్తూన్నాను. క్రీస్తు ప్రేమకు సాక్షులు పుస్తకమును యు.ఇ.సి.ఎఫ్ వెబ్‌సైట్‌లో పొందుపరుస్తున్నాను. ఈ అద్భుత అనుభవ సాక్ష్యాలను చదివి గొప్ప స్ఫూర్తితో ఉజ్జీవింపబడి క్రీస్తుకు దగ్గర కావాలనేది నా ఆకాంక్ష. నా పుస్తక సేకరణకు ముద్రణకు సహాకరించిన ప్రతి వ్యక్తికి నా కృతజ్ఞతలు. మా కుటుంబం నిత్యము దీవించబడాలనేదే నా నిరంతర ప్రార్థన. మా కొరకు, మా కుటుంబ సభ్యుల కొరకు మరియు నా పరిచర్య కొరకు ప్రార్థన చేయాలని మిమ్ములను కోరుకుంటూ...

సదా దేవుని సేవలో

సోదరీ గ్రేస్ విజయ









డా॥ హేమంత్, బ్యూలా గార్ల కుటుంబంతో



శ్రీమతి కవిత రవి గారి కుటుంబంతో



డా॥ సామ్యేల్, లెస్లీ గార్ల కుటుంబంతో



# సిస్టర్ జాయ్ పీటర్ గారు

"జగత్తును అందలి సమస్తమును నిర్మించిన దేవుడు తానే ఆకాశమునకును భూమికిని ప్రభువు...ఆయన అందరికిని జీవమును ఊపిరిని సమస్తమును దయచేయువాడు....యావద్భూమిమీద కాపురముండుటకు ఆయన యొకనినుండి ప్రతి జాతిమనుష్యులను సృష్టించి, వారు ఒకవేళ దేవునిని తడవులాడి కనుగొందురేమోయని, తన్ను వెదకునిమిత్తము నిర్ణయకాలమునుపర్పరచెను. మల్చబడిన బంగారమునైనను వెండినైనను రాతినైనను దేవత్వము పోలి యున్నదని తలంపకూడదు. ఆ అజ్ఞానకాలములను దేవుడు చూచి చూడనట్టుగా ఉండెను ఇప్పుడైతే అంతట ను అందరును మారుమనస్సు పొందవలెనని మనుష్యులకు ఆజ్ఞాపించుచున్నాడు". అపో. 17:30

నిత్య జీవమునకు నిర్ణయించబడిన వారందరు విశ్వసించిరి" అపో.కా. 13:48, రోమా 17:3

పై వాక్యాల నెరవేర్పు ఈ పుస్తకంలోని రక్షణ సాక్ష్యాలలో చదువుతూ, ప్రేమా స్వరూపియైన మన దేవుడు వీరిని ఆకరి ్షంచి ద్రాక్షవల్లిగా తనలో అంటుకట్టుకున్న విధానాన్ని గమనిస్తుంటే మన హృదయాలు పరవశంతో సాగిలపడి ఆయనను ఆరాధించడం లేదూ! అవును, వీరందరూ గొఱ్ఱెపిల్ల జీవగ్రంథమందు తమ పేర్లు వ్రాయబడడానికీ వధువు సంఘంలో చేర్చబడడానికీ, పరలోకంలో దేవుని ముఖ దర్శనం చేస్తూ యుగయుగాలు జీవించడానికీ జగత్పునాది వేయబడకముందే ఏర్పరచబడిన వారు.

ప్రపంచపు నలుమూలల నుండీ, నానా జాతుల నుండీ వీరి సాక్ష్యాలను సేకరించి తన సమయాన్ని ధనాన్ని వెచ్చించి, పుస్తకంగా ముద్రించి మనకందిస్తున్న ప్రియ సోదరీ గంటా గ్రేస్ విజయగారు దయా ప్రాప్తురాలైన ధన్యురాలు. ఈ పుస్తకం ఆమె ప్రభువుకు అర్పిస్తున్న 42వ సుమాంజలి. మరిన్ని గ్రంథాలు భవిష్యత్తులో ఆమె ద్వారా అనుగ్రహించాలని నా ప్రార్థన.

ప్రభువునందు ప్రియ సోదరి

**కొత్తపల్లి జోయ్ మనోరమ**

యస్. ఆర్. నగర్, హైదరాబాదు.